# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, జూలై 22, 2004

12 వ శా. స. I (II) స. వాల్యూం -- V నంబరు --5

శక సంవత్సరము - 1926, ఆషాఢం - 31

**THURSDAY, THE 22nd JULY, 2004**

**12 L.A. I (II) S. VOL-- V No. - 5**

31 - Ashada , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పన్నెండవ శాసనసభ)

( మొదటి సమావేశం కాలంలోని రెండవ సమావేశపు ఇరువై మూడవ రోజు )

**గురువారము, జూలై 22, 2004**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**22-7-2004**

విషయ సూచిక


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
2. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
3. జీరో అవర్
4. సభా సమక్షములో ఉంచిన పత్రములు
5. ప్రభుత్వ బిల్లు

2004, ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల (సవరణ) బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

6. ఒంగోలు కలెక్టరేటులో 19-7-2004న ఆరుగురు దళితుల ఆత్మహత్య ప్రయత్నము మరియు అందులో ఒకరి మృతికి సంబంధించిన సంఘటనపై చర్చ

7. 2004-2005 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)పై - సాధారణ చర్చ

----------

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

## చెయ్యేరు పై హైలెవెల్ వంతెన నిర్మాణం

ప్రశ్న నెం .201(582)

శ్రీమతి కె.ప్రభావతమ్మ(రాజంపేట), శ్రీ ఎన్.వరదరాజులురెడ్డి (ప్రొద్దుటూరు)- గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) రాజంపేట, రాయచోటిల మధ్య వున్న చెయ్యేరు నదిపై హైలెవిల్ బ్రిడ్జిని నిర్మించే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

బి) అయితే, అందుకు కాలవసిన మొత్తంమెంత, అది ఎప్పటికి పూర్తవుతుంది?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ జక్కంపూడి రామ్మోహన్‌రావు):**

ఎ) అవునండీ

బి) హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ 7 కోట్ల మొత్తం కావలసి వుంటుంది సిఆర్ఎఫ్ పథకం క్రింద ఈ పనిని ప్రతిపాదించడం జరుగుతున్నది. కేంద్ర ప్రభుత్వం ఫారెస్టు క్లియరెన్సు ఆమోదించిన పిదప ఈ పనిని చేపట్టడమవుతుంది.

శ్రీమతి కె.ప్రభావతమ్మ: అధ్యక్షా, చెయ్యేరు నదిపైన బాలరాజుపల్లి దగ్గర వంతెన రావలసివున్నది. ఫారెస్టు క్లియరెన్సు అవసరం లేదు. రోడ్డు ఉన్నది బ్రిడ్జి ఒకటే అడుగుతున్నాము. ఏటి మీద బ్రిడ్జి దాదాపు ఒక కిలోమీటరు దూరం వుంటుంది. అందులో సగం వచ్చి రోడ్డు బాగం వున్నది లోలెవెల్ బ్రిడ్జి కాస్త అంత వర్షం వస్తే అది కొట్టుకుపోతుంది . 20 సంవత్సరాల నుంచి దానిని మట్టి పోసి రిపేర్ చేస్తున్నారు. ప్రక్కా బ్రిడ్జి చేయని పరిస్థితి ఇప్పటికి ఉన్నది. రాజంపేట, రాయచోటి 55 కిలోమీటర్ల దూరం వున్నది. అది కొట్టుకుపోతే మేము రాజంపేట నుంచి కడపకు వెళ్లి అక్కడ నుంచి రాయచోటికి దాదాపు 110 కిలోమీటర్లు వున్నది. ఈ పరిస్థితిలో జిల్లాలో బ్రిడ్జిలేని నది ఇది ఒక్కటే. నిన్ననే బడ్జెటు శాంక్షన్ తీసుకున్నారు. ఆయన ఇవ్వలేరని సెంట్రల్ గవర్నమెంటుకు రాశాము అది వస్తుంది వచ్చినప్పుడు చేస్తాము అంటే ఎట్లా? ప్రక్కన రోశయ్యగారు ఉన్నారు, 7 కోట్ల రూపాయలు ఇప్పించి మా బ్రిడ్జి ఈ సంవత్సరం శాంక్షన్ చేయించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె.రాంమోహనరావు: అధ్యక్షా, సమస్య డబ్బు కాదు . నిధుల కొరత లేదు. సమస్య రిజర్వు ఫారెస్టులో కనస్ట్రక్షన్, రోడ్డు టేకప్ చేస్తే కంపల్సరిగా పర్మిషన్ కావాలి. అనుభవాన్ని బట్టి వీటి ప్రయత్నం చేస్తావుంటే 2, 3 సంవత్సరాలు పడుతుంది. సిఆర్ఎఫ్ ఫేజ్ 1 లో ప్రొద్దుటూరు వద్ద పెన్నూరు నదిపై 8 కోట్ల రూపాయలతో బ్రిడ్జి పూర్తి చేయడం జరిగింది. సిఆర్ఎఫ్ ఫేజ్ 2లో సిద్దమటం వద్ద పెన్నూరు నదిపై 10 కోట్ల రూపాయలతో 2003లో శాంక్షన్ అయి ఇప్పుడు పనినడుస్తావున్నది. ఆమె ఏమి అనుకుంటున్నారు క్లియరెన్సు అవసరం లేదని అనుకుంటున్నారు. రూల్సు ఒప్పుకోవండి, ఫారెస్టు పర్మిషన్ యాజ్ ఎర్లీ యాజ్ పాజిబుల్ తప్పించుకొనే దానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీమతి కె. ప్రభావతమ్మ: అధ్యక్షా, నేషనల్ హైవే చేసే ప్రతిపాదన కూడా ఒకటి ఉన్నది. కృష్ణ పట్నం, దుగ్గిరాజుపట్టణం,కర్నాటకలోని తుమ్మకూరు కొంత రోడ్డు వైడన్ చేయడం కూడా జరిగింది. ఆల్‌రెడి ఘాట్‌రోడ్డు మీద రోడ్డు వున్నది. ఫారెస్టు క్లియరెన్సుకు ఆయన ప్రయత్నం చేస్తామన్నారు, మొదటి క్వొశ్చన్‌కే ఆయన అట్లా పాజిటివ్‌గా సమాధానం చెప్పకపోతే ఎలాగు, దానిని టేకప్ చేయమని చెప్పండి

శ్రీ జె. రాంమోహనరావు: అధ్యక్షా, పాజిటివ్‌గా సమాధానం అంటే పనిచేయడానికి ఏమీ అభ్యంతరం లేదు. అయితే పార్లమెంటులో, శాసన సభలో మనం తయారు చేసుకున్న చట్టాలే, చట్టాన్ని గౌరవించాలి ఫారెస్టు డిపార్టుమెంటులో పర్మిషన్ తీసుకోవాలి తప్పదు. దానిని దృష్టిలో పెట్టుకొని వీలైనంత తొందర్లో పర్మిషన్ రప్పించడానికి ప్రయత్నం చేసి తొందర్లో బ్రిడ్జిపని టేకప్‌చేస్తాము.

డా. డి.ఎల్.రవీంద్రారెడ్డి(మైదుకూరు): అధ్యక్షా, ఆన్సర్‌లో " The work is being proposed under CRF Scheme " అంటే ఇంకా ప్రపోజల్ పెట్టలేదు. అందుకని స్టేట్ గవర్నమెంటు ఫండ్ కాని లేకపోతే నాబార్డుతో ఫండ్‌తో చేయించండి. ఆల్‌రెడి అక్కడ రోడ్డు వున్నది కాబట్టి ఫారెస్టు క్లియరెన్సు అవసరం లేదని నా అభిప్రాయం .

శ్రీ జె.రాంమోహనరావు:అధ్యక్షా, అది కూడా పరిశీలన చేసి అవకాశం వున్నదో లేదో చూస్తాము.

శ్రీమతి కె.ప్రభావతమ్మ: అధ్యక్షా, నిన్నే శుభవార్త అని చెప్పారు. 300 కోట్ల రూపాయలు నాబార్డు డబ్బు వస్తుందని అన్నారు. టేకప్ చేయనండి ఫారెస్టు క్లియరెన్సు అవసరం లేదు. మేము ఇప్పుడు దాని మీద తిరుగుతున్నాము. ఈ సంవత్సరం చేస్తామని చెప్పండి.

శ్రీ జె.రాంమోహనరావు: అధ్యక్షా, దానికి సంబంధించి ఫైలు మీకు ఇస్తాను, ఏమైనా అవకాశం వుంటుందేమో, మన ప్రభుత్వ విషయం . వాళ్లు చాలా కరస్పాడెన్సు చే స్తున్నారు. అందుకు డిపార్టుమెంటు వారు ఇక్కడ ఉన్న వాళ్లు ఢిల్లీలో ఉన్నటువంటి వాళ్ల సంప్రదింపులు జరుపుకున్న తరువాత కాని క్లియరెన్సు రాదు.డబ్బుకు ఇప్పుడు అభ్యంతరం లేదని స్పష్టంగా చెప్పాను. బ్రిడ్జికి ఒ.కె. దానికి ఏమిఅభ్యంతరం లేదు కడతాము, ఫైలు క్లియరెన్సు కావాలి.

శ్రీమతి కె.ప్రభావతమ్మ: అధ్యక్షా, ఈ సంవత్సరం చేస్తామని చెప్పమనండీ.

శ్రీ జె. రాంమోహనరావు: అధ్యక్షా, ఫారెస్టు క్లియరెన్సు అక్కరలేకుండా ఉన్నటువంటి ప్రతిపాదన ఇప్పుడు చెప్పారు. పరిశీలించి ఆ పని పూర్తి చేస్తాము.

## ప్రకాశం జిల్లాలో ఆర్.పి.హెచ్. గృహనిర్మాణ కార్యక్రమం

ప్రశ్న నెం . 202(335)

సర్వశ్రీ కరణం బలరామకృష్ణమూర్తి(అద్దంకి), శ్రీమతి ఎలిమినేటి ఉమామాధవరెడ్డి(భువనగిరి), టెంటు జయప్రకాష్(తెర్లాం), కింజారపు అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం), శ్రీమతి పడాల అరుణ(గజపతినగరం), కె. మోహన్‌రావు(పాతపట్నం), ఆర్.పి. భంజ్‌దేవ్(సాలూర్), గౌతు శ్యామ్‌సుందర్ శివాజి (సోంపేట)– గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ప్రకాశం జిల్లాలో 2004, ఫిబ్రవరి, మార్చి నెలల్లో ప్రకాశం జిల్లాలో ఆర్.పి. హెచ్. గృహ నిర్మాణ కార్యక్రమం క్రింద గృహ నిర్మాణ కార్యక్రమం క్రింద గృహాలు మంజూరైన లబ్దిదారులు అనేక ఇక్కట్లకు గురౌతున్న విషయం వాస్తవమేనా,
ఆ) అధికారులు, లబ్దిదారులను అనేక ఇబ్బందులకు గురిచేసి, నిర్మాణాలను నిలిపి వేయాలని బెదిరిస్తున్న విషయం కూడా వాస్తవమేనా?
ఇ) అయితే,అందుకు బాధ్యులైన అధికారులపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?
ఈ) సత్వరమే గృహాలను పూర్తి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

**ముఖ్యమంత్రిగారి తరుపున సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్):**

అ) లేదండి.
ఆ) లేదండి.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ) పురోగతిలో ఉన్న గృహాల నిర్మాణాన్ని కొనసాగించడమవుతున్నది వాటిని పూర్తి చేయడమవుతుంది.

శ్రీ కె.అచ్చన్నాయుడు: అధ్యక్షా, మంత్రిగారు సమాధానం లో లేదండీ అన్నారు. ఈ హౌసింగ్ విధానంలో 2,3 సార్లు ఈ సభలో చర్చ కూడా వచ్చింది. మీరు మొన్న ను నిరుపేదలవి 2 లక్షల 26 వేల ఇళ్లు క్యాన్సిల్ చేశారు. దానిని పునఃపరిశీలించమన్నాము, దానిని పునఃపరిశీలించలేదు. కలెక్టరుగారు ఇళ్లు మంజూరు చేసిన తరువాత గ్రౌండ్ అయి ఎంఆర్ఓలు పొసిషన్ సర్టిఫికెట్సు ఇవ్వకపోవడంవల్ల బిల్లులు ఎక్కడ కూడా ఇవ్వడంలేదు. ప్రకాశం జిల్లాలోనేకాదు రాష్ట్రం మొత్తం మీద చాలమంది బీద వాళ్లు వర్షాలు కూడా ఇప్పుడు వస్తున్నాయి చాలా బాధలు పడుతున్నారు. చాలా సందర్భాలలో చెప్పాము మీరు క్యాన్సిల్ చేసిన ఇళ్లు మొన్ననే ఒక అధికారితో జిల్లాలో వెరిఫై చేయించారు. అయితే న్యాయంగా, ధర్మంగా , అధికారులు శాంక్షన్ ఇచ్చిన తరువాత పునాది వేసుకున్న వారివి మంజూరు చేయవలసిన అవసరం వున్నది. నేను మొన్న ఒక సూచన చేశాము. జిల్లాలో కలెక్టర్ల గారి ఆధ్వర్యంలో కమిటి వేయండి, మండలం వారిగా ఇళ్లు పేదవాడికి, హర్హత ఉన్నవాడికి, గ్రౌండ్ లెవెల్, పునాది వేసుకున్న వారు ఇబ్బంది పడుతున్నారు. వారి అందరికి అవసరం వున్నది. మరొకసారి ప్రభుత్వాన్ని గౌరవ మంత్రిగారిని నేను కోరుతున్నాను చాలా మంది బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నారు. మీ దగ్గర నుంచి డైరక్షన్ రికార్డెడ్ కాకపోయినా, జిల్లా కలెక్టరు గారికి ఏ జిల్లాకు సంబంధించిన మంత్రి ఆ జిల్లా కలక్టరు గారికి చెప్పి బిల్లులు అన్ని చెల్లించమని చెప్పండి. నిలుపదల చేయమన్న ఆదేశాల వల్ల పేదవాళ్లు ఇబ్బందులు పడుతున్నారు. అర్హత ఉన్నవాడు, న్యాయబద్దంగా ఇల్లు కట్టుకున్న వాడికి మీరు ఇవ్వకపోతే చాలా తప్పు జరుగుతుంది. దయచేసి ప్రభుత్వం ఒకసారి పునఃపరిశీలించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పారు, పొసిషన్ సర్టిఫికెట్ ఇవ్వనందున పురోగతిలో ఉన్నటువంటి మరి అటువంటి ఇల్లు బిల్లు పేమెంటు చేయడం ఇబ్బంది అవుతుంది అని చెప్పారు. పురోగతిలో ఉండి, శాంక్షన్ ఉండి, ఒకవేళ పొసిషన్ సర్టిఫికెట్టు లేనందున వాటి బిల్లులు పేమెంటు జాప్యం జరిగితే నేను ప్రకాశం జిల్లా కలక్టరుకు అసెంబ్లీ సమావేశం అయిన తరువాత అక్కడ సర్టిఫికెటు ఇప్పించి పేమెంటు గురించి చెబుతాము.
ఉ.8.40

గౌరవసభ్యులు రెండవ విషయం చెప్పారు. దానిపై చాలా చర్చ జరిగింది. అదంతా గౌరవసభ్యులకు తెలుసు. అంతకుమించి నేను చెప్పవలసిన అవసరం లేదు.

శ్రీ కె. అచ్చన్నాయుడు: అధ్యక్షా, ప్రభుత్వాన్ని ఒకటి అడుగుతున్నాను. 2,26,000 ఇళ్లు మీరు రద్దుచేశారు. గ్రౌండ్ అవుతున్న ఇళ్లు మీరు రద్దుచేశారు. జిల్లా స్థాయిలో ఒక కమిటి వేసి మీరు రద్దుచేసిన ఇళ్లలో అర్హులైన వారు ఉండి ఉంటే, గ్రౌండ్ లెవెల్లో పునాదులు వేసుకుని ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న వారు ఉండి ఉంటే అటువంటి వారికి మీరు ఇళ్లు ఇచ్చే అవకాశం ఉందా, లేదా? మొన్న కూడా సరైన సమాధానం చెప్పకుండా తప్పించుకున్నారు. ప్రజలు చాలా ఇబ్బందులుపడుతున్నారు. దీనిపై క్లారిటీ రావాలి. సమాధానం చెప్పాలి.

శ్రీ డి. వెంకటేశ్వరరావు(పర్చూరు): అధ్యక్షా, కేంద్రప్రభుత్వం ఇందిరా ఆవాస యోజనక్రింద ఈ సంవత్సరం బడ్జెట్‌లో అధికంగా కేటాయింపులు చేసిన విషయం వాస్తవమేనా? ఈ సంవత్సరం ఆ స్కీమ్‌క్రింద మన రాష్ట్రానికి ఎన్ని ఇళ్లు మంజూరు అవుతున్నాయి? ఆర్.పి.హెచ్. స్కీమ్ క్రింద రాష్ట్రంలో ఇచ్చిన శాంక్షన్స్ ఎన్ని ఉన్నాయి? అవి ఎప్పుడు ఇవ్వబోతున్నారు? ఈ రెండు స్కీమ్స్‌క్రింద ఒక్కొక్క గృహానికి మంజూరు చేస్తున్న ఎమౌంట్ ఎంత? ఈ ఎమౌంట్ సరిపోతుందా? రూ.20,000గాని, రూ.22,000గాని ఇస్తే సరిపోతుందా? ఇది పెంచే అవకాశం ఉందా? ఇది చాలా అవసరమైన విషయం. దీనిని ప్రభుత్వం పరిశీలిస్తుందా?

శ్రీ డి. రమేష్(మదనపల్లె): అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో ఉండే గిరిజనులు చాలా దూరంనుండి హైదరాబాద్‌కు వచ్చి మెటీరియల్ తీసుకువెళ్లవలసిన పరిస్థితి ఉంది. పునాదులు తీసుకుని ఇసుక, రాయి, ఇటుకలు లబ్ధిదారులు తెచ్చుకున్నారు. అయితే డిపార్ట్‌మెంట్‌వారు సిమెంట్ ఇవ్వటంలో డిలే చేశారు. సిమెంట్ ఇవ్వని కారణంగా ఇళ్ల నిలుపుదల జరిగింది. వాటిని పునరుద్ధరిస్తారా?

శ్రీ ఎ. నరేష్‌కుమార్(ఇచ్ఛాపురం): అధ్యక్షా, ఈ ఇళ్లకు సంబంధించి గత ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఎమ్.ఆర్.ఓ. సర్టిఫికెట్స్ లేకుండా పొసెషన్ సర్టిఫికెట్స్ తీసుకుని ఉన్నవారు ఇళ్లు పొందిన దరిమలా వచ్చిన పరిణామాలు గౌరవసభ్యులు అచ్చంనాయుడుగారు ఇప్పుడు చెప్పారు. గత నెల జిల్లాపరిషత్ జనరల్‌బాడీ మీటింగ్‌లో ఇదే విషయం డిస్కషన్‌కు వచ్చినప్పుడు, కలెక్టర్‌గారు మాట్లాడినప్పుడు, ఇచ్ఛాపురం నియోజకవర్గానికి సంబంధించి నేను క్వశ్చన్ చేస్తే ఆయన ఒక కమిటి ఫామ్‌చేసి ఇచ్ఛాపురం నియోజకవర్గంలో మూడు మండలాలలో వెరిఫై చేయించి సుమారు 900 ఇళ్లను కేన్సిల్ చేసిన విషయం వాస్తవం. ఇది జిల్లాపరిషత్ రికార్డ్స్‌లో ఉంది. డబ్బులకు సంబంధించి నాలుగు రోజుల క్రితం రూ.10 లక్షలు హౌసింగ్ స్కీమ్‌కు సంబంధించి టెక్కలి డివిజన్‌కు రావటం జరిగింది.

మిస్టర్ స్పీకర్: ప్రశ్న చూడండి. ప్రకాశం జిల్లాకు సంబంధించిన ప్రశ్న ఇది. మీరు జనరలైజ్ చేస్తున్నారు.

శ్రీ ఎ. నరేష్‌కుమార్: గౌరవనీయులైన అచ్చంనాయుడుగారు చెప్పారు కాబట్టి నేను మాట్లాడాను. రూ.10 లక్షలు వచ్చిన తరువాత ఎవరైతే గ్రౌండింగ్ చేసుకున్నారో వారికి పేమెంట్ ఇవ్వటం జరిగింది. ఎవరైతే గ్రౌండింగ్ చేసుకోలేదో వారికి పేమెంట్ ఇవ్వటం జరగలేదు. ఇది వాస్తవం అవునా, కాదా? ఈ విషయాలను మంత్రిగారిద్వారా తెలుసుకోవాలని కోరుతున్నాను తప్ప ఆరోపణలు చేయటంలేదు.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం): అధ్యక్షా, బలహీనవర్గాల గృహనిర్మాణ పథకంలో ఇస్తున్న యూనిట్ కాస్ట్ రూ.22,000 మాత్రమే. దానిని పెంచుతారా, లేదా? రూ.35,000 ఉంటేగాని ఇళ్లు పూర్తి కాదు. చాలా దయనీయమైన పరిస్థితిలో గ్రామీణ ప్రజలు ఉన్నారు. మంజూరైన ఇళ్లకు ఐ.ఎ.వై. అప్పు అంటున్నారు, ఆర్.పి.హెచ్. అంటున్నారు, 50% సబ్సిడి అంటున్నారు. ఇటువంటివి ఏవీ లేకుండా గ్రామీణ ప్రజలకు పూర్తి ఉచితంగా ఈ గృహాలను ఇస్తారా? మండలస్థాయి, డివిజన్ స్థాయి, జిల్లా స్థాయిలలో ఉండే హౌసింగ్ అధికారులైన డి.ఇ., జె.ఇ., డి.ఎమ్.లు చాలా ఇబ్బందులుపెడుతున్నారు. బిల్లులు అవ్వకపోవటంవల్ల చాలా ఇబ్బందులుపడుతున్నారు. నా నియోజకవర్గంలోని వెంకటాపురం, దుమ్ముగూడెం, వి.ఆర్.పురం, చింతూరు మొదలైన ఏ మండలాలు చూసినా ఇటువంటి ఇబ్బందులు కన్పిస్తున్నాయి. సత్వరమే పేమెంట్ ఇచ్చి గ్రౌండింగ్ చేయటానికి పూనుకుంటారా, లేదా?

శ్రీ హెచ్.జె. అప్పయ్యదొర(టెక్కలి): అధ్యక్షా, తమకు తెలుసు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో 2000 ఇళ్లు ఇస్తే 4000కు ఫీజిబులిటి సర్టిఫికెట్స్ ఇచ్చారు. యూనిట్‌కు 35 సిమెంట్ బస్తాలు ఇస్తారు. నేను అధికారులతో రెవ్యూ చేసినప్పుడు కొన్నిచోట్ల 7 బస్తాల సిమెంట్ మాత్రమే ఇచ్చారు. ఎందుకని ఆలోచన చేస్తే అవి అయిదుగురికి సర్దారు. కనుక 5x7=35 అయినది. శాంక్షన్ కానివారికి ఈవిధంగా సర్దారు. ఉదాహరణకు వజ్రపుకొత్తూరు మండలం నా నియోజకవర్గంలో ఉన్నది. అక్కడ 505 ఇళ్లు శాంక్షన్ అయితే 1168 ఇళ్లు గ్రౌండ్ చేయించారు. అటువంటి ఇన్సిడెంట్స్ అన్ని మండలాల్లో ఉన్నాయి. సమారు 1500 నుండి 2000 వరకు అన్ని మండలాల్లో ఉన్నాయి. అనర్హులైన లబ్దిదారులకు చాలావరకు ఇళ్లు మంజూరు అయ్యాయి. కనుక దీనిపై ఎంక్వైరీ చేసి చర్యలు తీసుకుంటారా అని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, గౌరవసభ్యులు వెంకటేశ్వరరావుగారు ఈ సంవత్సరం ఐ.ఎ.వై. హౌసెస్ ఎన్ని ఇస్తున్నారని అడిగారు. ఈ సంవత్సరం రెగ్యులర్‌గా ఐ.ఎ.వై. క్రింద 76,721 హౌసెస్ ఇస్తున్నాము. ఒకొక్క ఇంటికి రూ.25,000 యూనిట్ కాస్ట్ ఇస్తున్నాము. ఈ సంవత్సరం పెంచటం జరిగింది. అదేవిధంగా ఐ.ఎ.వై. అప్‌గ్రెడేషన్ క్రింద 38,361 ఇస్తున్నాము. మొత్తం 1,15,821 ఉన్నాము. నరేష్‌కుమార్‌గారు మాట్లాడుతూ ఎమ్.ఆర్.ఓ. సర్టిఫికెట్స్‌గురించి చెప్పారు. వాస్తవంగా గౌరవసభ్యులందరికీ తెలుసు. రిలేటెడ్ కాకపోయినా వారు అడిగారు కాబట్టి చెబుతున్నాను. గౌరవసభ్యుల వద్దనే ప్రపోజల్ తీసుకుంటారు. గౌరవసభ్యులతో బెనిఫిషరీస్ సెలెక్షన్ అయిన తరువాత దానిని ఎమ్.ఆర్.ఓ.కు పంపిస్తారు. వారికి ఎలిజిబులిటి ఉందో, లేదో; పట్టా సర్టిఫికెట్ ఉందో, లేదో; సొంత జాగానా, కాదా అనే డీటెయిల్స్ వారు ఇస్తారు. వారు ఎలిజిబులిటి ఉందని ఇచ్చిన తరువాత శాంక్షన్ ఇవ్వబడుతుంది. కాబట్టి మొదలే ఆ నిర్ణయం జరుగుతుంది. ఈ విషయం గౌరవసభ్యులు తెలుసుకోవాలని కోరుతున్నాను.

రాజయ్యగారు మాట్లాడారు. ఈ సంవత్సరం యూనిట్ కాస్ట్ పెంచటం జరుగుతుంది. యూనిట్ కాస్ట్ ఐ.ఎ.వై. క్రింద రూ.25,000 ఉంటే, ఆర్.పి.హెచ్. క్రింద రూ.22,500 ఉంది. ఇంకా డిఫరెంట్ డిఫరెంట్ స్కీమ్స్ , డిఫరెంట్ డిఫరెంట్ యూనిట్ కాస్ట్‌లు ఉన్నాయి. రూ.22,500ను పెంచాలా, వద్దా అనేది నిర్ణయించటానికి సబ్-కమిటి వేశారు. మిగతా అన్ని విషయాలు కూడా ఆలోచనచేయటం జరుగుతుందని తెలియచేస్తున్నాను. సిమెంట్ గురించి మాట్లాడుతూ సిమెంట్ ఇవ్వటం లేదని, మండల హెడ్‌క్వార్టర్స్‌నుండి దూరం వచ్చి పోవటం జరుగుతోందని చెప్పారు. సిమెంట్ లేకపోతే బయట పర్చేజ్ చేసుకుని బిల్లు పెట్టుకునే అవకాశం ఉంది. వారివద్ద సిమెంట్ ఉంటే ఇస్తారు, లేదంటే ఆవిధంగా చేసుకోవచ్చు. రాజయ్యగారు బిల్లులగురించి చెప్పారు. బ్యాంకులద్వారా పేమెంట్స్ జరగాలి. మధ్య దళారీలకు అవకాశం లేకుండా చేయటానికి ఈ బ్యాంకులద్వారా పేమెంట్ సిస్టమ్ పెట్టాము కాబట్టి కొంత డిలే జరుగుతోన్న మాట వాస్తవమే. అయినప్పటికీ సాధ్యమైనంత తొందరగా ఇవ్వటానికి తగు ఆదేశాలు ఇస్తాము.
ఉ.8.50

పోతే దొర గారు కూడాఅవకతవకల గురించి చెప్పారు. అధ్యక్షా ఈ హౌసింగ్ ప్రోగ్రామ్ మీద 304 చర్చ కూడా జరిగింది. గతంలో జరిగిన అవతవకల గురించి చర్చించడం జరిగింది. వీటన్నిటిపైన సీనియర్ ఐ ఎ ఎస్ అధికారి చేత ఎంక్వయిరీ చేయించడం జరుగుతున్నది కాబట్టి ఈ విషయాలన్నిటిని కూడా అందులో చేర్చడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడుః అధ్యక్షా, ప్రభుత్వం రద్దు చేసిన 2.26 లక్షల ఇళ్లలో అర్హులైన వారుంటే వాళ్లకు మళ్లీ ఆ ఇళ్లు ఇస్తారా?

శ్రీ జి. దేముడు(చింతపల్లి)ః అధ్యక్షా, ఈ ఇళ్లకు సంబంధించి బిల్లు చెల్లింపు విషయంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ స్థాయి నుండి జిల్లా స్థాయికి వెళ్లిమళ్లీ డివిజన్ స్థాయికి తిరిగి రావడంలో చాలా జాప్యం జరుగుతున్నది. కాబట్టి డివిజన్ స్థాయిలోనే పేమెంట్ జరిగే విధంగా చర్యలు తీసుకుంటారా?

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః అధ్యక్షా, అచ్చెన్నాయుడు గారు అర్హులైన లాభోక్తలకు మంజూరు చేసిన ఇళ్లను తిరిగి వాళ్లకు ఇచ్చే అవకాశముందా అన్నారు. అచ్చెన్నాయుడు గారు కూడా ఇళ్లు కావాలని కోరుతూ పెట్టుకోవచ్చు. తప్పులేదు. ఎలిజిబిలిటీ వుంటే మంజూరు చెయ్యడానికి అభ్యంతరం లేదు.ఇక దేవుడు గారు అడిగినట్లు పేమెంట్ విషయంలో డివిజన్ స్థాయిలో చెల్లించే అంశాన్ని పరిశీల్తిస్తాము.

శ్రీ కె. అచ్చన్నాయుడుః అధ్యక్షా, మంత్రి గారు తెలివిగా మీ కోటా కింద మీరు కూడా పెట్టుకుంటే ఇళ్లు ఇస్తామని చెబుతున్నారు.మేము గతంలో ఎలిజిబుల్ పర్సన్స్ పేర్లను కలెక్టర్లకు డి.డి. ఆర్.సి. ద్వారా ఏవైతే ఇచ్చామో, వాటిలో ఏవైతే రద్దు చేశారో వాటిలో ఎలిజిబుల్ పర్సన్స్ వుంటే వారికి మళ్లీ ఇస్తారా అని అడిగాను.వారికి ఇవ్వమని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః అధ్యక్షా, వారికిచ్చిన కోటాలో వారు ఇళ్లు పెట్టుకోరట. ఎవరైతే ఎలిజిబుల్ పర్సన్స్ వున్నారో వారందరికీ ఇస్తాము.

శ్రీమతి పడాల అరుణః అధ్యక్షా, ఇప్పుడు గౌ.మంత్రి గారు దాదాపు మూడు లక్షల ఇళ్లను క్యాన్సిల్ చేశామని చెప్పారు.వాటిలో నా నియోజకవర్గానికి సంబంధించిక్యాన్సిల్ చేసినవి 400 ఇళ్లున్నాయి.వాటిలో లింటల్ లెవెల్, రూఫ్ లెవెల్ వరకు వున్న ఇళ్లు కూడా వున్నాయి. కట్టిన తరువాత బిల్లు వస్తుందన్న ఆశతో పేద ప్రజలు, వీటిని కట్టుకున్నారువారు పేమెంట్ కోసం ఎదురు చూస్తున్నారు. అలాంటి జెన్యున్ లబ్ధిదారులకు ఇళ్లు క్యాన్సిల్ చేయకుండా పేమెంట్ ఇచ్చే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే ఇక్కడచెల్లిస్తామని చెబుతారు. కాని అక్కడకి పోతే మాకు అటువంటి వుత్తర్వులు లేవని చెబుతున్నారు. ఇక్కడ చెబుతున్నది ఒకటి. ఆచరణలో ఒకటి వున్నది.అధికారులు ప్రాపకం కోసం అన్ని ఇళ్లు రద్దు చేశాం, ఇన్ని ఇళ్లు రద్దు చేశామని గొప్పలు చెప్పుకోవడం కోసం అలా చేస్తున్నారు.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః అధ్యక్షా, ఈ విషయమ్మై చాలా చర్చ జరిగింది. మళ్లీ నేను ఆ విషయాలపై మాట్లాడితే అది ప్రొలాంగ్ కావడం తప్ప వేరే ప్రయోజనం లేదు. ఈ విషయంలో ఇంతకంటే ఎక్కువ చెప్పలేను.

## మునిసిపాలిటీలలో వ్యర్థాలను నాశనం చేయు యంత్రాలు

ప్రశ్న నెం.203(164)

సర్వశ్రీ ఆనం వివేకానంద రెడ్డి(నెల్లూరు), ఆనం రామ నారాయణ రెడ్డి (రాపూరు)– గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారాః

అ. రాష్ట్రంలోని వివిధ మునిసిపాలిటీలలో వున్న చెత్తను నిర్మూలించడానికి యంత్రాలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా?

ఆ. అయితే అట్టి యంత్రాలను ఏర్పాటు చేయడానికి నెల్లూరు మునిసిపాలిటీకి అనుమతినిచ్చారా?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి(శ్రీ కోనేరు రంగారావు)ః**

అ. లేదండీ.

ఆ. లేదండీ.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః అధ్యక్షా, నమస్కారం. పెద్దాయన ఎందుకో ఏది అడిగినా లేదంటున్నారు. దాదాపు నేను ఏ క్వశ్చన్ అడిగినా లేదండీ అనే సమాధానం చెబుతున్నారు. అధ్యక్షా, దాదాపు రాష్ట్రంలోని మునిసిపాలిటీలన్నీ ర్యాపిడ్‌గా డెవలప్ అవుతుండడం వల్ల ఎక్స్‌టెన్షన్ ఏరియాస్‌లో చెత్త నిల్వలు పేరుకుపోతున్నాయి. డంపింగ్ యార్డ్స్‌లో చెత్తను ఎప్పటికప్పుడు తీసేసే పరిస్థితి లేదు. మన రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే 110 మునిసిపాలిటీలలో దాదాపు 75 మునిసిపాలిటీలలో డంపింగ్ యార్డ్స్ చాలా తక్కువగా వున్నాయి.అందువల్ల ఈ చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోయే పరిస్థితి వుంది.

మిస్టర్ స్పీకర్ః ప్రశ్న వేయండి. తొందరగా అడగండి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః అధ్యక్షా, ఇక మా నెల్లూరు మునిసిపాలిటీ విషయానికి వస్తేఇది దాదాపు 64 కిలో మీటర్లలో విస్తరించి వుంది. ఇంత పెద్ద విస్తీర్ణానికి కేవలం ఒకటే డంపింగ్ యార్డ్ వుంది. అది కూడా కేవలం ఒక పక్కనే వుంది. మిగతా ఏరియాస్ వాళ్లు చెత్తను ఎక్స్‌టెన్షన్ ఏరియాలో వేస్తున్నారు. ఈ చెత్తను యంత్రాల సహాయంతో మెన్యూర్ చేసే అవకాశముందా? ఎందుకంటే మాకు DFID ప్రాజెక్టు వుంది. అటువంటి ప్రాజెక్టు వున్న మునిసిపాలిటీలన్నింటిలోనూ ఈ యంత్రాలను సమకూరుస్తామని చెప్పడం జరిగింది. అంతే కాకుండా మాకు అధునాతనమైన జంతువధశాల ప్రాజెక్టు కూడా వచ్చింది. దానికి సంబంధించి బిల్డింగ్ కూడా సగం పూర్తి అయ్యింది. చెత్తను మెన్యూర్‌గా కన్‌వర్ట్ చేసేదానికోసం కార్కాస్‌ను కూడా శాంక్షన్ చేశారు. ఇందుకోసం సెంట్రల్ గవర్నమెంట్ ఫండ్స్ మాకు దాదాపు రు.60 లక్షలు కూడా శాంక్షన్ కానున్నట్లు సమాచారం . ఇటువంటి ప్రాజెక్టు కోసం మేము యంత్రాల సరఫరాకు సంబంధించిన క్వశ్చన్ అడిగాము. ఈ కార్కాస్ ద్వారా వంటగ్యాస్, అదేవిధంగా ఎరువులు తయారు చేసే అవకాశముంది. ప్రభుత్వం ఈ యంత్రాలను సమకూర్చినట్లయితేఅటువంటి దానిని మేము పెట్టుకునే అవకాశముంది.దీనికి మూలాధారమైన శ్లాటర్ హౌస్ ఆగిపోయింది. ఈ శ్లాటర్ హౌస్ కోసం దాదాపు రెండు కోట్ల రూపాయలు వచ్చే అవకాశం పోయింది. కార్పోరేషన్ కావలసిన మా నెల్లూరు మునిసిపాలిటీకిఈ ప్రాజెక్టు కూడా ఆగిపోయే పరిస్థితి వచ్చింది.అటువంటి అవకాశాలను మేము వదులుకోవలసిందేనా? దాదాపు నాలుగు సంవత్సరాలైంది. గతంలో మా జిల్లా కలెక్టర్‌గా అటువంటి ప్రతిపాదనలు చేపట్టిన వ్యక్తి ఇప్పుడు కమీషనర్ అయ్యారు. అదేవిధంగాఅప్పుడు వీటికి ఫౌండేషన్ వేసిన అప్పటి ముఖ్యమంత్రి ఇప్పుడు మాజీ ముఖ్యమంత్రి అయ్యారు.దాదాపు నాలుగేళ్లు గడిచినప్పటికి ఇది అలాగే ఆగిపోవలసిందేనా? రెండేళ్ల క్రితమే స్టార్ట్ కావలసిన ఈ ప్రాజెక్టు ఇంతవరకు స్టార్ట్ కాని పరిస్థితి ఏర్పడింది.ఇటువంటి పరిస్థితుల్లో మాకు యంత్రాలను సమకూర్చే విషయాన్ని పరిశీలించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగా రావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు పట్టణాలలోపారిశుధ్యం సమస్య ఎక్కువగానే వుంది. అందుకే ఈ పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టడానికి ప్రభుత్వం దగ్గర సిబ్బంది కొరత వున్నందువల్ల డ్వాక్రా గ్రూపుల ద్వారా మరియు గుర్తించబడిన సంఘాల ద్వారా ప్రైవేటీకరణ చేసి వారి దగ్గరున్న సిబ్బందిని తీసుకొని ఈ పారిశుధ్య కార్యక్రమాలను మంచిగా చేయించడం జరుగుతున్నది. ఇక నెల్లూరు జిల్లా మునిసిపాలిటీకి సంబంధించి గౌరవ సభ్యులు చెప్పారు.అక్కడ చెత్తాచెదారం వేయడానికి నర్కూరు రోడ్డు దగ్గర 6.6 ఎకరాల భూమి వుంది. అట్లాగే కల్లూరిపట్ల గ్రామం దగ్గర 28 ఎకరాల గ్రామం వుంది. ప్రస్తుతం చెత్తను అక్కడ వేస్తున్నారు.

ఉ.9.00

అక్కడ కూడా వేస్తున్నారు. ఇది చాలక ఇంకా కొంత ల్యాండ్ సేకరించాలని కలెక్టర్ గారికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. కాకుడుపల్లిలో 20 ఎకరాలు, గొట్టెపాలెం లో 20 ఎకరాలు, పడుగుపాడు లో 20 ఎకరాలు, బుజిబుజి – నెల్లూరులో 20 ఎకరాల భూమి మాకు కావాలని కలెక్టర్‌గార్కి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. అది పరిశీలనలో వుంది. అది రాగానే తప్పకుండా ఈ వేస్ట్ వేయడానికి తగినటువంటి స్థలాలు వుంటాయని మనవి చేస్తున్నాను.

అదే విధంగా నెల్లూరు మున్సిపాలిటీలో కబేళా గురించి గౌరవ సభ్యులు వివేకానంద రెడ్డిగారు అడిగారు. ఆ కబేళా ఖర్చు రూ. 1,11,10,000/- . మొదటి దశ రూ. 33 లక్షలు పెట్టి పూర్తి చేయడం జరిగింది. డిసెబంర్, 1999 లో నిర్మాణం మొదలు పెట్టి డిసెంబర్, 2000 లోపల మొదటి దశ పూర్తి అయింది. జనవరి 2001 లో పౌల్ట్రీ అండ్ మీట్ కార్పోరేషన్ ఎం .డి. దాన్ని తనిఖీ చేసి కొన్ని మార్పులు సూచించడం జరిగింది. ఆ మార్పులు మార్చి 2001లో పూర్తి అయ్యాయి. తర్వాత అక్కడ మిషనరీ స్థాపించడానికి 2001 లోనే పౌల్ట్రీ అండ్ మీట్ కార్పోరేషన్ ఎం .డి. గారు ఆర్డర్ చేయడం జరిగింది. పౌల్ట్రీ అండ్ మీట్ కార్పోరేషనే ఆ మిషనరీని ఇవ్వాలి, కాని ఇవ్వలేదు కాబట్టి అది పూర్తి కావడానికి కొంచెం ఆలస్యం అయింది. త్వరలోనే ఈ మిషనరీని తెచ్చి ఈ కబేళాను ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఆధునీకరించి పూర్తి చేస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. ఉదయభాను (జగ్గయ్యపేట): అధ్యక్షా, రాష్ట్రంలో అనేక పట్టణాలలో ప్రత్యేక కార్యక్రమాలు జరిగినపుడు గాని, విందులు జరిగినపుడు గాని అక్కడ ప్లాస్టిక్ డిస్పోజబుల్ గ్లాసులు, ప్లేట్లు ఎక్కువగా వాడడం అలవాటై పోయింది. వాడిన తర్వాత వాటన్నింటినీ కూడా రోడ్డు పక్కన పడేయడం వల్ల అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కావున వాటిని destroy చేయడానికి ఏదైనా నూతనంగా యంత్రాలను కనిపెట్టి వాతావరణాన్ని కాపాడడానికి చర్యలు తీసుకుంటారా? లేకపోతే రాబోయే రోజుల్లో పర్యావరణ పరిరక్షణకు ముప్పు వాటిల్లే ప్రమాదం వుంది. మున్సిపాలిటీలలో, పెద్దపెద్ద పట్టణాలలో ఈ డిస్పోజబుల్ గ్లాసులను, ప్లేట్లను డిస్ట్రాయ్ చేసి కంపోస్ట్ గా మార్చడానికి మార్గాలు కనుక్కోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం .ఎ .గఫూర్(కర్నూలు) : అధ్యక్షా, ఈ మున్సిపల్ కార్పోరేషన్స్‌లో గాని, మున్సిపాలిటీలలో గాని అర్బన్ ఏరియా చిన్నగా వున్నపుడు డంపింగ్ యార్డులను ఊరి అవతల పెట్టారు. ఇప్పుడు అర్బన్ ఏరియా డెవలప్ అయి బాగా ఎక్స్‌టెండ్ అయింది, దాని వల్ల ఈ డంపింగ్ యార్డ్స్ టౌన్స్, సిటీస్ లోపలికి వచ్చేశాయి. వాటి వల్ల విపరీతమైన వాయు కాలుష్యం ఏర్పడి కంపు కొడుతున్నాయి. ప్రజలు నివశించలేని పరిస్థితి వుంది. వీటిని బయటకు తరలించడానికి ల్యాండ్ అక్వైర్ చేయవలసి వుంటుంది. కాని ల్యాండ్ సేకరించడానికి మున్సిపాలిటీల దగ్గర నిధులు లేవు. దీనికి సంబంధించి మా సజెషన్ ఏమంటే, ఏదైనా యంత్రాలను పెట్టి ఆటోమేటిక్‌గా ఆ వేస్ట్‌ను ఫైర్ చేయడం వల్ల దాని నుంచి బయో ప్రొడక్ట్స్‌ను తీయడానికి అవకాశాలున్నాయి. ఏఏ నగరాలలో ఆవిధంగా చేయడానికి అవకాశాలున్నాయో పరిశీలించండి. ఒకవేళ ఆవిధంగా అవకాశం లేకుంటే ఊరి బయట ల్యాండ్ సేకరించడానికి డిఎఫ్ఐడి క్రింద నిధులు ఏమైనా వున్నాయా? టౌన్లలో, సిటీలలో వున్న ఆ వేస్ట్‌ను అంటిపెట్టినపుడు పొగ మేఘాలు ఏర్పడి విపరీతమైన కాలుష్యం ఏర్పడుతోంది. ఇది చాలా అర్జంట్ ఇష్యూ, దీని మీద గౌరవ మంత్రిగారు స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ టి. గురుమూర్తి రెడ్డి (పెందుర్తి): అధ్యక్షా, రాష్ట్రంలోని మున్సిపాలిటీల గురించి గౌరవ సభ్యులు వివేకానంద రెడ్డిగారు చెప్పారు. ముఖ్యంగా మా పెందుర్తి నియోజకవర్గంలో గాజువాక మున్సిపాలిటీకి సంబంధించి అసలు కంపోస్ట్ యార్డే లేదు. మున్సిపాలిటీకి సంబంధించి అక్కడ వున్న భూములను ఏమైనా దత్తత చేస్తున్నారా? మొన్న మాజిల్లా మంత్రి రామకృష్ణ గారు సమావేశం పెట్టినపుడు అందులో ప్రపోజల్ చేశాము. గాజువాక మున్సిపాలిటీ, అనకాపల్లి, భీమునిపట్నం మున్సిపాలిటీలు, అలాగే విశాఖపట్నం కార్పోరేషన్ ఇవన్నీ కలిపి వంద కిలోమీటర్ల సరౌండింగ్‌లో వున్నాయి. వీటికి సంబంధించి వంద ఎకరాల భూమిని

సేకరించి చెత్త వేయవేయడానికి  వేస్ట్ మేనేజ్‌మెంటు ప్రాజెక్టు ను టేకప్ చేస్తే బాగుంటుందని మంత్రిగారికి  మనవి చేస్తున్నాను. మా గాజువాక మున్సిపాలిటీలో కనీసం చెత్త వేయడానికి ప్లేస్ లేని పరిస్థితులున్నాయి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : సార్, ఈ కబేళా గాని, కార్కాస్ గాని ఒకదానికొకటి ఇంటర్ లింక్ . దాదాపు నాలుగు సంవత్సరాల నుంచి కూడా స్లాటర్ హౌస్ నిర్మాణంలో వుందని మంత్రిగారు అన్నారు. కాని అక్కడ ఒక్క బిల్డింగ్ తప్ప ఏమీ లేదు. మొదటి దశలో రూ. 33 లక్షల ఎస్టిమేట్స్‌తో బిల్డింగ్ కట్టారు. కాని మిషనరీ లోపలికి వెళ్లాలంటే ఇప్పుడు ఆ బిల్డింగ్‌ను పడగొట్టాలి. చాలా అస్తవ్యస్తంగా ఆ బిల్డింగ్ నిర్మాణం జరిగింది . ఆ బిల్డింగ్‌కు సంబంధించి దాదాపు పదమూడు పిల్లర్స్ రెయిజ్ చేయవలసి వుంటే కేవలం ఏడు పిల్లర్స్ మీదే బిల్డింగ్ కట్టడం జరిగింది. మిషనరీ లోపలికి తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తే ఏడు పిల్లర్స్ మీద కట్టిన ఆ బిల్డింగ్ మొత్తం పడిపోతుంది. నాలుగు సంవత్సరాల నుంచి సరైన బిల్డింగ్ నిర్మాణం గాని, ఎక్స్‌టెన్షన్ గాని ఇంకొకటి గాని చేయడం లేదు. దాన్ని పూర్తిస్థాయిలో చేయకపోతే కార్కాస్ ఇండస్ట్రీ పోయే పరిస్థితి వుంది. పది రోజుల క్రింద చెప్పాను. డ్వాక్రా మహిళలతో ట్రాక్టర్ల ద్వారా ఈ కార్యక్రమాన్ని చేస్తున్నామని మంత్రిగారు చెప్పారు. కాని అక్కడ డ్వాక్రా మహిళలు లేరు. వాళ్ల పేరుతో వేరే వాళ్లు చేస్తున్నారు, వీటన్నింటికీ కేంద్రబిందువు ఒక్కరే వున్నారక్కడ . ఈరోజు ఆ ప్రాజెక్టు పోయే పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు ఈ కార్యక్రమాలను చేయలేకపోతే వచ్చే వారు కూడా ఇదే పని చేస్తారు. ఈ ప్రాజెక్టు వస్తే నెల్లూరు కార్పోరేషన్ స్థాయికి పెరిగే అవకాశం వుంది. ఈ జంతు వధశాలను పూర్తి స్థాయిలో ఎప్పటిలోగా కడతారు? ఈ జంతు వధశాలకు సంబంధించి జరిగిన అక్రమ కట్టడం మీద ఏదైనా ఎంక్వైరీ వేస్తారా? దానికి బాధ్యులైన వారి మీద ఏమి చర్యలు తీసుకుంటారు? ఎందుకంటే మాకు ఒక ప్రాజెక్టు పోతుంది .

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఉదయభానుగారు మాట్లాడుతూ, విందులు, వినోదాలు జరిగినపుడు ప్లాస్టిక్ డిస్పోజబుల్ గ్లాసులను వాడిన తర్వాత బయట రోడ్డు మీద పడేస్తున్నారు, దాని వల్ల పర్యావరణ పరిరక్షణకు ముప్పు వాటిల్లుతోందని చెప్పారు. అయితే ప్రైవేటు సిబ్బంది ద్వారా గాని, మా సిబ్బంది ద్వారా గాని ఈ వేస్ట్‌ను అక్కడ వుంచకుండా తరలించడం జరుగుతోంది. ఈ వేస్ట్‌ను తీసుకెళ్లి ఊరికి దూరంగా వేయడానికి కావలసిన వెహికిల్స్ వున్నాయి. ప్రైవేటు వాళ్లను నియమించినా వారి దగ్గర కూడా వెహికిల్స్ వున్నాయి. అందుచేత దీన్ని పెద్ద ప్రమాదంగా పరిగణించడం లేదు. వాడిన తర్వాత పడేసే ఈ ప్లాస్టిక్ గ్లాసులను, పేట్లను తీసుకెళ్లే వాళ్లు చాలా మంది వున్నారు. కావున దాని వల్ల ప్రమాదమేమీ లేదు, ఒకవేళ ఏదైనా వుంటే పరిశీలిస్తాం . పెద్దలు, గౌరవ సభ్యులు వివేకానంద రెడ్డిగారు నెల్లూరు వ్యవహారం గురించి చెప్పారు. అక్కడ బిల్డింగును ప్లాన్ ప్రకారమే కట్టారు.

ఉ.9..10

మెషినరీ వస్తే దానిలోకి వెళ్లడానికి అవకాశం ఉంటుంది. దానిలో అవకతవకలు జరిగాయని అంటున్నారు. ఉంటే పరిశీలన చేస్తాము. తప్పకుండా త్వరలో ......

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: పరిశీలన చేసేది కాదు. మెషినరీ ఎలా లోపలికి వెళుతుంది?

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, వివేకానంద రెడ్డిగారు, నేను ఇంజనీర్లం కాదు. మాకు టెక్నికల్‌గా తెలియదు. ప్లాన్ ప్రకారం టెక్నీషియన్స్ ద్వారా టెక్నికల్‌గా జరిగింది. ఏదైనా అభ్యంతరం ఉంటే ఎందుకు చేశారని పరిశీలన చేస్తామని చెప్పాము. ఒక ప్లాన్ ప్రకారం కట్టారు. కబేళ ఫంక్షనింగ్ అయ్యేట్టు చేస్తామని తెలియ చేస్తున్నాను.

## బీడీ కార్మికులకు గృహాలు

L.A.Q. No.204 (662)

Sri Solipeta Ramalinga Reddy (Dommata) - Will the Minister for Labour & Employment be pleased to state:

a) Whether it is a fact that payment of bills for the houses constructed to beedi workers with the funds sanctioned by the Central Labour Welfare Minister has been stopped; and
b) If so, the time by which the arrears will be paid?

**SRI G. VINOD (MINISTER FOR LABOUR & EMPLOYMENT):**

a) No Sir.
b) Does not arise Sir.

శ్రీ ఎస్.రామలింగారెడ్డిః అధ్యక్షా, పొగచూరిపోతున్న బీడి కార్మికులకు సంబంధించింది. ఒకే ఒక కలం పోటుతో తెలంగాణా ప్రాంతానికి చెందిన 25 లక్షల మంది బీడి కార్మికుల ఇళ్లు కట్టుకోవాలనే చిరకాల స్వప్నాన్ని కుప్పకూల్చారు. బిల్లు నిలిపి వేశారని అన్నారు. మొత్తం తెలంగాణాకు గత ప్రభుత్వం కేంద్రప్రభుత్వం వాటాగా 25 వేల మంది బీడి కార్మికులకు ఇళ్లు మంజూరు చేసింది. ప్రభుత్వం చెప్పిన మాట మీద కట్టుబడి ఉంటుందని, బిల్సు వస్తాయనే ఆశతో ఇళ్లు నిర్మించారు. కొన్ని ఇళ్లు పూర్తిగా, కొన్ని ఇళ్లు సగం కట్టడం జరిగింది. హౌసింగ్ కార్పోరేషన్ వద్దకు వెళితే ఇళ్లు రద్దు చేశారు, బిల్లు లు చెల్లించమని చెబుతున్నారు. మా దొమ్మాట నియోజక వర్గంలో సిద్ధిపేట, రామాయంపేట, మెదక్‌లో కాని రోడ్డు మీద ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మనసు మార్చుకొని వారికి మంజూరైన ఇళ్లకు బిల్సు చెల్లించాలని కోరుతున్నాము. సమాజంలో పని విభజన జరిగినప్పుడు బీడి వృత్తి పుట్టింది కాదు. అన్ని వృత్తులలో దెబ్బతిన్న వారు బీడి కార్మికులుగా మారి కొత్త వృత్తి సమాజంలోకి వచ్చింది. వాస్తవంగా ఏ ప్రభుత్వం అయినా వారికి ఏ సహాయం కాని, సౌకర్యాలు కాని చేయలేదు. ప్రయివేటు ఫ్యాక్టరీ యాజమాన్యం వారి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. చేనేత కార్మికులందరూ బీడీ కార్మికులుగా మారిపోయారు. వారిలో చాలా మంది ఆత్మహత్యలకు, అకాల మృత్యువుకు గురయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి వారి ఇళ్లకు సంబంధించిన బిల్సు ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి(నిర్మల్) ః అధ్యక్షా, ఈ సమస్య చాలా తీవ్రమైంది. తెలంగాణా ప్రాంతంలో నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్, మెదక్, మహబూబ్ నగర్ కాకుండా వేరే జిల్లాల్లో కూడా బీడి కార్మికులు ఎన్నో సంవత్సరాలనుండి ఇళ్లు లేక పట్టణాలలో , గ్రామాలలో బ్రతుకుతున్నారు. ఎన్నికల కంటే ముందు గత ప్రభుత్వం పి.ఎఫ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి దాదాపు పది వేల ఇళ్ల వరకు శాంక్షన్ చేసినట్టుగా , మంజూరు లేకున్నా గత ముఖ్యమంత్రిగారు మీరు కట్టుకోండి మేము ఇస్తామని బలవంతంగా ఇళ్లు కట్టించడం జరిగింది. పాతవి తీసివేసి లెంటల్ వరకు కట్టి ఎండకు ఎండుతూ దుర్భరమైన పరిస్థితి ఎదుర్కొంటున్నారు. సిమెంట్ సప్లై చేసి, కొద్దో గొప్పో మార్క్ అవుట్ ఇచ్చారు. అవి శాంక్షన్ అయినట్టుగా భావిస్తున్నారు. తక్షణమే ప్రభుత్వం వారికి పేమెంట్ ఇవ్వాలని కోరుతున్నాను. లేదంటే వారు ఇబ్బందులపాలౌతారు. మా ప్రాంతాలకు వెళితే ప్రతి ఒక్కరూ వచ్చి పేమెంట్ ఇవ్వడం లేదని అడుగుతున్నారు. దయచేసి ముఖ్యమంత్రిగారు దీనిలో ఇన్‌వాల్వ్ అయి కేంద్రాన్ని ఒప్పించి బీడి కార్మికుల సమస్యలు తీర్చాలని, లేదంటే పది వేల మంది రోడ్డున పడతారని తెలియచేస్తున్నాను. తక్షణం ఈ సమస్యకు పరిష్కారం చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వి.సునీత లక్ష్మారెడ్డి(నర్సాపూర్)ః అధ్యక్షా, రాష్ట్రంలో గత ఏడాది బీడి కార్మికుల కోసం 20 వేల ఇళ్లు మంజూరు చేయడం జరిగింది. మెదక్‌లో 3,600 ఇళ్లు మంజూరు చేయడం జరిగింది. ఒక్కొక్కరికి రు.42 వేలు ఇవ్వడం జరుగుతుంది. అందులో రు.20 వేలు కేంద్రం నిధులతో మంజూరు అవుతున్నాయి. వారిలో కొందరు తమ స్వంత స్థలాల్లో ప్రభుత్వ నిబంధనల

మేరకు ఎమ్ఆర్ఓ సర్టిఫై చేస్తే కట్టడం జరిగింది. కాని వారు ఇళ్లు కట్టిన తరువాత బిల్లు ఇవ్వమని అన్నారు. ఎందుకంటే ఎమ్ఆర్ఓ సర్టిఫై చేసి పట్టా ఇచ్చిన చోట ఇళ్లు కట్టాలి కాబట్టి మీకు ఆ బిల్లులు చెల్లించమని అంటున్నారు. వారి స్వంత స్థలాల్లో కట్టుకుంటే ఎమ్ఆర్ఓ పట్టా సర్టిఫికెట్ ఇవ్వాలంటే వీలు కాదు. బీడీ కార్మికులంతా బిల్లు చెల్లించాలని కలెక్టరు దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఆ విధంగా కలెక్టరుగారు కేంద్ర ప్రభుత్వానికి లేఖ వ్రాయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుండి కొందరు పరిశీలకులు వచ్చి పరిశీలించి వెళ్లడం జరిగింది. కాని ఇంతవరకు బిల్సు ఇవ్వలేదు. ఇళ్లు కట్టిన తరువాత బిల్సు చెల్లించకపోవడం వల్ల బీడి కార్మికులు ఆర్థికపరమైన ఇబ్బందులతో బాధపడుతున్నారు. కాబట్టి బిల్సు చెల్లించే విధంగా ఆర్థిక పరిస్థితుల నుండి బయట పడే విధంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు(సిరిసిల్ల): అధ్యక్షా, బీడి కార్మికులకు కేంద్ర సంక్షేమ నిధుల నుండి డబ్బులు ఇచ్చి పెద్దయెత్తున వారి అవసరాలు పూర్తిగా తీర్చుకునే విధంగా నిధులు ఇస్తామని చెబుతున్నారు. ఆ విధంగా నిధులు వస్తున్నాయి. కాని దానికి సంబంధించిన అడ్మినిస్ట్రేషన్‌లో చాలా తీవ్రమైన లోపాలు కనపడుతున్నాయి. దానిని స్ట్రీమ్‌లైన్ చేయడానికి పీరియాడికల్‌గా రెవ్యూ చేయడానికి జిల్లా స్థాయిలో ఏదైనా యంత్రాంగం నిర్మాణం చేస్తుందా? దానిలో ప్రజాప్రతినిధులకు ప్రత్యేక జోక్యం పరిమితం ఏర్పాటు చేస్తుందా?

శ్రీ పి.శశిధర్ రెడ్డి(మెదక్): ఈ బీడి కార్మికులలో ప్రత్యేకంగా మహిళలు చేస్తారు. కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక మంది నాయకులు మహిళల కొరకు అనేక ప్రత్యేక పథకాలు చేస్తున్నామని చెబుతున్నారు. తెలంగాణాలోని మెదక్, నిజామాబాద్, కరీంనగర్ ప్రాంతాలలో బీడిలు చేసుకొని మహిళలు జీవనోపాధి కొనసాగిస్తున్న విషయం మీకు బాగా తెలుసు. గత ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లు కేంద్ర ప్రభుత్వం కేవలం టెక్నికల్ పాయింట్‌తో ఈ హౌసెస్‌ను క్యాన్సిల్ చేసిందా? లేకపోతే మూడు నాలుగు ఇళ్లు ఉన్న వారికి ఇచ్చినందుకు క్యాన్సిల్ చేసిందా? చెప్పాలని కోరుతున్నాను. పూర్తిగా ఇళ్లు నిర్మాణం అయిపోయి ఫైనల్ స్టేజిలో ఉన్నాయి. అందులో ఉండడానికి చాలా ఇబ్బందిగా ఉంది. తక్షణమే వాటికి సంబంధించిన బిల్సు ఇవ్వడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుతున్నాను.
ఉ.9.20

SRI G. VINOD : The scheme is basically sanctioned by both the Governments - Andhra Pradesh Government and Central Government. They have sanctioned about 20,000 + houses and out of which 11,000 houses have been grounded.

As far as payment pattern is concerned, the Central Government wanted to make payment after due verification of the houses which have been sactioned. They went into their own identification. This time the State Government wants to assist Central Government to see that the eligible people get the houses. This was sanctioned on 23rd of June and on 27th January this year. The sanction has to be done collectivelby both by Central Government and State Government, but the same has not been done accordingly. The report given by the State Government then was sent indicating the number of houses to be constructed. But the Central Government took an independent decision and got it verified on their own. On their own verification, they found the number of houses to be constructed are 1118.

As far as their point of assement is concerned, it needs to be reviewed. The State Government is taking appropriate steps to co-ordinate with the Government of India and see that the required number of houses are being sanctioned. Now, out of 20,000 houses, 11,500 have been grounded. They have all come up to lintel level. At that time, Government has released almost Rs.7.00 crores for the work we carried out as part of the share given by the State Government. The Central Government is now giving funds for completion of all these houses. Since there is a review to be carried out, it may take a month's time or so.

There is an action plan which has already been made out. Both the Governments are co-ordinating with each other. All the Collectors have been advised. A team is coming from the Central Welfare Ministry. Once it lands in Hyderabad, the Collectors and the concerned authorities from the Housing Department and also from the Collectors'office will co-ordinate with the Central Government Officials and make out an assessment and give appropriate sacntion and the appropriate funding process by both Central Government and State Government.

శ్రీ పి. జనార్ధన రెడ్డి (ఖైరతాబాద్)ః అధ్యక్షా, ఇప్పుడు నేను మీద్వారా మనవి చేసేదేమిటంటే బీడి కార్మికుల గురించి మనవిచేస్తున్నాను. వాళ్లు బీడీలు తయారుచేసిన తరువాత యాజమాన్యం టర్నోవర్ నుండి సెస్ డిడక్షన్ చేయడం జరుగుతుంది. ఆ సెస్‌ను సెంట్రల్ గవర్నమెంటు దగ్గర డిపాజిట్ చేస్తారు. దానితోనే గృహ నిర్మాణం కార్యక్రమం గాని, వెల్ఫేర్ కార్యక్రమాలు గాని చేయడం జరుగుతుంది. అయితే ఇప్పుడు సెస్ అనేది రాష్ట్ర ప్రభుత్వం తరపున బీడి కార్మికుల కొరకు ఎంత జమ చేసింది. దీనిలో గృహ నిర్మాణ కార్యక్రమం కొరకు సెంట్రల్ గవర్నమెంట్ వారు కొన్నిటిని ఐడెంటిఫై చేశారు. బీడీ కార్మికులకు హౌసింగ్‌ను ఐడెంటిఫై చేసేదానికి సెంట్రల్ గవర్నమెంట్‌కు ఏదైనా మిషనరీ వుందా? ఈ పాయింట్ గురించి చెప్పవలసిందిగా కోరుతున్నాను.

ప్రతి సంవత్సరము ఎర్నింగ్స్ వస్తాయి. బీడీ కార్మికుల కొరకు నిర్మించే ఇళ్లలో యూనిట్ కాస్ట్‌లో సెంట్రల్ గవర్నమెంట్ ఎంత సబ్సిడీ ఇస్తుంది? స్టేట్ గవర్నమెంట్ ఎంత సబ్సిడీ ఇస్తుంది? ఇప్పుడు వున్న సెంట్రల్ గవర్నమెంట్ సెస్ ఇయర్ వైజ్ ఎంతెంత కలెక్ట్ అయిందో 2002-03, 2003-04, 2004-05 ఈ మూడు సంవత్సరాలకు సెస్ ఎంత వసూలు అయినదో, సెంట్రల్ గవర్నమెంట్ ద్వారా అది మన రాష్ట్రానికి సరిగా వస్తుందా, లేదా అనేది మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ యస్. రామలింగారెడ్డి : సర్, ఒక చిన్న విన్నపము. ఇప్పుడు రాష్ట్రంలో మొత్తం 25 వేల వరకు బీడి కార్మికులకు ఇళ్లు మంజూరు అయినవి. దానిలో వెయ్యి ఇళ్లు గ్రౌండ్ అయినట్లు మంత్రిగారు చెప్పారు. ఇది కరెక్ట్ కాదు. వాస్తవంగా ఇక్కడ జరిగే పరిణామం ఏమింటే ఎవరో ప్రిన్సిపాల్ సెక్రటరీ వాళ్లు, వీళ్లు పంపిన నోట్ కాదు చదివేది. దయచేసి గ్రౌండ్‌లోకి వెళ్లి పరిశీలించాలి. బీడీ కార్మికుల మీద మనకు కక్ష సాధింపు ధోరణి పనికిరాదు. చాలామంది ఇప్పుడు ఆత్మహత్యల అంచున చేరారు. వారికి ఆశలు చూపించి ఇళ్లు కట్టుకున్న తరువాత అవి రద్దు చేయడం కరెక్ట్ కాదు. రాష్ట్రంలో వివిధ పథకాల పేరు మీద వేల కోట్ల రూపాయల కుంభకోణాలు జరుగుతున్నాయి. ఇరవై అయిదువేల బీడీ కార్మికులకు ఇళ్లు నిర్మించే పథకం మీద ఇంత పెద్ద రాద్ధాంతం వద్దని, వాళ్లకు మనమందరమూ వాళ్లకు ఖచ్చితంగా మంజూరైన ఇళ్లకు, కట్టుకున్న ఇళ్లకు పేమెంట్ చెయ్యాలి. దీనిలో వాస్తవం చెప్పేదేమిటంటే మనం విమర్శ చేయడం కాదు గాని రాష్ట్రం మొత్తం వాటా నుండిమెదక్ జిల్లాకు 3,700 ఇళ్లు మంజూరయ్యాయి. 15 కోట్లకు సంబంధించిన పథకాలలో రెండు కోట్లు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది. సెంట్రల్ గవర్నమెంట్ నుండి నయాపైస రాలేదు. ఈ పైసలు కూడా వారి పియఫ్ నుండి చాలా కట్ అవుతున్నాయి. వారికి పియఫ్ కార్డు లేదు, ఐడెంటిటీ కార్డు లేదు. ఏ సౌకర్యాలు లేవు. కనీసం ఇంత పెద్ద పరిశ్రమకు వారు చీకటి గదులలో బీడీలు వెలుతురు లేని చీకటి లోగిళ్లలో బీడీలు తయారు చేస్తున్నారు. వారికి కనీస సౌకర్యాలు కూడా ప్రభుత్వం నుండి ఇవ్వలేదు. ఈ విషయాలలో సెక్రటరీలు ఇచ్చే రిపోర్టుల కంటె వాస్తవాలను తెలుసుకొనే ప్రయత్నం చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

SRI G. VINOD : Sir, the subject raised by the Hon'ble Member Sri P.Janardhan Reddy relating to the total cost of the House is Rs.42,000/- per house. The Central subsidy portion is Rs.20,000/-, beneficiary contribution Rs.2,000/-, loan contribution by the beneficiary Rs.15,000/- and Rs.5,000/- is being provided by the State Government. So, the cost of each house is fixed at Rs.42,000/-.

As far as Cess is concerned, it is under the care of the D.G., Labour Welfare, Government of India. As regards the per centage they have collected and what we have to collect from them, I will give feed back on that. It will take about a month's time.

As far as Mr. Ramalinga Reddy's part of question is concerned, he stated that 20,000 houses have been sacntioned. Out of 20,500 houses, 11,500 have been grounded and it is a fact. It is a fact that 11,500 houses have been grounded.

As regards sanction on their personal inspection by the Government is concerned, it is 1118. But the fact remains that more than 50% of the houses have already been constructed. As far as identifying the individuals' getting their plots allotted are concerned, it has been collectively carried out by the Collector, MRO and the Central Teams. They have identified the beneficiaries of beedi workers. They have taken each fact into consideration. What is their income. What is the kind of practice which goes into allotment. They have all done after due verification. They have allotted these lands to the concerned beedi workers and the balance which is to be done as far as development by the Central Government is concerned is under active consideration.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు దీనిపైన ఇంకా చాలా వుంది. ఇప్పుడు మినిష్టరు గారు లాస్ట్ టైం LAQ వచ్చినప్పుడు దీనిపైన ఒక మీటింగ్‌కు పిలుస్తామని నిర్ణయం చేశారు. The meeting will be held in my Chamber. కాబట్టి ఈ ఇస్యూ పైన కాంప్రెహెన్సివ్‌గా, బీడీ కార్మికుల సమస్యలపైన నా ఛాంబర్‌లో మీటింగ్ పెడదామని మినిష్టరు గారు ఎస్యూరెన్స్ ఇచ్చారు. వెల్ఫేర్ కార్యక్రమాలు హౌసింగ్‌లో ఒక భాగం కాబట్టి further discussions will be held there.

శ్రీ పి. జనార్థనరెడ్డి : అధ్యక్షా, మీరు మీ ఛాంబర్‌లో మీటింగు పెట్టడం చాలా బాగుంది. కాని బీడీ కార్మికులకు మినిమం వేజెస్‌ను అమలుచేయక పోవడం వలన వారు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా మహిళా కార్మికులు. దీనిపైన మీరు ప్రత్యేకంగా మీటింగ్ పెట్టడం చాలా సంతోషకరమైన విషయం. కాని సెస్ అనేది చాలా ముఖ్యం. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నుండి సెస్ పోతుంది. ఆ సెస్ ఎంత వసూలవుతుందో జవాబు ఇవ్వడానికి కూడా ఆఫీసర్లకు నెల రోజులు పడుతుంది. అంటే దీనిని బట్టి బీడీ కార్మికుల మీద ఎంత నెగ్లిజెన్స్ వుందో అర్థమవుతుంది. కావున ఈ సెస్ అనేది చాలా ముఖ్యం. వాళ్లు చేసే టర్నోవర్ మీద సెస్ వసూలవుతుంది కాబట్టి ఈ సెస్ అనేది చాలా ముఖ్యం.

శ్రీ యం.ఎ. గఫూర్ : అధ్యక్షా, మేము ప్రాక్టికల్‌గా ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి మీకు చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ : మీటింగ్ అంటే కాదంటే ఎలాగండి.

శ్రీ పి. జనార్థన రెడ్డి : ఈ సెస్ ఎంత అవుతుందో రిపోర్టు మీరు తెప్పించండి. సెంట్రల్ గవర్నమెంట్ నుండి వెల్ఫేర్ ఫండ్ ఎంత వస్తుంది, స్టేట్ గవర్నమెంట్ ఎంత సబ్సిడీ ఇవ్వాలి. 20 వేలు సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చినప్పుడు స్టేట్ గవర్నమెంట్ ఇచ్చిన ఐదు వేలు అది లోనా, సబ్సిడీనా? కావున స్టేట్ గవర్నమెంటు కూడా ఇంకా పెంచాలి. కాబట్టి ఇవన్నీ మీరు తెప్పించుకోండి. సెంట్రల్ గవర్నమెంట్ అధికారులను కూడా పిలిపించండి. మీ దగ్గర వీటన్నింటి గురించి చర్చించండి.

శ్రీ యం.ఎ. గఫూర్ : అధ్యక్షా, హౌసింగ్‌కు సంబంధించి నేను బీడీ ఇండస్ట్రీ వున్న వూరు నుండే వచ్చాను. లబ్దిదారులను ఎంపిక చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇండస్ట్రీలో వున్న వర్కర్స్‌ను గ్రౌండ్‌లో వున్న లేబర్ ఆఫీసర్స్‌కి తెలుసు. వారు మాత్రమే వారందరినీ ఐడెంటిఫై చేసి రాస్తారు. కాని బీడీ కార్మికుడు కార్డు హోల్డర్ అయివుంటేనే అతనికి పి.యఫ్ లోన్ ఇస్తామని సెంట్రల్ గవర్నమెంటు వారు అంటున్నారు. ఇప్పుడు ఇండస్ట్రీలో జరుగుతున్నదేమిటంటే బీడీ ఓనర్స్ ఎవరూ పియఫ్ కట్టరు. ఐదు వేల మంది వుంటే 500,200 కడుతున్నారు. కాబట్టి నిజమైన లబ్దిదారులకు అన్యాయం జరుగుతుంది. స్టేట్ గవర్నమెంట్‌కు సంబంధించిన లేబర్ డిపార్టుమెంట్ వారు ఐడెంటిఫై చేసి వారికి ఐడెంటిటీ కార్డు ఇస్తే బాగుంటుంది. దానిని బేస్ చేసుకొని ఇళ్లు ఇప్పించాలని ఒప్పించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః దయచేసి కూర్చోండి, మినిష్టరు గారు మీటింగ్ కూడా కన్వే చేశారు. మీటింగు కూడా పెడదామంటే ఇక్కడ మాట్లాడతామంటే ఎలాగండీ?

SRI G. VINOD: The suggestion given by Sri Gafoor - we will certainly get it examined. As far as Cess is concerned, it is an important portion.I will get it verified from the Central Government as to exactly what is the amount to be collected. I will not take even one month's time. As regards beedi workers, it a natural fact that we have a personal concern on their welfare. We are taking all care. What has happened in the last Government and whatever issues which have not been attended will be very clearly attended now. This may take a month's time. We will give a practical picture on how many houses have been grounded to the people actually. We will again get it verified and give you feed back.

## వేసవి సెలవులలో ప్రత్యేక తరగతులు

ప్రశ్న నెం. 205(255 ఎ)

శ్రీ టి. వెంకట రావు (గుంటూరు -2)- గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజెస్తారా:

అ. కొన్ని కళాశాలలు ఇండర్మీడియేట్ బోర్డు ఆదేశాలను పట్టించుకోకుండా వేసవి సెలవులలో నియత కాలికంగా ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, ఆ కళాశాలలపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు)**

అ. కొన్ని ప్రయివేటు అనెయిడెడ్ జూనియర్ కళాశాలలు వేసవి సెలవల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశాయి. హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి వంటి ప్రదేశాలలో కొన్ని ప్రైవేట్ అనెయిడెడ్ జూనియర్ కళాశాలలు వేసవి సెలవలలో కూడా ఇంటర్మీడియేట్ విద్యార్థుల కోసం తరగతులు నడుపుతున్నాయని ఫిర్యాదు చేస్తూ విద్యార్థుల, విద్యార్థి సంఘాల నుండి కొన్ని వినతి పత్రాలు అందాయి.

ఆ. 20005 విద్యా సంవత్సరానికి వార్షిక కార్యక్రమ క్యాలెండరును అనుసరించవలసిందిగా రాష్ట్రంలోని జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లందరికి తెలియపరుస్తూ వారి ప్రయత్నాలను ఇంటర్మీడియేట్ బోర్డు నిరోధించింది. పై ఆదేశాలను ఉల్లంఘించినట్లయితే, కళాశాలల గుర్తింపును రద్దు చేయడంతోపాటు ఆయా యాజమాన్యాలపై కఠిన చర్య తీసుకోవడమవుతుంది. జూనియర్ కళాశాలలో వేసివి సెలవులను పాటించడంతోబాటు ఇంటర్మీడియేట్ బోర్డు నిర్దిష్టపరచిన విద్యా విషయక షెడ్యూలును అనుసరించేటట్లు, వేసవి సెలవులలో ఇంటర్మీడియేట్ తరగతులను నిర్వహించకుండా ఉండేట్లు చూడవలసిందిగా ప్రాంతీయ తనిఖీ అధికారులందరినీ ఆదేశించడమయింది.

శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వర రావు: అధ్యక్షా, ఇంటర్మీడియేట్ చదువుతున్నటువంటి విద్యార్థులకు వేసవి సెలవల్లో తరగతులు నిర్వహిస్తున్న తీరు చాలా ఆక్షేపనీయం. ఎంసెట్ గురించి ఈ క్లాసులు నడుపుతున్నారు, ఈ విధానం వ్యర్థమని గుర్తించవలసిన అవసరం ఉంది. ప్రైవేట్ కళాశాలలో వసూలు చేస్తున్నటువంటి ఫీజు, మధ్య తరగతి వాళ్ల దగ్గర నుండి వసూలు చేసి ఆ కుటుంబాలను ఇబ్బంది పెడుతున్నారు. పేపర్లలో అడ్వర్టైజ్‌మెంట్స్ కి కొన్ని కోట్ల రూపాయలు ఈ పిల్లల దగ్గర వసూలు చేసి యాడ్స్ ఇస్తున్నారు. ఈ విధానాన్ని ప్రభుత్వం గుర్తిస్తుందా అని అడుగుతున్నాను. ఈ విధంగా కాకుండా ఇంటర్మీడియేట్ కోసం పరీక్ష కండక్ట్ చేసేటప్పుడే ఒక రోజు ఎక్స్‌టెండ్ చేసి ఎంసెట్‌కి సమాంతరంగా ఇంకొక పరీక్ష పెడితే ఎంసెట్ అక్కరలేదు. ఇందులో ఏ రకమైన ఇబ్బందులు ఉండవని తెలియజేస్తున్నాను. రెండవది, కార్పొరేట్ కాలేజీలలో నియంత్రణ లేకుండా పది వేలు,

ఇరవై వేలు, ముప్పై వేలు, నలభై వేలు ఫీజులు వసూలు చేసే విధానానికి ప్రభుత్వం అడ్డుకట్ట వేయవలసిన అవసరం ఉంది. ఈ విధంగా ఒక నియంత్రణ తీసుకొచ్చి 5 నుండి 8 వేల కంటే ఎక్కువగా ఫీజులు వసూలు చేసే వారి పై కఠిన శిక్ష విధించే అవకాశం ఏమైనా ప్రభుత్వానికి ఉందా అని అడుగుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు: అధ్యక్షా, ఎంసెట్ విధానం గురించి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవలసి ఉంది. దీని గురించి చర్చ జరిపి నిర్ణయం తీసుకుంటామని అంతకు ముందు సాంకేతిక విద్యా శాఖా మంత్రి గారు కూడా తెలియజేశారు. ఎంసెట్ కంటిన్యూ చెయ్యాలా అక్కరలెద్దా అనే విషయం పై చర్చ జరుగుతుంది. దాని మీద నిర్ణయం తొందరలోనే తీసుకుంటాం. అలాగే వేసవి సెలవల్లో క్లాసెస్ నడుపుతున్న కొన్ని కాలేజీలపై యాక్షన్ తీసుకున్నాం. లాస్ట్ ఇయర్ 9 కాలేజీలకు నోటీసులు ఇష్యూ చేయడం జరిగింది. హైదరాబాద్‌లో 8 కాలేజీలకి, మహబూబ్ నగర్‌లో 1 కాలేజీకి నోటీసులు ఇవ్వడం జరిగింది. ప్రాంతీయ తనిఖీ అధికారులు ఆయా జిల్లాలలో ఉన్న కన్సర్న్ వాళ్లకు నోటీసులు ఇచ్చి, సమ్మర్ హాలీడేస్‌లో క్లాసెస్ జరగకుండా చూస్తున్నారు. వచ్చిన ప్రాబ్లం ఏమిటంటే, ఎంసెట్ ఎగ్జామ్స్‌కి, ఐ.ఐ.టి కోచింగ్‌కి పిల్లలను అభివృద్ధి చెయ్యాలని తల్లిదండ్రులే క్లాసెస్ పెట్టమంటున్నారు అందుకని ఇంటర్మీడియేట్ బోర్డు యాక్షన్ తీసుకోలేకపోతుంది. ఇవన్నీ రెవ్యూ చేసి, అన్నీ పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వర రావు : అధ్యక్షా, ఎంసెట్ వ్రాసిన ప్రతి విద్యార్థికి ఈనాడు సీటు వస్తుంది. కాబట్టి ఇంత ఎక్సర్‌సైజ్ అవసరం లేదని మనవిచేస్తున్నాను. ఇది ఒకసారి అందరూ ఆలోచించాలి. మధ్య తరగతి కుటుంబాల నుండి వేలకు వేలు ఫీజు వసూలు చేసి, కోట్లాది రూపాయల డబ్బుని యాడ్స్‌కి ఖర్చుపెడుతున్నారు. అయిదారు వేలు మాత్రమే వసూలు చేసేలా ఫీజ్ స్ట్రక్చర్ తీసుకురావలసిన అవసరం ఉంది. దీనిని గుర్తించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన ఫీజ్ స్ట్రక్చర్ గురించి తప్పకుండా ఆలోచిస్తాం. తప్పకుండా దాని మీద నియంత్రణ ఏర్పాటు చేస్తామని మనవి చేస్తున్నాను. వేసవి సెలవల్లో క్లాసులు జరపాలా, వద్దా అనే విషయం పై చర్చ జరుగుతుంది. తొందరలోనే తగు నిర్ణయం తీసుకుంటాం. ఇంజనీరింగ్ కాకుండా మిగతా స్ట్రీమ్స్ ఉన్నందువల్ల ఎంసెట్ పెట్టవలసిన అవసరం ఉంది. ఈ విషయం పై చర్చ జరుగుతుంది. నిర్ణయం త్వరలో తీసుకుంటాం.

శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వర రావు: అధ్యక్షా, ఎప్పుడైడే ఇంటర్మీడియేట్ ఎగ్జామ్స్ జరుగుతాయో, అప్పుడు ఒక రోజు ఎక్స్‌టెండ్ చేసి ఎంసెట్‌కు సమాంతరంగా మరొక టెస్ట్ పెడితే బాగుంటుంది. యాడ్స్ విషయానికి వచ్చేసరికి ఇంత ఎక్సర్‌సైజ్ చేయవలసిన అవసరం ఉందా?

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు: అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగిన విషయాలకు ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

## వ్యవసాయ పంపు సెట్లకు విద్యుచ్ఛక్తి సరఫరా

ప్రశ్న నెం. 206(228)

సర్వశ్రీ నోముల నర్శింహయ్య(నక్రెకల్), పాటూరి రామయ్య(గిద్దలూరు), తమ్మినేని వీరభద్రం(ఖమ్మం), ఎం.ఎ.గఫూర్, జూలకంటి రంగారెడ్డి(మిర్యాలగుడ), కొలక లక్ష్మణ మూర్తి(నాగూరు), యం. నర్సింహ(ఇబ్రహీంపట్నం), కట్టా

వెంకటనర్సయ్య(మధిర), సున్నం రాజయ్య – గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారంతెలియజేస్తారా:

అ. వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ సరఫరా చేసేందుకు అనేక దరఖాస్తులు పెండింగులో ఉన్న విషయం వాస్తవమేనా?
ఆ. అయితే, అందుకు గల కారణాలేమిటి? పెండింగులో ఉన్న దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకున్న చర్య ఏమిటి?

**ముఖ్యమంత్రి తరపున ఆర్థిక మరియు శాసన వ్యవహారాల శాఖామాత్యులు (శ్రీ కె. రోశయ్య)**

అ. అవునండి.
ఆ. వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ సరఫరా చేసేందుకోసం 31.5.2004 నాటికి 3,32,265 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. అవుట్ అఫ్ టర్న్ ప్రాతిపదికన పంపుసెట్లకు సర్వీసు కనెక్షన్లను విడుదల చేసేందుకోసం తత్కాల్ పథకం క్రింద రిజిస్టరయిన దరఖాస్తుల నుండి 50,000 సర్వీసులను ఈ సంవత్సరరలో విడుదల చేయాలని ప్రతిపాదించడమయింది.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, మేము అడిగినటువంటి ప్రశ్నకు మంత్రి గారు సమాధానం చెబుతూ మూడు లక్షల ముప్పై రెండు వేల రెండు వందల అరవై అయిదు దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని చెబుతున్నారు. కొత్తగా ఈ సంవత్సరం కనెక్షన్స్ ఇస్తామని చెబుతున్నారు. ఇరిగేషన్ని, అగ్రికల్చర్కి చాలా ప్రాధాన్యత ఇస్తామని ఈ ప్రభుత్వం పదే పదే చెప్తుంది. మూడు లక్షల ముప్పై రెండు వేల మంది రైతులు కరెంట్ కనెక్షన్స్ పంప్ సెట్లకు కావాలని దరఖాస్తు పెట్టుకుంటే యాభై వేల మందికి ఇచ్చారు, మిగతా వారికి ఎప్పుడు ఇస్తారు?
ఉ.9.40

ఈ మధ్య కాలంలో ప్రాజెక్టుల క్రింద గల రైతులు కూడా నీరు లేకపోవడం వల్ల, వ్యవసాయం చేసుకునే పరిస్థితులు లేక, చాలా మంది రైతులు బోర్స్ వేసుకుని, పంప్సెట్స్ కోసం దరఖాస్తులు పెట్టుకున్నారు. వేల రూపాయలు తత్కాల్ పథకం క్రింద డబ్బు కట్టారు. ప్రతి రోజు ఎలక్ట్రిసిటీ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. వారందరికీ కనెక్షన్స్ ఇస్తేనే, కొద్దో గొప్పో వ్యవసాయం చేసుకునే అవకాశం ఉంటుంది. ఓవర్ లోడ్ అయి, చాలా మంది రైతులు ఇబ్బంది పడుతున్నారు.తెలిసో, తెలియకో కొందరు రైతులు వ్యవసాయం చేసుకోవాలని, అనాథరైజ్డ్గా కనెక్షన్స్ తీసుకుని, వ్యవసాయం చేసుకోవడం జరుగుతోంది. ఇరిగేషన్కు చాలా ప్రాధాన్యత ఇస్తున్నారు కనుక దీనిని ప్రత్యేకంగా ఆలోచించి, ఎంత మంది అయితే కరెంటు కావాలని, పంప్సెట్లకు గాను దరఖాస్తులు పెట్టుకున్నారో, మొత్తం అందరికీ కరెంటు కనెక్షన్స్ ఇచ్చి, రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంది. నీరు లేక, కరెంటు సప్లయ్ లేక రైతులు ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. దీనిని ప్రత్యేకంగా ఆలోచించాలి. వారికి రెగ్యులరైజ్ చేసి, వ్యవసాయం చేసుకోడానికి కావలసిన విధంగా కావలసిన మెటీరియల్ను అందచెయ్యవలసిన అవసరం ఉంది. దీని విషయంలో తగిన శ్రద్ధ తీసుకుని వారికి న్యాయం జరిగేట్లు చూడాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, ఈ సమస్య ఆల్మోస్ట్ ప్రతి రోజు ఈ మధ్యన చర్చకు వస్తోంది. నేను నిన్న కూడా జవాబు చెప్పాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఇ. దయాకర రావు(వర్ధన్నపేట)ః సరైన జవాబు చెప్పలేదు.

శ్రీ కె. రోశయ్య: దేవేందర్ గౌడ్ గారు తొమిదిన్నర సంవత్సరాల పాటు పరిపాలన చేశారు. వారి కాలంలో చేసిన బాగు ఉంటే దానిని చెడగొట్టడం లేదు. నేను వారిని ప్రశ్న అడుగుతాను. మంత్రిగా నేను ప్రశ్న వెయ్యకూడదుకానీ స్నేహితుడిగా అడుగుతున్నాను. ఇన్ని లక్షల పెండింగ్ అప్లికేషన్స్ పేరుకునే వరకూ ఏం చేస్తున్నారు తొమ్మిదిన్నర సంవత్సరాలుగా. నేను చెప్పాను 2000-01 సంవత్సరం మొత్తం మీద ....

శ్రీ ఇ. దయాకర రావు: ఒక్క కనెక్షన్ కూడా తీసెయ్యలేదు.

శ్రీ కె. రోశయ్య: వినే ఓపిక ఉండాలి. 6660 కనెక్షన్స్ మాత్రమే ఇచ్చి, 6 లక్షలు అనుకోండి, 6 కోట్లు అనుకోండి, మొత్తం ఇచ్చాము అనుకోండి అంటే ఏం చేశారు? 2001-02లో 9846 కనెక్షన్స్ మాత్రమే ఇచ్చి, ఈ రోజు వారు అడుగుతున్నారు., ఉన్న పెండింగ్ కనెక్షన్స్ ఎందుకు ఇవ్వరు, ఇచ్చేయండి అంటారు. ఇవ్వాలని కోరడం వేరు. ఇవ్వడం వేరు. నోముల నర్సింహయ్య గారు, పాటూరి రామయ్య గారు, రంగారెడ్డిగారు, గఫూర్‌గారు, లక్ష్మణ మూర్తిగారు, రాజయ్యగారు ఇతరులు ఇంత మంది వేసిన ప్రశ్న ప్రాధాన్యతను నేను గుర్తించక పోలేదు. నేను కూడా వారితో ఏకీభవిస్తున్నాను. రైతాంగం వ్యవసాయం కోసం నదీ జలాలు ఎటూ లేని పరిస్థితిలో, భూగర్భ జలాలయినా తెచ్చుకుని, వ్యవసారుం చేసుకోడానికి పెట్టుబడులు పెట్టి, బోర్స్ వేసుకుని, మోటార్ కనెక్షన్స్ పెట్టుకున్నారు. ప్రభుత్వం అర్థం చేసుకోకపోలేదు. అర్థం చేసుకున్నా, మిగతా అవకాశాలుకూడా చూడాలి. ఒక్కరికి కనెక్షన్ ఇవ్వాలంటే క్రొత్తగా లైన్స్ వెయ్యడం ఉండవచ్చు. ట్రాన్స్‌ఫార్మర్ కెపాసిటీ చూడాలి. ఓవరాల్ కమిట్‌మెంట్స్ ఉంటాయి. ఫేజ్డ్ ప్రోగ్రామ్‌లో తీసుకుంటాము. పదే పదే చెబుతున్నాము. విద్యుత్ రంగం డిస్ట్రాయ్ కాకుండా జాగ్రత్తగా చూసుకుంటూ, ఉచిత సరఫరా చెయ్యాలి. ఉచితం అనే పేరుతో కంట్రోల్ లేకుండా, లెక్క లేకుండా, మొత్తం తలుపులు తెరచి, కనెక్షన్స్ పెట్టుకోమంటే, మొత్తం ఒకే రోజులో కుప్పకూలిపోతుంది.పవర్ కాదు చీకటి వస్తుంది. సిస్టమ్‌ను దృష్టిలో పెట్టుకుని ఆలోచిస్తాము. ఇప్పటికి గల పంప్‌సెట్స్ మాత్రమే కాకుండా 8 మాసాలలో 50 వేల పంప్‌సెట్స్‌కు కనెక్షన్ ఇవ్వడానికి నిర్ణయించాము. వచ్చే సంవత్సరం మరొక 50 వేలకు ఇస్తాము. ఈ విధంగా ఒక సిస్టమ్ ద్వారా మూల మూలకు మన డిమాండ్‌ను మీట్ చేసే అవసరం ఉంటుంది. చాలా కాలం నుంచీ అంటే 1990-91లో అంతకు ముందు నుంచే పెండెన్సీ ఉంది. పెండెన్సీని క్లియర్ చెయ్యడానికి ఎప్పుడూ ఒక సిస్టమ్ ఉంటుంది. నిన్న నేను చెప్పాను. 1989 నుంచీ 1994 వరకూ 5 సంవత్సరాలలో 5 లక్షల 69 వేల పంప్‌సెట్స్‌కు కనెక్షన్ ఇచ్చాము. లెక్క వెయ్యండి సంవత్సరానికి ఎంత అనేది. తొమ్మిదిన్నర సంవత్సరాల కాలం తెలుగు దేశం పార్టీ పరిపాలన చేసింది. ఈ కాలంలో 7 లక్షల 3 వేల పంప్‌సెట్స్‌కి మాత్రమే ఇచ్చారు.అంతకంటే ఇవ్వలేని పరిస్థితిలో వారు ఈ రోజున ఒకేసారి 3 లక్షలకు పైగా కనెక్షన్స్ సాయంత్రానికల్లా ఇవ్వండి, మొత్తం ఇబ్బంది పడుతున్నారు అని జాలిగా చెప్పే మాటలు ఆచరణ సాధ్యం కాదు.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ ఇ. దయాకర రావు: అధ్యక్షా, ...

శ్రీ కె. రోశయ్య: ఆరు సంవత్సరాల నుంచీ ఒక రైతు కనెక్షన్ తీసుకున్నా, ఒక పోల్ కానీ వైర్ కానీ, మ్యాచింగ్ మెటీరియల్ కానీ ఇవ్వలేదు. సర్వీస్ వైర్ మీద 5 లక్షల పంప్‌సెట్స్ నడుస్తున్నాయి. వారందరికీ సర్వీస్ వైర్స్, పోల్స్ ఇవ్వాలి. గతంలో నిర్వహించిన తీరు, ఉండవలసిన రీతిలో లేకపోయిన వాటిని సర్దుబాటు చెయ్యాలి. క్రొత్తగా కనెక్షన్స్ ఇవ్వాలి. మాకు అవకాశం ఉండి .........

(ఇంటరప్షన్స్)

శ్రీ ఇ. దయాకర రావుః సభకు తప్పుడు వివరాలు ఇస్తున్నారు. నాకు అవకాశం ఇవ్వండి. రోశయ్యగారు ఇట్లా చెబుతారని అనుకోలేదు. ఏం చెబుతున్నారు?

మిస్టర్ స్పీకర్ః మీరు కూర్చోండి.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, శాసన సభ్యులు మాట్లాడవలసిన భాషా? ఒక పద్ధతి ఉంటుంది. నిన్న దొంగ లెక్కలు అన్నారొకరు. ఇప్పుడు అంతా తప్పుడు లెక్కలు అంటున్నారు. ఏం పద్ధతండీ?

( తెలుగుదేశం పార్టీ సభ్యుడు శ్రీ ఇ. దయాకర రావు నుండి అంతరాయం)

వారికి అవకాశం ఇవ్వకపోతే తప్పుడు లెక్కలంటారా? ఎక్కడ నేర్చుకున్నారు? ఏ స్కూల్‌లో నేర్చుకున్నారు? ఏం మార్కులు వేశారు? ప్రజలే వారికి మార్కులు వేశారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఇ. దయాకర రావుః అవకాశం ఇవ్వండి. తప్పుడు లెక్కలేమిటో చెబుతాము.

మిస్టర్ స్పీకర్ః కూర్చోండి. మంత్రి గారు మాట్లాడేటప్పుడు ఇంటర్‌ఫియర్ కాకండి. వినండి. కూర్చోండి.

శ్రీ ఇ. దయాకర రావుః అవకాశం ఇవ్వండి. తప్పుడు లెక్కలేమిటో చెబుతాము. ఎట్లా పడితే అట్లా మాట్లాడతారా? పది సంవత్సరాలు వారిని దూరం చేశారు.

శ్రీ కె. రోశయ్యః ప్రశ్న వేసిన గౌరవనీయులైన సభ్యులున్నారు. వారి ప్రశ్నకు సమాధానం చెబుతున్నాను. మధ్యలో ఒక గౌరవనీయులైన సభ్యుడు లేచి, '' మీరు జవాబు చెప్పక్కర లేదు, అడగక్కర లేదు, మొత్తం నేనే శాసన సభలో శాసిస్తాను'' అనే విధానం మంచిది కాదు. వారి టర్న్ వచ్చినప్పుడు అడగమనండి. నేను చెప్పకపోతే నిలదీయమనండి. బొత్తిగా ఓపిక లేకపోతే ఎట్లా?

శ్రీ ఇ. దయాకర రావుః వారెట్లా మాట్లాడుతున్నారు? వారి భాష ఏమిటి?

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్యః ఈ అదిలింపులు, బెదిరింపులు, కేకలు అన్నీ చేస్తే, వారి మాట వింటామని అనుకుంటున్నారేమో? సభలో సక్రమంగా ప్రవర్తించడం నేర్చుకోవాలి. సభా మర్యాదలు నేర్చుకోవాలి.

( తెలుగు దేశం పార్టీ సభ్యుడు శ్రీ ఇ. దయాకర రావు నుండి అంతరాయం)

ఇది మర్యాదా? దేవందర్‌గౌడ్‌గారూ చెప్పండి. ఇది మర్యాద అంటే ఊరుకుంటాను.

మిస్టర్ స్పీకర్ః దయాకర రావుగారూ కూర్చోండి. ట్బొ ఝ్బు ఛిజ్బూటజీజడ

( సి.పి.ఎం, సి.పి.ఐ పార్టీల సభ్యుల నుండి అంతరాయం)

ప్లీజ్ కూర్చోండి. గం.9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీ. రెండవది, మంత్రిగారు రోశయ్యగారు మాట్లాడేటప్పుడు చెప్పేది వినండి. విన్న తరువాత ఫర్దర్‌గా అడగాలంటే అవకాశం కోసం డొం జ్బిర్భ్టిౌ ట్బజీట్ఫ. మంత్రిగారు మాట్లాడేటప్పుడు '' నాకు అవకాశం ఇవ్వండి, తప్పులు'' అనడం సరి కాదు. మళ్లీ మీకు అవకాశం వచ్చినప్పుడు అడగండి. రోశయ్యగారు సీనియర్ మెంబర్. మంత్రి. సీనియర్ మంత్రిగా వారు సభకు అడ్వైజ్ ఇస్తున్నారు. సలహా ఇస్తే దయచేసి పాటించండి. రంగారెడ్డిగారూ, మీ సప్లిమెంటరీ ఏమిటి?

ఉ 9.50

శ్రీ జూలకంటి రంగారెడ్డి:- తత్కాల్ స్కీములో డబ్బులు కట్టినట్లయితే తక్షణమే కరెంటు సప్లయ్ ఇస్తాము అని ప్రకటించారు. రైతుల దగ్గర డబ్బు లేకపోయినా, ఎక్కడెక్కడో అప్పులు తీసుకు వచ్చి తత్కాల్ స్కీములో డబ్బులు పెద్ద మొత్తాలలో కట్టడం జరిగింది. తత్కాల్ స్కీములో ఎంతో మంది రైతులు కట్టారు. ముందు అది క్లియర్ చేయండి. రైతులు చాలా అవస్థ పడుతున్నారు. నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ క్రింద ఉన్న రైతులు 3 సంవత్సరాల నుంచీ నీళ్లు లేక బోర్స్ వేసుకుని తత్కాల్ స్కీములో కరెంటు కనెక్షన్స్ కొరకు అప్లయ్ చేసుకున్నారు. రైతులకు నీళ్లు లేక, కరెంటు లేక ఎమ్.ఎల్.ఏల చుట్టూ, కరెంటు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. మా నల్గొండ జిల్లాలో చాలా పెండింగ్ ఉన్నాయి. ఓవర్ లోడు కనెక్షన్స్ ఉన్నాయి. ఇటువంటివి తక్షణమే క్లియర్ చేయకపోతే రైతులు మరింత నష్టపోతున్నారు. రైతులు మరికొంత మంది దిక్కులేక ఆత్మహత్యలు చేసుకోవడానికి సిద్ధపడుతున్నారు. మంత్రి గారిని రిక్వెస్టు చేస్తున్నాను. తత్కాల్ స్కీములో ఎంతమంది రైతులు వారికి కనెక్షన్స్ కావాలని చెప్పి డబ్బులు కట్టారో వాటివరకు క్లియర్ చేయండి. మిగతావన్నీ ఫేజ్‌వైజ్‌గా ఇవ్వండి.

శ్రీ కె. రోశయ్య:- గౌరవనీయ రంగారెడ్డి గారికి మనవి చేస్తున్నాను. తత్కాల్ స్కీమ్ అంటే out of turn ఇవ్వడానికే తప్ప తత్కాల్ స్కీము క్రింద దరఖాస్తు పెట్టుకున్న వారికి ఒక్కసారి ఇస్తారు అన్నది ప్రభుత్వ విధానం కాదు. తత్కాల్ స్కీము క్రింద 31.5.2004 వరకూ కూడా 7934 అప్లికేషన్స్ ఉన్నాయి. అవి కాకుండా హెచ్. పి క్రింద 39670 ఉన్నాయి. వీరందరికీ కూడా ఒక్కసారి ఇవ్వడం సాధ్యం కాదు. తత్కాల్ స్కీము క్రింద కూడా ఒక పద్ధతి ప్రకారంగా ముందు ఉన్న వారికి ముందు ఇవ్వడానికి సాధ్యం అవుతుంది. Out of turn priority అనేది నార్మల్‌గా ఉన్న అన్ని పెండింగ్ అప్లికేషన్స్‌లో తత్కాల్ క్రింద 50 వేల స్కీమ్ ఇవ్వడం జరగదు. అవసరం ఉన్నదన్న విషయం వారితో ఏకీభవిస్తున్నాను. కానీ ప్రభుత్వానికి ఉన్న పరిమితులు కూడా దయచేసి గ్రహించాలని కోరుతున్నాను. ఇవ్వాళ పవర్ సెక్టార్‌లో ఫ్రీ పవర్ ఇవ్వడానికి అంగీకరించడం ద్వారా చాలా తీవ్రమైన భారాన్ని ప్రభుత్వం తీసుకుంది. రెండవది - పాత బకాయిలను సుమారు రు.13 వేల కోట్ల పాత బకాయిలను రద్దు చేయడం ప్రభుత్వం తీసుకున్న అసాధారణమైన నిర్ణయం. ఇవన్నీ కూడా రైతులకు ప్రోత్సాహం ఇచ్చే నిమిత్తమే. రెండు బరువులు తీసుకుని మూడవది తత్కాల్ కాని, మరో రకంగా కాని మొత్తం అప్లికెంట్స్‌కు అందరికీ ఇవ్వడానికి ప్రభుత్వానికి సాధ్యం కాదు. క్రమ పద్ధతిలో ఇస్తాము. వసతులు చూసుకుని కొంచెం మెరుగైన పరిస్థితులు వస్తే ఆలోచించాలి. 50 వేలని ఏ విధంగా పెంచగలుగుతామా అని ఆలోచించిన చేయగలుగుతాము తప్ప అందరికీ ఇవ్వడం సాధ్యం కాదు. ఆల్‌మోస్ట్ ప్రతి రోజూ వివరిస్తున్నాను. ప్రభుత్వాన్ని దయచేసి అర్థం చేసుకోమని సహకరించమని కోరుతున్నాను.

MR. SPEAKERk : Question No. 595 is postponed at the request of the Member.

## ఉర్దూ మాధ్యమ ప్రభుత్వ పాఠశాలలో ఖాళీలు

ప్రశ్న నెం.208(602)

శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ(చాంద్రాయణగుట్ట), శ్రీ ముంతాజ్ అహ్మద్ ఖాన్(యాకుత్‌పురా), శ్రీ ఎమ్. డి. ముక్తాద్ ఖాన్(కార్వాన్), శ్రీ సయ్యద్ అహ్మత్ పాషా ఖాద్రీ (చార్మినార్)– గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలల్లో ఉర్దూ పండిట్ గ్రేడు–1, పండిట్ –II, స్కూలు అసిస్టెంట్లు, ఎస్.జి.టి పదవులు అత్యధిక సంఖ్యలో ఇంకా ఖాళీగా ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే 2004, ఏప్రిల్ 4 వ తేదీన జరిగిన 2003, డి.ఎస్.సి ద్వారా అట్టి పదవులను భర్తీ చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఇ) లేనట్లయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

ఈ)

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మి)ః**

అ) అవునండీ. ప్రభుత్వ జిల్లా పరిషత్తు, మండల ప్రజా పరిషత్తు పాఠశాలల్లో 629 ఉర్దూ మీడియం పదవులు ఖాళీగా ఉన్నాయి.

ఆ) అవునండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, through you I thank the Hon'ble Minister for accepting that there are vacancies and that these vacancies will be filled up. My submission through you is that G.O Ms. No.65 dated 22.7.2002 was issued for upgradation of 37 Upper Primary Schools into High Schools by opening Class VIII in Urdu Medium. Inspite of upgradation of schools the posts are not being filled. Though a school is upgraded it is running on the same teaching staff pattern before it has got upgraded. My request is to fill up these vacancies; otherwise, this would not serve the purpose of upgradation of the schools.Therefore, the posts have to be filleld up. Further, there is a stay by the Supreme Court on G.O.Ms.No.538. I would like to know through you from the Hon'ble Minister that when will the Government take the initiative to get the stay of the Supreme Court vacated. Recently, the Hon'ble Minister had promised that she would get Presidential Order, which is the pre-requisite for the process of recruitment, transfer and promotion and to re-start. So, I would like to know what has been done in this regard. Vacancies are notified following the rule of reservation and the posts for OC category only are got filled up. But, those reserved for SC/ST/BC are still lying vacant. With the result, these vacancies are getting accummulated and they are not thrown open to the general category during the specific period. I would like to request the Hon'ble Minister to please open this which is held up for the category of SC/ST/BC so that the recruitment can be taken up. The main reason for the drop-out of the students is because of less teaching staff. In the City of Hyderabad in Charminar mandal the total posts approved are 227, teachers working are 92 and the vacant posts are 83. In Golconda posts approved are 125, teachers working are 111 and vacant posts are 14. In Bahadurpura the posts approved are 480, teachers working are 292 and the vacant posts are 188. In Saidabad the posts approved are 140, teachers working are 113 and 27 posts are vacant. In Asifnagar 234 posts are approved, teachers working are 117 and vacant posts are 52. 234 posts are approved, 117 teachers are working and vacant posts are 52. In PET in Urdu schools Urdu PET posts are allotted to Telugu PET posts. The Urdu PET candidates who are qualified in the examinations are not asked to apply and notification is also not issued. These posts are left vacant and the vacancies are filled up by Telugu PET candidates. Like that there are so many specific cases in Kurnool and Hyderabad City also. I would like to request the Hon'ble Minister to fill up these PET Urdu posts with Urdu candidates who are qualified and passed in the examinations. I would also like to request the Hon'ble Minister to look into the issue of opening these vacancies reserved for SC/ST/BC candidates. I would like to further request the Hon'ble Minister to take steps regarding the stay by the Supreme Court get vacated, the Presidential Order and upgradation of the posts which are vacant.

శ్రీమతి ఎన్ రాజ్యలక్ష్మి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా నేను ముందే సమాధానం చెప్పడం జరిగింది. 629 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటి వివరాలు కూడా చెప్పడం జరిగింది. ఈ పోస్టులు ఖాళీగా ఉండడానికి కారణం వారే చెప్పడం జరిగింది. జిఒ 538 వల్ల కోర్టులో కేసు పెండింగ్ ఉన్నందువల్ల పిలప్ చేయలేదు. ఆ కేసులు పరిష్కరించే దానికి ప్రయత్నం చేస్తున్నాము. ప్రస్తుతం లా డిపార్టుమెంటులో ఉంది. త్వరలో పరిష్కారం అవుతుందన్న దిశగా ప్రయత్నాలు చేస్తున్నాము. అది పూర్తి కాగానే ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను ఫిలప్ చేయడం జరుగుతుంది. ఉర్దూ టీచర్ పోస్టులు కూడా డిఎస్‌సి ద్వారా పూర్తి చేస్తారా అని సభ్యులు అడగడం జరిగింది. తప్పకుండా ప్రభుత్వ జిల్లా పరిషత్తు, మండల ప్రజా పరిషత్తు పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 629 ఉర్దూ మీడియం పోస్టుల వివరాలు అన్నిటినీ డిఎస్‌సి కి 2003 వరకు ఇవ్వడం జరిగింది. స్కూలు అసిస్టెంటు పోస్టులు, సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు, గ్రేడ్-1 గ్రేడ్-2 కాని ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ పోస్టులు కాని వీరిని అందరినీ కూడా 2003 డిఎస్‌సి ద్వారా పూర్తి చేస్తాము అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.10.00

అలాగే ఖాళీల వివరాలు చెప్పడం జరిగింది. ఈరోజు రాష్ట్రంలో మొత్తం 2074 ప్రాథమిక స్థాయి ఉర్దూ పాఠశాలలు వున్నాయి అధ్యక్షా. వీటిలో 5061 మంది టీచర్స్ అవసరం వుంది. ఇందులో 4597 మంది ఉర్దూ టీచర్స్ పనిచేస్తున్నారు. ఇంకా 464 రిటైర్‌మెంట్ వల్ల ఏర్పడిన పోస్టులు ఖాళీగా వున్నాయి. వీటన్నింటిని తప్పకుండా భర్తీ చేయడానికి త్వరలో ప్రయత్నం చేస్తాము. అలాగే పిఇటి పోస్టులలో తెలుగువారిని నియమిస్తున్నారని, ఉర్దూ వారిని నియమించడం లేదని పేర్కొన్నారు. డియస్‌సి 2003లో మీరు కోరినవిధంగా ఈ పోస్టులను భర్తీ చేయడానికి కృషిచేస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ప్రెసిడెంషియల్ ఆర్డర్ గురించి నేను చెప్పడం జరిగింది. చాలా తీవ్రంగా కృషి చేస్తున్నాము. త్వరలో దానికి సమాధానం తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. గతంలో జరిగిన డియస్‌సిలలో యస్‌సి, యస్‌టి పోస్టులను డిరిజర్వ్ చేసి భర్తీ చేయడం జరిగింది. డియస్‌సి 2003లో అవసరమైన మేరకు పరిశీలించి ఇవన్నీ పూర్తి చేస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. డ్రాప్ ఔట్స్ ఎక్కువ వున్నారనే మాట వచ్చింది. టీచర్స్ కొరత వల్ల డ్రాప్ ఔట్స్ ఎక్కువ వున్నారని చెబుతున్నారు. ఈనాడు రాష్ట్రంలోని ఉర్దూ పాఠశాలల్లో మొత్తం 3 లక్షల 61 వేల 319 మంది విద్యార్థులు ఒకటవ తరగతి నుండి 10వ తరగతి వరకు చదవడం జరుగుతోంది. ఈ సంఖ్య ఒకటవ తరగతిలో 77,314 మంది విద్యార్థులు వుంటే, పదవ తరగతిలో 10,164కు తగ్గుతోంది. డ్రాప్ఔట్స్ విషయం నేను ఒప్పుకుంటున్నాను. దాదాపు 67 వేలమంది విద్యార్థులు డ్రాప్ ఔట్ అవుతున్నారు. టీచర్స్‌ను ఫిలప్ చేయగలము. ఇది ప్రతి ఒక్కరికి ఆందోళన కలిగించే విషయం . మీ అందరి సహకారం వల్ల ఈ పరిస్థితిని చక్కదిద్దవలసి వుంది. కావలసిన పోస్ట్స్ త్వరలో భర్తీ చేయడానికి ప్రయత్నం చేస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

## ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో ప్రమాదాల కేసులు

ప్రశ్న నెం.209 (587)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట)- గౌరవ నీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) హైదరాబాదులోని ఉస్మానియా జనరల్ ఆసుపత్రి వైద్య అధికారులు ప్రమాదాల వల్ల మృతిచెందిన కేసులను ఆయా పోలీసు స్టేషన్లకు తెలియపర్చని విషయం వాస్తవమా?

ఆ) సంబంధిత అధికారుల నిర్లక్ష్య ప్రవర్తన మూలంగా శవాలు అనేకరోజులపాటు మార్చురీలో పడివుంటున్న విషయం కూడా వాస్తవమేనా?
ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**ముఖ్యమంత్రి తరఫున ఆర్థిక శాఖ మంత్రి ( శ్రీ కె. రోశయ్య ):**

అ) లేదుండీ.
ఆ, ఇ) లేదండీ. అయితే అప్పుడప్పుడు క్లెయిమ్ చేయని, గుర్తించని శవాల విషయంలో శవపరీక్ష, పోస్ట్‌మార్టం పరీక్షలు నిర్వహించడంలో బాగా జాప్యం జరుగుతుంది. ఆసుపత్రుల వారు శవాలను వారి బంధువులకు అప్పగించడానికి వీలుగా పోలీసులు వారి బంధువులను కనుగొనవలసి వుంటుంది.

ఈ ప్రక్రియను చక్కదిద్దేందుకుగాను, పోలీసులు మరణ సంక్షిప్త నివేదికను రూపొందించి, శవ పంచనామాను త్వరగా నిర్వహించేందుకు వీలు కల్పించే విధంగా హైదరాబాదులోని ఉస్మానియా జనరల్ ఆసుపత్రి ఫోరెన్సిక్ మెడిసిన్ శాఖ నుండి పోలీసులకు రిపోర్టులను అప్పగించే బాధ్యతను హైదరాబాదులోని ఉస్మానియా జనరల్ ఆసుపత్రి, ఉస్మానియా మెడికల్ కళాశాల, ఫోరెన్సిక్ మెడిసిన్ ప్రొఫెసర్, శాఖాధిపతికి అప్పగించడమైనది.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, ఉస్మానియా ఆసుపత్రి మార్చురీలో రోడ్డు ప్రమాదాల వల్ల చనిపోయినవారు, లేదా గుర్తు తెలియని శవాలు వుంటున్నాయి. నా నియోజకవర్గంలో జూన్ 19 తేదీనాడు రోడ్డు ప్రమాదానికి గురియైన వ్యక్తిని ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో ఎడ్మిట్ చేశారు. ఆయన జూన్ 25వ తేదీ నాడు మరణించాడు. ఎవరయినా ఆసుపత్రిలో అడ్మిట్ అయితే వారి అడ్రెస్‌లు, వారి సంబంధీకుల అడ్రెస్‌లు క్లియర్‌గా వ్రాసుకోవలసి వుంటుంది. ఆవిధంగా జరగకుండా ఉస్మానియా ఆసుపత్రిలో వారి యిష్టం వచ్చినట్లు ఏదో అడ్రెస్ వ్రాసుకొని అడ్మిట్ చేసుకుంటారు. చనపోయిన తరువాత అసలైన అడ్రెస్ దొరకదు. పోలీసులు పంచనామా చేసే పరిస్థితి వుండదు. పంచనామా జరగనందున రోజుల తరబడి మార్చురీలోనే వుండి కుళ్లిపోవడం జరుగుతోంది. సభాపతిగా తమరు ఒక్కసారి ఉస్మానియా హాస్పిటల్‌ను, మార్చురీని సందర్శిస్తే, మీ గుండెలు జలదరిస్తాయి. పేద రోగులు ఆ హాస్పిటల్‌కు పోవడం అనేది వారికి దేవుడిచ్చిన శాపం లాగా అనిపిస్తోంది. ఏ సిస్టంలో మార్చురీని నడపబోతున్నారు? చనిపోయిన రోగులను గుర్తించలేని పక్షంలో ఎన్నిరోజులు మార్చురీలోనే వుంచాలి? గుర్తించకపోవడానికి కారణాలు ఏమిటి? ఆసుపత్రి సిబ్బంది ఏమి చేస్తున్నారు? ఆత్మహత్యలు చేసుకొని చనిపోయినవారు, యాక్సిడెంట్స్‌కు గురియైనవారు, హత్యగావింపబడిన వారు వస్తున్నందున, వారి అడ్రెస్‌లు తెలుసుకోలేని యిబ్బందికరమైన పరిస్థితి వుంది. గుర్తించలేని శవాల విషయంలో 15 లేదా 20 రోజులు మార్చురీలో వుంచి చివరకు మునిసిపల్ సిబ్బంది హస్తగతం చేస్తే వారు తగులబెట్టే పరిస్థితి వస్తోంది. అటువంటి కేసులు ఎన్ని వున్నాయి? కారణాలు ఏమిటి? ఆ కారణాలు పునరావృతం కాకుండా ఏమి చర్యలు ఈ ప్రభుత్వం చేపడుతుంది?

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, 2౮6౮04 తేదీనాడు ప్రముఖ దినపత్రిక '' ఈనాడు''లో ' మార్చురీలోనే మగ్గుతున్న శవాలు, ఉస్మానియా ఆసుపత్రిలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం' అనే శీర్షికన న్యూస్ ఐటం వచ్చింది. న్యూస్ ఐటం రాగానే ఆప్రాంతవాసులైన శాసనసభ్యునిగా వారు బాధపడి ఈ ప్రశ్న వేశారు. సాధారణంగా చనిపోయిన తరువాత మార్చురీలో శవాలను పెట్టే పద్ధతి వుంది. చనిపోయిన వారి బంధువులు విదేశాల్లో వుంటే, రెండు, మూడు రోజుల వ్యవధి వుంటే ఆ కుటుంబీకులు మార్చురీలో అట్టేపెడతారు. అటువంటి విషయాల్లో శవాన్ని గుర్తు పడతారు కనుక యిబ్బంది లేదు. యాక్సిడెంట్స్ కారణంగా

కొన్ని శవాలు వస్తున్నాయి. యాక్సిడెంట్ అయి అన్‌కాన్షస్‌గా వున్న వ్యక్తిని తీసుకువస్తే ఊరు, అడ్రెస్ యిస్తే తప్ప చేర్చుకోము అంటే వారి ప్రాణం పోయే ప్రమాదం వుంది. అందువల్ల యిమీడియేట్‌గా చేర్చుకొని వైద్యం చేసే ప్రయత్నం చేస్తారు.
ఉ.10.10

ఆ వైద్యం జరుగుతుండగా గాని, ఆ తరువాత గాని పేషెంట్ మరణించడం సంభవిస్తే, ఆ శవాన్ని తీసుకొని వెళ్లిపోతున్నారు. ఏ పోలీసు వారు అయితే తీసుకొని వచ్చారో, వారికి ఇన్‌ఫార్మ్ చేస్తున్నారు. మొట్టమొదటగా సాధ్యమైనంతవరకు అఫ్జల్‌గంజ్ పోలీసు స్టేషన్ దగ్గరలో ఉంది కాబట్టి వారికి చెపుతున్నారు. లేకపోతే మెదక్, జడ్చర్ల వంటి చుట్టు ప్రక్కల ప్రాంతాలకు చెందిన శవాలు అయితే, అంటే అవుట్‌సైడ్ ది సిటీ లిమిట్స్ అయితే, అఫ్జల్‌గంజ్ పోలీసు స్టేషన్‌కు ఇన్‌ఫర్మేషన్ ఇచ్చి, దానిని మీరు వైర్‌లెస్ సెట్ల ద్వారా మెసేజ్ పంపండని కోరుతున్నారు. అయితే కొన్ని సందర్భాల్లో శవం తాలూకు బంధువులను గుర్తించడంలో ఒకటి, రెండు రోజులు ఆలస్యం జరుగుతుంటుంది. అందుకని శవాన్ని మార్చురీలో పెట్టి నిర్లక్ష్యం చేయడం కాదు. ఆలస్యం జరుగుతున్నది అనే మాట వాస్తవము. ఈ ఆలస్యం జరగకుండా చూడాలని ఎంత ప్రయత్నం చేసినా, అక్కడ ఉంటేటటువంటి పరిస్థితుల్లో కొన్ని రేర్ కేసుల్లో , అన్ని కేసులని కాదు, జాప్యం జరుగుతున్నది. ఆ జాప్యాన్ని నివారించడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా నేను ప్రభుత్వానికి తప్పకుండా చెపుతాను.

## సూక్ష్మ సేద్య ప్రాజెక్టు

L.A.Q.No.210(392)

Sri Devineni Uma Maheshwara Rao (Nandigama)- Will the Minister for Agriculture be pleased to state:

a) whether the Micro Irrigation Project will be continued in the state;
b) the amount of subsidy being given to the ryots under the micro irrigation project, and
c) the extent of land under cultivation and proposed to be brought under cultivation under this project?

**MINISTER FOR AGRICULTURE (SRI N.RAGHUVEERA REDDY):**

a) Yes Sir,
b) 90% subsidy will be provided for bio-diesel plantations in rain shadow areas, 66% subsidy for other crops in Anantapur district and 50% subsidy will be provided in other parts of the State subject to a monetary ceiling of Rs.50000/- per family.
c) Extent of land covered under this project so far is 42,304 hectares. The land further proposed to be covered under this project in next two years is 2.05 lakh hectares.

శ్రీ డి. ఉమా మహేశ్వరరావు : అధ్యక్షా, మంత్రిగారు వ్యవసాయ కార్యాచరణ ప్రణాళికను కరెక్టుగా నెల రోజుల క్రితం అంటే 22-6-2004వ తేదీన ప్రకటిస్తూ, అందుబాటులో ఉన్న నీటిని వీలైనంత సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి వర్షాభావ ప్రాంతాలలో 90 శాతం సబ్సిడీపై సూక్ష్మ సాగునీటి పరికరాలను సరఫరా చేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. వాస్తవంగా దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఈ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టును, బిందు, తుంపర్ల సేద్యం విధానాన్ని మా నాయకుడు చంద్రబాబునాయుడుగారు ఆ రోజుల్లో 5 లక్షల హెక్టార్లకు పైగా 1200 కోట్ల రూ.లు వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. ఆ రోజుల్లో ఈ ప్రాజెక్టు గురించి ఎబిసిడిలు కూడా తెలియని వారు రకరకాలుగా మాట్లాడటం జరిగింది. మొన్నటి ఎన్నికల్లో బిందు, తుంపర్ల సేద్యం పథకాలకు 90 శాతం సబ్సిడీ ఇస్తామని చెప్పారు. అంతే కాదు, పాపం పేద రైతులందరూ కూడా ఆ రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 90 శాతం సబ్సిడీతో సేద్యం చేసుకోవచ్చునని అనుకున్నా, ఆ రోజున నాబార్డు నుండి కోట్లాది రూపాయలు వచ్చినా, ఏ ఒక్క రైతు కూడా ముందుకు రాని పరిస్థితుల్లో మీరు చెప్పిన మాటలను రైతులు నమ్మారు. నెల రోజుల క్రితమే మంత్రిగారు 90 శాతం సబ్సిడీ ఇస్తామని చెప్పారు. ఈవేళ రాష్ట్ర వ్యాప్తంగా తీసుకొన్నట్లయితే 20 జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులున్నాయి. నిన్ననే మీరు మేఘమథనం కూడా ప్రయత్నం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో మీరు ఏదయితే హామి ఇచ్చారో, మీరు ఏదయితే సబ్సిడీ ఇస్తామని రైతాంగాన్ని నమ్మించారో , మీరు ఏదయితే ఇస్తామని చెప్పారో, ఆ విధంగా ఇవ్వవలసిన బాధ్యత మీ మీద ఉంది. అంతేకాకుండా ఈవేళ రైతాంగం దరఖాస్తు చేసుకున్న అప్లికేషన్స్‌ల్లో ఎన్ని మీ దగ్గర పెండింగులో ఉన్నాయి? బ్యాంకుల నుండి ఏ విధమైన వడ్డీ రేట్లను దీని మీద అమలుపరుస్తున్నారు? అదే విధంగా ఆనాడు ప్రధానమంత్రి వాజ్‌పేయిగారు మైక్రో ఇరిగేషన్‌కు సంబంధించి చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. ఆ తరువాత చంద్రబాబునాయుడుగారు టాస్క్‌ఫోర్స్ యొక్క రిపోర్టును కూడా ఇవ్వడం జరిగింది. ఆ నివేదికలోని ముఖ్యమైన అంశాలను మీ ద్వారా తెలియచేయాలని కోరుతున్నాను. అదే విధంగా ఈవేళ రైతులకు సాంకేతిక పరిజ్ఞానం చాలా ముఖ్యమైనది. దాన కోసం రైతు క్లబ్బుల కన్వీనర్లకు శిక్షణ ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నారా? అదే విధంగా ఈ సూక్ష్మ సాగునీటి పథకం అమలుకు కావలసిన పరికరాలను సప్లయ్ చేసే కంపెనీలు రైతులకు అన్యాయం చేయకుండా, రైతులు తమకు కావలసిన పరికరాలను తమ ఇష్ట ప్రకారం కొనుగోలు చేసుకునేందుకు జాగ్రత్తలు తీసుకుంటున్నారా? అదే విధంగా ఎన్నికల ప్రచార సమయంలో మీరు చెప్పినట్లుగా 90 శాతం సబ్సిడీ ఇచ్చే విధంగా మీరు చర్యలు తీసుకొంటారా లేదా స్పష్టంగా, సూటిగా మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఇదివరకే గౌరవ సభ్యులతో చెప్పాను. ఈ రోజు నీటి ఎక్స్‌ప్లాయిటేషన్ తగ్గించాలి, మరి వీలైనంతవరకు ఉద్యానవనాలు, గ్రీనరీ పెంచాలని, తక్కువ నీటితో ఎక్కువ సాగు తీసుకొని రావాలన్నదే ఈ స్కీమ్ కింద ఉన్న ప్రధానమైన ఉద్దేశం . అందువల్లనే ఈ రోజు ప్రభుత్వం దాని ప్రాముఖ్యతను గుర్తించింది. రేయిన్‌ఫెడ్ ఏరియాల్లో భూగర్భ జలాలు చాలా విపరీతంగా ఇంకిపోతున్నాయి. అక్కడ చాలా కొద్ది నీళ్లతో ఎక్కువ సాగు, ఎక్కువ లాభం గడించేటటువంటి పంటలు ఏమైనా పండించడానికి అవకాశం ఉందా అని ప్రభుత్వం లోతుగా అధ్యాయనం చేసిన తరువాతనే బయో డీజిల్ ప్లాంటేషన్‌ను దాదాపు 10 జిల్లాల్లో కవర్ అయ్యే విధంగా పథకాన్ని రూపొందించడం జరిగింది. 90 శాతం సబ్సిడీతో ఇవ్వాలని నిర్ణయించాము. ఇతర చెట్లకు అయితే 100 లీటర్ల వరకు నీరు అవసరమయితే, ఈ బయో డీజిల్ ప్లాంటేషన్‌కు 30 లీటర్ల నీరు సరిపోతుంది. అందువల్లనే అక్కడ 90 శాతం సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. మరి అనంతపురం జిల్లాలో 66 శాతం ఇవ్వడం అనేది గతం నుండి వస్తున్నది. దానిని అట్లాగే కంటిన్యూ చేస్తున్నాము ఇతర క్రాప్స్‌కు కూడా. రాష్ట్రంలో మిగిలిన క్రాప్స్ కానివ్వండి, హార్టికల్చర్ క్రాప్స్ కానివ్వండి 50 శాతం ఇవ్వడానికి కారణం ఏమిటంటే, నీళ్లు బాగా తక్కువ ఉన్న చోట దీనిని ఎక్కువగా ప్రోత్సహించాలన్నది ప్రభుత్వం యొక్క ప్రయత్నం . భవిష్యత్‌లో మిగిలిన ప్రాంతాలకు కూడా ఇటువంటి సౌకర్యాన్ని ఎక్స్‌టెండ్ చేయడానికి, భవిష్యత్‌లో నిర్ణయం ఎప్పటికప్పుడు తీసుకోవడం జరుగుతుంది. అంతేకాకుండా ఇప్పటికయితే కేంద్ర ప్రభుత్వం నుండి 25 శాతం సబ్సిడీ మాత్రమే లభిస్తున్నది. కాని దానిని 50 శాతానికి పెంచాలని మేము కోరుతున్నాము. అంతేకాకుండా, ప్రభుత్వం ఇంకా కొన్ని నిర్ణయాలు తీసుకున్నది apart from this subsidy- whether

90% or 66% or 50%-- beyond that...ఈ రోజున నాబార్డ్ యొక్క అప్రూవ్డ్ కాస్ట్ యూనిట్ 10 వేల రూ.లు ఉంటే, డిపార్టుమెంట్ ఆఫ్ హార్టికల్చర్ ఆయా కంపెనీలతో మాట్లాడి దానిని 30 శాతానికి తగ్గించింది. ఆ విధంగా రైతను రక్షించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. రెండవది, స్టాంప్ డ్యూటీ ఏదయితే ఉందో, బ్యాంకులకు 3.5 శాతం స్టాంప్ డ్యూటీ కట్టవలసిన అవసరం ఉంటే, అది లేకుండా మినహాయించడం జరిగింది. ఎక్విప్‌మెంట్స్ మీద నాలుగు శాతం సేల్స్‌ట్యాక్స్ ఉంటే, దానిని కూడా మినహాయించడం జరిగింది. అంతేకాకుండా ఈ రోజు ఎవరయితే ఈ స్కీమ్ కింద బ్యాంక్‌కు వెళ్లి లోన్స్ కొరకు అప్లయ్ చేసుకొన్నారో, అటువంటి వారికి 50 వేల రూ.ల వరకు కొల్లేటరల్ సెక్యూరిటీ కూడా లేకుండానే అప్పులు ఇవ్వమని మేము చెప్పడం జరిగింది. నంబర్ ఆఫ్ అప్లికేషన్స్ ఎన్ని ఉన్నాయని అడిగారు. ఇంతవరకు ఈ స్కీమ్ కింద వచ్చిన అప్లికేషన్స్ 2.04 లక్షలు. అందులో అనేకమైన లోపాల వల్ల రిజక్టు అయినవి 70 వేల అప్లికేషన్స్. ఇంతవరకు రైతులు గ్రౌండ్ చేసినవి 26,018. ఒక లక్షా ఎనిమిది వేల అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉన్నాయి. గతంలో ఏడు కంపెనీలకే ఇవ్వడం జరిగింది. ఆ రోజున ప్రతిపక్షంలో ఉండి నేను కూడా అడిగిన వాడినే. ఎందుకు ఏడు కంపెనీలకే మీరు పర్మిషన్ ఇచ్చారు, మిగిలిన కంపెనిలకు ఎందుకు ఇవ్వలేదని అడగటం జరిగింది. ఈ రోజున మేము అధికారంలోకి రాగానే వాటిని రివ్యూ చేశాము. ఈ ఏడు కంపెనీలకు ఇవ్వడానికి కొన్ని నిబంధనలు పెట్టారు. మాన్యుఫ్యాక్చరింగ్ ఇన్ లైన్ ఉండాలి.

ఉ. 10.20

వాళ్లకు మాత్రమే ఇవ్వాలనే ఉద్దేశంతో 7 కంపెనీలకు పెట్టారు. కాని ఇంప్లిమెంటేషనులో చూస్తే 85 శాతం అన్‌లైన్ వేసుకున్నారు రైతులు . ఓన్లీ 15 శాతం మాత్రమే ఇన్‌లైన్ వేసుకున్నారు. కారణం ఏమిటంటే దానికి 50 శాతం కాస్టు ఇన్‌లైన్‌కు ఎక్కువ. రైతులు ఆన్‌లైన్ ప్రిఫర్ చేస్తున్నారు కాబట్టి ఆన్‌లైన్‌తో మాన్యుఫేక్చర్ చేసే ఇతర కంపెనీలను కూడా ఇన్‌వాల్వ్ చేయాలని నిర్ణయించడం జరిగింది. క్వాలిటీ చూసి, సామర్థ్యం, అనుభవం, టెక్నికాలిటీస్ అన్నీ అధ్యయనం చేయడానికి ఒక హై లైవెల్ కమిటీ కానిస్టిట్యూట్ చేశాము. ఆ విధంగా స్టడీ చేయడం జరుగుతోంది. ఇంతేకాకుండా రైతుకు స్వేచ్ఛ ఇవ్వాలని భావిస్తున్నాము. గతంలో ఆ విధంగా స్వేచ్ఛ లేదు. ఒక మండలానికి ఇదే కంపెనీ కొనాలి అని నిర్దేశించడం జరిగింది. అందువల్ల రైతు నష్టపోయాడు. రైతుకు స్వేచ్ఛ నిచ్చి ఈ 7 కంపెనీలు కాకుండా ఈ నెట్‌వర్కు కిందకు వచ్చే వారిని కూడా చేర్చి రైతుకు స్వేచ్ఛ నివ్వాలని నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. దానికి అధ్యయనం ఉంటుంది. ఇదే కాకుండా ఈ కంపెనీలు అమర్చి పరిగెత్తిపోవడం కాదు. దీనికి సరైన ఇన్‌పుట్ టెక్నికల్ సపోర్టు ఇవ్వడానికి, వాళ్లకి ట్రైనింగ్ ఇవ్వడానికి మా డిపార్ట్‌మెంట్ అధికారులతో, రైతులతో వాళ్లకు కావలసిన సలహాలు సౌకర్యాలు ఇస్తూ, ఈ కార్యక్రమం మిస్‌యూజ్ కాకుండా చూస్తాము. గత సంవత్సరం 15 శాతం మాత్రమే స్ప్రింక్లర్‌కి, 85 శాతం డ్రిప్ ఇరిగేషనుకు ఇవ్వాలన్నారు. కాని అది తల్లక్రిందులైంది. డ్రిప్ కు 15 శాతం, స్ప్రింక్లర్స్‌కు 85 శాతం అయింది. కారణం – స్ప్రింక్లర్ అరగంటలో వర్కు చేయవచ్చు. కాని డ్రిప్‌కి టైము తీసుకుంటుంది. కాని ఈ రోజు స్ప్రింక్లర్స్ గురించి కరెక్టు ఇన్‌ఫర్మేషను, వివరాలు వచ్చేక మళ్లీ సభ్యులకు చెబుతాను. చాలా చోట్ల ఇచ్చిన స్ప్రింకర్లు ఎక్కడికో పోయాయి. కర్ణాటకకు పోయాయి. మిస్‌యూజ్ అయ్యాయి. ఆ విధంగా కాకుండా ఖచ్చితంగా 15 శాతం నుంచి 25 శాతానికి పెంచుతున్నాము. 75 శాతం డ్రిప్‌కు పెట్టి, తు.చ. తప్పకుండా సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకుంటాం.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు : మంత్రి గారు సుదీర్ఘ ఉపన్యాసం చాలా బాగా చేశారు. నేను అడిగింది, 2 లక్షల 4 వేల మంది దరఖాస్తులు పెట్టుకున్నారు. 90 శాతం ఇస్తామని చెబితే మిగతా వారందరూ ఆ 90 శాతం పేద రైతులు ఇప్పటి వరకూ ఆగి ఉన్నారు. 75 రోజుల తర్వాత అధికారులు వచ్చేక ఈ రోజు 50 శాతం సబ్సిడీ అంటున్నారు. ఆ రోజు ఆచరణ కాని హామీలను ప్రజలకు ఇచ్చి, నమ్మించి ఈ విధంగా చెప్పడం భావ్యమా? వర్షాభావ ప్రాంతాలన్నారు. పేద రైతులు బయోడీజిల్ ఎంతమంది వేసుకోగలుగుతారు? మీరు ప్రోత్సహించండి. కాని 90 శాతం కాదు, 100 శాతం బయోడీజిల్‌కి ఇవ్వండి, కాదనడం లేదు, కాని పేదవాళ్లు మిమ్మల్ని నమ్మి, అధికారం ఇస్తే, 90 శాతం ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి మోసం చేయడం కాదా?

దయచేసి, మీరు చెప్పింది ఒప్పుకుని, 2 లక్షల 4 వేల మంది అప్లికేషన్సు ఎవరైతే పెట్టుకున్నారో వారు పేద రైతులు. వారు బయోడీజిల్ మొక్క వేసి 4-5 ఏళ్లు ఆగే పరిస్థితిలో లేరు. అతడు చేసుకునే వ్యవసాయానికి డ్రిప్ ఇవ్వండి. స్ప్రింక్లర్ ఇవ్వండి. కాని బయోడీజిల్ కార్పొరేట్ కంపెనీలు వస్తున్నాయి. వాళ్లకు దోచిపెట్టడానికి ఆలోచిస్తున్నారు. పేద రైతు అడిగేది ఒకటి, మీరిస్తానంటున్నది ఒకటి. మినిస్టరు గారి జిల్లా అనంతపురానికి 66 శాతం ఇస్తున్నారు చాలా సంతోషం. తెలంగాణాలో అటువంటి జిల్లాలు లేవా? ఆంధ్రలో అటువంటి జిల్లాలు లేవా? మంత్రి గారు సూటిగా జవాబు చెప్పాలి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, మోసం చేసేది కాంగ్రెసు పార్టీ డిక్షనరీలోనే లేదు. ఉంటే వాళ్లవద్దనే ఉంటుంది. వాళ్లు ఒకసారి వారి చరిత్రను తిరిగి చూసుకోమనండి, ఏం చేశారో. ఇది డ్రిప్‌లో ఎలక్షన్సు వచ్చినపుడు 1996-98 పార్లమెంటు ఎలక్షన్సు ఒకసారి చూసుకోమనండి. 90 శాతం అన్నారు. 2 ఎలక్షన్సులో ఓట్లు వేయించుకుని 75 శాతం అని, 50 శాతం అని చేతులు ఎత్తేశారు. 4 సంవత్సరాలు డ్రిప్ ఇరిగేషనును పూర్తిగా పక్కన పెట్టేశారు. ఎవరు మర్చిపోతారు? yes, 90 శాతం ఇస్తామని చెబుతున్నాం. 90 శాతం ఎవరికి ఇవ్వాలన్నది థరో స్టడీ చేసి చెప్పినదే గాని, గుడ్డిగా చేసింది కాదు. గౌరవ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పేద రైతులకు అన్యాయం జరుగుతుందంటున్నారు. మార్జినల్ ఫార్మర్సు, పేద రైతులని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. బయోడీజిల్ ప్లాంటేషను చాలా తక్కువ ఖర్చుతో పెంచడానికి అవకాశం ఉంది. కేవలం 2 సంవత్సరాలలోనే పంట వస్తుంది. మిగిలిన ఏ హార్టీకల్చర్ క్రాప్ అయినా అంత త్వరగా రాదు. వేరే వాటికి రూ. 30-40 వేల ఖర్చు అవుతుంది. బయోడీజిల్ కి రూ.10 -12 వేలు ఇన్‌వెస్టుమెంటు ఉంటుంది. మిగిలిన హార్టీకల్చర్ పంట ఒక సంవత్సరం వేస్తే ఇంకో సంవత్సరం రాదు. కాని పంట వచ్చినా రేటు ఉండదు. రేటు ఉన్నపుడు పంట రాదు. అందువల్ల బయోడీజిల్ ప్లాంటేషను స్టాండర్డుగా రాబోయే వందల సంవత్సరాలకు మార్కెట్ ఉంటుంది. దీనిని లోతుగా అధ్యయనం చేయడం జరిగింది. ఈ ధర కూడా బయోడీజిల్ ప్లాంటేషన్ పండించే రైతులకు ఆ నూనెగింజలకి ఎంత ధర ఇవ్వాలనేది ప్రభుత్వం నిర్ణయిస్తుంది. ఒక పోలసీ కూడా త్వరలోనే వస్తుంది. ఆ ధర ఇవ్వడానికి రెడీగా ఉన్నాం. విషయాలు తెలియకుండా ఈ విధంగా మాట్లాడటం సరికాదు.

మిస్టర్ స్పీకర్ : వారు బయోడీజిల్ వల్ల లాభం ఉంటుందా ఉండదా, చిన్న రైతుకు మాత్రం ఉండదని అన్నారు. ప్రభుత్వం నుంచి జవాబు వస్తుంది. తర్వాత అడగండి. జవాబు పూర్తి చేయనివ్వండి. జవాబు అసంతృప్తిగా ఉంటే మళ్లీ అడగండి. సూటిగా ప్రశ్న వేస్తే సూటిగా జవాబు చెబుతారు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వాళ్లకు ఎడ్వయిజ్ చేసేది, ఈవేళ మన కాన్సెప్ట్ అది. What is the spirit behind this? ప్రతిపక్షనాయకులు ఆనాడు టాస్క్‌ఫోర్సు ఛైర్మన్‌గా ఉన్నారు. నీటిని ఆదా చేయాలి. గ్రీనరీ పెంచాలి. రైతుకు లాభసాటిగా ఉండాలి. ఇటువంటి మార్గంలో ఎక్కడా డీవియేట్ కావడం లేదు. ఇంకా పకడ్బందీగా ఈ సిస్టంను ముందుకు తీసుకుపోతాము.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు : టాస్క్ ఫోర్సు అధ్యక్షులుగా చంద్రబాబు నాయుడు గారు నివేదికను ఒకదానిని ఇచ్చారు. వీళ్లు అధికారంలోకి రావడానికి 90 శాతం సబ్సిడీ ఇస్తామని పేద రైతులను మోసం చేశారు. ఈవేళ డైరెక్టుగా అడిగేది, 2 లక్షల 4వేల మంది అప్లికేషన్సు పెట్టుకున్నవాళ్లున్నారు. ఒక్కరైతు కూడా బయోడీజిల్ అడిగిన పాపాన పోలేదు. పేద రైతు అడిగింది కాక బయోడీజిల్ కి ఇవ్వండి. మేము కాదనడం లేదు. పేద రైతులు అడిగింది వేరేదానికి. అది వదిలివేసి బయోడీజిల్ ఇస్తారా? మీరు ఎన్నికలలో వాగ్దానం చేసి, నమ్మించి ఓట్లు వేయించుకున్నారు. ఆ విధంగా 90 శాతం సబ్సిడీ అన్ని క్రాప్సుకు ఇవ్వాలి.

ఉ. 10 .30

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : అధ్యక్షా, We are very clear. మొన్ననే మీరు చూశారు . వరికి డ్రిప్ ఇరిగేషన్ ఇస్తారా అన్నారు ? ఏమి సమాధానం చెబుతాము . ఈ రోజు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని దుర్భిక్ష ప్రాంతాల అభివృద్ధికి పర్యావరణ దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది .

( అంతరాయం )

MR. SPEAKER : The Government has already replied. మీరు 90 పర్సంట్ ఇస్తారా అని అడిగారు . మీరు అడిగిన ప్రశ్నకు గవర్నమెంట్ దగ్గర ఉన్న సమాచారంతో రిప్లయి చేశారు . మీరు ప్రశ్న చూడండి . సభ్యులు అడిగిన దానికి మంత్రిగారు సమాధానం చెప్పారు . ఎలక్షన్ మ్యానిఫెస్టో చెప్పారు అన్నారు . వారు అడిగిన ప్రశ్నకు గవర్నమెంట్ నుండి రిప్లయి వచ్చింది . Whatever reply is given...is given. గవర్నమెంట్ సమాచారం అందజేశారు . If you want to add something more to this, you can go ahead. The Government have answered with whatever information they have. Now, I can not force the Government to give more answers. Relevant answer has been given. If you are not satisfied and if you need further information, then come with a separate question. Minister for Agriculture, do you want to add some thing more to your answer?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, I would like to assure the House that.... ఒకటి మాత్రం దయచేసి అర్థం చేసుకోండి . ఈ స్కీము గత సంవత్సరం వచ్చినపుడు 2 లక్షల 47 వేల హెక్టార్లలో 50 శాతం సబ్సిడీతో అందజేస్తామని వచ్చింది . ఇప్పుడు మేము ఎస్యూర్ చేస్తున్నాము . బయో డీజిల్ ప్లాంటేషన్‌ను ఈ సంవత్సరం రెండు లక్షల ఎకరాలలో తీసుకోవాలని అనుకుంటున్నాము . రాబోయే 5 సంవత్సరాలలో 15 లక్షల ఎకరాలలో 90 శాతం సబ్సిడీతో దీనిని తీసుకుందామని అనుకున్నాము . యు షుడ్ ........ మిగిలిన అప్లికేషన్లు పెట్టుకున్నవారిని నిరుత్సాహపరచము . వారి ఇంటరెస్ట్ కూడా ప్రొటెక్ట్ చేస్తాము . ప్రభుత్వోద్దేశ్యం నీటిని ఆదా చేయాలి . రైతులకు లాభసాటిగా ఉండాలి . పర్యావరణం, గ్రీనరీ పెరగాలని స్పష్టంగా ఉన్నాము . రైతుల సంక్షేమం దృష్టిలో పెట్టుకుంటాము . మీరు రాజకీయంగా ఏదో చేయాలని అనుకుంటే ...we are prepared for that.

( అంతరాయం )

MR. SPEAKER : Question No.282 is postponed at the request of the Member.

శ్రీ టి దేవందర్ గౌడ్(మేడ్చల్) : సేమ్ క్వశ్చన్ సేమ్ మినిస్టర్ ఇదే హౌస్‌లో మరొకరకంగా చెప్పారు .

మిస్టర్ స్పీకర్: మీరు ఒకసారి క్వశ్చన్ చదవండి . ఉన్న సమాచారం స్పష్టంగా అందజేశారు .

శ్రీ కె రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులు మంచి ఉద్దేశ్యంతో దీనికి ఏ ప్రోగ్రామ్స్ ఎన్ని పెడుతున్నారు, సరిగా అమలు జరగడంలేదనే ఆతృత కనిపిస్తుంది తప్ప వేరుగా అర్థం చేసుకోలేము . ప్రభుత్వం కొన్ని కొన్ని ఆలోచనలు చేస్తుంది . వారు చేసినా, మేము చేసినా, ఉదాహరణకు విజన్ 2020 పేరుతో రాబోయే 20 సంవత్సరాల కాలంలో 37 లక్షల కోట్లు ఖర్చుపెట్టి స్వర్ణాంధ్రప్రదేశ్ రూపుదిద్దాలని ఆశించారు . అందుకు వ్యవధి లేకపోయింది . మీ ప్రభుత్వం వెళ్లిపోయింది . మాది పంచవర్ష ప్రణాళికల మీద ఆధారపడిన ప్రభుత్వం రాబోయే 5 సంవత్సరాలలో ఏమి చేయగలుగుతాము, మొదటి

సంవత్సరం ఏమి చేయగలుగుతాము అని ఆలోచించి, మోస్ట్ ప్రాక్టికల్‌గా మరి నీరు మీరు, జల సంరక్షణ, ఇంకుడుగుంతలు, వాటర్‌షెడ్ ప్రోగ్రాం ఇవన్నీ వాటర్ కన్జర్వేషన్ కోసం, లిమిటెడ్‌గా వున్న నీటిని సంరక్షించుకోవడం కోసం బయోడీజిల్ ఇటీవల కాలంలో బాగా వ్యాప్తి చెందుతున్న రంగం . దీనికి ప్రాధాన్యత ఇవ్వాలని తమిళనాడు వెళ్లి చూచివచ్చారు . అంతర్జాతీయంగా ఏ ఏ దేశాలలో ఇది బాగా అభివృద్ధి చెందుతున్నది అనే సమాచారం తెప్పిస్తున్నాము . ఒక ప్రయత్నం చేస్తున్నాము . మంచి ప్రయత్నం . దీనిని అందరూ ఆశీర్వదించి తోడ్పాటు ఇవ్వాలి . ఇప్పుడిప్పుడే శంకలు వద్దు . చిత్తశుద్ధితో అమలుచేస్తున్నాము .

( అంతరాయం )

MR. SPEAKER : As far as the question is concerned, it is over. The Government has made their stand very clear. Beyond that if any body needs some more information they can come in another form. Now, as far as this question is concerned, it has been closed.

## పంటల భీమా పథకం

**ప్రశ్న నెం . 171 (85 )**

శ్రీ జి. వీరశివా రెడ్డి (కమలాపురం)– గౌరవనయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమచారం తెలియజేస్తారాః

అ. బ్యాంకుల నుండి రుణాలు పొందని రైతులకు పంట బీమా పథకాన్ని విస్తరించే ప్రతిపాదన ఏదైనా ఉందా ?

ఆ. పండ్ల తోటలపై బీమా ప్రీమియం అధికంగా ఉందన్న విషయం వాస్తవమేనా ?

ఇ. పండ్ల తోటలకు పంట బీమా పథకం ప్రీమియంగా వ్యవసాయ ఆదాయంలోని 2 శాతాన్ని చెల్లించే సౌకర్యాన్ని ప్రభుత్వం సమకూరుస్తుందా ?

ఈ. మధ్య తరగతి, చిన్నకారు, సన్నకారు రైతుల కోసం పంటబీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వం చెల్లించే ప్రతిపాదన ఏదైనా ఉందా ?

**వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి )ః**

అ. అవునండీ .

ఆ. అవునండీ .

ఇ. లేదండీ .

ఈ. అవునండీ . చిన్నకారు, సన్నకారు రైతుల కోసం ప్రీమియంలో 50 శాతం సబ్సిడీని ఇచ్చే విషయాన్ని పరిశీలించవలసిందిగా భారతప్రభుత్వాన్ని కోరడమైంది .

**ఉ.10.40**

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః మీరు ఏదైతే ప్రశ్న వేశారో, దానికి ...the Government has given the answer. మీరు వేసిన ప్రశ్నలకు ప్రభుత్వం నుంచి వారు జవాబు ఇచ్చారు. If you are not satisfied, you can put a separate question. మీరు గత 10 సంవత్సరాల నుంచీ మంత్రిగా వుండి అనేకమైన ప్రశ్నలకు జవాబు ఇచ్చారు. మీరు ప్రశ్నకు సంబంధం వుండే వాటికే హౌజ్‌లో సమాధానం ఇచ్చారు కదా. మీరు అడిగిన దానికి వారి దగ్గర సమాచం వుంటే చెబుతారు, లేకపోతే వేరే రూపంలో రండని చెబుతారు. Is it not the established procedure? ఇది క్వశ్చన్ అవర్. నేను మీ సభ్యుడిని చాలా సార్లు అలా

చేసాను. The Government has given its reply. You can not force the Government beyond that. ఇది సింగిల్ సప్లిమెంటరీ సమయం అయినా, ఇంత సమయం మీ ప్రశ్నలకు ఇచ్చాను. If you are not satisfied with the reply of the Government, you can come in another form. మీరు మానిఫెస్టోపై అడగాలంటే, మీరు మరొక ప్రశ్న వేయవచ్చు. You can come in another form. But with regard to this question, మీకు జవాబు ఇచ్చారు.

With regard to the issue of protest, since the Leader of the Opposition is not there, being the Deputy Leader of the Opposition, you can register your protest. Absolutely there is no objection for that. You are entitled to protest. You can do that.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ ః స్పీకర్ సర్, గౌరవ అగ్రికల్చర్ మినిస్టర్ గారు, ఫైనాన్స్ మినిస్టర్ గారూ వున్నారు. ఇదే ఇష్యూ పైన ఇంతకు ముందు ఇద్దరు మినిస్టర్స్ డిఫరెంట్ సందర్భాలలో ' మీరు రాష్ట్రంలో రైతాంగానికి 50 శాతం ఇచ్చారు, మేము 90 శాతం ఇస్తున్నామని ' ఇదే హౌజ్‌లో చెప్పారు, వారి మానిఫెస్టోలో కూడా పెట్టారు. ఇంతకు ముందు నేను ఇదే రోశయ్య గారిని క్లారిఫికేషన్ అడిగాను. ' మీరు 90 శాతం ఇస్తున్నారు, కేర్ తీసుకోండి, మిస్‌యూజ్ అయ్యే ప్రమాదం వుందని' కూడా నేను చెప్పాను, అది రికార్డ్‌లలో కూడా వుంది.

ఇప్పుడు రఘువీరారెడ్డిగారు ఏమి మాట్లాడారో చెబుతున్నాము, అది కూడా రికార్డ్‌లలో వుంది. వారు 90 శాతం బయోడీజిల్ ప్లాంటేషన్‌కు ఇస్తున్నాము, అనంతపురంలో 66 శాతం, మిగతా చోట్ల 50 శాతం సబ్సిడీ ఇస్తున్నామని ఆయన చెబుతున్నారు. ఇదే హౌజ్‌లో, ఇదే సెషన్‌లో సేమ్ మినిస్టర్స్ డిఫరెంట్ స్టాండ్ తీసుకున్నారు. ఏది ఎంతవరకూ కరెక్ట్ ? మీరు అది మరచిపోయారా, లేకపోతే పాలసీ మార్చుకున్నారా ? మీరు పాలసీని మార్చుకుంటే, ' మేము రెవ్యూ చేసాము, చేసాక పాలసీ మార్చుకున్నామని ' చెబుతున్నారా ? ఏది వాస్తవమో అది తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము కాని, సింగిల్ సప్లిమెంటరీ అనో, మరొకటో కాదు. కరెక్ట్ ఆన్సర్ రానపుడు కరెక్ట్ ఆన్సర్ తీసుకోవడానికి చేసే ప్రయత్నమే తప్ప మరొకటి కాదు. దయచేసి మంత్రిగారిని క్లారిఫికేషన్ ఇవ్వమని చెప్పండి, లేకపోతే మా అభిప్రాయాన్ని మేము చెబుతాము.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి ః సర్, మీరు వారికి అవకాశం ఇచ్చింది, ప్రొటెస్ట్ రిజిస్టర్ చేయమని. మళ్లీ ఉపన్యాసాలు. కన్‌ఫ్యూజన్ వారికి వుంది. లాస్ట్ వీక్ ఏదో ఒక సందర్భం వచ్చినపుడు చెప్పాను. మేము దీనిని మొత్తం రీస్ట్రక్చరింగ్ చేస్తున్నామని స్పష్టంగా చెప్పాను. మిస్‌యూజ్ అయింది. ఈ రోజు నీరు వున్న చోటా, లేని చోటా, ఒకే విధంగా దీనిని అమలు పరచడం లేదు. ప్రభుత్వమంటే గుడ్డెద్దు చేలో మేసినట్లు కాదు. ప్రభుత్వమంటే ఎక్కడ ఏది జరుగుతోంది, ఏమి అవసరం అనేది అధ్యయనం చేయాలి, చేసాము, చాలా థరోగా 40 రోజులు చేసాము.

Sir, last time I went on record.... అని చెప్పాను. గతంలో మీరు 7 కంపెనీలని అన్నారు. అది కరెక్ట్ కాదని ఎక్కువ చేస్తున్నాము. లాస్ట్ టైమ్ అవసరం లేని చోట కూడా మీరు స్ప్రింక్లర్లు ఎక్కువగా ఇచ్చేసారు, ఎక్కడ అవసరం లేదో అవి తీసుకున్నాము. అప్పుడు కంపెనీలకు బాదధ్యత ఎక్కువ లేదు, ఇప్పుడు వారిపై బాధ్యతను పెంచి కండిషన్స్‌ను పెట్టాము. అనేకమైన విషయాలలో, ఎక్కడ ఏ పంటను ప్రోత్సహించాలి అనేది కూడా చాలా జాగ్రత్తగా చూస్తున్నాము. ఈ రోజు రైతులు మోసపోతున్నారు, నష్టపోతున్నారు. ఈ రోజు అన్నిటినీ ఒక లైన్‌లోకి తీసుకురావలసిన అవసరం వుంది. ఈ రోజు వారిని ట్రైనప్ చేయవలసిన అవసరం వుంది. It is our responsibility. మా బాధ్యత నుంచి మేము ప్రక్కకు తప్పుకోము, మా మీద ఎన్ని విమర్శలు వచ్చినా, ఎంత నష్టమూ, కష్టమూ కలిగినా కాని. అందుచేత ఈ రోజు రైతుకు లాభసాటిగా వుండాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఇది మొత్తం రీస్ట్రక్చరింగ్ జరిగిన తరువాత, 90 శాతం సబ్సిడీ అనేది .... We stand by that. రైతుకు ఉపయోగకరమైనదే ప్రోత్సహించాలి. లాస్ట్ టైమ్ మీరు ఈ ప్రాజక్ట్‌లో కేవలం 2.47 లక్షల హెక్టార్లు మాత్రమే అన్నారు. కాని మేము ఈ రోజు అంటున్నాము, రాబోయే 5 సంవత్సరాలలో 15 లక్షల ఎకరాలలో బయోడీజిల్ ప్లాంటేషన్‌కు 90 శాతం సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము. That we are explaining. నాకు ఆశ్చర్యమేస్తోంది ఏమిటంటే, ఈ రోజు దేవేందర్ గౌడ్ గారు రెయిన్ షాడో ఏరియా నుంచి వచ్చారు, జనార్ధన రెడ్డి గారు రెయిన్ షాడో ఏరియా నుంచి వచ్చారు. 1000 అడుగులు లోతుకు వెళ్లినా అక్కడ నీరు లేదు. అక్కడ వారిని ప్రోత్సహిద్దాము, నీటిని సేవ్ చేద్దాము, గ్రీనరీని పెంచుదాము, లేనట్లయితే అది ఎడారిగా మారిపోతుందని అనుకుని, ఈ ప్రోగ్రామ్‌నును అప్రీషియేట్ చేయవలసింది పోయి, దీనిని కూడా ఏదో రాజకీయం చేయాలనుకోవడం సరియైంది కాదు. ఏ రైతును ఎక్కడ ఏ విధంగా ప్రోత్సహించాలో మాకు తెలుసు. Like that we will go ahead.

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత, ... in between, the Government ... రీస్ట్రక్చరింగ్‌లో వారు కొన్ని నిర్ణయాలు తీసుకున్నారని చెబుతున్నారు. వారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత రీస్ట్రక్చరింగ్ ప్రాసెస్‌లో ఈ విధమైన మార్పులను తీసుకొచ్చామని చెప్పారు. Government's stand is very clear. మీ ప్రశ్నకు గవర్నమెంట్ సమాధానం చెప్పింది. What more do you want? ప్రతీసారీ ప్రొటెస్ట్ అంటూ సప్లిమెంటరీస్ వేస్తే ఎట్లా?

( తిరిగి అంతరాయం )

నేను చెప్పేది వినండి. గవర్నమెంట్ స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత, వేరే విధంగా మాట్లాడారని అంటున్నారు. My job is to keep the House in order. You have to listen to the Speaker's saying.
ఉ.10.50

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః నేను రిక్వెస్ట్ చేస్తున్నాను, మంత్రిగారి జవాబు పూర్తిగా వినండి, విన్న తరువాత చెప్పండి. వారు జవాబు చెప్పేటప్పుడు అబ్జక్షన్స్ ఏమిటి? మీరు వినరు. What is this? What is more do you want? మళ్లీ మైక్ కావాలంటే ఎలా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ః మేము ఇంత కోఆపరేట్ చేస్తున్నా కూడా ఇలా చేయడం ఏమిటి?

శ్రీ కె. రోశయ్యః దేవేందర్‌గౌడ్‌గారు నేను ఏదో సందర్భంలో మాట్లాడానని అన్నారు. వారికి తమ ద్వారా చెప్పేదేమిటంటే, నేను ఎప్పుడూ ఏ సంధర్భంలోనూ చేయలేదు. ప్రభుత్వ ఉమ్మడి బాధ్యత.

డా.ఎన్. జనార్ధన రెడ్డి(నాగర్ కర్నూలు)ః బడ్జట్ స్పీచ్‌లో ఉంది.......

మిస్టర్ స్పీకర్ః వారు మాట్లాడిన తరువాత మాట్లాడండి. మధ్యలో ఇంటరప్ట్ చేయవద్దు.

శ్రీ కె. రోశయ్యః జనార్ధనరెడ్డిగారు ఇంత అసహనాన్ని ఎందుకు ప్రదర్శిస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. చంద్రబాబునాయుడుగారు లేకపోయినా, వారు చాలా ఎఫెక్టివ్‌గా మాట్లాడారనే మాట పత్రికలలో వస్తుంది. వారికి అనుమానం అవసరం లేదు. మేము కూడా చెబుతాము. వారు అంత ఆదుర్దా పడతారా? దేవేందర్‌గౌడ్ గారు మాట్లాడుతూ, రోశయ్యగారు

మాట్లాడారని అన్నారు. కానీ నేను చెప్పలేదు. కానీ చెప్పకపోయినా సమిష్టి బాధ్యత. There seems to be some confusion. వారు ఒక పాలసీ స్టేట్‌మెంట్ కూడా చేశారని అంటున్నారు. వారితో కూర్చొని అప్పుడు మాట్లాడాను. ఎక్కడయినా ఇన్‌కన్‌సిస్టెన్సీ ఉంటే, తప్పకుండా ఎక్స్‌ప్లేన్ చేస్తాను. We will come again to the House and explain. వారితో మాట్లాడతాను, కాగితాలు దగ్గర పెట్టుకుంటాను. ఎక్కడయినా ల్యాప్సెస్ ఉంటే ఇన్‌కన్‌సిస్‌టెంట్‌గా వేరియేషన్ ఉంటే హౌజ్‌కి వచ్చి వివరిస్తాను. దానికన్నా ఎక్కువ ఏమి కావాలి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ః మేము కూడా ప్రభుత్వం నడిపాము. పాలసీస్ కన్‌సిస్‌టెంట్‌గా ఉండవు. మారుతూ ఉంటాయి. మంత్రిగారికి తమ ద్వారా ఒకటి రిమైండ్ చేయదలచుకున్నాను. రఘువీరారెడ్డిగారు అగ్రికల్చర్ మీద స్టేట్‌మెంట్ ఇచ్చారు. 22.6.04న స్టేట్‌మెంట్‌లో క్లియర్‌కట్‌గా చెప్పారు. పేజి. నెం.11లోని పేరాలో చూస్తే, అందుబాటులో ఉన్న నీటిని వీలయినంత సమర్ధవంతంగా ఉపయోగించుకొని వర్షాభావ ప్రాంతాల్లో 90 శాతం సబ్సిడీపై సూక్ష్మ సాగు పరికరాలు సరఫరా చేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయించింది. This is the statement given by the Minister. On that day, he proudly said that they are going to give. మీరు 50 శాతం ఇచ్చారు, నేను 90 శాతం ఇస్తున్నానని చెప్పారు. మళ్లీ ఈనాడు 50 అంటున్నారు. ఈ విషయాన్ని రోశయ్యగారిని అడిగితే అవును, 90 శాతమని చెప్పారు. బహుశా మర్చిపోవచ్చు. అది వారి ఇమీడియెట్ సబ్జక్ట్ కాదు. స్పెసిఫిక్‌గా అడిగాను. కాషన్ చేసాను. 90 శాతం ఇస్తామని అన్నారు. బాగుంటుంది, మిస్ యూజ్ చేయడానికి అవకాశాలు ఉంటాయని చెప్పాను. కాబట్టి ఇప్పుడు మేము రెవ్యూ చేశాము. ఇది 50 కి తగ్గిస్తున్నామని చెప్పమనండి. వారు ఇచ్చిన స్టేట్‌మెంట్ హౌజ్‌ని మిస్‌లీడ్ చేసినట్లు అవుతుంది. కాబట్టి వారిని చెప్పమనండి. మొన్ననే ఒక స్టేట్‌మెంట్ ఆ విధంగా హౌజ్‌ని మిస్‌లీడ్ చేసే విధంగా ఇచ్చారు. లేదూ, బయో డీజిల్‌కి ఇస్తాము. మిగతా వాటికి ఇవ్వము. 50 శాతం ఇస్తామని అంటున్నారు. ఇది ఎంతవరకూ సమంజసం? మీరు ఏమయినా పాలసీ మార్చారా? దాని మీద మా అభిప్రాయం చెబుతాము. మేము ప్రొటెస్ట్ చేస్తే చేస్తాము. మేము చెప్పదలచుకున్నాము. మీరు మ్యానిఫెస్టోలో 90 శాతం ఇస్తామని చెప్పారు. మీరిచ్చిన స్టేట్‌మెంట్‌లో 90 శాతమని అన్నారు. ఇప్పుడు ఎక్సెప్ట్ బయో డీజిల్, మిగతా వాటికి 50 శాతమని చెబుతున్నారు. ప్రీవియస్‌గా మేము పెట్టిన పాలసీని రీఇట్రేట్ చేస్తున్నారు. లేనట్లయితే ఈరోజు ఏమయినా పాలసీ మార్చారా అనేది మంత్రిగారు తమ ద్వారా చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః అంటుబాటులో ఉన్న నీటిని <u>వీలయినంత సమర్ధవంతంగా</u> (ఆ పదాలను అండర్‌లైన్ చేసుకోమనండి) ఉపయోగించడానికి వర్షాభావ ప్రాంతాల్లో 90 శాతం సబ్సిడీపై సూక్ష్మ సాగునీటి పరికరాలను సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ రోజు 2.47 లక్షల హెక్టార్లు రాబోయే 5 సంవత్సరాల్లో 15 లక్షల ఎకరాలకు వర్షా భావ ప్రాంతాల్లో 90 శాతం సబ్సిడీతో ఇస్తామని చెబితే, దాని అర్థం వీలయినంత సమర్దవంతంగా మా అధ్యయనంలో తేలింది. మిగిలిన హార్టీ కల్చర్ క్రాప్స్‌లోకన్నా దీనిలో 70 శాతం వాటర్ సేవ్ చేయడానికి అవకాశం ఉంది. దానికి కారణం అది. దానిని ఎందుకు తప్పు పడుతున్నారో, ఎందుకు హర్షించడం లేదో తెలియడం లేదు. ఎక్స్‌టెంట్ పెంచుతున్నాము. నీటిని సేవ్ చేస్తున్నాము. రైతును రక్షిస్తున్నాము. దీనిలో డీవియేషన్ లేదు. మరొకటి లేదు. పూర్తి బాధ్యతతో తీసుకున్న ప్రభుత్వ నిర్ణయం. Yes, we stand by it.

MR. SPEAKER: (ADDRESSING SRI T. DEVENDER GOUD): Do you want to express your protest?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, ఇప్పుడు ఆయన మేఘనాధుడయ్యాడు, మేఘ మధనమని చెప్పారు. మేఘాలు ఎటు పోయాయి? ఈనాడు బయో డీజిల్ అంటున్నారు. అప్పుడు మేము 50 శాతానికి రాష్ట్రం అంతా ఒక పద్ధతి ప్రకారంగా పెట్టాము. మీరు 90 శాతం ఇస్తామని, ఆఖరికి డిబేట్ సమయంలో కూడా క్లారిఫికేషన్ ఇచ్చారు. శాసనసభ డిబేట్‌లో కూడా 90

శాతం ఇస్తామని చెప్పారు, లేదూ మేము 50 శాతానికేఅని అంటున్నారు. ఇది ఖచ్చితంగా రైతాంగాన్ని మోసం చేయడమే అవుతుంది. పక్కదారి పట్టించే ధోరణిలో ఉన్న ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ, కూర్చుంటున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః వారు సభను మిస్ లీడ్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది సరయినది కాదు. Why he is not mentioning that 90%? 90 శాతం కూడా ఇస్తున్నామని మెన్షన్ చేయలేదు. వారికి కన్ఫ్యూజన్ ఉన్నట్లుంది. ఏది కావాలన్నా 90 శాతమో, 75 శాతమో ఒక్కసారి పాత రికార్డ్స్ని పరిశీలించమనండి. వారి పరిపాలనలో మూడు, నాలుగు సంవత్సరాల్లో ఒక్క రూపాయి కూడా డ్రిప్ ఇరిగేషన్కి ఇవ్వ లేదు. వారా ఇప్పుడు మాట్లాడేది?

( అంతరాయం )

వారి లీడర్ చెప్పిన మాటల మీద కూడా వారికి గౌరవం లేదు. ఆయన ఢిల్లీకి వెళితే, వారంతా వారి ఇష్టం వచ్చినట్లు అడుగుతున్నారు.

## పంటల భీమా పథకం

**ప్రశ్న నెం . 171 (85 )**

శ్రీ జి. వీరశివా రెడ్డి – గౌరవనయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమచారం తెలియజేస్తారాః

అ. బ్యాంకుల నుండి రుణాలు పొందని రైతులకు పంట బీమా పథకాన్ని విస్తరించే ప్రతిపాదన ఏదైనా ఉందా ?

ఆ. పండ్ల తోటలపై బీమా ప్రీమియం అధికంగా ఉందన్న విషయం వాస్తవమేనా ?

ఇ. పండ్ల తోటలకు పంట బీమా పథకం ప్రీమియంగా వ్యవసాయ ఆదాయంలోని 2 శాతాన్ని చెల్లించే సౌకర్యాన్ని ప్రభుత్వం సమకూరుస్తుందా ?

ఈ. మధ్య తరగతి, చిన్నకారు, సన్నకారు రైతుల కోసం పంటబీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వం చెల్లించే ప్రతిపాదన ఏదైనా ఉందా ?

**వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి )ః**

అ. అవునండీ .

ఆ. అవునండీ .

ఇ. లేదండీ .

ఈ. అవునండీ . చిన్నకారు, సన్నకారు రైతుల కోసం ప్రీమియంలో 50 శాతం సబ్సిడీని ఇచ్చే విషయాన్ని పరిశీలించవలసిందిగా భారతప్రభుత్వాన్ని కోరడమైంది .

శ్రీ జి. వీర శివారెడ్డిః రైతులకు పంటల భీమా పథకం చాలా లోప భూయిష్టంగా ఉంది. ఈ పథకాన్ని సమూలంగా పరిశీలించాలి. ఈ పథకానికి ఉండే ప్రీమియం చాలా ఎక్కువ మొత్తంలో ఉంది. దానిని సవరించి రైతులకు మేలు కలిగేటట్లు ఈ పథకాన్ని రూపొందించాలని తమ ద్వారా మంత్రిగారిని సూటిగా ప్రశ్నిస్తున్నాను. ఎవరయితే రైతులు బ్యాంకుల నుండి లోన్స్ తీసుకుంటున్నారో, వారికి భీమా పథకం వర్తించవలసినదే. లోన్ తీసుకోని రైతులకు ఈ భీమా పథకం వర్తించడానికి అవకాశం ఉందా? అది ప్రవేశపెట్టారా? ఆ లోన్ తీసుకోని రైతులకు ఈ భీమా పథకం వల్ల ప్రయోజనం పొందే అవకాశం ఉందా?

ఉ.11.00

పళ్ల తోటల భీమా ప్రీమియం చాలా అధికంగా ఉంది. ఎంత వసూలుచేస్తున్నారు. ఈ ప్రీమియం తగ్గించడానికి ఏవైనా భీమా కంపెనీలతో మాట్లాడి చర్యలు తీసుకొంటారా? లేకపోతే ప్రభుత్వం దానిని భరించే అవకాశం ఉందా?

చిన్న, సన్నకారు రైతుల కోసం, ఈ భీమా పథకాన్ని ప్రభుత్వమే భరించే అనవకాశం ఉందా? ఉంటే మంత్రి గారు చెప్పాలి. భారత ప్రభుత్వాన్ని 50 శాతం సబ్సిడి ఇవ్వాలని కోరినట్లు మంత్రి గారు చెప్పారు. అంటే, మిగతా 50శాతం ప్రభుత్వం భరించడానికి సిద్ధంగా ఉందా? ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితులు 20 జిల్లాల్లో నెలకొని ఉన్నాయి. రైతుల పరిస్థితి చాలా దుర్భరంగా ఉంది. రఘువీరా రెడ్డి గారి దెబ్బకు, 'మేఘమధనానికి' భయపడి మబ్బులు పరారైపోయాయి. మబ్బులు రఘువీరారెడ్డి చేతికి దొరికే పరిస్థితి లేదు. ఈ పంటల భీమ పథకంలో, 2003-04 సంవత్సరానికి సంబంధించిన ఈ భీమా డబ్బు, గౌరవనీయులైన ముఖ్యమంత్రి గార్కి చెక్స్ సమర్పించడం జరిగింది. ఆ భీమ సొమ్ముని బ్యాంకులు ఇంత వరకు జిల్లాల్లో పంపిణీ చేయడం లేదు. రైతులు విత్తనాలు విత్తుకొంటున్నారు. ఎరువులు కొనుక్కొంటున్నారు. పంట పొలాలపై అవసరం ఉంది. ఆ డబ్బు ఇంకా బ్యాంకుకి చేరలేదు. రైతులు భీమా మొత్తాన్ని ఎప్పటిలోపు పంపిణీ చేయడానికి చర్యలు చేపడతారు. పంటల భీమ పథకంలో భీమ ఎక్కువ మొత్తంలో ఉంది. ఈ పళ్ల తోటలకు ఆరు నుండి ఏడు శాతం వసూలు చేస్తున్నారు. ఇది తగ్గించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందా? పంటల భీమ పథకంలో ముఖ్యంగా ఒక విషయం గమనించాలి. ఈ పంటల భీమ పథకంలో 5 సంవత్సరాల సాలుసరి వర్షపాతాన్ని పరిగణలోకి తీసుకొని ఈ పంటల భీమా పథకం రేటు నిర్ణయిస్తారు. ఇది అన్యాయం. నేను విజ్ఞప్తి చేసేదేమంటే, ఏ సంవత్సరానికి ఆ సంవత్సర వర్షపాతాన్ని అనుసరించి ఈ భీమ పథకం రైతులకు వర్తించే విధంగా మంత్రి గారు చేయాలని కోరుతున్నాను. చిన్న సన్నకారు రైతులకు గాను, భారత ప్రభుత్వానికి 50% భరించాలని వ్రాశారు. మిగతా 50% ఇప్పుడు మీరు పెట్టుకొంటారా? లేదా? కేవలం భారత ప్రభుత్వాన్నే అడిగి ఊరుకొంటారా? చెప్పండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :-అధ్యక్షా, పంటల భీమ పథకంలోని లోపాల విషయమై గౌరవ సభ్యులు ఏదైతే ఆందోళనను వ్యక్తం చేశారో దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఈ పథకం చాలా అన్యాయంగా ఉంది. రైతులకు ఏ మాత్రం ఉపయోగకరంగా లేదు. కంపెనీలకు కొమ్ము కాసే విధంగా ఉంది. గత భారత ప్రభుత్వం సన్‌సెట్ అనే ఒక ప్రామాణికం పెట్టి చిన్న, సన్నకారు రైతులకు 50 శాతం ప్రీమియం భారత ప్రభుత్వం నుండి గతంలో వచ్చింది. దానిని సన్ సెట్ అనే మాటతో ప్రతి సంవత్సరం తగ్గించుకొంటూ వచ్చారు. ఈరోజు కేవలం పది శాతం ఉంది. వచ్చే సంవత్సరం 5శాతం, ఆ పై వచ్చే సంవత్సరం ఏమీ లేకుండా పోతుంది. అందుకనే, గౌరవ ముఖ్యమంత్రి గారు, స్వయంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రితో, ప్రధాన మంత్రితో ఇదివరకే కలిసి, దీనిని పూర్వం లాగానే 50 శాతానికి పునరుద్ధరించాలని అడగడం జరిగింది. ఈ వాణిజ్య తోటలకు ప్రీమియం 6 నుండి 7 శాతం ఎక్కువగా ఉందని సభ్యులు చెప్పారు. మరీ అన్యాయంగా, 7 నుండి 27 శాతం ఉందని తెలియజేస్తున్నాను. దీనిని మూడు శాతానికి ప్రీమియం రేటుతో తగ్గించాలని రిక్వెస్ట్ చేయడం జరిగింది. We are awaiting the decision of the Government of India. ఈ రోజు Threshold yield అనేది నష్ట పరిహార స్థాయిని వారు నిర్ణయించడం జరిగింది. రెండు ప్రామాణికాలు పెట్టారు. ఇండెమినిటి అది ఈ రోజు 60శాతానికి పెట్టారు. ఇది సరైనది కాదు. ఈ ఇండెమినిటి స్థాయి, ఖచ్చితంగా 80శాతానికి పెట్టాలని భారత ప్రభుత్వం అడగడం జరిగింది. అలా పెడితే రైతులకు న్యాయం జరుగుతుంది. సగటున వారు ఏమి చేస్తున్నారంటే, వరుసగా మూడవ సంవత్సరానికి వచ్చిన పంటలు లేకపోతే 5 సంవత్సరాలు వచ్చిన పంటల ఆవరేజీ తీసుకొంటున్నారు. ఈ దుర్భిక్ష ప్రాంతాల్లో చాలా అన్యాయం జరుగుతోంది. రైతులకు ఉపయోగం కలగడం లేదు. మేము ఏమి చేశామంటే, పది సంవత్సరాల్లో మూడు నుండి 5 సంవత్సరాల్లో బాగా పంటలు వచ్చినటువంటి సంవత్సరాన్ని మీరు పరిగణలోకి తీసుకొని, దానిని కొలబద్దగా పెట్టుకోండని, దానిని త్రెషోల్డ్ ఈల్డ్ గా పెట్టుకోమని మేము అడగడం జరిగింది.

కేవలం బ్యాంకుల్లో అప్పు తీసుకొన్న రైతులకు మాత్రమే ఈ సౌకర్యం ఉందని అన్నారు. వాస్తవంగా ఒక కోటి మంది రైతులు ఈ రాష్ట్రంలో ఉంటే, ఋణాలు తీసుకొన్న 14.99 లక్షల మందికి మాత్రమే ఈ భీమ సౌకర్యం విధిగా యింప్లిమెంట్ అవుతోంది. బ్యాంక్ లోన్స్ తీసుకొన్నారు కాబట్టి, బ్యాంకుల్లో అప్పుతీసుకొనే రెతులకు ఇది యింప్లిమెంట్ చేస్తారా అని అడిగారు. Actually, it is already in force. దురదృష్టకరమేమంటే, 1600 మంది రైతులు మాత్రమే బ్యాంక్సులో నాన్ లోనీస్ మాత్రమే ఈ ప్రీమియం కట్టడం జరిగింది. రైతులు ఎందుకు ముందుకు రావడం లేదంటే, ముఖ్యంగా మూడు కారణాలు ఉన్నాయి. (1) ప్రీమియం ఎక్కువ (2) బ్యాంకుల్లో అప్లికేషన్స్ లేని పరిస్థితి (3) ఇది వస్తుందా? రాదా అనే ఇన్‌సెక్యూరిటీ. అందువల్ల నేషనల్ ఇన్స్యూరెన్స్ కార్పోరేషన్‌కి చెప్పడం జరిగింది. ఈ అప్లికేషన్స్ ప్రతి బ్యాంకు బ్రాంచ్‌లో ప్రొవైడ్ చేయాలని చెప్పాము. వ్యవసాయాధికారులు, హార్టికల్చర్ అధికారులను అప్రమత్తం చేస్తున్నాము. బ్యాంకు మేనేజరులను బ్యాంకుల ముందు బోర్డు లను ఏర్పాటుచేయమని చెప్పాము. ఒకవేళ రైతులు అప్పు తీసుకొకపోతే, ఆ బ్యాంకుల్లో లభ్యత ఉంది. ఈ ప్రీమియం కట్టడానికి ఈ సౌకర్యాలు తీసుకోడానికి అవకాశం ఉందని వీటి ద్వారా తెలుస్తుంది. ఇంత వరకు రూ.185 కోట్లు ఈ ఇన్స్యూరెన్స్ స్కీమ్స్ క్రింద వచ్చాయి. అవి ఇంత వరకు రైతులకు, బ్యాంకులకు అందలేదని గౌరవ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది 12వ తేదీనే బ్యాంకులకు వెళ్లింది. డిస్ట్రిబ్యూషన్ వాళ్లు, బ్యాంకుల్లో జమ చేసే ప్రక్రియ పూర్తి అయింది. త్వరలో నూటికి నూరు పాళ్లు చేరుతుంది. ఈ పంటల భీమ పథక ఇన్స్యూరెన్స్ విధానం పూర్తిగా రీ కన్సిడర్ చేయాల్సిన అవసరం ఉంది. భారత ప్రభుత్వం మొన్ననే కామన్ మినిమం ప్రోగ్రామ్ లోనూ, బడ్జెటులోనూ స్పష్టంగా చెప్పారు. ఈ పంటల భీమా పథకం రైతులకు అనుగుణంగా తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామన్నారు. Let us see as to what happens from the Government of India.

శ్రీ సి.నర్శిరెడ్డి (మక్తల్):- అధ్యక్షా, రైతులు, వ్యవసాయం చేసే పంటలు వేసుకొన్న తరువాత, వర్షాలు రాక, తెగుళ్లు వచ్చి, క్రిముల వల్ల నష్టం జరిగితే ఇన్స్యూరెన్స్ పథకం ఉంది. వర్షాలు లేక, ప్రకృతి సహకరించక, పంటలు వేసుకొనే అవకాశం లేకుండా పోయినప్పుడు రైతులు వృత్తి కోల్పోతారు. అటువంటి పరిస్థితుల్లో రైతులకు సహాయం చేసే పథకాల గురించి ప్రభుత్వమేమైనా ఆలోచన చేస్తోందా.

ఉ. 11.10

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): అధ్యక్షా, అనంతపురంలో ఇన్స్యూరెన్స్ విషయంలో సమస్యల పట్ల మంత్రి గారికి కూడా మంచి అవగాహన ఉంది. అయితే దీనికి అంతటికీ మూలం క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంట్స్. దాని ఆధారంగానే ఈ రోజు మొత్తం రైతుల ఫేట్ డిసైడ్ అవుతున్నది. ఆ క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంట్స్‌లో చాలా లోపాలున్నాయి. ఆ లోపాలను సరిచేయవలసిన అవసరం ఉంది. ఇది అంత ట్రాన్స్‌పరెంట్‌గా లేదు. దీనికి ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నది? ఏ పొలాల ఆధారంగా క్రాప్ ఈల్డ్ వచ్చిందో, రాండమ్‌లో సెలక్టుచేస్తున్నామని అంటున్నారు. ఎప్పుడు, ఎక్కడ, ఎవరు పోయి శాంపిల్స్ తీసుకున్నారు? ఎలా సెలక్టు చేశారో రైతులకు తెలియక 4 కటింగ్ ఎక్స్‌పరిమెంట్స్‌తో మొత్తం మండలాల ఫేట్ అంతా ఉంటున్నది. కాబట్టి దానిని సమీక్ష చేస్తారా, ఇంప్రూవ్ చేస్తారా?

షార్ట్‌ఫాల్ ఇన్ అగ్రికల్చర్ ప్రొడక్షన్ ఏదయితే ఉందో అంత ఇన్స్యూరెన్స్ రావాలి. అలా రాని మండలాలున్నాయి. వాటిని ఏమి చేస్తున్నారు? అసలు ఈ డిస్క్రిమినేషన్ ఎందుకు వచ్చింది? స్పెషల్‌గా ఈ సంవత్సరం జరిగిన వాటిలో , మొన్న అగ్రికల్చర్ డిమాండ్స్‌లో నేను ఈ విషయాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకు రావడం జరిగింది. షార్ట్ ఫాల్ ఇన్ ప్రొడక్షన్ ఉరవకొండలో 64 శాతం ఉంటే అక్కడ ఇన్స్యూరెన్స్ 24 శాతం వచ్చింది. అంటే 64 శాతం రావలసిన చోట 24 శాతం వచ్చింది. అది గవర్నమెంట్ నెగ్లిజెన్సా, ఇన్స్యూరెన్స్ ఏజెన్సీల నెగ్లిజెన్సా? ఈ విషయమై రైతులు ఆందోళన పడుతున్నారు. ఉరవ కొండలో యాజిటేషన్ జరుగుతున్నది. నిన్న ఎమ్.ఆర్.ఓ ఆఫీసు వద్ద సెలెక్టెడ్ రెప్రజెంటేటివ్స్ కటింగ్ ఎక్రాస్ పార్టీస్ అందరూ వెళ్లారు. రైతులు సోమవారం మ్యాచింగ్ ప్రోగ్రాం పెట్టారు. దయచేసి అగ్రికల్చర్ మినిస్టర్ గారు చెప్పాలి, దానిని

ఎక్కడయినా రెక్టిఫై చేస్తున్నారా? గతంలో జరిగిన పొరపాటు ఏదయినా ఉంటే దానిని సరిచేసుకుని 64 శాతం ఇస్తారా లేదా? చాలా కాలంగా విలేజ్ ఒక యూనిట్‌గా ఉండాలని డిమాండు చేస్తూ ఉన్నాము. వారు దాని గురించి మాట్లాడలేదు. దయచేసి ఆ విషయం స్పష్టంచేయాలి. ఆ విధంగా జరిగిన రోజే రైతుకు న్యాయం జరుగుతుంది. కాబట్టి విలేజ్ ని యూనిట్‌గా చేసే ప్రతిపాదన ఏదయినా ఉందా, లేదా? దాని మీద ప్రభుత్వం అడగడమే కాకుండా పట్టుపడుతున్నదా లేదా అన్నది కావాలి.

శ్రీ ఎమ్. వెంకట ప్రతాప్ అప్పారావు(నూజివీడు) : అధ్యక్షా, రైతులకు పంటల బీమా చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అదే విధంగా బ్యాంకులలో రుణాలు తీసుకున్నటువంటి రైతులకు కూడా ఈ ఇన్స్యూరెన్స్ మా ఏరియాలో కవర్ కాలేదు. పోయిన సంవత్సరం మా నూజివీడు ప్రాంతంలో మామిడి తోటలలో వేలాది చెట్లు చనిపోయాయి. ఒక్క ఇన్స్యూరెన్స్ కంపెనీ కూడా వచ్చి లోన్స్ తీసుకున్న వారికి కూడా బీమా ఎటువంటి కవరేజ్ సదుపాయం కల్పించలేదు. అందువల్ల రైతులు దారుణంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం కనీసం ఇన్స్యూరెన్సు అయినా వారికి ఇప్పించాలని కోరుతున్నాను. 70, 80 సంవత్సరాల వయసు కలిగిన మామిడి చెట్లు చనిపోతే ప్రభుత్వం ఒక చెట్టుకు 35 రూపాయలు ఇస్తున్నారు. ఇది చాలా దారుణం . వాటికి కూడా రైతులకు ఇన్స్యూరెన్స్ ఇప్పించవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, మండలం యూనిట్‌గా ఉంది. దీనిని గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవాలని సభ్యులు చెబుతున్నారు. అది చాలా న్యాయమైనది. కేంద్ర ప్రభుత్వానికి తీసుకు వెడుతున్న వాటిలో ఈ విషయం కూడా ఉంది . అదే విధంగా ఈ పంటల కోతల ప్రయోగాలు ర్యాండమ్‌గా జరుగుతున్నది . అది చాలా దురదృష్టమైన విషయం . ఇక్కడ హైదరాబాద్‌లో కూర్చుని అధికారులు అక్కడ 4 సర్వే నెంబర్స్ పంపిస్తున్నారు. ఈ విషయమై నాకు ప్రాక్టికల్ అనుభవం ఉంది. నా నియోజక వర్గంలో ' వలస ' అనే గ్రామంలో ఇక్కడ నుంచే సర్వే నెంబర్ పంపారు. రికార్డులలో అది డ్రై అయినది. కానీ ఆ రైతు ఒక బోర్‌ను పొలానికి వేసుకుని నీళ్లు పెట్టాడు. అది వెట్ అని ఎక్కడా రికార్డు కాలేదు. వారు శాంపిల్ తీసారు. మంచి పంట వచ్చింది. ఆ మండల ప్రాంతాలలో మంచి పంట ఉందని అన్నారు. ఆ మండలంలో మిగిలిన చోట్ల ఎక్కడా పంటలు లేవు. జీరో పంట ఉంది. అక్కడి వారికి అన్యాయం జరిగింది. ఇది కరెక్టు కాదు. దీనికి సమీక్షించవలసిన అవసరం ఉంది. మేము ఇకపై ఇంకా ట్రాన్స్‌పరెంట్‌గా రెవ్యూ చేస్తాము. ఇంకా అక్కడి ఎలెక్టెడ్ బాడీస్‌ని దీనిలో ఇన్వాల్వ్ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఇందాక, మామిడి పంటలు పోయినప్పటికీ , ఆ రైతులకు ప్రీమియమ్ కట్టినా ఎల్ఐసి వారు ఏమీ ఇవ్వలేదని చెప్పారు. స్పెసిఫిక్‌గా ఇస్తే ఇన్స్యూరెన్స్ కంపెనీలతో మాట్లాడి సరైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

తర్వాత, ఉరవ కొండ ను గురించి వారు స్పెసిఫిక్‌గా అడిగారు. కానీ ఇక్కడ ఇన్స్యూరెన్స్ కంపెనీ వారు చెప్పే వివరాల ప్రకారం 10 వేల హెక్టార్స్‌లో పంట పండినట్లుగా ఉంది. కానీ ఏరియా క్లెయిమ్ చేసినటువంటిది 21,841 హెక్టార్స్ అని ఉంది. ఇది ఎందువల్ల జరిగింది? రెవిన్యూ రికార్డుల తప్పా, లేక సమాచార లోపమా , లేక పోతే ఏమిటి అన్నదానిని ఇన్స్యూరెన్స్ కంపెనీ వారితో, సంబంధిత అధికారులను పిలిపించి నేను మాట్లాడటం జరుగుతుంది. లోకల్ ఎమ్ఎల్ఏకు గనుక దానిపై ఇంట్రెస్టు ఉంటే రండి . క్వశ్చన్ అవర్ తర్వాత నేను నా ఛేంబర్‌లో అధికారులను పిలిచి వాళ్లతో మాట్లాడుతాను.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు
## కర్నూలు జిల్లా, ఆలూరు గ్రామంలోని సిద్ధలింగేశ్వర స్వామి దేవాలయ భూములను అన్యాక్రాంతము చేయుట

SNQ.No.210-A(85-C)

Sri Y. Sai Prasad Reddy (Adoni)- Will the Minister for Endowments be pleased to state:

a) Whether it is a fact that 42 acres of land located in survey Nos. 674 and 675 at Aluru Constituency belonging to the well-known Siddalingeswara Swamy Temple has been alienated and is being cultivated; and
b) if so, the action taken thereon?

**SRI M. SATYANARAYANA RAO:**

a) The Mandal Revenue officer, Aluru, Kurnool District has proposed acquisition of land to an extent of Ac.41.59 cents belonging to Sri Siddeswara Swamy Temple for provision of house sites to weaker actions.
b) The proposal of the Mandal Revenue Officer is under examination of the Endowment Department.

శ్రీ వై. సాయి ప్రసాద్ రెడ్డి : అధ్యక్షా, తమరి ద్వారా దేవాదాయ శాఖా మంత్రి గారిని అడుగుతున్నాను. ఆలూరు నియోజక వర్గంలో ప్రసిద్ధి చెందిన సిద్ధ లింగేశ్వర స్వామి దేవాలయానికి సర్వే నెంబర్ 674,675 లలో గల 42 ఎకరాల భూమిని ధూప, దీప, నైవేద్యాలకు, అర్చకులకు కేటాయించిన విషయం వాస్తవమేనా? తెలుగు దేశం మాజీ సభ్యులు ఆ భూమిని బినామీ పేరుతో ఆక్రమించుకున్న మాట వాస్తవమా? అయితే అందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటో తెలుప వలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఎమ్. సత్యనారాయణ రావు : మాకున్న ఇన్ఫర్మేషన్ ప్రకారం గౌరవ సభ్యులు చెప్పిన విషయం కరెక్టే . అందువల్ల దీనిని ఎక్వైర్ చేయమని, పూర్ పీపుల్‌కు హౌస్ సైట్స్‌గా ఇవ్వవలసిందిగా ఎమ్.ఆర్.ఓ ప్రపోజల్స్ పెట్టారు. దానిని ఎగ్జామిన్ చేస్తున్నాము. అందువల్ల ఆటోమేటిక్‌గా ఆ చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తప్పకుండా దానిని తీసుకుని పూర్ వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. రాంభూపాల్ రెడ్డి (పాణ్యం): అధ్యక్షా, మీ ద్వారా దేవాదాయ మంత్రి గారిని కోరేదేమంటే ఆ భూమి ఎమ్.ఆర్.ఓ వద్ద ఉంది. ఆయన పేద ప్రజలకు పట్టాలు ఇవ్వాలని ప్రపోజల్స్ పంపించారు. అయినా ఇన్ని రోజులు ఎందుకు ఆలస్యం అవుతున్నది ? ఆర్‌డబ్ల్యుఎస్ బోర్ వేశారు. ఆ బోర్ కు కరెంట్ కనెక్షన్‌ను వేరే పేరుతో తీసుకున్నారు. మనం ఆ భూమిని లీజుకు ఇవ్వడం వల్ల మనకు వచ్చే లీజు ఎంత? లీజుకు ఇవ్వాలను కోవడం వాస్తవమా? మాజీ శాసన సభ్యుడు ఆయన దేవాలయ భూమికి లీజు కడుతున్నారా లేదా? కట్టకపోతే ఆయన ద్వారా డబ్బులు రాబడతారా? ఏ విధంగా రాబడతారు? అదే విధంగా మనం పేద ప్రజలకు ఆ భూమిని పట్టాలుగా పంపిణీ చేయక పోయినట్లైతే తిరిగి దేవాలయ పూజారులకు ఇవ్వడానికి వీలవుతుందా? ఖచ్చితంగా ఇప్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎమ్. సత్యనారాయణ రావు : వారు చెప్పిన విషయం నిజమే అని నేను ఇంతకు ముందే ఒప్పుకున్నాను. వీరన్న గారు కబ్జా పెట్టిన విషయం నిజమే. అతనికి ఏ విధంగా ఎలక్ట్రిసిటీ, బోర్ ఇచ్చారో, ఏ విధంగా ఇవ్వడం జరిగిందో తెలియదు . దానికి ఎంక్వైరీ చేయిస్తున్నాము. ఒక వేళ అతని నుండి అమౌంటును రికవర్ చేయవలసిన వ్యవహారం ఉంటే తప్పకుండా చేస్తాము. తర్వాత, ఇప్పుడు అర్చకులకు దానిని ఇచ్చే పరిశీలన ఉందా అని వారడిగారు. అది కాదు. ఎమ్.ఆర్.ఓ చేసిన ప్రపోజల్‌ను పరిశీలన చేస్తున్నాం . కర్నూలు పట్టణానికి ఆ ల్యాండు చాలా దగ్గరలో ఉంది. కాబట్టి దానిని ఇళ్లస్థలాలుగా ఇవ్వాలని ప్రపోజల్స్ పెట్టారు. అది కన్సిడరేషన్‌లో ఉంది. తప్పకుండా పేదలకు ఇళ్ల స్థలాలకు ఇవ్వడం జరుగుతుంది.

ఉ.11.20

శ్రీ కె.పార్థసారథి(ఉయ్యూరు):అధ్యక్షా, అనేక గ్రామాల నుంచి ఇళ్ల స్థలాల కోసం దేవాలయాల భూములు పంపిణీ చేయడం కోసం ఎంఆర్‌ఒల దగ్గరకు ప్రతిపాదనలు వెళ్లి సంవత్సరాలు అయినది. దేవాలయ శాఖలో దేవాలయ భూములు ఇళ్ల స్థలాలుగా ఇచ్చే పాలసీ ఏమైనా ఉన్నదా? లేదా? ఒక వేళ ఉంటే కనుక ఎంఆర్‌ఒ ప్రతిపాదనలు పంపించారు. సంవత్సరాలుగా అప్లికేషన్సు క్లియర్ చేయలేదు. ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడానికి కారణం ఏమిటి? దానికి బాధ్యులు ఎవరు? ఒకవేళ ఎండోమెంట్సు అధికారాలు బాధ్యులు అయితే వారి మీద యాక్షన్ తీసుకుంటారా? మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి కోట్ల సుజాతమ్మ(డోన్):అధ్యక్షా, పూజారులను బలవంతంగా మాజి ఎంఎల్‌ఏ వెళ్ల కొట్టినందున వాళ్లకి దిక్కు ఏమి లేకుండా కర్నాటకు వెళ్లిపోయినారు. వాళ్ల జీతభత్యాలు లేకుండా ఉన్నారు. మళ్లీ ఇక్కడకు పిల్చికొచ్చి ఏమైనా ఇస్తారా? మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం .సత్యనారాయణరావు: అధ్యక్షా, పార్దసారధిగారు అడిగిన కొశ్చన్ ఇర్రెలవెంట్ అయినప్పటికి కూడా వారు చెప్పింది నిజమైన తప్పకుండా ఎగ్జామిన్ చేయిస్తాను, యాక్షన్ తీసుకుంటాము.అర్చకుల విషయంలో కర్నాటకు పోయినారని చెప్పారు. మిగిలినటువంటి భూమిని వాళ్లకి ఇచ్చే వ్యవహారం ఉంది. అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాము.

## ఉర్దూ మాధ్యమ పాఠశాలలకు ప్రత్యేక డిప్యూటీ ఇనస్పెక్టర్ల నియామకం

స్వల్పవ్యవధి ప్రశ్న నెం .210-బి (80-బి)

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఓవైసి, సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రి – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) కోస్తా జిల్లాలలో ఉర్దూ మీడియం పాఠశాలల కోసంప్రత్యేకంగా పాఠశాలల డిప్యూటి ఇన్‌స్పెక్టరు ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ) తెలంగాణా జల్లాలలో అట్టి ప్రత్యేక ఏర్పాటు లేదనే విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, అందుకు గల కారణాలేమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీమతి ఎస్.రాజ్యలక్ష్మి):**

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) తెలుగు ఎక్కువగా మాట్లాడే ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో ఉర్దూ భాషా వ్యాప్తి నిమిత్తం ఈ పోస్టులను ఏర్పాటు చేయడమైంది.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, through you I would like to know from the Hon'ble Minister. What are the duties of the Deputy Inspectors? Is it the duty of the Deputy Inspector to promote Urdu language in predominantly Telugu speaking area and not in Telangana and not for the predominantly Urdu speaking areas? In all fields of life, the region of Telangana has always been given step-mother treatment. Is it not necessssary in Telangana region to have the Deputy Inspectors? I am

really surprised why the so-called champions of Telangana – TRS are silent on this injustice done to the Telangana region in respect of Urdu schools. Why is it only for Rayalaseema? Why is it only for Coastal area and not for Telangana? Minister has to give answer.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి:అధ్యక్షా, ప్రస్తుత తెలంగాణా జిల్లాలు అన్ని కూడా అప్పటి హైద్రాబాదు రాష్ట్రంలో భాగంగా ఉన్నాయి. ఉర్దూ రాజ్య భాషగా ఉండడంవల్ల అన్ని కార్యాలయాల్లో సిబ్బందికి ఉర్దూ సుపరిచితమే. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా తెలంగాణా జిల్లాలో ఉర్దూ భాషా ప్రభావం కొనసాగుతూవుంది. అందువల్ల ఉర్దూ మీడియం పాఠశాలల్లో తనిఖీ గురించి డిప్యూటి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్సు పోస్టులను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరగలేదు. తెలుగు భాష ఎక్కువగా మాట్లాడే ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో ఉర్దూ భాషా అభివృద్ధి నిమిత్తం ఎక్కువ సంఖ్యలో పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. ఆంధ్ర ప్రాంతంలో 8 జిల్లాలో మొత్తం 488 ఉర్దూ పాఠశాలలను రాయలసీమ ప్రాంతంలో 4 జిల్లాలో మొత్తం 660 పాఠశాలలను మొత్తం 1148 ఉర్దూ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణా 10 జిల్లాలో మొత్తం 926 పాఠశాలలు మాత్రమే అంటే ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల కంటే తక్కువ ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణా ప్రాంతంలో రాజభాష ఉర్దూ అయినందువల్ల తక్కువ సంఖ్యలో ఉర్దూ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో తెలుగు ఎక్కువగా మాట్లాడుతారు కాబట్టి అక్కడ ఉర్దూ భాషా అభివృద్ధి కోసం ఎక్కువ సంఖ్యలో ఉర్దూ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. ఉర్దూ భాషా ప్రమాణాలు పెంచే దానికి వీలుగా తనిఖీ నిమిత్తం ఉర్దూ అవసరం ఏర్పడింది. ఈకారణంగా ఈ ప్రాంతాలలో ఉర్దూ భాషా తనిఖి నిమిత్తం ప్రత్యేకంగా ఉర్దూ భాషా డిప్యూటి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్సు పోస్టులను ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ సభ్యులు ఇటువంటి పోస్టులు తెలంగాణాలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంలోమాకు ఎటువంటి అభ్యంతరం లేదు తప్పకుండా పరిశీలిస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఇది గతంలో ఎప్పుడో జరిగింది తెలంగాణాలో ఉర్దూ మాట్లాడుతారు కాబట్టి ఇక్కడ అవసరం లేదని భావించినందువల్ల కొరత ఏర్పడింది. ప్రభుత్వం తప్పకుండా పరిశీలించి సభ్యుల కోరిక మేరకు వారిని కావాలంటే నియమించడం జరుగుతుంది. ప్రస్తుతం హైదరాబాదు జిల్లాలో 24 మంది డిప్యూటి ఇన్‌స్పెక్టర్ స్కూల్సు పోస్టులు ఉన్నాయి. ఇందులో 21 పోస్టులలో పనిచేస్తున్నారు. వారు అందరు కూడా ఉర్దూ భాషను మాట్లాడగలవారే. అయితే ఇందులో 8 మంది మాత్రమే ఉర్దూ భాష మాట్లాడడం రాయడం తెలిసిన వారే, ఈ 8 మందిని ప్రత్యేకంగా ఉర్దూ పాఠశాలల్లో తనిఖీ నిమిత్తం డిప్యూటి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్సు కేటాయించాము. హైద్రాబాదు జిల్లాలో మొత్తం 16 మండలాలు ఉన్నాయి. రెండు మండలాలకు ఒకరి వంతున ఈ 8 మందిని డిప్యూటి ఇన్‌స్పెకర్ ఆఫ్ స్కూల్సు గా కేటాయించారు. ఉర్దూ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు అభివృద్ధి చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఉర్దూ భాష మీద ప్రభుత్వానికి ఎటువంటి సవితితల్లి ప్రేమ లేదు. అందుకే తెలుగు మాట్లాడే ప్రాంతంలో ఎక్కువ ఉర్దూ పాఠశాలలు ఏర్పాటు చేసి రాష్ట్ర మొత్తంలో ఉర్దూని అభివృద్ధి చేయాలని ఈ ప్రభుత్వం లక్ష్యంవల్ల ఇలా చేశాము. సభ్యుల కోరిక మేరకు ఏ అవసరం ఉన్నా మేము అతిత్వరలో వాటిని భర్తీ చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

ఉ.11.30

## జీరో అవర్

శ్రీ డి. నరేంద్రకుమార్(పొన్నూరు): అధ్యక్షా, ఈనాడు రాష్ట్రవ్యాప్తంగా మార్క్‌ఫెడ్, నాఫెడ్‌లద్వారా రైతులవద్ద మిర్చి కొనుగోలు చేయటం జరుగుతోంది. ఈనాటికి కూడా వారికి ఆ పేమెంట్స్ రాకపోవటంవల్ల దాదాపు 4, 5 నెలల క్రితం కొనుగోలుచేసినప్పటికీ ఈనాటివరకు రైతులకు డబ్బులు ఇవ్వకపోవటంవల్ల రైతులు ఇబ్బందులుపడుతున్నారు. ఈనాడు వ్యవసాయ సీజన్ రావటంవల్ల రైతులు విత్తనాలు కొనటానికిగాని, వ్యవసాయం చేసుకోవటానికిగాని డబ్బులేక చాలా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంటూరు జిల్లాలో దాదాపు రూ.37 కోట్లు ప్రభుత్వం మిర్చి రైతాంగానికి చెల్లించాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతాంగానికి ఈ డబ్బు చెల్లించేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గతంలో ఎన్నికల

ముందు గుంటూరు మిర్చి యార్డ్‌లో అక్కడ ఉన్న రైతులు ఆందోళన చేయటం జరిగింది. మిర్చి యార్డ్‌లో కొన్ని సంస్కరణలు తీసుకురావాలని జిల్లా యంత్రాంగం కొన్ని నిర్ణయాలు తీసుకోవటం జరిగింది. కమిషన్ ఏజంట్స్‌గాని, దళారీలుగాని చేస్తున్న దోపిడీని దృష్టిలో ఉంచుకుని రైతులవద్ద వసూలుచేసే డబ్బు టిక్కీకి రూ.14.50 నుండి రూ.6.50కు తగ్గించాలని నిర్ణయం తీసుకున్నారు. రైతులు మిర్చియార్డ్‌కు తెచ్చే మిర్చికి రక్షణ కల్పించేవిధంగా రికార్డ్ చేసుకోవాలని, మిర్చి యార్డ్‌కు తెచ్చినప్పుడుగాని, బయటకు పంపించేప్పుడుగాని రికార్డ్ చేసుకునేవిధంగా కొన్ని సూచనలు, సలహాలు అఖిలపక్ష సమావేశంలో తీసుకున్నారు. వాటిని తక్షణమే అమలుచేయాలి.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్: అధ్యక్షా, గౌరవసభ్యులు నరేంద్రకుమార్‌గారు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను.

శ్రీ కె. వెంకట నరసయ్య: అధ్యక్షా, రెవెన్యూ మంత్రిగారు, పంచాయితీరాజ్ మంత్రిగార్లు ఈ సమస్యను పరిష్కరించాలి. రెండు సంవత్సరాల క్రితం కొల్లూరు మండలంలో రెండు గ్రామాలకు సంబంధించిన గ్రామ సెక్రటరీలు ప్రభుత్వ రికార్డ్‌లను, గ్రామ రికార్డ్‌లను తారుమారు చేసిన అంశం ఈనాటికీ పరిశీలించబడనందున రెవెన్యూ మంత్రిగారూ, పంచాయితీరాజ్ మంత్రిగారు ఇద్దరు దీనిమీద చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. పోచవరం అనే గ్రామంలో కాటేపల్లి గోపయ్య అనే రైతు మరణించిన సందర్భాన్ని ఆధారం గా చేసుకుని వారి బంధువులలో ఒకతను మరియు సెక్రట రి కోటేశ్వరరావు, ప్రసాదు అనే వారలు బ్రతికి ఉన్నప్పుడు రికార్డ్స్ మార్చినట్లు టాంపరింగ్ చేసి పహాణీలో ఉన్న పేజీలు చించి క్రొత్త పేజీలు సృష్టించి రికార్డ్‌లు మార్చారు. అది కలెక్టర్‌గారి దృష్టికి తీసుకెళ్లి రెండు సంవత్సరాలు కావస్తోంది. ఇప్పటివరకు ఆ నేరస్తులమీద చర్య తీసుకోలేదు. రికార్డ్స్ సరిచేయలేదు. కలెక్టర్‌గారు సాధారణ చర్య తీసుకోవటానికి తలపడితే ఒక బలమైన రాజకీయశక్తి అడ్డుపడి ఆ చర్యలను నిర్వీర్యం చేసింది. లింగాల గ్రామంలో గ్రామ సెక్రటరి పంచాయితీ మినిట్స్‌లో లేనటువంటి తీర్మానాన్ని, నకిలీ తీర్మానాన్ని సృష్టించి లాభం పొందిన విషయాన్ని కలెక్టర్‌గారు విచారించారు. నేరం ఋజువైనది. అయినప్పటికీ ఆ కారణంతో చర్యలు తీసుకోలేదు. కనుక ఈ రెండు గ్రామాలకు సంబంధించి పోచారంలో రెవెన్యూ రికార్డ్స్ సరిచేయాలి, లింగాలలో లేనటువంటి తీర్మానాన్ని సృ ష్టించిన నేరస్తుల మీద, ఈ రెండింటికీ సహకరించి మండల కేంద్రంలో రికార్డ్స్ ఇచ్చిన వారిమీద సరైన చర్యలు తీసుకోవాలి, రికార్డ్స్ మార్పించాలి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, చాలా కాలం క్రితం జరిగిందని వారే చెబుతున్నారు. ఈరోజు క్రొత్త ప్రభుత్వం వచ్చింది. దయచేసి వివరాలతో కూడిన ఒక చిన్న పిటిషన్ ఇవ్వండి. వెంటనే యాక్షన్ తీసుకుంటాము. ఈరోజే దయచేసి పిటిషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ జి. దేముడు: అధ్యక్షా, నేను ప్రస్తావించే విషయం పంచాయితీరాజ్ మినిష్టర్‌గారికి సంబంధించినది. ఈ రాష్ట్రంలో సుమారు 18 సంవత్సరాలనుండి పి.ఆర్ అండ్ ఆర్.డబ్ల్యు.ఎస్. డిపార్ట్‌మెంట్‌లో ఇంజనీరింగ్ కేడర్‌నుండి మొదలుకొని మజ్దూర్ కేడర్‌వరకు 724 మంది ఎన్.ఎమ్.ఆర్.లుగా పనిచేస్తున్నారు. వీరు చాలీచాలని జీతంతో ఉంటున్నారు. వీరు రోడ్లు, భవనాలు అలాగే రక్షిత మంచినీటి పథకాలలో, మరుగుదొడ్లు నిర్మించటంలో అహర్నిశలు కష్టపడుతున్నారు. వీరి సర్వీసెస్‌ను రెగ్యులరైజ్ చేయమని సుప్రీంకోర్టు మరియు హైకోర్ట్, అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌లు ప్రభుత్వానికి సూచించాయి. కాని అప్పటి ప్రభుత్వం సుప్రీంకోర్టు, హైకోర్టులు ఇచ్చిన ఆదేశాలను కూడా పట్టించుకోలేదు, వదిలేశారు. ఇప్పుడు క్రొత్త ప్రభుత్వం వచ్చింది. వారు కూడా ఆశతో ఉన్నారు. మన గౌరవ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు కార్మికుల, కర్షకుల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ ప్రభుత్వమైన తమ సమస్యలను పరిష్కరిస్తుందేమోననే ఆశతో వారు ఉన్నారు. ఆ 724 మంది ఎన్.ఎమ్.ఆర్.లను త్వరలో రెగ్యులరైజ్ చేస్తారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, ఇవన్నీ ఎప్పుడో ఇవ్వాలి. ఇవి గత ప్రభుత్వం చేయాల్సిన విషయాలు. ఈరోజు ఆ విషయాలు మరలా మా దృష్టికి వస్తున్నాయి. ఈనాడు ఒక నిర్ణయం తీసుకున్నాము. వారిని పర్మనెంట్ చేసేముందు ఈనాడు ఎవరి ఉద్యోగాలను కూడా తీసివేయటంలేదు. వారందరూ అలాగే కొనసాగుతారు. మాకు కొద్దిగా టైమ్ ఇస్తే దీంట్లో ఉన్న ఇంప్లికేషన్స్ ఆలోచన చేసి తప్పకుండా వారికి న్యాయం చేస్తాము.

శ్రీమతి ఎమ్. పద్మా దేవేందర్‌రెడ్డి(రామాయంపేట): అధ్యక్షా, ఇది ఫైనాన్స్ మినిష్టర్‌గారికి సంబంధించినది. మానవ అభివృద్ధి నివేదికకు సంబంధించినది. ఈ నివేదికద్వారా ప్రాంతాలవారీగా మానవ వనరుల అభివృద్ధి రేటు బహిర్గతమౌతుంది. లిట్రసి, పర్‌క్యాపిటా ఇన్‌కమ్, ప్రజల జీవన పరిస్థితులు మరియు జనన మరణాల రేట్లు కూడా కూలంకషంగా బహిర్గతమవుతాయి. ఈ నివేదిక తయారుచేసినట్లయితే తెలంగాణా ప్రాంతంలో మానవ వనరుల అభివృద్ధి ఎంత దయనీయంగా ఉన్నదో, జీవన ప్రమాణాలు ఎంత హృదయవిదారకంగా ఉన్నాయో ప్రపంచానికి తెలిసి ఉండేది. గత ప్రభుత్వం ఈ నివేదికను అణగదొక్కింది. తెలంగాణా వెనుకబాటుతనాన్ని కప్పిపుచ్చుకునేందుకు వారు ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ వారు ప్రతి సంవత్సరం ఈ మానవ వనరుల నివేదికను విడుదలచేస్తోంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు కూడా 2001 సంవత్సరంలో హ్యూమన్ డెవలప్‌మెంట్ రిపోర్ట్‌ను విడుదలచేశారు. అలాగే అన్ని రాష్ట్రాలు ఈ నివేదికలు విడుదల చేశారు. మహారాష్ట్ర, తమిళనాడు, అస్సాం, మధ్యప్రదేశ్, కర్ణాటకలు కూడా ఈ రిపోర్ట్‌లు విడుదల చేశాయి. 1999-2000 సంవత్సరంలో ఈ నివేదిక తయారుగురించి గత ప్రభుత్వానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు రూ.25 లక్షలు విడుదల చేయటం జరిగింది. ఇప్పటివరకు ఆ నివేదిక తయారుకాలేదు. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో ఒక విభాగమైన బ్యూరో ఆఫ్ ఎకనమిక్స్ అండ్ స్టాటిస్టిక్స్‌లో ఒక ప్రిన్సిపల్ సెక్రటరీతో సహా నలుగురు డైరెక్టర్స్ ఉంటారు. ఇంకా ఎంతోమంది నిపుణులైన సిబ్బంది అక్కడ పనిచేస్తున్నారు. వారికొరకు సంవత్సరానికి రెండున్నర లక్షలు ఖర్చుచేస్తున్నారు. ఇప్పటివరకు వారు మాత్రం ఏ రిపోర్ట్ సమర్పించలేదు. ప్రాంతాలవారీగా మానవ వనరుల అభివృద్ధి తెలియాలంటే ఈ రిపోర్ట్ చాలా అవసరం. మీద్వారా ఫైనాన్స్ మినిష్టర్‌గారిని కోరేదేమంటే ఈ అభివృద్ధి నివేదికను త్వరలో ఏర్పాటుచేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: గౌరవనీయులైన సభ్యురాలు చెప్పిన విషయాలను నేను నోట్ చేసుకున్నాను. దానిపై వివరాలు తెలుసుకుని మరలా మీకు తెలియచేస్తాను.

**MR.AKBARUDDIN OWAISI**: Mr. Speaker, Sir, during the year 1990 when the communal riots took place in the Old City of Hyderabad, one Head Constable, Sri Abdul Quadir, while in service, he shot at the Assistant Commissioner of Police, Sri Syed. Immediately after that incident, he was arrested and he was sentenced on 01st January, 1993 for life imprisonment. Sir, he has already completed 14 years of his vigorous imprisoned life. Whatever he had done, he has been paying price for his past deeds. On many an occasion, he has repeatedly request the Government to grant him a parole for one month or he should be released on account of his imprisonment for fourteen years. During the period of previous Government, when Sri T.Devender Goud was the Hon'ble Minister for Home, he was requested many a time, but there was no positive response from the Government side. Moreover the police people were saying that his mental status is not right and, therefore, if he is released from the prison, he may create nuisance to the society. It is very much surprising that having been undergone fourteen years of life imprisonment, how come his mental status is not right. If that is the statement of the police people, how come Sri Balakrishna, Cine Actor whose mental status was not right immediately after the incident of firing, was discharged from the Hospital and granted him bail? Therefore, I request, through you, Mr.Speaker, Sir, the Government, to kindly release Sri Abdul Quadir at least on the coming Independence Day i.e. on 15th August, 2004 as he has already completed fourteen years of his imprisonment or otherwise, I request that at least grant him a parole as he is facing a lot of harassment and atrocity by the police in the prison. More over, Mr. Speaker, Sir, he was not kept in the Hyderabad Prison, he has been very frequently transferring here and there. Sir, his family is in a very difficult position and that they are not able to meet the expenses of going and meeting him. I request that firstly, he should be brought back to Hyderabad and secondly he should be

released on completion of fourteen years of his life in the prison and if he cannot be released, I request that at east he should be granted a parole. Thank You, Sir, for giving me this opportunity.

శ్రీ కె.జానా రెడ్డిః అధ్యక్షా, జీరో అవర్‌లో సమాధానం చెప్పకూడదు కాబట్టి గౌ. సభ్యులు చెప్పిన విషయాన్ని పరిశీలించి న్యాయం జరిగే ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ఉ.11.40

శ్రీ పి. శశిధర్ రెడ్డి(మెదక్)ః అధ్యక్షా, ఇది ఎలక్ట్రిసిటీకి సంబంధించిన విషయం .ఒకవైపు రాష్ట్ర వ్యాప్తంగా కరువు విలయతాండవం చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. మరొకవైపు ఇలాంటి పరిస్థితులో ప్రభుత్వం ప్రత్యేకంగా ఉచిత కరెంట్ ఇవ్వడం, కరెంట్ బకాయిలను మాఫీ చేయడం వంటి చర్యలు చేపట్టడాన్ని హర్షిస్తూనే ఇంకొక వైపు ఇళ్లకు సంబంధించి కరెంట్ బకాయిల వసూలు కోసం వినియోగదారులనుండి నిర్బంధ వసూళ్లకు పూనుకోవడం వంటి చర్యలను హర్షించలేకపోతున్నాము. ముఖ్యంగా మా మెదక్ జిల్లాలో ఇలాంటి చర్యల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. రైతుల అప్పుల వసూలు విషయంలో ప్రభుత్వం ఆరు నెల పాటు మారటోరియమ్ విధించడం జరిగినందున, ఇళ్ల కరెంటు బకాయిల విషయంలో నిర్బంధ వసూళ్లకు పూనుకోకుండా వాటిని కూడా తాత్కాలికంగానైనా కనీసం కొంత కాలం వాయిదా వేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, జీరో అవర్‌లో సమాధానం చెప్పడం సముచితం కాదుకాబట్టి గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకుని ఆ విషయాన్ని పరిశీలించి తగు సమాధానం పంపడం జరుగుతుంది.

శ్రీమతి కొండా సురేఖ(శ్యాంపేట)ః అధ్యక్షా, ఇది సాంకేతిక విద్యాశాఖ మంత్రి గారికి సంబంధించిన విషయం. రాష్ట్రంలో న్యూ కరికులమ్-రివైజ్డ్ కరికులమ్(NCRC) డిప్లమోపాలిటెక్నిక్ స్టూడెంట్స్ 2004 జూన్‌లో రాసిన ఎగ్జామ్స్ విషయమై ప్రభుత్వం దాన్ని ఒక స్పెషల్ ఇష్యూగా ట్రీట్ చేస్తూ , ఎగ్జెంప్షన్ ఇస్తూఉత్తర్వులు జారీ చేసింది. ఎగ్జామ్స్ రాసిన విద్యార్థులనుక్వాలిఫై చేయుటకు తగు ఆర్డర్స్ ఇవ్వడం గురించిన విషయం అధ్యక్షా. ఈ విషయం గురించి 26.7.2002న టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిస్టర్‌ను స్పీకర్ లాబీలో వివరణ కోరడం జరిగింది. స్టేట్NCRC పాలిటెక్నిక్ డిప్లమో కోర్సుకు సంబంధించిన ఎగ్జామ్స్ పై ఎలాంటిరూల్స్ లేకపోయినాఇన్‌టైమ్‌లో ఎగ్జామ్స్ కాండక్ట్ చేయకపోవడం, ఫీజు పేమెంటు టైమ్‌ను తగ్గించడం ఫీజులను పెంచడం వల్ల విద్యార్థులు ఆర్థికంగా మానసికంగా కృంగిపోయి సరైన సమయంలో సమాచారం అందక, అందినా ఫీజు కట్టలేక ఈ పాలిటెక్నిక్ డిప్లమో కోర్సు విద్యార్థులు క్వాలిఫై కాలేకపోతున్నారు. వీరందరూ నిరుపేద గ్రామీణ ప్రాంతాలకు చెందినవారు. వీరిలో ఎస్.సి, ఎస్.టి., బి.సి., మరియు మైనారిటీ వర్గాలకు చెందిన వారు ఎక్కువగా వున్నారు. పదవ తరగతి కంప్లీట్ చేసి పాలిటెక్నిక్ డిప్లమో కోర్సు పూర్తి చేసుకొని సర్టిఫికెట్ పొందాలని వీరందరూ ఇతరత్రా విద్యార్హతలు పొందలేకపోతున్నారు. ఈకోర్సులో చేరడం వల్ల వీరి వయసు దాటిపోయి ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా అర్హత కోల్పోవడం జరిగింది. అయినా గవర్నమెంటు ఇచ్చిన ఆర్డర్స్ మేరకు బో ర్డు నిర్వహించిన పరీక్షలకు కట్టుబడి పరీక్ష ఫీజు పే చేసి పరీక్షలు రాసున్నప్పటికీ క్వాలిఫై అయ్యే అవకాశం కోల్పోతున్నారు. దీనికి తోడు వీరికి పరీక్షల్లో ఇంటర్నల్ మార్క్స్ కూడా కలపకపోవడం వల్ల ఎగ్జామ్స్‌లో 80కి 28 మార్కులు వచ్చినా, ఆ మార్కులు కలపనందువల్ల సబ్జెక్ట్స్ కంప్లీట్ చేసుకోలేకపోతున్నారు. గత 1992 నుంచీ 2004 వరకు వీరు ఎగ్జామ్స్ రాస్తూనే వున్నారు. అయినప్పటికీ పైన తెలిపిన కారణాల వలన వీరు క్వాలిఫై కాలేకపోతున్నారు. అందువల్ల వీరు కోరేదేమంటేఇంటర్నల్ కాలేజీ మార్క్స్ వస్నెండే కాకుండా మెయిన్ ఎగ్జామ్స్‌ను పరిగణనలోకి తీసుకొని 80 కి 28 మార్కులు వేసి ఉత్తీర్ణత పొందలేనిసబ్జెక్టుల్లో పర్సెంటేజి మార్కులు వేసి క్వాలిఫై చేసినట్లయితే వీరందరూ క్వాలిఫై అయ్యే అవకాశముంటుంది.అదేవిధంగా 2004సంవత్సరం జూన్‌లో through out the state వంద మంది రామంతపూర్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ గవర్నమెంట్ పాలిటెక్నిక్ నందు పరీక్షలు రాయడం జరిగింది. పై సమస్యల వల్ల తప్పిన సబ్జెక్టులను పూర్తిచేయలేకపోయినందువల్ల గత జూన్ నెలలో టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిస్టర్ గారు మరియు సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ గారు విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి అప్పటి సాంకేతిక విద్యా శాఖ కార్యదర్శికి పరీక్ష ఫీజు కట్టి పరీక్ష రాసిన ప్రతి విద్యార్థినీ ఉత్తీర్ణులు చేస్తూ క్వాలిఫై చేయమని ఆదేశించారు.కానిఅది ఇంతవరకు

అమలు కాలేదు. మొన్న జూన్‌లో పెట్టిన పరీక్షే చివరి పరీక్ష అని చెప్పడం జరిగింది.ప్రభుత్వం తరఫునమంత్రి గారుకన్‌సర్న్డ్ ఆఫీసర్స్‌తో ఒక ఆలోచనకు వచ్చి ఈ సారి పరీక్షకు ఫీజు కట్టి అటెండ్ అయిన వారందర్నీ క్వాలిఫై చేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ నాయిని నరసింహా రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి న్యాయం చేసే ప్రయత్నం చేస్తాను.

షేక్ సుభాని(గుంటూరు-1)ః అధ్యక్షా, గుంటూరు జనరల్ ఆసుపత్రి రాష్ట్రంలో అత్యంత ప్రముఖ స్థానాన్ని అక్రమించిన సంగతి అందరికే తెలిసిఇక్కడ అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నారు. ఇక్కడ క్లినికల్ లేబరేటరీ , ఐ.సి.యు. మరియు సి. టి. స్కాన్ వంటి అత్యాదునిక పరికరాలు కూడా అంటుబాటులో వున్నాయి అయితే , ఆసుపత్రి నిర్వహణకు అవసరమైననిధులు మంజూరు కావడం లేనందువల్ల గైనిక్ వార్డులో ఒకే మంచంపై ఇద్దరు పేషంట్లను వుంచే పరిస్థితి వుంది.అదేవిధంగా అవసరమయిన సంఖ్యలో డాక్టర్లు నర్సులు, పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో లేరు. ఈ ఆసుపత్రికి ప్రతి రోజూ దాదాపు రెండు వేల మంది ఔట్ పేషంట్లు వస్తుంటారు. అదేవిధంగా వెయ్యి నుండి 1500 వరకు ఇన్ పేషంట్లు వుంటారు. ఇంత పెద్ద ఆసుపత్రికి నిర్వహణ కోసం ప్రతి నెలా కేవలం నాలుగైదు లక్షలు మాత్రమే మంజూరు చేయడం వల్ల అవి ఎంత మాత్రం సరిపోక ప్రజలు ఇబ్బందులనెదుర్కొంటున్నారు. అందువల్ల ఆ ఆసుపత్రి నిర్వహణ కోసం ప్రతి నెలా తొమ్మిది నుండి పది లక్షల రూపాయమేరకు నిధులు మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. దానిపై వారికి తగు సమాధానం పంపించడం జరుగుతుంది.

ఉ.11.50

MR.SPEAKER: Paper included in the Agenda is deemed to have been laid on theTable.

## సభా సమక్షములో ఉంచిన పత్రము

A copy of the 25th Annual Report of Andhra Pradesh State Civil Supplies Corporation Limited for the year 1999 -2000, as required under Section 619-A of the Companies Act, 1956.

## ప్రభుత్వ బిల్లు

## 2004, ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల (సవరణ)బిల్లు

(ప్రతిపాదించబడినది)

Sri Pinnamaneni Venkateswara Rao ( Minister for Higher Education): Sir, I beg to move:

"That leave be granted to Introduce the Andhra Pradesh Universities (Amendment) Bill, 2004."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to Introduce the Andhra Pradesh Universities (Amendment) Bill, 2004."

(PAUSE)

The Motion was adopted and the Bill was Introduced.

## ఒంగోలు కలక్టరేటులో 19-7-2004న ఆరుగురు దళితుల ఆత్మహత్య ప్రయత్నము మరియు అందులో ఒకరి మృతికి సంబంధించిన సంఘటనపై చర్చ

మిష్టర్ స్పీకర్ : నిన్న హోంమినిష్టర్‌గారు ఒంగోలులో జరిగిన సంఘటనకు సంబంధించి ఒక స్టేట్‌మెంటు చదివారు . దానిపై ఒకటి, రెండు క్లారిఫికేషన్స్ వుంటే అడగండి.

శ్రీ చెన్నాల వెంకట్రావ్: అధ్యక్షా, ఒంగోలులో జరిగిన సంఘటన చాలా దురదృష్టకరం . ఎందుకంటే ఒక దళితుడు ఆత్మ హత్య చేసుకోవడం, మరో ఐదుగురు దళితులు హాస్పిటల్ చావు బ్రతుకుల మధ్య వున్నారనే విషయాన్ని మీద్వారా ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. గత నెల రోజుల క్రితం జూన్ 21 వ తారీఖున వాళ్లు ఆత్మహత్యా ప్రయత్నం చేసిన సంఘటన గురించి 23 వ తారీఖున గౌరవ సభ్యులు కిషన్ రెడ్డిగారు ఈ సభలో లేవనెత్తారు. గౌరవనీయులైన హోం మినిష్టర్‌గారు రిప్లై ఇచ్చారు. గత నెల రోజుల నుంచి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు, వారికి న్యాయం జరుగలేదు కాబట్టి ఈరోజు ఈ సంఘటన జరి గింది. దళితుల విషయాలపై ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. ఇది ఆత్మహత్య కాదు, ఇది దళితులపై కాంగ్రెస్ పార్టీ చేసిన హత్య అని మనవి చేస్తున్నాను. ఆరోజే చర్యలు తీసుకుని వుంటే ఈరోజు ఒక నిండు ప్రాణం పోయేది కాదు కదా. జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల ఈ ఘోరం జరిగింది. గతంలో కూడా ఇదే సభలో శివారెడ్డిగారు తనకు రక్షణ కల్పించండి మహాప్రభో అని వేడుకున్నా ప్రభుత్వం రక్షణ కల్పించలేదు, చివరికి ఆయన ప్రాణాలు బలి తీసుకున్నారు. ప్రజలందరూ చూస్తు న్నారు, ఈరోజు ఎన్నో కోట్లు ఖర్చు చేసి ఈ అసెంబ్లీ సమావేశాలు నడిపించుకుంటున్నా, అవసరమైన వారికి రక్షణ కల్పించకపోతే అసలు ఈ అసెంబ్లీకే అర్థం లేదు. నిన్న హోం మినిష్టర్‌గారు స్టేటుమెంటు ఇచ్చారు. మేమంతా అడిగేది ఒక్కటే. ఈ దళి తుల సమస్య ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి చోటా వుంది. దళితులకు భూములు, పట్టాలు ఇచ్చినా possession ఇవ్వని పరిస్థితి ఒక్క ఒంగోలులోనే కాదు రాష్ట్రమంతా వుంది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతాయం )

అధ్యక్షా, నన్ను మాట్లాడనీయండి. ఈ సభలో దళితులకు మాట్లాడే హక్కు లేదా? ఈనాడు శాసనసభలో ఈ విషయంపై మాట్లాడుతున్నామంటే అది అంబేద్కర్‌గారు పెట్టిన భిక్ష . ఈరోజు మా సోదరులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను, పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు ఈ విషయంపై స్పందించవలసిన అవసరం వుంది. లేకపోతే ఇటువంటి విషయాలపై ఇకముందు మాట్లాడే పరిస్థితి వుండదు. నేను మాట్లాడుతున్నపుడు ఈవిధంగా అడ్డుకోవడం సభ్యులకు న్యాయం కాదని మనవి చేస్తున్నాను. నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే మృతుని కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి. ఈ డిమాండును ఎప్పటిలోగా నెరవే రుస్తారో చెప్పాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. కొన్ని డిమాండ్స్‌ను అంగీకరించామని, ఇంకొన్ని డిమాండ్స్‌ను అంగీకరించలేదని చెప్పారు, ఇందులో క్లారిటీ లేదు. ఈరోజు దళితులను పట్టించుకునే పరిస్థితి లేదు, చని పోయిన హన్మంతరావు కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను. అలాగే మృతిని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, మృతిని కుటుంబానికి పక్కా గృహం, 2.5 ఎకరాల వ్యవసాయ భూమి ఇవ్వాలి. విషం త్రాగి ఆత్మహత్యకు పాల్పడి గుంటూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఐదు మంది దళితులకు ఒక్కొక్కరికి రూ. 2లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, జిల్లా యంత్రాంగ నిర్లక్ష్యం వల్లే ఈ సంఘటన జరిగింది కాబట్టి అక్కడ వున్న అధికారుల మీద, ఎంఆర్‌ఓ మీద ప్రభుత్వం

చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. నిజంగా ఈ ప్రభుత్వానికి దళితుల మీద చిత్తశుద్ధి వుంటే మాకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. సాయన్న (సికింద్రాబాద్ – కంటోన్మెంట్)ః అధ్యక్షా, నిన్న హోం శాఖామాత్యులు ఒంగోలులో జరిగిన విషయాన్ని స్టేట్‌మెంటు ద్వారా వివరించడం జరిగింది. 19.7.2004 నాడు ఆరుగురు దళిత యువకులు ఒంగోలు కలెక్టర్ ఆఫీసు మొదటి అంతస్తులో కలెక్టర్‌గారితో మాట్లాడిన తర్వాత, గత కొన్ని సంవత్సరాలుగా తమకున్న ల్యాండును ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని, తమకు చెందిన ల్యాండును మళ్లీ తమకే ఇవ్వాలని కోరితే కలెక్టర్ అంగీకరించలేదు, ఎస్.సి. కార్పోరేషన్ ద్వారా బయట కొనిస్తామని కలెక్టర్ చెప్పినా వారు అంగీకరించక మాది మాకివ్వాలని వాళ్లు ఆత్మహత్యా ప్రయత్నం చేశారు. దీనికంటె ముందు గత నెలలో వాళ్లు కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడినపుడు బిజెపి కి చెందిన గౌరవ సభ్యులు కిషన్‌రెడ్డి గారు ఆ విషయాన్ని జీరో అవర్‌లో రెయిజ్ చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారు. జీరో అవర్‌లో రెయిజ్ చేసిన విషయాలకు సంబంధించి మూడు రోజుల్లో సమాధానం వస్తుందని, లేకపోతే ఐదారు రోజుల్లో తప్పక సమాధానం వస్తుందని చెప్పారు. కాని ఆ విషయంపై సమాధానం రాలేదు, మరి ప్రభుత్వం ఏమి చేసింది? 45 రోజులుగా ఒంగోలు కలెక్టరేటులో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నపుడు ఆ విషయాన్ని పరిశీలించి ప్రభుత్వం చర్యలు తీసుకుని వుంటే ఒక దళితుని ప్రాణం పోయిుండేది కాదు, అది పాపం కాదా? సభ్యులు జీరో అవర్‌లో రెయిజ్ చేసిన విషయాలను నోట్ చేసుకుంటున్నాం, తగు చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు . మీరు నోట్ చేసుకుని ఈవిషయంలో ఏమి చేశారు? సభలో చెప్పిన విషయాలపై చర్యలు తీసుకోకపోతే ఇక ఈ సభ ఎందుకు? ఈ జీరో అవర్ ఎందుకు? 45 రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు చేస్తున్నపుడు ప్రభుత్వం చర్యలు తీసుకుని వుంటే రెండవసారి ఆ దళితుడు ఆత్మహత్యకు పాల్పడి చనిపోయేవాడు కాదు. ప్రభుత్వం దళితులకు ఇచ్చిన భూమిని తిరిగి తీసుకోవడ మన్నది ఎక్కడా జరగదు . కాని ఆవిధంగా 1990 లో జరిగింది. కోర్టు వాళ్ల భూమి వాళ్లకు ఇవ్వాలని కోర్టు చెప్పినా దాన్ని పెండింగులో వుంచడం, మళ్లీ ఆ భూమిలోనే ఇతరులకు పట్టాలు ఇవ్వడంతో దళితులకు అన్యాయం జరిగింది. దళిత కుటుంబానికి చెందిన హన్మంతరావు అనే వ్యక్తి చనిపోవడం జరిగింది. అతను దాదాపు 20, 25 సంవత్సరాల యువకుడు. నిండు ప్రాణం పోయింది. అతని కుటుంబం దిక్కుతోచని పరిస్థితుల్లో వుంది. కాబట్టి మృతిని కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ఎందుకంటే భూమి కోసం పోరాడుతున్న సమస్య ఇది. అనుకోకుండా ఆపదలో వుండి ఆత్మహత్య చేసుకోలేదు. రైతులను ఆదుకుంటున్న విధంగానే వీరిని కూడా ఆదుకుని వుండాల్సింది, కాని ఆదులోలేదు. ప్రభుత్వానికి చెప్పిన 45 రోజుల తర్వాత కూడా ఎటువంటి చర్యలు తీసుకోకుంటే, చాలా ఆవేదనతో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఆవిధంగా భూమికోసం పోరాడుతున్న దళితులకు ప్రభుత్వం ఏమి చేసిందని అడుగుతున్నాను. ఒంగోలు సంఘటనకు సంబంధించి మృతిని కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, మృతిని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. దేముడు ః అధ్యక్షా, ఒంగోలు కలెక్టరేటులో జరిగిన దాని కంటె ముందు అక్కడ వాస్తవంగా ఏమి జరిగిందనే విషయాన్ని తెలుసుకోవాలి. ఏదేమైనా చనిపోయిన వాణ్ణి బతికించలేము. కాబట్టి మళ్లీ అటువంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం చూడాలి. ఈ ఒంగోలు దళితుల భూముల విషయంలో , 1970 లో సర్వే నెం . 122/10, 122/12 లలో 31 ఎకరాలను 21 మంది ఎస్.సి. లకు ఇచ్చారు.

మ.12.00

ఇది అగ్రికల్చర్‌కోసం ఇచ్చారు. అధికారులు వారికి ఆ భూమిని ఇచ్చేటప్పుడు అది వ్యవసాయానికి పనికి వస్తుందో లేదో తెలుసుకొని ఇవ్వాలి. కాని దళితులకు స్మశానం దగ్గరో, ఊరవతల పనికిరాని భూమో ఇచ్చారు. ఆ భూమి చౌడు భూమి అవ్వడం వల్ల వారు వ్యవసాయం చేసుకోలేక పోయారు. వారికి వ్యవసాయం కోసం ఆల్టర్‌నేటివ్‌గా భూమి చూపించలేదు. 31 ఎకరాల భూమిని 21 మందికి ఇచ్చారు. అధికారులు మరల ఆ భూమిని పవర్ స్టేషన్ కట్టడానికి కొంత భూమిని, 2 –టౌన్ పోలీస్

స్టేషన్‌కు వాటర్ స్కీమ్ కట్టడానికి కొంత భూమి, పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కొంత భూమిని ఇవ్వడం జరిగింది. ఆ భూమి చౌడు భూమి అవడం వల్ల ఇప్పటి వరకు దానిని వదిలి వేశారు. రోడ్డు వైడెనింగ్‌లో పోయిన వారికి కూడా ఇళ్లు కట్టుకోవటానికి అక్కడ స్థలం ఇచ్చారు. కొంతమంది ఇళ్లు కట్టారు. జరిగిన గొడవ ఏదో జరిగింది. తప్పు చేసిన సంబందిత అధికారుల మీద చర్య తీసుకోవాలి. 21 మందికి 31 ఎకరాల భూమి కల్టివేషన్‌కు పనికి రాదు కాబట్టి అగ్రికల్చర్‌కు పనికొచ్చే భూమి తక్షణమే ప్రభుత్వం కొని అయినా బాదిత దళితులకు ఇవ్వాలని కోరుతున్నాను. చనిపోయిన వారికి, ఆసుపత్రిలో ఉన్నవారికి కూడా ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్.ఎ.గఫూర్ ః అధ్యక్షా, దళితులకు సంబంధించిన సమస్యను చాలా సున్నితంగా డీల్ చేయవలసి ఉంది. 1970లో వారికి ఇచ్చినప్పుడు ఆ భూమి మీద హక్కు వారికే ఉంటుంది. అధికారులు మారినప్పుడు బుద్ధి మారుతుందా? అధ్యక్షా. once the Government alienates the land,
అది వారి హక్కు అవుతుందా? తాతలు, ముత్తాతల కాలంలో ఇచ్చిన దానిని గవర్నమెంట్లు పోతే, అధికారులు పోతే మరల దానిని తీసుకుంటారా? ఇంత దుర్మార్గమా? వారు ఎందుకు సాగు చేసుకోలేదో తెలుసుకొని, వారికి అసిస్టెన్సు ఇవ్వవలసి ఉంది. ఆ భూమిని వెంటనే రెస్టోర్ చేయండి. ప్రత్యేకించి గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్సు ఆక్యుపై చేయడం చాలా అన్యాయం . 45 రోజుల నుండి జరుగుతున్నా డిస్ట్రిక్ట్ కలెక్టర్ కాని గవర్నమెంట్ దృష్టికి ఎందుకు తీసుకురాలేదు? ఈ రకమైన దురదృష్టకరమైన పరిస్థితి ఏర్పడింది. వాళ్లు అణచి వేతకు గురవుతున్నారు. వారి విషయంలో నిర్దయ, నిర్లక్ష్యం ఉండడం మంచిది కాదు. చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ఆ కుటుంబంలో చదువుకున్న వారు ఉంటే ఉద్యోగం ఇప్పించండి. ఏదైనా జరిగితే బ్రిటిష్ వారికైనా సానుభూతి ఉంటుందేమో కాని ఇప్పుడున్న జిల్లా అధికారులకు మాత్రం రిలే నిరాహార దీక్ష , ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారన్నా సానుభూతి ఉండదు. దీనిని సీరియస్‌గా తీసుకొని జిల్లా అడ్మినిస్ట్రేషన్ వెంటనే స్పందించి స్టబర్న్‌గా ఉండి ఒక డెసెషన్ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎల్.రాజారావు(పాడేరు)ః అధ్యక్షా, ఒంగోలులో దళితులు కలెక్టరేట్‌లో ఆత్మహత్యకు సంబందించిన విషయంలో అధికారుల యొక్క, ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం ఉంది. గౌరవ సభ్యులు కిషన్ రెడ్డిగారు వారు ఆత్మహత్యా ప్రయత్నం చేసినప్పుడే సభ దృష్టికి తేవడం జరిగింది. అయినప్పటికి వారిని రక్షించే విషయంలో ప్రభుత్వం ఏ విధమైన బాధ్యత వహించలేదు. వారికి ఇచ్చిన భూమిని మరల ఇతరులకు ఎందుకు ఇవ్వవలసి వచ్చింది? గతంలో ఆ బాదితులు జిల్లా కలెక్టరు వద్దకు వెళ్లినప్పుడు ఇంటర్వ్యూ ఇవ్వకుండా వారి సమస్య పట్ల శ్రద్ధ వహించకుండా ఎందుకు నిర్లక్ష్యం చేయవలసి వచ్చింది? హోమ్ మినిస్టరుగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో నత్తల అనిల్, కసుకుర్తి రజనీకాంత్, చుండి బాబురావులను మెరుగైన వైద్య సదుపాయాల కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నత్తల హనుమంతరావును మాత్రం మెరుగైన వైద్య సదుపాయాల కోసం తరలించలేకపోయామని అన్నారు. అతనికి బాగలేనప్పుడే మెరుగైన వైద్య సేవలు అవసరం కాబట్టి మంచి హాస్పిటల్‌కు ఆయనను ఎందుకు పంపించ లేదు? అధికారుల నిర్లక్ష్యం దళితుల విషయంలో అణువణువునా కనిపిస్తుంది. వారు ఆర్థికంగా వెనుకబడ్డారు కాబట్టి దీనికి పర్మినెంట్ సొల్యూషన్ ఆలోచించాలి. నారాయణఖేడ్ దగ్గర కొబ్బరి కాయలు కొట్టడానికి వెళ్లిన ఒక విధ్యార్థిని కూడా హింసించడం జరిగింది. ఆ గ్రామంలో ఉన్న వారికి పనులు ఇవ్వకుండా వెలివేయడం జరిగింది. 26 ప్రాజెక్టులు పరిధిలో భూమి లేని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ ప్రజలకు సాగునీటి సదుపాయం ఉన్న భూమిని ఐదు ఎకరాలు ఇస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుందని ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.

శ్రీ పి.శ్రీనివాస రెడ్డి(కోవూరు)ః అధ్యక్షా, ఈ విషయంలో స్థానిక ఎమ్ఎల్ఏగా కొన్ని నిజాలు మీ ముందు ఉంచుతాను. 1970లో ఆత్మహత్య చేసుకున్న దళితులకు ప్రొవిజినల్ పట్టా ఇవ్వడం జరిగింది. ఆ భూమిని కొన్ని రోజులు సాగు చేసుకున్న తరువాత 1996-2003 వరకు దానిని క్యాన్సిల్ చేస్తూ , చాలా రకాలుగా పట్టాలు ఇవ్వడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వంలో

ఆ పట్టాలను దళితులకు క్యాన్సిల్ చేసి ఇవ్వడం జరిగింది. అప్పుడు పార్లమెంట్ సభ్యులుగా బలరామ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో దళితులకు అన్యాయం చేస్తూ పట్టాలు ఇవ్వడం జరిగింది. ఇచ్చిన పట్టాలలో కొంతమంది ఇళ్లు వేసుకుని బలరామకృష్ణమూర్తి కాలని అని పేరు కూడా పెట్టడం జరిగింది. వారు ఇప్పుడు ప్రభుత్వం మీద నిందలు వేస్తున్నారు. ఇది సరైన చర్య కాదు. అప్పుడు చేసిన తప్పును, ఇప్పుడు మా మీద రుద్దుతున్నారు. దళితులకు అన్యాయం చేసింది తెలుగుదేశం ప్రభుత్వమేనని మీకు తెలియ చేస్తున్నాను. జరిగిందేదో జరిగిపోయింది. అక్కడ ఉన్న వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః చాలామంది మాట్లాడారు. మీ వైపు నుండి ఇద్దరు సభ్యులకు అవకాశం ఇచ్చాను. Two Members have sought clarifications. Should I give to everybody? All of you give your opinion. What is this? I have already allowed two Members from your side. From the Ruling Party, only one Member is allowed. How can you go on like this? You wait for the Minister's reply.
మ.12.10

శ్రీ కరణం బలరామకృష్ణ మూర్తి : అధ్యక్షా, ఒంగోలు శాసనసభ్యుడు శ్రీనివాస రెడ్డి ఒక ఆరోపణ చేశారు. దీనిలో ఏ మాత్రం వాస్తవం లేదు. వాస్తవాన్ని వక్రీకరించి చెప్పడం అనేది వాళ్లకు చెందింది. ఈ మధ్య నలభై రోజుల క్రితం నుండి ఈ సమస్య ఒంగోలులో నడుస్తుంది. నేను పార్లమెంటు సభ్యుడిగా వున్న మాట వాస్తవం. 1996లో ఎప్పుడో కాన్సిల్ చేశారని అన్నారు. ఆ విషయం మీద నాకు పూర్తి అవగాహన లేదు. నేను పార్లమెంటు సభ్యుడిగా వచ్చిన తరువాత ఈ పక్కనే వున్నటువంటి ఎన్‌క్రోచ్‌మెంట్స్ ఏవైతే వున్నాయో దానిలో దళితులకు ఉదాః- పాచిపని చేసుకునేవారు, రిక్షాపని చేసుకునేవారు, ఆటో డ్రైవర్లు మొదలైన వారికి జాగా చూపించాలని చెప్పి వాళ్లు అడగడం, దాని మీద రెవిన్యూ శాఖ వారికి హామీ ఇవ్వడం జరిగింది. దానిపైన అక్కడ కొంతమందికి పట్టాలు ఇవ్వడం జరిగింది కాని మాట్లాడిన శాసనసభ్యుడికి అవగాహన లేకుండా ఎక్కడో నా పేరుతో కాలనీ కట్టారని చెప్పారు. అక్కడ అలాంటిది లేదు. ఎక్కడుందో కూడా నాకు తెలియదు. అయితే ఈయన శాసనసభ్యుడిగా అక్కడే వున్న సమయంలో ఇవన్నీ జరిగాయి. పార్లమెంటు సభ్యుడిగా మారోల్ చాలా తక్కువగా వుంటుంది. దాని క్రింద వీళ్లంతా అప్పుడు ఏమి చేశారని నేను అడుగుతున్నాను. అదే విధంగా ఈ సమస్య నా దృష్టికి రాలేదు. ఈ సమస్య కూడా ఈ మధ్యనే వచ్చింది. దళితులు టెంట్ వేసివున్నారు. రెండు సార్లు వీళ్లు జిల్లా పరిషత్ మీటింగ్‌కి వచ్చినప్పటికీ కూడా వారు ఎలాంటి ఆరోపణలు నామీద చెయ్యలేదు. ఇక్కడ వున్న శాసనసభ్యుడు వచ్చినపుడు వాళ్లు ప్రివెంట్ చేయడం జరిగింది. రెండు,మూడుసార్లు వాళ్లే సమస్యను కమీషనర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. అందువలన ఇలాంటి లేనిపోని ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదు. ఒక బాధ్యత గల శాసనసభ్యుడిగా అవగాహన లేకుండా మాట్లాడడం సమంజసం కాదని ఈ సందర్భముగా మీద్వారా మనవి చేస్తున్నాను. అదే విధంగా కొన్ని వేల మందికి పట్టాలు ఇవ్వడం జరిగింది కాని అదే ప్లేస్‌లో కాదు, చుట్టుప్రక్కల కూడా ఇవ్వడం జరిగింది. ఆయన ఎక్కడి సమస్యనో దృష్టిలో పెట్టుకొని, దాని పైన అవగాహన లేకుండా ఈ విధంగా మాట్లాడడం అంత సమంజసం కాదు. అక్కడ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మాణం ఒకటి జరిగింది, దాని సర్వే నెంబర్లు మాకు కరెక్ట్‌గా తెలియదు. ఆ ప్రాంతంలో మాత్రం కొన్ని డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ ప్రభుత్వ పరంగా జరిగాయన్న మాట వాస్తవం. దానిలో సబ్-స్టేషన్ ఒకటి పెట్టడం జరిగింది. అదే విధంగా ఆర్.టి.ఏ., కార్యాలయం కూడా ఒకటి అక్కడ పెట్టడం జరిగింది. వాళ్లకు న్యాయం చెయ్యమనేదే మా డిమాండ్ కూడా. అక్కడ దాదాపు 120 ఎకరాల పొలం వుంది. దీనిలో హోం మినిష్టరు గారి స్టేట్‌మెంట్ చూస్తే 1970లో ఎప్పుడో ఇచ్చారని చెబుతున్నారు. 21 మంది దళితులకు 31 ఎకరాలు ఇచ్చారని అన్నారు. సమస్య మీద కనుక శ్రద్ధ వుంటే అందరూ కలసి వారికి సహకారం చెయ్యాలనే ఆలోచన చేయవలసిన అవసరం వుంది. శ్రోతలు వీరు, వారు మాట్లాడినట్లు వారికి ఎక్స్‌గ్రేసియో కానివ్వండి, వారికి వేరే చోట ఏ విధంగా అంగీకారం వుంటుందో ఆ విధంగా వారికి భూమిని కొనుగోలు చేసి వారికి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బి. శ్రీనివాస రెడ్డి (ఒంగోలు): అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు 40 రోజుల నుండి జరుగుతుంది కాని అంతకు ముందు నాకు తెలియదని అన్నారు. వారు పార్లమెంటు సభ్యులుగా వున్నప్పుడే ఆ పట్టాలు కూడా ఇవ్వడం జరిగింది. అప్పుడు నేను ఈ శాసన సభలో వున్నాను. ఆ రోజున అధికారులు వారికి సంబంధించిన వారు వున్నారు, మేము ఏమి చెప్పినా చెల్లలేదు. అది మొత్తం వాళ్ల ప్రకారమే చేసుకున్నారు. అప్పుడు దళితులు బలరామకృష్ణమూర్తి గారిని చూసి భయపడ్డారు. ఆయన ప్రవర్తన గురించి మీకు కూడా తెలుసు. మీ ముందరే ......

( అంతరాయం )

ఈ రోజున ఇప్పుడు ఈ విధంగా మాట్లాడుతున్నారు. ఈ విధంగా వక్రీకరించడం తప్పు. ఆయన ప్రవర్తన గురించి మీఅందరికీ తెలుసు.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER : What is this? Please take your seat now. ఇటువైపు నుండి, అటువైపు నుండి మాట్లాడి సమస్య డైవర్ట్ అవుతుంది కాబట్టి మినిస్టరు గారు చెబుతారు. Let the issue be not diverted. Minister for Home will give reply now.

శ్రీ కరణం బలరామ కృష్ణమూర్తి : అధ్యక్షా, 1970లో ఈ సమస్య వచ్చేసరికి మేము రాజకీయాలలో లేము. 1996లో వాటిని క్యాన్సిల్ చేసినప్పుడు నేను లేను. నాకు ఆ విషయం తెలియదు కూడా. కాకపోతే మేము ఎంతవరకు చెప్పామంటే పక్కన వున్న ఎన్‌క్రోచ్‌మెంట్స్ రోడ్డు వైడెనింగ్‌లో పోయిన వాళ్లకు, చిన్న చిన్న పనులు చేసుకొని బతికే వాళ్లు కాబట్టి వారికి జాగా చూపించమని చెప్పడం జరిగింది కాని వారిని చోటు ఇవ్వమని నేను ఎక్కడా చెప్పలేదు. కాబట్టి ఆరోపణలు ఆ విధంగా చెయ్యడం, ఇంకొక ఆరోపణ ఏమిటంటే మేము కొన్ని విషయాలలో ప్రొటెస్ట్ చేశాము. వాళ్లలాగా పిరికిపందలుగా మేము వుండము. ఏదైనా వుంటే ధైర్యంగా చెప్పే దమ్ము, సత్తా మాకున్నాయి. అంతేగాని మీరు అనవసరమైనటువంటి ఎలిగేషన్స్ పెట్టుకొని పబ్బం గడుపుకొనే ప్రయత్నం చెయ్యవద్దు. 40 రోజుల నుండి ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పాను కాని 40 రోజుల నుండి జరుగుతుంటే నాకు తెలియదని అనలేదు. కాని అంతకుముందు దీనిలో జరిగిన విషయాల గురించి నాకు తెలియదు.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీ పాయింట్ క్లారిఫై చేశారు. No more. The issue should not be diverted. Please take your seat. సమస్య పైన ఇస్యూ డైవర్టెడ్ వద్దు. Nobody else. దయచేసి కూర్చోండి. Anything unparliamentary from either this side or that side will be expunged. Minister for Home. హోం మినిస్టరు గారి సమాధానంలో అన్ని యాస్పెక్ట్స్‌ను కవర్ చేస్తారు.

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, సమస్య ఏదైతే వుందో దళితులకు న్యాయం కావాలని, జరిగినటువంటి పరిస్థితులను చక్కదిద్ది సమాజానికి న్యాయం చేయాలనేటటువంటి ఉద్దేశం. తప్పకుండా ఈ పరిస్థితులను చక్కజేసే అవసరం ప్రభుత్వానికి వుంది. ప్రభుత్వ యంత్రాంగానికి వుంది. అందుకు ఆ విషయాన్ని గమనించేటప్పుడు సభ్యులు వారి లాప్సెస్ గురించి మాట్లాడకుండా ఎక్కడ జరిగింది, ఎప్పుడు జరిగింది, ఇప్పుడు ఏమి చేయాలి అనేటటువంటిది ఆలోచించి అడ్వైజ్ చేసే దానిలో అభ్యంతరం లేదు. కాని ప్రభుత్వ పక్షాన్ని ప్రతిపక్షం ఏదో మాట్లాడి నిలదీసినట్లుగా, ప్రభుత్వ పక్షం ఏదో తప్పు చేసినట్లుగా అంతవరకే

పరిమితమవ్వాలనేటటువంటి ప్రయత్నం సభ్యులకు సరైనటువంటిది కాదని మనవిచేస్తున్నాను. ఎప్పుడూ కూడా ప్రభుత్వ పక్షం అటువైపు వున్నప్పుడు గాని, ఇటువైపు వున్నప్పుడు గాని ఆవేశకావేశాలకు పోకుండా సమస్యను అవగాహన చేసుకొని, సమస్యను పరిష్కరించి ప్రజాహితంగా ప్రభుత్వం పనిచేయడానికి, ప్రజాహితంగా పనిచేయించడానికి సరైనటువంటి సలహా ఇవ్వడమో, నిలదీయడమో జరిగినట్లుగా అనుకోడానికి అవకాశం లేదు. అందుకని ఈ విషయాన్ని సభ్యులు గమనించవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా, 1970లో 21 మంది దళితులకు 31 ఎకరాల భూమిని కేటాయించి వారు వ్యవసాయానికి వినియోగించుకోడానికి వారికి ఇచ్చారు. ఆ భూమి వ్యవసాయానికి యోగ్యంకాకనో, యోగ్యమైనప్పటికీ చేతకాకనో చేయలేదని ఇప్పుడే మిత్రులు చెప్పారు. అందుకనే వేరే భూమి ఇస్తామంటే వారు తీసుకోలేదు. అందుకు మీరే సమాధానం చెప్పాలి. మీరు చెప్పినట్లుగా వేరే భూమి ఇవ్వడానికి ప్రభుత్వం తయారుగా వుంది. ముందర జరిగింది గమనించండి అధ్యక్షా. 1988లో ఈ భూమిని వారందరూ స్వాధీనం చేసుకోలేదని, వ్యవసాయం చేయలేదని వున్నటువంటి రూల్స్‌ను వినియోగించుకొని అప్పుడు వున్న ప్రభుత్వం క్యాన్సిల్ చేస్తే, ఈ భూమిని ఇళ్ల స్థలాలకు కేటాయించడానికి నిర్ణయం తీసుకొని, 1988లో ఇళ్ల స్థలాలకు కేటాయించింది. ఒకసారి ఈ సమస్యను గమనిస్తే ఇళ్ల స్థలాలు ఆ రోజున వాళ్లకుంచి, మిగతావి కేటాయిస్తే ఈ పంచాయితీ అంతా లేకపోవును కదా.

ము.12.20

అధ్యక్షా, ఒకసారి అర్థం చేసుకోవాలి. 1988 లో ఈ భూమిని కేటాయించినప్పుడు అప్పుడే ఈ దళితులు కోర్టుకు వెళ్లి ప్రొసీజర్‌ని అడాప్ట్ చేయకుండా, మా భూమిని క్యాన్సిల్ చేశారు, మా భూమిని మాకు తిరిగి మాకిప్పించండని వారు కోరారు. వారు కోర్టును ఆశ్రయించినప్పుడు పద్ధతి ప్రకారం చెయ్యలేదని తప్పు పట్టి కోర్టు పంపించింది. 1988లో వెంటనే ఆ భూమిని రిస్టోర్ చేస్తే సరిపోయేది, ఈరోజు ఈ ల్యాప్సెస్ వచ్చేవి కావు. ఇది అందరూ గమనించాలి. సుమారు 900 మందికి పట్టాలు ఇవ్వడం జరిగింది. అందులో 300 హరిజనులకి, 50 గిరిజనులకి, 250 బ్యాక్‌వార్డ్ క్లాసెస్‌కి, అథర్స్‌కి 300 ఇవ్వడం జరిగింది. ఏడు ఎకరాలు రీజనల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసుకి, ఎన్.సి.సి.కి ఒకటి 24 కుంటలు, ఏ.పి ట్రాన్స్‌కోకి ఒకటి 3 కుంటలు ఇచ్చారు. ఈ విధంగా 122/1012 6,7 ఇవన్నీ కలిపి 193 ఎకరాలు, 29 ఎకరాలు పోలీసులకు కాస్ట్‌కి ఇళ్ల స్థలాల కోసం ఇవ్వడం జరిగింది. ఇది వాళ్లకు ఎప్పుడో చేయవలసిన సాయం కాని చేయలేదు. రాను రాను రేట్లు పెరిగేటప్పటికి మాది మాకు కావాలనే ఆలోచన వారికి కలిగింది. దీనికి తోడు కొంత మంది ఇన్‌వెస్టిగేట్ చేయడం ద్వారా జూన్ 4న భూమిపోరాట సమితి వారు ఉద్యమం జరిపారు. అప్పటి నుండి 21వరకు రిలే నిరాహారదీక్ష చేసారు. 21న ఆత్మహత్య ప్రయత్నం చేసినప్పుడు వెంటనే పోలీసులు వారందరినీ అడ్డుకొని రక్షించడం జరిగింది. ఈ ఇష్యూని పరిష్కరించడానికి వెంటనే కలెక్టర్‌కి తెలియజేయడం జరిగింది. గమనించవలసిన విషయం ఏమిటంటే, అప్పటికే పట్టాలు ఇచ్చేసారు, వాళ్ల వాళ్ల పట్టాలు వాళ్ల స్వాధీనంలోనే ఉన్నాయి. ఇంతకు ముందు సరైన పద్ధతిలో గవాక్షవీక్ష చేయకపోవడం వల్ల కోర్టులో తప్పు పట్టారు. ఇప్పుడు వెంటనే చెయ్యాలంటే మళ్లీ తప్పు పట్టే ప్రమాదం ఉంది, దీనిని పరిష్కరించడానికి తగిన సమయం ఇవ్వాలని కలెక్టర్ గారు పదే పదే రిక్వస్ట్ చేసారు. ఆ విషయాన్ని పరిష్కరించే లోపు ఉద్యమ నాయకులు, బాధితులు ఆగలేక మళ్లీ కలెక్టర్ వద్దకు వచ్చారు. మేము 19 నాడే వాళ్లందరినీ పిలిపించి చర్చించాము. అప్పుడు కలెక్టరు గారు మూడు విషయాలు చెప్పారు. ఎవరికైతే ఇళ్ల పట్టాలు ఇచినా ఇళ్లు కట్టుకోలేదో వాళ్ల నుండి కొంత భూమిని, ఏ.ఆర్ పోలీసు నుండి కొంత భూమిని తీసుకుని మీ ముప్పై ఎకరాల భూమిని మీకు ఏర్పాటు చేస్తాము, కొద్ది సమయం ఇవ్వండి అని కలెక్టర్ గారు అన్నారు. గవర్నమెంట్ ఆల్‌రెడీ కొంతమందికి భూమిని ఇచ్చేస్తూ ఆర్డర్స్ ఇచ్చింది. 2003లో పోలీసులకు ఇచ్చింది. మళ్లీ ప్రభుత్వం ఇవ్వాలంటే నేను ప్రభుత్వానికి రాసి తెప్పిస్తానని వారు అన్నారు. కాని ఆవేశంతో ఉన్నటువంటి బాధితులు ఆగలేక పెస్టిసైడ్ పుచ్చుకోడానికి ప్రయత్నం చేసారు. అప్పటికే పోలీసులు అడ్డుకొని ఆపింది. ఒకరిద్దరికి ప్రమాదమైన పరిస్థితి ఏర్పడింది. సభ్యులు ఆ మనిషికి సహాయం చెయ్యమని అడిగారు. వెంటనే మెరుగైన సాయం అందించడానికి కృషి చేశాము. అతను చాలా సీరియస్ కండీషన్‌లో ఉన్నాడు, కదిలిస్తే ప్రాణం పోయే స్థితిలో ఉన్నాడు. కాబట్టి అక్కడే ఉంచి సహాయం అందించవలసిన అవసరం ఏర్పడింది. మిగతా వాళ్లు కొద్దిగా స్పృహలో ఉన్నందున గుంటూరు

పెద్దాస్పత్రికి తరలించారు. వేరే చోట భూమిని కొనిస్తామన్నా వాళ్లు ఊరుకోలేదు. 20 ఏళ్ల నుండి ఈ సమస్య ఉంది. అప్పుడే ఈ సమస్య పరిష్కరించి ఉంటే ఈ పరిస్థితి రాకపోయేది. 21వ తీదీన జరిగిన సంఘటనకు బాధ్యత వహించడం కాదు, 1988 నుండి పరిస్థితులను సరిచేయని విషయానికి ఎవరెవరు బాధ్యులని ఆలోచించాలి. ప్రభుత్వ దృష్టికి వచ్చిన ఈ పరిస్థితిని చక్కబెట్టడానికి గత మూడు రోజుల నుండి చాలా ప్రయత్నాలు చేస్తున్నాం. దళితులకు, దళిత నాయకులకు, చనిపోయిన వారి కుటుంబాలకు అన్ని విధాల సహాయం చేసి తగిన విధంగా సమస్యను పరిష్కరించడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేసింది. It was assured that a house site plot under Indira Awaz Yojana will be allotted to Sumalatha, wife of the diseased and five acres of dry land somewhere in the district will be allotted to the wife of the diseased as per the eligibility. The widow of the diseased will be provided a job in Social Welfare Hostel. NSFDC loan will be sanctioned to the mother of the diseased. It was assured that Rs. 1 ½ lakh will be arranged to the wife of the diseased and Rs. 10,000/- to each of the persons who are in the hospital at Guntur.

(Interruptions)

You please maintain restraint. Right. Okay. It was assured that 1 ½ lakh will be arranged and 10,000 to each of the persons who are in the hospital at Guntur who made the attempt of suicide by raising donations from philanthropists and NGOs.

(Interruptions)

Okay. ప్రభుత్వం ఇచ్చేది ఇవ్వగా మిగతాది కూడా చేస్తున్నాము. Regarding Vengamukkalapalem Sarpanch issue it was assured that action will be taken against the Sarpanch after enquiry. Regarding cancellation of the land in Sy. No.122/12 it was informed that as per the instructions of the Principal Secretary to Government, Revenue Department that the land allotted to the Police Housing Society will be resumed back to the Government and action will be taken and reassigned to the agitators, if they want. Widow pension will be provided to the mother of the diseased and for the eligible SCs who attempted suicide and survived will be provided lands under DRDA, PMRY and S.C. Society as per the eligibility. Regarding action against Meka Ravindrababu, the then MRO, Ongole and now, RDO, Sherilingampally who issued house site pattas an enquiry will be taken up and the matter will be submitted to the Government. Regarding action to be taken on the local MRO, Ongole (Murali) it was assured that after due enquiry by the concerned Officer action will be taken against him. Accordingly, దళిత నాయకుల కుటుంబసభ్యులందరితో కూర్చొని, సమస్యని పరిష్కరించి వాళ్లకు న్యాయం చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఎక్స్‌గ్రేషియా ఎక్కువ ఇవ్వాలని సభ్యులు సూచించారు, వారికి వచ్చిన ఆలోచనను దృష్టిలో పెట్టుకుని, బెడ్జెటును దృష్టిలో పెట్టుకుని తగిన సమయంలో తగిన విధంగా సహాయం చెయ్యడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

మ.12.30

MR. SPEAKER: Government has clarified enough. గవర్నమెంట్ ఇచ్చిన సమాధానంతో సంతృప్తి చెందకపోతే మీరు వేరే రూపంలో రండి. I will examine and I will admit.

Now, tea break for 10 minutes.

(The House then adjourned at 12.30 P.M for tea break.)

(టీ విరామనంతరం సభ తిరిగి **12** గం **.48** ని.లకు ప్రారంభమయింది.  అధ్యక్ష స్థానంలో గౌరవ సభాపతి ఉన్నారు)

## 2004-2005 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)పై  – సాధారణ చర్చ

Mr.Speaker : Discussion on Demands.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : సార్, 304 తీసుకోండి.

Mr.Speaker : We will take up tomorrow.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : సార్, రేపు శుక్రవారం, నాన్ అఫీషియల్ బిజినెస్ ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు డిమాండ్స్ టేకప్ చేస్తూ, రేపు 304 తీసుకుందాము. Yes, now discussion on demands.
మ.12.50

## గృహనిర్మాణం, గిరిజనసంక్షేమం, మహిళా శిశుసంక్షేమం, వికలాంగుల సంక్షేమం, అల్పసంఖ్యాకవర్గాల సంక్షేమం, సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమం పద్దులపై చర్చ ప్రారంభం .

శ్రీమతి వి.సునీత లక్ష్మారెడ్డి: అధ్యక్షా, గృహ నిర్మాణం, గిరిజన సంక్షేమం, స్త్రీ , శిశు, వికలాంగుల సంక్షేమం, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం, సాంఘికసంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమం డిమాండ్స్‌పై జరుగుతున్న చర్చలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో రైతురాజ్యం, ముఖ్యంగా పేదల ప్రభుత్వం, రైతులకు న్యాయం చేసే ప్రభుత్వం ఏర్పడిందని, ఈ ప్రభుత్వం తమకు తోడుగా వుంటుందని ప్రజలు ఆశతో, ఆనందంతో వున్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా తీవ్ర నిరాశానిస్పృహలతో వున్న పేద ప్రజానీకం ఈనాడు ఈ ప్రభుత్వంపై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. ఆ ఆశలు నెరవేర్చేందుకు గాను సలహాలు, సూచనలు తీసుకొని పనిచేయవలసిన అవసరం ఎంతయినా వుందని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో 1983 నుండి 2004 వరకు నిర్ణయించిన ఇళ్లకంటే ఈ సంవత్సరం బలహీన వర్గాలకు ఎక్కువ ఇళ్లు కేటాయించడం జరిగింది. 6 లక్షల ఇళ్లకోసం రు. 775.85 కోట్లు కేటాయించడం అనేది నిజంగా చాలా సంతోషించదగిన విషయం . ఎందుకంటే ప్రతి ఒక్కరికి కూడు, గూడు , గుడ్డ అనేవి ప్రాథమిక అవసరాలు. వాటి కోసమే బడుగు, బలహీన వర్గాల పోరాటం, ఆరాటం అధ్యక్షా. గత పది సంవత్సరాల్లో గృహనిర్మాణ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసింది గత ప్రభుత్వం . వారు ప్రతి సంవత్సరం 8 లక్షల యిళ్లు నిర్మిస్తామని మేనిఫెస్టోలో పెట్టుకున్నప్పటికీ, ఏ ఒక్క సంవత్సరం కూడా 8 లక్షల యిళ్లు కట్టించలేదు అధ్యక్షా. ముఖ్యంగా బలహీనవర్గాల వారి గృహనిర్మాణం, వున్న వారి గృహనిర్మాణంగా టిడిపి హయాంలో మారడం జరిగింది. 1995 నుండి 2003 వరకు మనం చూసినట్లయితే ఏ సంవత్సరం కూడా 3 లక్షల 75 వేల ఇళ్లు దాటకుండా గత ప్రభుత్వం ఇళ్లు కేటాయించడం జరిగింది. కానీ వారు ఎక్కువ ఇళ్లు బలహీనవర్గాలకు కేటాయించినట్లుగా చెప్పుకుంటూ వచ్చారు. కానీ ఈ ప్రభుత్వం 8 నెలల్లో 6 లక్షల ఇళ్లు కట్టించడం కోసం నిధులు కేటాయించడం జరిగింది. అందువల్ల బలహీనవర్గాలలో కొత్త ఆశలు ఉత్పన్నమయినాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వ హయాంలో బలహీనవర్గాలకు చెందినవారికంటే ఎక్కువగా వారి కార్యకర్తలకు, వారికి సంబంధించిన వారికి ఇళ్లు ఎక్కువగా కేటాయించడం జరిగింది. ముఖ్యంగా బినామీ పేర్లతో ఇళ్లు కేటాయించి బిల్స్ తీసుకున్నారు. తాతల నాటి ఇళ్లకు సిమెంట్ పూత వేసి, సున్నం వేయించి కొత్త ఇళ్లుగా చూపించి బిల్స్ తీసుకున్న సందర్భాలు చాలా వున్నాయి. పశువుల పాకలు కట్టుకొని పక్కా ఇళ్లుగా చూపించి బిల్స్ తీసుకోవడం జరిగింది. ఒకే కుటుంబం వారు అన్నదమ్ముల పేర్లతో, తల్లిదండ్రుల పేర్లతో ఇళ్లు కేటాయింపజేసుకొని బిల్డింగ్స్ కట్టుకున్న సందర్భాలు కూడా వున్నాయి. గృహనిర్మాణ పథకం రాజకీయంగా మారింది. గత ప్రభుత్వం ఒక్కొక్క శాసనసభ్యునికి సంవత్సరానికి 500 ఇళ్ల చొప్పున మొత్తం 2000 ఇళ్లు కేటాయిస్తే , అందులో కూడా తెలుగుదేశం ప్రభుత్వం నియోజకవర్గాల యిన్‌ఛార్జ్‌లను, రాజ్యాంగేతర శక్తులను పెట్టి జిల్లా యిన్‌ఛార్జ్ మంత్రులను పెట్టి మంజూరు యిచ్చారు అధ్యక్షా. అది కూడా టిడిపి వార్డ్ మెంబర్స్‌కు, కార్యకర్తలకు, సర్పంచ్‌లకు, యంపిటిసిలకు యిచ్చారు. ఈవిధంగా గృహనిర్మాణ పథకం టిడిపి పథకంగా మారిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అసలైన పేదలు పూరి గుడిసెల్లో నివశిస్తున్నారు. ఇళ్లున్న వారే ఇళ్లు కట్టుకుంటున్నారు తప్ప ఇళ్లు లేని వారికి ఇళ్లు యిచ్చే పరిస్థితి ఆనాడు లేకుండా పోయింది. రాష్ట్రంలో ఎన్ని పూరి గుడిసెలు వున్నాయి? ఇళ్లు ఎవరెవరికి యివ్వాలనేది గుర్తించవలసిన అవసరం వుంది. దీనికోసం సమగ్ర సర్వే చేయించి అర్హులైన వారికి ఇళ్లు అందే విధంగా చూడాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పక్కా గృహం

నిర్మించాలంటే కనీసం రు. 60 వేలయినా కావలసి వుంటుంది. ప్రభుత్వం రు. 22,500 మాత్రమే యిస్తోంది. ఈ డబ్బు సరిపోదు. ప్రభుత్వ ఆశయం నెరవేరదు. పూరి గుడిసెలు, పెంకుటిళ్లు కట్టుకుంటే బిల్స్ యివ్వడంలేదు. వీటన్నింటిని దృష్టిలో వుంచుకొని గృహనిర్మాణానికి డబ్బు పెంచవలసిందిగా కోరుతున్నాను. లబ్దిదారులు పొలాల్లో అందుబాటులో వున్న కలప తెచ్చుకొని పెంకుటిళ్లు, రేకుల ఇళ్లు నిర్మించుకోవడం జరుగుతోంది. వాటికి కూడా బిల్స్ యిప్పించేవిధంగా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. రాష్ట్రంలో గత ఏడాది బీడీ కార్మికుల కోసం 20 వేల ఇళ్లు మంజూరు చేస్తే వాటికి బిల్స్ యింతవరకు యివ్వలేదు. పొద్దున క్వశ్చన్ అవర్‌లో కూడా ఈ అంశం రెయిజ్ చేయడం జరిగింది. అందువల్ల ఏవయితే యంఆర్‌వో సర్టిపై చేసిన ఇళ్లున్నాయో, ఎవ రయితే స్వంత స్థలంలో ఇళ్లు కట్టుకున్నారో వారందరికీ బిల్స్ మంజూరు చేయవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదేవిధంగా డ్వాక్రా మహిళలకు 'గృహిణి' పథకం క్రింద ఇళ్లు మంజూరు చేశారు. ఇళ్లు కట్టుకున్న వారికి బ్యాంకర్స్ నుండి తీవ్ర ఒత్తిడి ఎదురవుతోంది. కొంతమొత్తం పట్టుకొని రుణాలు యివ్వడం జరుగుతోంది. వారు బ్యాంకుల చుట్టు తిరిగే పరిస్థితి వుంది. అటువంటి యిబ్బందులు లేకుండా చూడవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. మేము 1999 శాసనసభలో గెలిచిన తరువాత మొదలు కాని ఇళ్ల విషయంలో , వాటన్నింటిని రద్దు చేయడం జరిగింది. ఈ ప్రశ్న అసెంబ్లీలో కూడా రెయిజ్ చేయడం జరిగింది. ఇళ్లు కట్టని అర్హులైన వారికి ఇళ్లు యివ్వాలని టిడిపి వారు కోరారు. 1999లో మేము యిదే విజ్ఞప్తి చేసినా, అప్పటి ప్రభుత్వం ఒక జీవో ద్వారా ఇళ్లను రద్దు చేసింది. అర్హులైన వారందరికీ ఇళ్లు యివ్వవలసిన అవసరం వుందని విజ్ఞప్తి చేస్తున్నాను. నిజంగా అర్హులైన వారికి ఇళ్లు అందే విధంగా చూడాలి.

**మ.1.00**

అధ్యక్షా, ఇక గిరిజన సంక్షేమ విషయానికి వస్తే, రాష్ట్ర జనాభాలో సుమారు 6.59 శాతం గిరిజనులు ఇంకా సభ్య సమాజానికి దూరంగా బ్రతుకుతున్నారు. వారి జీవితాల్లో కూడా వెలుగు నింపాలని మన ముఖ్యమంత్రిగారు కృతనిశ్చయంతో ఉన్నట్లుగా ఆ శాఖ బడ్జెట్ కేటాయింపులను బట్టి మనకు అర్థం అవుతున్నది. ఈ శాఖకు గత సంవత్సరం కంటే 25 శాతం నిధులు ఎక్కువుగా కేటాయించారు. గత సంవత్సరం రూ. 433.50 కోట్లు కేటాయిస్తే, ఈసారి రూ. 544.50 కోట్లు అంటే దాదాపు 111 కోట్ల రూ.లు అదనంగా పెంచారు. గిరిజనుల అభివృద్ధి పట్ల ప్రభుత్వం చూపుతున్న చొరవను నేను ఈ సందర్భంగా అభినందిస్తున్నాను. ఎందుకంటే గిరిజనుల్లో కూడా రకరకాల తెగలు, జాతులు, సంస్కృతులు, భాషలు ఉన్నాయి. విభిన్న సంస్కృతులు ఉన్నా, సుదూర ప్రాంతాల్లో నివశిస్తున్నా వారి ప్రధాన వృత్తి వ్యవసాయమే. ఆదిలాబాద్ జిల్లా నుండి ఇటు చిత్తూరు వరకు, ఇటు శ్రీశైలం నుండి అటు శ్రీకాకుళం వరకు ఏ ప్రాంతంలో అయినా గిరిజనులను చూస్తే ఒకటే అవగాహన కల్గుతుంది. కష్టపడే తత్త్వం, మోసం ఎరగని వ్యక్తిత్వం, అన్యాయాలపై తిరగబడే పౌరుషం . వారికి ఇవన్నీ కూడా స్వంతం. ఎన్ని సౌకర్యాలున్నా కూడా వారిని చైతన్యవంతులను చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా నేను తెలియచేసుకుంటున్నాను. వారిని చైతన్యవంతులుగా చేసి, అన్ని విధాలుగా మనతో సమానంగా ఎదిగే విధంగా అవకాశాలు కల్పించవలసిన అవసరం ఉంది. అడవినే నమ్ముకుని బ్రతికే గిరిజనుల అభివృద్ధి కోసం పనిచేసే ప్రభుత్వం వచ్చిందని ఆనందంతో ఈనాడు గిరిజనులు ఎదురుచూస్తున్నారు. మా కోసం ఎటువంటి పథకాలను ప్రవేశపెడతారా, మాకు ఏ విధంగా ఈ ప్రభుత్వం సహాయం అందిస్తుందా అనే ఆలోచనతో గిరిజనులు ఎదురుచూస్తున్నారు. వారికి ఈ బడ్జెట్ కేటాయింపులతో కొంత ఊరట కల్గిందని చెప్పకతప్పదు. మరి ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉండే గిరిజనుల భూములపై ఉండే హక్కులను కాపాడటానికి ప్రభుత్వం 1/70 చట్టాన్ని తెచ్చింది. దీని ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన భూములను ఇతరులు కొనడం కాని, అమ్మడం కాని చేయడానికి వీల్లేదు. ఈ చట్టాన్ని తెచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీయే. ఎందుకంటే సమాజంలో అణగారిన వర్గాలు నిలదొక్కుకోవాలంటే కొంత ప్రభుత్వ సహాయం అవసరము. ఆ భావనతో ఈ చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ గతంలో అధికారంలో

ఉన్నప్పుడే తెస్తే, గత ప్రభుత్వం దీనిని దృష్టిలో ఉంచుకోకుండా 1/70 చట్ట ఉల్లంఘనకు శాయశక్తులా కృషి చేసి , అడవిని నమ్ముకున్న గిరిజన భూములను బహుళ జాతి కంపెనీలకు అప్పనంగా ఇవ్వడానికి ప్రయత్నాలు జరిగాయి. గిరిజన సంక్షేమానికి ముఖ్యంగా విద్య చాలా అవసరం . ఆ విధంగా గిరిజనులకు విద్య, వైద్యం, రోడ్ల సౌకర్యం, ఉపాధి కల్పన, త్రాగునీరు, సాగునీరు, పక్కా గృహాలు తదితర ప్రాథమిక సౌకర్యాలు కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని నేను ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. గ్రామాలకు దూరంగా నివశిస్తున్న గిరిజన కుటుంబాలకు కరెంట్ సరఫరా చేయవలసిన అవసరం ఉంది. అదే విధంగా గిరిజన తండాల విద్యుదీకరణ, రక్షిత మంచినీటి సరఫరా కోసం ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటించి ఈ అవసరాలను తీర్చవలసిన అవసరం ఎంతైనా ఉంది. అదే విధంగా గిరిజనుల అభివృద్ధికి కేటాయింపులను కేవలం కాగితాలకే పరిమితం చేయకుండా ఆచరణలోకి తీసుకొని రావలసిన అవసరం కూడా ఎంతైనా ఉందని నేను ఈ సందర్భంగా తెలియచేసుకుంటున్నాను. గత ప్రభుత్వం కేటాయింపులు అయితే పేపర్ల మీద చూపించినా తరువాత దానిని ఆచరణలోకి తీసుకొని రాకపోవడం వల్ల గిరిజనులు ఆర్థిక పరమైన ఇబ్బందులు పడవలసి వచ్చింది. అదే విధంగా ప్రతి సంక్షేమ పథకాన్ని బ్యాంకులతో ముడిపెట్టడం వల్ల బ్యాంకులు లోన్లు ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. ఎందుకంటే ఒక్కొక్క కుటుంబంలో ఎవరైనా అంతకు ముందు అప్పు కనుక తీసుకున్నట్లయితే , మిగతా కుటుంబ సభ్యులకు బ్యాంకులు రుణాలు ఇవ్వలేదు. కాబట్టి దీనిని దృష్టిలో ఉంచుకుని, ఒక టార్గెట్‌ను ఫిక్స్ చేసుకుని, కుటుంబంలోని అర్హులైన అందరికీ బ్యాంకులతో నిమిత్తం లేకుండా ఆర్థిక సహాయం కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా నేను తెలియచేసుకుంటున్నాను. అయితే బ్యాంకులతో లింక్ పెట్టకపోయినట్లయితే, నిధులు దుర్వినియోగం అవుతాయని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా మనం గిరిజనుల కొరకు అమలు చేసే స్కీమ్స్ అంటే, పాడి పశువుల పెంపకానికి, గొర్రెలు, మేకల పశుపోషణకు ఆర్థిక సహాయం, వ్యవసాయానికి సంబంధించి బోర్లు వేయించడం, మోటార్లు ఇవ్వడం ఇటువంటివి చేస్తూ ఉంటాము. వీటిని పర్యవేక్షించేందుకు సంబంధిత అధికారుల సేవలను ఉపయోగించుకున్నట్లయితే ఈ పథకాలన్నీ కూడా సక్రమంగా అమలుచేయబడి, వారికి న్యాయం చేసే విధంగా, వారికి ఉపయోగ పడే విధంగా ఉంటాయని నేను ఈ సందర్భంగా తెలియచేసుకుంటున్నాను.

గిరిజన తండాల్లో మరో ముఖ్య సమస్య ఉంది. చిన్న పిల్లలను ఎక్కువుగా అమ్ముకున్న సందర్భాలను గతంలో మనం చూశాము. ముఖ్యంగా వారి ఆర్థిక పరిస్థితి చితికిపోవడం వల్ల ఎక్కువుగా చదువుకోలేకపోతున్నారు. గ్రామాల్లో దూరంగా ఉండటం, పిల్లలకు సరైన పౌష్టికాహారం అందించకపోవడం వల్ల, ఈ విధంగా పిల్లలను అమ్ముకునే సంఘటనలను మనం ప్రత్యక్షంగా చూస్తూ ఉంటాము. కాబట్టి ప్రతి గిరిజన తండాలో ఒక స్కూల్‌ను ఏర్పాటు చేయాలి. లేదంటే కనీసం ఒక అంగన్ వాడీ కేంద్రాన్ని అయినా ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా నేను తెలియచేసుకుంటున్నాను. ఎందుకంటే వారు చదువుకున్నట్లయితే, వారు చైతన్యవంతులు అయినట్లయితే ఈ విధంగా చిన్న పిల్లలను అమ్ముకునే కార్యక్రమాలు జరగకుండా, అదే విధంగా తండాల్లో చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించే దానికి అవకాశం ఉంటుంది అని నేను ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

అదే విధంగా ఎస్.టి. రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్టల్స్‌ను ప్రతి మండలంలో కూడా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. హాస్టల్స్ వసతితోబాటు, అందులో కనీస సౌకర్యాలను కల్పించాలి. ఒక్కొక్క గిరిజన కుటుంబంలో మహిళలు ఆర్థికంగా బలపడినపుడే ఆ కుటుంబ సుఖ:శాంతులతో ఉంటుంది. ఆ విధంగా ఆదివాసి మహిళా స్వశక్తి యోజన అనే కార్యక్రమాన్ని ప్రత్యేకంగా గిరిజనుల కోసం అమలుచేయబడుతోంది. కాబట్టి ఈ స్కీమ్ యొక్క ఉద్దేశ్యాలు ఏవయితే ఉన్నాయో, వాటిని నెరవేర్చేందుకు ఈ పథకాన్ని ఇంకా బాగా ప్రచారం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని నేను ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

మన రాష్ట్రంలో ముస్లింలు చాలా వెనుకబడి ఉన్నారు. రాష్ట్ర జనాభాలో దాదాపు 11 శాతం మంది ఉన్న మైనార్టీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈసారి రూ. 39.03 కోట్లు కేటాయించడమైంది. మనం ఒకసారి వీధుల్లోకి వెళ్లి చూసినట్లయితే, ఛాయ్ హోటల్స్‌లోనూ, పల్లీలు అమ్ముకుంటూ, మెకానిక్ షెడ్స్‌లో పనిచేస్తూ ఉంటారు. ఈ విధంగా ఏ ఒక్క వృత్తిలో చూసినా పొట్ట కూటి కోసం రెక్కలు ముక్కలు చేసుకుంటూ బ్రతుకు బండిని భారంగా నడిపిస్తున్నారు మన ముస్లిం సోదరులు. మనమందరం కూడా మానవీయ కోణంతో ఆలోచించి వారికి నిధులు కేటాయించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ముస్లింల ఈతిబాధలను కూడా కాంగ్రెస్ పార్టీ గుర్తించింది. అందుకని మన ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు వారి కోసం ప్రత్యేకంగా 5 శాతం రిజర్వేషన్‌ను కల్పించడంతోబాటు, వారిని బి.సి. (ఇ)గ్రూపుగా కూడా గుర్తిస్తూ, వారికి ఉద్యోగ, ఉపాధి కల్పన, విద్యావకాశాల్లో అవకాశాలు కల్పించినందుకు, మా నర్సాపూర్ నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో ఉండే ముస్లిం సోదరుల తరఫున వారికి ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. అయితే ముస్లింలకు రిజర్వేషన్ కల్పించడాన్ని కొంత మంది తప్పు పడుతున్నారు. కొంత మంది జెండాలు పట్టుకుని వీధుల్లో వీరంగం చేస్తున్నారు. ఈ సభ నుండి ఒక తప్పుడు మెసేజ్‌ను పంపించడం జరుగుతున్నది. ఈ విషయాన్ని మనమెవరము రాజకీయం చేయకుండా వారికి న్యాయం చేయాలనే ఆలోచనతో ఉన్నామనే మెసేజ్‌ను పంపవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా నేను తెలియచేసుకుంటున్నాను.

ప్రజల ఆకాంక్షలను తీర్చగలిగే వారే నిజమైన నాయకులు. స్వార్థపర ప్రయోజనాల కోసం, ప్రచారం కోసం ప్రసంగాలు చేసే వారు నిజంగా వినాశకర శక్తులు.
మ.1.10

ఎవరు నాయకులో ఎవరు వినాశకులో రెండు నెలల క్రితం ప్రజలే తీర్పు ఇవ్వడం జరిగింది. స్వలాభం కోసం కుయుక్తులు పన్నుతూ, కుతంత్రాలు చేసే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. పేద ప్రజల బాగు కోసం ప్రభుత్వం చేసే పనులకు ప్రజల మద్దతు ఉంటుంది. వీటిని అడ్డుకోవాలనుకునే వారికి ప్రజలే బుద్ధి చెబుతారు.

గత ప్రభుత్వం మైనారిటీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించింది. ఉదాహరణకు ఎన్నికల ముందు ప్రకటించిన ' దుకాన్ మకాన్ ' ఎంతమందికి ఇచ్చారు? గ్రామాలలో ప్రచారం మాత్రం బాగా జరిగింది. ప్రతి మండలానికి కొన్ని వందల వేల సంఖ్యలో దీనికి దరఖాస్తులు పెట్టుకున్నారు. కానీ తీరా చూస్తే కేవలం మండలానికి ఒకరికి అమలు చేయడం జరిగింది. ప్రచారం చేసేక ఈ పథకం ప్రతి ఒక్కరికీ చేరే విధంగా గత ప్రభుత్వం చేయలేదు.

ముస్లిం సోదరుల యొక్క ఆర్థికాభివృద్ధికి తీసుకోవలసిన చర్యలు ఎన్నో ఉన్నాయి. వారికి స్వయం ఉపాధి పథకం పెద్ద ఎత్తు అందించ వలసిన అవసరం ఉంది. ముస్లిములలో ముఖ్యంగా మహిళలలో అక్షరాస్యత పెంపొందించవలసిన అవసరం ఉంది . అందుకోసం ప్రతి మండల కేంద్రంలో ఒక ఉర్దూ మీడియం హైస్కూలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. దానికి కావలసిన అన్ని సదుపాయాలు కల్పించాలి. ముఖ్యంగా ముస్లిములలో మహిళలకు ఉపాధి కల్పన కోర్సులలో శిక్షణ ఇవ్వవలసిన అవసరం ఉంది. శిక్షణతో బాటు కుటీర పరిశ్రమలకు కావలసిన ఆర్థిక సహాయం అందించాలి. ఉర్దూ మీడియంలో డిగ్రీ, పీ.జి. కళాశాలల కొరత ఉంది. ఉన్న కళాశాలల్లో కూడా సరైన లెక్చరర్లు లేకపోవడం వల్ల ఇబ్బందిగా ఉంది. వీటిని దృష్టిలో పెట్టుకుని వాటన్నిటికీ లెక్చరర్లను ఎపాయింటు చేయడం, కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో ముందుకు రావాలి ఈ ప్రభుత్వం. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉర్దూ మీడియంలో ఏర్పాటు చేయాలి. ప్రాథమిక ఉన్నత స్థాయిలో కొనసాగుతున్న ఉర్దూ మీడియం

స్కూల్సులో, జూనియర్ కళాశాలల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. తక్షణమే ఆ టీచర్సు కొరత తీర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

దేశంలోనే అత్యధికంగా 35 వేల సంస్థల వక్ఫ్ బోర్డు భూముల విషయం అంతుబట్టని పజిల్‌గా మారింది. వక్ఫ్ బోర్డులో ఉన్న ఆస్తుల వివరాలు ఎవరమూ చెప్పలేని పరిస్థితిలో ఈనాడు ఉన్నాం. రాష్ట్రంలో దాదాపు 1 లక్షా 50 వేల ఎకరాలు వక్ఫ్ బోర్డు అధీనంలో ఉన్నట్లు ప్రభుత్వం చెబుతోంది. కాని వాస్తవంగా అంత లేదని, ఉన్నట్లు తప్పుడు అఫిడవిట్లు సృష్టించినట్లు తెలుస్తోంది. కాబట్టి ఈ వక్ఫ్ బోర్డును పూర్తిగా ప్రక్షాళన చేయాలి. కోట్లాది రూపాయల విలువైన ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయి. గత ప్రభుత్వానికి ఇవన్నీ తెలిసినా పట్టించుకోలేదు. కాబట్టి వాటి పైన సమగ్ర విచారణ చేసి, వక్ఫ్‌భూములను కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది. బడ్జెటులో కేటాయింపులు ఇంకా పెంచవలసిన అవసరం ఉంది.

ముస్లిములను ప్రస్తుతం బి.సి.–ఇ గ్రూపులో చేర్చినందున వెనుకబడిన తరగతుల బడ్జెటులో కొంత కేటాయింపులు ఇవ్వవలసిన అవసరం ఉంది. కాబట్టి ప్రభుత్వం దీనికి కూడా క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.

సాంఘిక సంక్షేమం విషయానికి వస్తే, గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం సాంఘిక సంక్షేమం బడ్జెటు రూ. 52.70 కోట్లు నిధులు పెంచారు. గత సంవత్సరం రూ. 807.84 కోట్లు కేటాయింపులు ఉండగా, ఈ సంవత్సరం రూ.860.55 కోట్లకు పెరిగింది. సాంఘిక సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న 2,313 హాస్టళ్లలో 2,67,594 మంది విద్యార్థులు ఉంటున్నారు. విద్య, ఉపాధి కల్పన, రక్షణ, జనావాసాల అభివృద్ధి, సాంఘికాభివృద్ధి, తదితర కార్యక్రమాలకు వెచ్చిస్తున్న ఈ నిధులు లబ్ధిదారులకు అందడంలో ఎన్నో అవాంతరాలు వస్తున్నాయి. సమాజంలో అత్యంత దయనీయమైన పరిస్థితులలో వారు బ్రతుకుతున్నారు.

విద్య విషయానికి వస్తే, ఎస్‌సిలకు ప్రభుత్వం నడుపుతున్న బాలబాలికల విద్యాసంస్థలు ఆశించినట్లు పని చేయడం లేదు. అదే విధంగా బాలికల వసతి గృహాల కొరత తీవ్రంగా ఉంది. బాలికల కోసం రెసిడెన్షియల్ కాలేజీల ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విద్యార్థినులు పై చదువులకు వెళ్లలేక డ్రాపవుట్స్ అవుతున్న పరిస్థితి ప్రతి నియోజకవర్గంలో కనబడుతోంది. మెదక్ జిల్లాలో సాంఘిక సంక్షేమ హాస్టళ్ల నుంచి బయటకు వచ్చిన విద్యార్థినులకు హాస్టల్సులో సీట్సు దొరకకపోవడం వల్ల జూనియర్ కాలేజీలలో జాయిన్ కాలేకపోయారు. ఈ రెసిడెన్షియల్ కాలేజీలను విద్యార్థినుల కోసం తెరవవలసిన అవసరం ఉంది.

ఎస్‌సిల విషయానికి వస్తే, ఎక్కువ మంది ఎస్‌సిలు వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్నారు. వ్యవసాయ భూములకు సాగు నీరు అందించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఈ సంవత్సరం కనీ వినీ ఎరుగని రీతిలో బడ్జెటు కేటాయించడం హర్షనీయం. ఎస్‌సిల సాగునీటి కోసం గతంలో రూ.1,38,78,000 కేటాయించడం జరిగింది. ఈసారి రూ.6,23,28,000 కేటాయించడం నిజంగా ప్రభుత్వం ఎస్‌సి ల అభ్యున్నతికి చేసిన చిత్తశుద్ధిని తెలియజేస్తున్నది. బలహీన వర్గాలకు ప్రభుత్వం ఇచ్చే ఇళ్లలో 40 శాతం ఎస్‌సి లకు కేటాయించడం, ఆ వర్గాలకు ఊరట కలగజేస్తుంది. ఎస్‌సి లకు కమ్యూనిటీ హాల్సు నిర్మించవలసిన అవసరం ఉంది. ప్రతి గ్రామంలో ఎస్‌సి కమ్యూనిటీ హాల్సు కావాలని వత్తిడి తీవ్రం అవుతోంది. దీనికి ఎక్కువ నిధులు కేటాయించవలసిన అవసరం ఉంది. ఈ ఏడాది ఒక కోటి రూపాయలు ఈ కమ్యూనిటీ హాల్సుకు కేటాయించడం జరిగింది. వాటిని పెంచి ఎస్‌సి కమ్యూనిటీ హాల్సు వీలైనన్ని మంజూరు చేయాలని కోరుతున్నాను.

షెడ్యూల్డు కులాల సహకార ఆర్థిక సహాయ సంస్థ ద్వారా ఎస్‌సిల జీవన ప్రమాణాలు మెరుగు పరచేందుకు చేపడుతున్న పథకాలు ఆశించినంత ప్రయోజనకరంగా లేవు. గతంలో 10 శాతం లబ్ధిదారుల వాటాగా తీసుకుని, మిగతా డబ్బు ఎస్‌సి కార్పొరేషను నుంచి సమకూర్చేవారు. ఇప్పుడు 50 శాతం లబ్ధిదారుల వాటా గా నిర్ణయించారు. దానితో ఆ పథకాలు నిర్వీర్యం

అయ్యే అవకాశం ఉన్నందున దీనిని పునరాలోచించి, న్యాయం చేసి, ఆ విధంగా ఈ స్కీము ముందుకు తీసుకుపోవలసిన అవసరం ఉంది. వెనుకబడిన తరగతుల వారు సుమారు మన రాష్ట్రంలో 93 కులాలు ఉన్నాయి. వీటిలో 53 కులాలు వృత్తిపరమైన వర్గాల వారు. వెనుక బడిన తరగతులు – కుమ్మరి, కుమ్మరి, చేనేత, వడ్రంగి, మంగలి, వడ్డెర వంటి 16 వృత్తుల వారు వారి వృత్తులను నమ్ముకుని జీవిస్తున్నారు. నేత,గొర్రెల కాపర్లు, మత్స్య కార్మికులు, కల్లుగీత కార్మికులు గ్రామాలలో ప్రతి పనిలో ఆరితేరి ఉంటున్నారు. కుల వృత్తులను నమ్ముకుని వెనుకబడిన తరగతుల వారు గత కొన్ని సంవత్సరాలుగా దుర్భర జీవితాలు గడుపుతున్నారు. ఈ ఏడాది వారి సంక్షేమానికి రూ.267.66 కోట్లు కేటాయించడం నిజంగా సంతోషించదగ్గ విషయం. వారి అభ్యున్నతి కోసం, ఉపాధి శిక్షణ పథకాలను అమలుపరుస్తున్నారు. వెనుకబడిన తరగతుల వారి విద్యాభివృద్ధి కోసం, హాస్టళ్లు, స్కాలర్‌షిప్పులు, శిక్షణాలయాలు నెలకొల్పడం జరిగింది. బి.సి.ల జనాభా అధికంగా ఉండటం వల్ల వారి స్ట్రెంగ్త్‌కు తగినట్లు హాస్టల్సు సరిపోవడం లేదు. అవసరమైన చోట్ల హాస్టల్సును మంజూరు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.
మ 1 . 20

అదేవిధంగా బిసి రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యాప్రమాణాలు మెరుగుపరచవలసిన అవసరం ఉంది . బిసి హాస్టల్స్‌లో చదువుకున్న విద్యార్థినులను రెసిడెన్షియల్ విద్యార్థినుల స్థాయికి తేవాలి. అందుకవసరమైతే గిరిజన సంక్షేమ శాఖ లాగా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖకు ప్రత్యేకంగా ఉపాధ్యాయులను ఏర్పాటుచేసినట్లయితే ఫలితాలు బాగుంటాయని తెలియజేస్తున్నాను . బాలికల డ్రాపౌట్స్ సంఖ్య బాగా పెరుగుతున్నది . ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అన్నారు . దీనిని అమలుచేసేందుకు ప్రతి నియోజకవర్గానికి బాలికల వసతిగృహం ఉండేలా ప్రత్యేకమైన ప్రణాళిక తయారుచేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను . హాస్టళ్లలో వారికి కనీస వసతులు సరైన సమయంలో అందేవిధంగా చర్యలు తీసుకోవాలి . వారికి హాస్టల్స్‌లో వడ్డించే భోజనం కూడా పౌష్టికంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి .

ఉపాధి కల్పనకోసం బిసిలకు అందిస్తున్న ఆర్థికసహాయం అందని ద్రాక్షపండు లాగా తయారయింది . రు 10 వేల మార్జిన్ మనీ అందజేసిన బిసి కార్పొరేషన్ మిగతాసొమ్ము డిఆర్‌డిఏ, బ్యాంకింగ్‌కు లింక్ పెట్టింది . బ్యాంకుల చుట్టూ తిరగడం, కన్సల్టెన్సీ చుట్టు తిరగడం, ఎండివో కార్యాలయంలో అప్లికేషన్ పెట్టుకోడానికి బిసి కార్పొరేషన్ చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉంది కనుక వారికి ఏ విధంగా చేస్తే న్యాయం జరుగుతుందో ఆ విధంగా చేయాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను . చదువుకోలేనివారు బ్యాంకుల చుట్టూ, హాస్టల్స్ చుట్టూ తిరగడం వలన వారికి సరైన న్యాయం జరగడంలేదని మీద్వారా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను . గతంలో వృత్తి పనివారి కొరకు ఆదరణ పథకాన్ని గత ప్రభుత్వం ప్రవేశపెట్టింది . ఆ పథకంలో అవకవతవకలు, పరికరాలు నాసిరకంగా వున్నాయని అనేకసార్లు ఈ సభలో చర్చ చేయడం జరిగింది . ఈ పథకం ద్వారా సైకిళ్లు, పాలడబ్బాలు, మంగలి పెట్టె, ఇస్త్రీపెట్టె వంటి పరికరాలు కులవృత్తులవారికి అందజేయడం జరిగింది . ఇవన్నీ నాసిరకం పనిముట్లుగా ఉండడం వలన ఆ పథకం పెట్టిన ఉద్దేశ్యం నెరవేరలేదని ఈ సందర్భంగా మీ దృష్టికి తెస్తున్నాను . విధంగా ఈ సంవత్సరం కూడా టూల్ కిట్స్ కోసం ప్రభుత్వం రు 40 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించారు . దీనికి వెలుగు ప్రాజెక్టు క్రింద అమలుచేస్తున్నారు . ఈ కిట్స్ సరఫరా చేసే సంస్థలపై గట్టి నిఘా ఏర్పాటుచేసి నాణ్యత కల పనిముట్లు సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను .గ్రామాలలో వర్షపాతం తక్కువగా వున్నందున బట్టలు ఉతికేపరిస్థితి లేదు . అందువలన ప్రభుత్వం దోబీఘాట్స్‌ను నిర్మించడానికి ఎక్కువ నిధులు కేటాయించవలసి ఉంది . చేతివృత్తుల వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికను రూపొందించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను . వృత్తి నైపుణ్యం పెంచడంతో పాటు ఆధునిక పరికరాలు అందించాల్సిన అవసరం ఉంది . ఆయా కుల సంఘ నాయకులతో చర్చించి వారికి అవసరమైన విధంగా ప్రణాళిక రూపొందించాలి . ముఖ్యంగా గొర్రెల పెంపకందార్లను ప్రోత్సహించినట్లయితే ఉన్ని, చర్మం, మాంసం వృత్తులకు దీనిద్వారా ప్రోత్సాహం లభించే అవకాశం ఉంది .

మహిళాభ్యుదయం, శిశుసంక్షేమం, వికలాంగుల సంక్షేమం గురించి చెప్పాలంటే దాదాపు సగం జనాభా వున్న వీరు తమహక్కుల కోసం పోరాడుతున్న సందర్భం ఇది . ఈ బడ్జెట్‌లో రు 540 .06 కోట్లు మహిళాభ్యుదయానికి కేటాయించడం హర్షించదగిన విషయం . గత ప్రభుత్వం మహిళాభ్యుదయం కోసం , మహిళా సాధికారత కోసం పనిచేస్తున్నామని చెప్పినా కేవలం ప్రచారానికే పరిమితం అయింది తప్ప మహిళాభ్యుదయ పథకాలు ప్రవేశపెట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను . ఆ విధంగా కాకుండా మహిళలను ప్రోత్సహించే విధంగా బడ్జెట్ కేటాయింపులు ఉండడం మహిళలకు కొత్త ఉత్సాహాని కలిగిస్తున్నదని తెలియజేస్తున్నాను . మహిళ, తల్లి, చెల్లి ఆలిగా ఎన్నో ఇబందులకు గురి కావలసిన పరిస్థితి ప్రతిక్షణం మనం చూస్తున్నాము . ఎన్నో అవస్థలకు ఓర్చి సమాజనిర్మాణంలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్న మహిళకు ఏ మాత్రం ఆసరా అందిస్తున్నాము అనేది ఆత్మవిమర్శ చేసుకోవలసిన పరిస్థితి ఈనాడు ఉంది . ఇతర పిల్లలను తమ పిల్లలుగా చూసుకుంటూ, తమ మాతృత్వాన్ని సమాజానికి పంచిన అంగన్‌వాడి కార్యకర్తల కృషి నిజంగా మరువలేము . ఆనాటి ప్రభుత్వం అంగన్‌వాడి కార్యకర్తలపై చేసిన అఘాయిత్యం ఎటువంటిదో ఈ సభద్వారా అనేకసార్లు చర్చించాము . వెలకట్టలేని మాతృత్వానికి ప్రతీకలయిన అంగన్‌వాడి కార్యకర్తల మీద వారి జీవితంలో, చరిత్రలో మచ్చతెచ్చేవిధంగా గుర్తింపు ఇచ్చిందని ఒక మహిళగా బాధపడుతూ తెలియజేస్తున్నాను . తమకు చెల్లించాల్సిన జీతాలు ఇవ్వమని ప్రశ్నించిన పాపానికి అంగన్‌వాడి కార్యకర్తలను రాష్ట్ర రాజధాని నడిబొడ్డున దౌర్జన్యకరంగా లాఠీలతో బాదుతూ, గుర్రాలతో తొక్కించిన మహానుభావులు కూడా ఈనాడు ఉన్నారు . మహిళలపై అత్యంత హేయంగా ప్రవర్తించిన పాలకులు చరిత్రలో ఇద్దరే ఇద్దరు ఉన్నారు . నిజాం నిరంకుశా పాలనను వ్యతిరేకించినందుకు రజాకార్ నాయకుడు ఖాసిం రజ్వీ ఒకరయితే, ప్రపంచబ్యాంకు నిబంధనలను వ్యతిరేకించినందుకు టిడిపి నాయకుడు చంద్రబాబు నాయుడు రెండవవ్యక్తిగా గుర్తుండిపోయే పరిస్థితిలో అటువంటి పేరు తెచ్చుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను . ఆడశిశువు సంరక్షణ పథకం ద్వారా ఆడబిడ్డ పుట్టగానే రు 5 వేలు బ్యాంకులో డిపాజిట్ చేస్తామని గత పాలకులు ప్రకటించారు . కానీ చేసింది ఆవగింజంత మాత్రమే . అర్హులైన వారికి కాకుండా అవి పచ్చచొక్కాల వారికే పరిమితం అయ్యాయి . బాలికా సమృద్ధి యోజన బాలికా కిశోర్ వంటి పథకాలను మరింత సమర్థవంతంగా అమలుచేయాలి . ఎంతో లోపభూఇష్టమైన ఈ పథకాలను పునఃసమీక్షించి, అసలైన లబ్ధిదారులకు అందించాల్సిన అవసరం ఉంది . ఇందిరా మహిళా యోజన పథకానికి పేరుమార్చి కేంద్రప్రభుత్వం అమలుపరిచే స్వయంసిద్ధ, స్త్రీ సాధికారత పథకాలు అమలుచేయడానికి బడ్జెట్‌లో రు 60 . 7 కోట్లు కేటాయించడం జరిగింది . ఇక డ్వాక్రా మహిళల రివాల్వింగ్ ఫండ్ విషయానికి వస్తే ఒక రోజంతా మాట్లాడడానికి సరిపోదు . గత ప్రభుత్వం మహిళలు అంటే డ్వాక్రా మహిళలు అని గుర్తింపు పొందించిన ప్రభుత్వం . వారికి మాత్రం చేసింది శూన్యం . సుమారు రు 15 వందల కోట్లు డ్వాక్రా మహిళలు కష్టపడి పొదుపుకు పెడితే రు 900 కోట్లు రివాల్వింపగ్ ఫండ్ ఇవ్వడం జరిగింది . కానీ ఇప్పటి ప్రభుత్వం రివాల్వింగ్ ఫండ్‌ను పెంచుతామని చెప్పడం జరిగింది . అదేవిధంగా వారికి నాలుగు శాతం వడ్డీకి రుణ సదుపాయం కలిగిస్తామని చెప్పడం జరిగింది . ఇవన్నీ కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చేర్చడం జరిగింది కాబట్టి అవన్నీ సమయానుకూలంగా నెరవేర్చడం జరుగుతుంది . ఇవన్నీ చూచి మహిళలు కాంగ్రెస్‌పార్టీ పట్ల ఆకర్షితులయ్యారు అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను . వృద్ధాప్య పెన్షన్ రు 75 నుండి రు 200 పెంచడానికి ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది కనుక వీలయినంత త్వరగా దానిని పెంచాల్సిన అవసరం ఉందని కోరుతున్నాను . వితంతువులకు కేటాయించిన నిధులు చాలా తక్కువగా ఉన్నాయి . కాబట్టి వితంతు పెన్షన్లకు కేటాయించిన నిధులు పెంచాల్సిన అవసరం ఉందని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను .

మ.1.30

అదే విధంగా వికలాంగుల గురించి కూడా మనం ఎక్కువ కాన్‌సన్‌ట్రేట్ చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. ఎందుకంటే అంగవైకల్యం వున్నా కూడా వారు సమాజంలో తాము బ్రతకడానికి అనేక ఇక్కట్లను ఎదుర్కొంటున్న పరిస్థితి వున్న దృష్ట్యా, వారికి ప్రభుత్వ సహాయం చాలా అవసరం. ఈసారి బడ్జెట్‌లో వారి సంక్షేమానికి రు.21.67 కోట్లను కేటాయించడం

జరిగింది. ముఖ్యంగా గత ఏడాది పెద్దఎత్తున వారికి పెన్షన్లను ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. ఆ మేరకు వికలాంగులకు పెన్షన్లను ఇచ్చేందుకై అధికారులు తగు ఏర్పాట్లను చేసారు.

కాబట్టి వారికి పెన్షన్లను త్వరితగతిన మంజూరు చేసేందుకు అన్ని చర్యలనూ తీసుకోవలసిన అవసరం కూడా వుంది. అదే విధంగా వారికి లోన్ సదుపాయం కూడా కల్పించవలసిన అవసరం వుంది. అంగవైకల్యంతో బాధ పడే వారికి బ్యాంక్ కన్‌సెంట్ పెద్ద సమస్యగా మారింది. కాబట్టి ఈ బ్యాంక్ కన్‌సెంట్ లేకుండా హాండిక్యాప్డ్ డిపార్ట్‌మెంట్ నుంచి డైరక్ట్‌గా లోన్స్ వచ్చే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా మీ అందరికీ తెలియ జేస్తున్నాను. ఈవిధంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు నిజంగా హర్షణీయం. కాబట్టి ఏ ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఎక్కువ నిధులను బడ్జెట్‌లో కేటాయించడం జరిగిందో, ఆ ఉద్దేశ్యాన్ని నెరవేర్చేందుకు వీలుగా, ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే విధంగా ప్రభుత్వం మంచి ఆలోచనతో ముందుకు రావడాన్ని మరొకసారి హర్షిస్తూ, నాకు ఈ అవకాశం కల్పించినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

SPEAKER: The House is adjourned to meet again at 4.00 PM Today.

(The House then adjourned at 01.32 PM to meet again at 4.00 PM on Thursday, the 22nd July, 2004)

సా.4.00

( తిరిగి సా.4.03 ని.లకు ప్రారంభమైనది )

( శ్రీ సి. నర్సిరెడ్డి అధ్యక్ష స్థానం వహించారు)

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు(నర్సీపట్నం): ఈనాడు ఈ సాంఘిక సంక్షేమ శాఖ డిమాండ్ మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. మన ముఖ్యమంత్రిగారు గవర్నర్ అడ్రస్‌కి రిప్లయి ఇస్తూ మాట్లాడినప్పుడు, ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందడం కోసం గట్టి ఫైనాన్స్ మినిస్టర్‌ని ఏర్పాటు చేసుకున్నామని చెప్పడం జరిగింది. ఈ రోజు రాష్ట్రాభివృ ద్ధి జరగాలంటే, అభివృద్ధి కార్యక్రమాలతోబాటు ముందుకు సాగవలసిన అవసరం ఉంది. రోశయ్యగారు అనుభవం ఉన్న వ్యక్తి. అనుభవాన్ని క్రోడీకరించుకొని, 10 సంవత్సరాల తరువాత బడ్జట్‌ని ప్రవేశపెడుతున్నారు. కాబట్టి ఎంత గట్టిగా ఉంటుందోనని ఊహించాము. కానీ సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద సున్నానే పెట్టడం జరిగింది.

ఒక్కసారి ఆలోచిస్తే, రోశయ్యగారు చాలా అనుభవం ఉన్న వ్యక్తి. మాటల గారడీ ఉన్న వ్యక్తి. దానికి అందరం ఒప్పుకుంటున్నాము. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి చూసినట్లయితే, 2003-04లో రు.807.85 కోట్లు గత ప్రభుత్వం కేటాయించింది. వారు మాట్లాడుతూ చెప్పింది ఏమిటంటే, గత ప్రభుత్వం కన్నా మేము ఎక్కువ కేటాయింపు చేశామని సభను కూడా తప్పుదోవ పట్టించారు. గతంలో మేము బడ్జట్‌లో రు.807.85 కోట్లు కేటాయించినప్పుడు, ఖర్చు పెట్టింది రు. 853.80 కోట్లు. అది వారి స్పీచ్‌లో కూడా చెప్పడం జరిగింది. ఇప్పుడు అది చెప్పకుండా కేటాయింపు చేసిన అమౌంట్ చూపించారు. వారి కన్నా ఎక్కువ కేటాయింపు చేశామని సభను, ప్రజలను తప్పు దోవ పట్టించే పద్ధతిలో స్పీచ్ ఇచ్చారు.

జనాభాలో వెనకబడిన తరగతుల వారు 51 శాతం వరకూ ఉన్నారు. వారికి వారి జనాభా ప్రకారంగా నిధులు కేటాయించకుండా గతంలో కేటాయింపు కన్నా తక్కువ చేసి అన్యాయం చేసిన విషయం తమ ద్వారా సభ దృష్టికి తీసుకురాదలచాను.

మైనారిటి వెల్ఫేర్‌కి సంబంధించి గతంలో మేము రు.38.72 కోట్లు బడ్జట్‌లో చూపించినప్పటికీ ఖర్చు చేసింది రు.60.49 కోట్లు. ఈ రోజు ఈ ప్రభుత్వం మొన్న ఎన్నికల్లో మైనారిటి సహకారం తీసుకొని అధికారం వచ్చిన తరువాత కేవలం రు.39 కోట్లు మాత్రమే వారికి కేటాయించి చాలా అన్యాయం చేశారు. పెద్దలు గాదె వెంకటరెడ్డిగారు ఇప్పుడు సభలో లేరు. వారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం బడ్జట్ ప్రొవిజన్ పెట్టే ముందు అమెరికా ప్రభుత్వం తాలూకు అనుమతి తీసుకొని బడ్జట్ ప్రవేశపెట్టారని వారు చెప్పడం జరిగింది. ఇది ఎంత అన్యాయం.

వెంకటరెడ్డిగారు గౌరవనీయులు, వారు ఎక్కడ కనిపించినా నమస్కారం పెడదామనే అంత గౌరవం వారి మీద ఉంది. అటువంటి వ్యక్తి ఇలా చెబితే ఎంత అన్యాయం. తెలుగుదేశ ప్రభుత్వం అమెరికా ప్రభుత్వ అనుమతి తీసుకున్నది అంటే మరి రోశయ్యగారు ఏ ప్రభుత్వం తాలూకు అనుమతి తీసుకున్నారో? వారు ఏమయినా, వేరే ప్రభుత్వ అనుమతి తీసుకున్నారా అని తమ ద్వారా అడుగుతున్నాను. రోశయ్యగారు ఏ విధంగా బడ్జట్ పెట్టారంటే, సంక్షేమ శాఖ మంత్రిగారు సంక్షేమాన్ని తీసుకురావాలి, కానీ సంక్షోభాన్ని తీసుకువచ్చేలా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద వర్గాలను నిర్లక్ష్యం చేయడమే కాకుండా, బడ్జట్‌లో కేటాయింపు చేసిన నిధులు పూర్తిగా తగ్గించడం జరిగింది. గతంలో మనం, ఈ సంక్షేమం కోసం రు.17,182.55 కోట్లు పెడితే, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత దీనిని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగింది. అంతేకాకుండా, జనాభాలో ఎక్కువ శాతం దళితులు ఉన్నారు. వారికి నిష్పత్తి ప్రకారంగా కాకుండా, బడ్జట్‌లో చాలా తక్కువ నిధులను కేటాయించిన సంగతి మన బడ్జట్ పుస్తకంలో చూస్తే తెలుస్తోంది. బడ్జట్ స్పీచ్‌లోని ఫిగర్స్‌కి, బడ్జట్ పుస్తకంలో ఉన్న ఫిగర్స్‌కి చాలా వ్యత్యాసం ఉంది. బడ్జట్ పుస్తకంలోని పేజి నెం:2లో వేరే అంకెలు ఉన్నాయి. రోశయ్యగారి స్పీచ్‌లో వేరే అంకెలు ఉన్నాయి. 1966-67లో రు.354 కోట్లుకాగా, 2003-04 కి రు.807.85 కోట్లు చేయడం జరిగింది. 2004-05కి ఇప్పుడు కేవలం రు.837.09 కోట్లు మాత్రమే కేటాయించింది.

సా. 4.10

మొత్తం చూసుకొంటె, పెరిగిన ప్రకారం చెక్ చేస్తే , చాలా తక్కువ మొత్తమని రోశయ్య గార్కి మనవి చేస్తున్నాను. అంతేకాకుండా, తెలుగుదేశం ప్రభుత్వాన్ని విమర్శించాలనే పనిగా పెట్టుకొన్నారు. వారు ఈ కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని చేయడం లేదు. సాంఘీక సంక్షేమ శాఖ డిమాండ్స్‌లో విద్య కోసం రూ.667.96 కోట్లు గా చూపించడం జరిగింది. అంటే, 82.69 శాతం తెలుగు పుస్తకంలో ప్రింట్ అయినది. ఇంగ్లీష్ పుస్తకంలో రూ.702.50 కోట్లు అంటే 83.63 గా చూపించడం జరిగింది. వారు ప్రింట్ చేసిన పుస్తకాల్లో అంకెల గారడి చూపించారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి గారు ఎక్కడకు వెళ్లినా ఎస్.సి., ఎస్.టి. మరియు బి.సి. బ్యాక్‌లాగ్ పోస్టులను, అధికారంలోకి వచ్చిన వెంటనే బర్తీ చేస్తామని వాగ్దానం చేయడం జరిగింది. తెలుగుదేశం హయాంలో 22,689 బ్యాక్‌లాగ్ పోస్టులు ఉండగా, 21,763 పోస్టులను బర్తీ చేయడం జరిగింది. కేవలం 926 పోస్టులు మాత్రమే ఖాళీగా ఉంటే, 50 వేల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల ముందు మీరు వాగ్దానం చేశారు. ఏ విధంగా వాగ్దానం చేశారో తెలియజేయాలని కోరుతున్నాను. ఎన్నికల ముందు ఎస్.సి., ఎస్.టి. యువతను ఆకర్షించి, వారి సహాయంతో అధికారంలోకి రావడానికి ఈ విధమైన తప్పుడు ప్రచారం చేసుకొన్నారు. ఎస్.సి. ఎస్.టి. దళితులను మోసము చేశారని తెలియజేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, ఎస్.సి. ఎస్.టి. ఉద్యోగులకు ప్రమోషన్స్‌లో రిజర్వేషన్‌ని కల్పించిన ఘనత మా పార్టీదే అని తెలియజేస్తున్నాను. అంతే కాకుండా ఎన్నికల ముందు మీ పార్టీ (కాంగ్రెస్ ) వారు ఎస్.సి., ఎస్.టి. మరియు బి.సి.లకు ప్రయివేటు రంగంలో కూడా రిజర్వేషన్ కల్పిస్తామని వాగ్దానం చేశారు. ఇది వాస్తవం కాదా, తెలియజేయాలని కోరుతున్నాను. మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, బడ్జెటు స్పీచ్‌లో ఈ ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ కల్పిస్తారా, లేదా, ఎప్పుడు

కల్పిస్తారన్న మాట ఒక్కటి కూడా మాట్లాడక పోవడం చూస్తే, ఈ వర్గాలను మోసం చేసి అధికారంలోకి రావడానికే అని స్పష్టంగా గోచరమౌతోందని తెలియజేస్తున్నాను. దళితులు, అణగతొక్కబడిన కులాల వారు, ఆర్థికంగా పైకి రాలేని వారు ఉన్నారు. వీరందరికి సంపూర్ణమైన విద్యావకాశాలు కల్పించాలని కోరుతున్నాను. వీరి పిల్లలకు చదువు చెప్పించాలంటే ప్రయివేటు స్కూల్స్‌లో వేలాది రూపాయలు కట్టాల్సి వస్తోంది. సమాజంలో మార్పు వచ్చింది. ఆ మార్పుని గమనిస్తున్నాము. కూలీ చేస్తున్న వ్యక్తి కూడా తన కొడకుల్ని, కూతుళ్ళని చదివించుకోవాలని ఆలోచన చేస్తున్నాడు. ఈ విధంగా వారు ముందుకు వస్తున్న పరిస్థితుల్లో ప్రభుత్వం ముందుకు వచ్చి చదువు చెప్పించే అవకాశాలు కల్పించాలి. దీనికి గాను ఎక్కువగా నిధులు కేటాయించాలని కోరుతున్నాను. 1983లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, 46 సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్స్‌ని ఏర్పాటు చేసింది. ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేస్తే, మంచి వాతావరణంలో విద్యార్థులు చదువుకోడానికి ఆస్కారం ఉంటుందని వీటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈనాడు వీటి సంఖ్య 294 వరకు పెంచడం జరిగింది. వీటిల్లో మంచి రిజల్ట్స్ వస్తున్నాయి. ప్రభుత్వం పర్యవేక్షణలో, ఉద్యోగస్థుల సహకారంతో మంచి రిజల్ట్స వచ్చాయి. 2003వ సంవత్సరంలో స్టేట్ ఆవరేజ్ 75శాతం ఉండగా, ఈ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 92.60 శాతం రిజల్ట్స్ రావడం జరిగింది. 2004వ సంవత్సరం చూస్తే, స్టేట్ ఆవరేజీ 80.41 శాతం ఉంటే, ఈ రోజు రెసిడెన్షియల్ స్కూళ్లలో 95.39 శాతం పాస్ రిజల్ట్స్ రావడం జరిగింది. చాలామంది చదువుకోడానికి ఇంట్రస్ట్ చూపిస్తున్నారు. రోశయ్య గార్ని కోరేదేమంటే, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అకామడేషన్, మంచి టీచర్స్‌ని ఇచ్చి ఇంకా ఎక్కువ రిజల్ట్స్ వచ్చే విధంగా చేయాలని కోరుతున్నాను. ఎస్.సి. హాస్టల్స్ రాష్ట్రంలో సమారు 2313 ప్రభుత్వం ద్వారా నడుస్తున్నాయి. హాస్టల్స్ ద్వారా 2లక్షల74వేల మంది విద్యార్థులు చదవుకొంటున్నారు. హాస్టల్స్‌లో, వార్డెన్స్, టీచర్స్ ఇంట్రస్ట్ తీసుకొని ప్రభుత్వం తాలుకా ఆలోచనతో బ్రహ్మాండమైన రిజల్ట్స్ రప్పిస్తున్నారు. 2003సంవత్సరంలో స్టేట్ ఆవరేజీ చూస్తే, 75శాతం హాస్టల్స్ ఉంటే హాస్టల్ రిజల్ట్స్ 75.65 శాతం రావడం జరిగింది. 2004 సంవత్సరంలో స్టేట్ ఆవరేజీ 81.45 ఉంటే హాస్టల్ రిజల్ట్స్ 84.91శాతం రావడం జరిగింది. నేడు పిల్లలు చదువుకోడానికి సిద్ధంగా ఉన్నారు. కాబట్టి హాస్టల్స్‌లో సీట్లు పెంచాలి. మంచి వాతావరణం, ఎన్విరాన్‌మెంట్ క్రియేట్ చేసి, వారు చదువుకొనే విధంగా అవకాశాలు కల్పించాలని కోరుతున్నాను. 2002-04 సంవత్సరాల్లో సుమారు 11లక్షల80వేల ఇళ్లకు పేమెంట్ చేయడం జరిగింది. దళిత వర్గాల కోసం ఎస్.సి. కార్పోరేషన్ 2003-04 సంవత్సరానికి రూ.202.85 కోట్ల రూపాయలతో ప్రణాళికలో చూపించి, లక్షా,47వేల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. దళిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి, వారి ఆర్థిక స్థితిని పైకి తేవడానికి ఎస్.సి. కార్పోరేషన్‌ని ఏర్పాటు చేశాము. గత రెండు సంవత్సరాలు బాగా పని చేశాము. యాక్షన్ ప్లాన్ సెంట్రల్ గవర్నమెంట్ అమలు చేయడానికి ముందుకు రావడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలొఎన్నో దళిత కుటుంబాలు ఉన్నాయి. కార్పోరేషన్ ఏర్పాటు చేసిన తరువాత, ఎంత మందికి సహాయం చేశాం. ఎంత మంది ఆర్థిక సహాయం చేయలేదు, ఆర్థిక సహాయం చేసిన కుటుంబాల్లో సబ్సిడీ, మార్జిన్ మనీ, లోన్ ఉపయోగించుకొని పైకి వస్తున్నారా, లేదా అని ఒకసారి రెవ్యూ చేయాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. సభలో పేపర్స్ చూస్తే ఆర్థిక సహాయం చేసినట్లు కనిపిస్తుంది. గ్రౌండ్ లెవల్లో కొన్ని కొన్ని నిజాలుచెప్పాల్సినఅవసరం ఉంది. పేపర్‌పై లోన్ తీసుకొని పేపర్‌పై కట్టే సందర్భాలు చూస్తున్నాము. అది మాత్రమే కాకుండా, ఆ లోన్స్ ఆర్థికంగా ఆ కుటుంబాలకు ఉపయోగపడున్నాయో లేదో ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఎ.పి. స్టడీ సర్కిల్‌ని మన రాష్ట్రంలో ఏర్పాటు చేసుకొన్నాము. బ్రహ్మాండంగా పనిచేస్తున్నది. దీన్ని ఇంకా బలోపేతం చేయాలి. దీనిద్వారా వేలాది కుటుంబాలు చదువుకొని పైకి రావడానికి అవకాశం ఉంది. 327 మంది ఐ.ఎ.ఎస్. ఐ.పి.ఎస్. ఐ.ఎఫ్.ఎస్. లాంటి మంచి పోస్టులకు దీని ద్వారా ఎంపిక కాబడ్డారు.

సా. 4.20

దీనిని ఇంకా బలోపేతం చేసి , ఎక్కువ రిజర్వేషన్స్ ఇచ్చి, మంచి స్టాఫ్‌ను పెట్టి, ఇంకా మంచి కోచింగ్ ఇచ్చి పిల్లలను పైకి తీసుకు రావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ భూమిలేని

పేదలైన ఎస్.సి, ఎస్.టి, బి.సి లకు అందరికీ భూములు లేకపోతే కొని ఇస్తామని వాగ్దానం చేసింది. అందుకోసం ఎంత మొత్తాన్ని బడ్జెటులో కేటాయించారో మంత్రి గారు చెప్పవలసిన అవసరం ఉంది.

(అంతరాయం )

గోపాల కృష్ణ గారూ , ఈస్ట్, వెస్ట్ గోదావరిలో మీకు భూములు దొరకవు. అలాంటి పెద్ద మనుషులకు భూములు ఇస్తే బాగుంటుంది. ఎందుకంటే మీ లాంటి భూస్వాముల వద్దకు వస్తే రెండు మూడు ఎకరాల భూమిని ఇస్తే బాగుంటుంది.

ఇంకొక విషయం . రాజశేఖర్ రెడ్డి గారు వింటున్నారు. వడ్డెర, రజక కులస్థులను ఎస్‌సి కాస్ట్‌లో కలుపుతామని ఎన్నికల ముందు మీరు వాగ్దానం చేశారు. అయితే ఆ ప్రకారంగా గవర్నర్స్ స్పీచ్‌లో గానీ, బడ్జెట్ స్పీచ్‌లోగానీ ఎక్కడా లేదు. ఈ 40 రోజులలో ఒక్క రోజు కూడా దీనిని చేస్తున్నామని ఎక్కడా మీరు మాట్లాడలేదు. ప్రభుత్వం లోకి వచ్చిన రెండు మాసాలలోనే ఆ విషయం అప్పుడే మరచి పోయారు. అలాగే కొండకొమ్మరి, జాలరి కులస్థులను ఎస్‌టి కులంలో కలుపుతామని కూడా ఎన్నికల ముందు మీరు వాగ్దానం చేశారు. దానిని నిలబెట్టుకుంటారా లేదా? దానికి వివరణ ఇవ్వవలసిన అవసరం ఉంది.

( అంతరాయం )

మీరు చెప్పిందే చెబుతున్నాను. నేను కొత్తగా ఏమీ చెప్పడం లేదు. మీరు వాగ్దానం చేశారని గుర్తు చేస్తున్నాను. అది తప్పా? రాజశేఖర్ రెడ్డి గారూ తప్పు ఉందా చెప్పండి? మనం రాజకీయ రంగంలో ఉన్నాం. మన నియోజకవర్గంలోని కొన్ని వేల మంది ప్రజలకు మనం ప్రాతినిధ్యం వహిస్తున్నాం . కాబట్టి మనం మాట్లాడే ప్రతి మాటా కూడా చక్కగా సందేశ సహితంగా మాట్లాడాలి.

గవర్నర్స్ స్పీచ్ పై చీఫ్ విప్ కిరణ్ కుమార్ గారు సమాధానం చెబుతూ ఇలా అన్నారు. వారితో నాకు పరిచయం లేదు. కాకపోతే వారు బాగా చదువుకున్న వారు. ఆ చదువును వారు ఎక్కడ పెట్టారో తెలియదు. కానీ వారు మాపై కామెంట్ చేస్తూ ' ఓట్ల సింపతీ కోసం, తెలుగుదేశం నాయకులు బాంబులు పెట్టుకున్నారు ' అని అన్నారు. ఎంత అసభ్యంగా మాట్లాడారో చూడండి. మరి వారు చదువుకున్న వారు. వారే ఆ విధంగా మాట్లాడితే చదువుకోని వ్యక్తి ఇంక ఏ విధంగా మాట్లాడతాడో చెప్పండి. అసలు మాకు బాంబులు పెట్టుకొనవలసిన అవసరం ఏముంది? బాంబులు పెట్టుకుని ఓట్లు సంపాదించుకోవలసిన పరిస్థితి ఏమిటి?

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు): నేను మాట్లాడిన మాటలను మీకు ఒక కాపీ పంపిస్తాను. నేను చెప్పింది , కృత్రిమ వర్షాలు ఎలా వస్తాయన్న విషయం . కృత్రిమ సానుభూతి పని చేయలేదని చెప్పాను. బాంబులు పెట్టారని ఏమీ నేను చెప్పలేదు. కావాలంటే కాపీ పంపిస్తాను . చూడండి. బాంబులు పెట్టి పేల్చినా కూడా ఆ సానుభూతి పనికి రాలేదని అన్నాను. ఈ టైడ్ వేవ్ ముందు , ప్రజలు ఆ విధంగా తీర్పు ఇచ్చారని చెప్పాను. నేను చెప్పేది సరిగా వినండి. లేదంటే ఆ కాపీ ఇస్తాను చూడండి.

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు : మీరు మాట్లాడినప్పుడు నేను సభలోనే ఉన్నాను. మీ మాటలను విన్నాను. కావాలంటే ఒకసారి రికార్డులను వెరిఫై చేసుకోండి. వారు కామెంట్ చేశారు. చదువుకున్న వ్యక్తులే ఆ విధంగా మాట్లాడితే ఎలా? దాని అర్థం ఏమిటి? అందుచేత నేను చెప్పేది వినండి.

(అంతరాయం )

కూర్చోండి మీరు చెప్పినపుడు మేము వినలేదా? ఎంత ఓపికతో విన్నాం. మేము చెప్పేది వినండి. అందులో వాస్తవాలు ఉంటే చేయండి . లేకపోతే మానేయండి.

అధ్యక్షా, రోశయ్యగారు పెద్ద వారు. వారి వయసు ముందూ, రాజకీయాలలోనూ మేమెంత వాళ్లం? చాలా చిన్న వాళ్లం . రోశయ్య గారూ, మీరు ఒకసారి రికార్డులు తీసి చూడండి. టైం అంతా వేస్ట్ చేస్తున్నాం అన్నారు. వేస్ట్ ఎవరి వల్ల అవుతున్నది? రోశయ్య గారి వల్లే టైం వేస్ట్ అవుతున్నది. రోశయ్య గారు వచ్చిన వెంటనే మా జనార్ధన రెడ్డి వైపు చూస్తారు. చూసిన తర్వాత వారికి ఏమవుతుందో ఏమో నాకు అర్థం కాదు. తర్వాత సీరియస్ అయిపోతారు. రోశయ్య గారూ, నేను కోరేది, అయ్యా , మీరు నవ్వుతూ ఉండండి. ఎప్పుడూ సీరియస్‌గా ఎందుకుంటారు? నాకు అర్థం కావడం లేదు. మీరు నవ్వుతూ ఉండండి. మీరు కూడా రెచ్చిపోతే ఎలా? పది సంవత్సరాల తర్వాత మీకు మైకు వచ్చింది. మీరు మంచి విషయాలు చెప్పండి . మేము కుర్రాళ్లం . ఏమైనా చేస్తే , ' నాన్నా తప్పు చేశావు, సరిదిద్దుకో ' అని చెప్పాలి. అంతే గానీ మీరే తప్పు చేస్తే ఇక మేం ఎవరికి చెప్పుకుంటాం . అందుచేత రోశయ్య గారిని కోరేది, మీరు చాలా సందర్భాలలో మాట్లాడారు. మేం విన్నాం. రోశయ్య గారు మాట్లాడుతూ, ' అయ్యా ! 150 మంది ఉన్నారు. మీరు ఒప్పుకున్నా ఒప్పుకోక పోయినా మా ఇష్టం ' అన్నారు. రెచ్చగొట్టడం, వెటకారంగా మాట్లాడటం, హేళన చేయడం ఆయన చేస్తారు. జనార్ధన రెడ్డి గారిని చూసి, అతను ఎలానడుస్తున్నాడో చూపి, డ్యాన్స్ చేస్తూ మాట్లాడటం చేస్తారు. ఇంత పెద్ద వారు ఆ విధంగా చేస్తే ఎలా? రోశయ్య గారూ, ఒక సామెత ఉంది...

(అంతరాయం )

అవునండీ నిజమే . భగవంతుడు ఇచ్చిన నడక మరి . దానికి రోశయ్యగారు డ్యాన్స్ చేసి చెప్పాలా? చెప్పవలసిన అవసరం లేదు. ఒక సామెత ఉంది. ' కాలు జారితే ఫర్వాలేదు. నోరు జార కూడదు ' అని. రోశయ్య గారూ, కాలు జారితే బాత్రూంకి వెళ్లి కడుక్కోవచ్చు . కానీ నోరు జారితేనే ప్రమాదం . అది తప్పు. రోశయ్య గారిని కోరేదేమంటే ప్రశాంతంగా ఉండి , మంచి సలహాలు ఇవ్వండి. ఈ 40 రోజులలో మీ ముఖంలో నవ్వును మేము ఎప్పుడూ చూడలేదు. ఎందుకంత సీరియస్‌గా ఉంటారు? అంత కచ్చ ఎందుకు?

అధ్యక్షా, గిరిజన సంక్షేమానికి, బడ్జెట్ స్పీచ్‌లో గత సంవత్సరం కంటే ఇప్పుడు ఎక్కువగా కేటాయింపు చేశామని వారు చెప్పారు. గతంలో మేము రూ. 457.28 కోట్లు కేటాయిస్తే, ఇప్పుడు ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం టైమ్ లో రూ. 544.50 కోట్లు కేటాయించామని వారు చెప్పారు. అయితే , ఇదంతా అంకెల గారడీ మాత్రమే. కాకపోతే పంచాయత్ రాజ్ శాఖ , విద్యాశాఖ, ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ నుంచి, నాబార్డ్ నుంచి వచ్చిన డబ్బులను తీసుకుని దీనిలో చూపించి మేము మీ కంటే ఎక్కువ ఇచ్చామని చూపించడం కోసం వారు ప్రయత్నం చేస్తున్నారు తప్ప మరొకటి కాదు. గిరిజన సోదరులకు అన్యాయం చేస్తున్నారు. దీనిని మీరు గమనించి రెక్టిఫై చేసుకోవాలని తెలియజేస్తున్నాను.

ఎన్నికల ముందు మీరు గిరిజనులకు మాట ఇచ్చారు. గిరిజన తాండాలు ఎక్కడెక్కడ ఉన్నాయో అవన్నీ కూడా పంచాయతీలోకి మారుస్తామని వాగ్దానం చేశారు. అంతే కాకుండా అన్ని గిరిజన గ్రామాలను షెడ్యూల్డ్ ప్రాంతాలుగా ప్రకటిస్తామని కూడా మీరు ఒక ప్రకటన చేశారు.

( అంతరాయం )

మీరు ఇచ్చిన ప్రకటనే ఇది. వాగ్దానాన్ని నిలుపుకోవడం కోసం ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని తమకు మనవి చేస్తున్నాను. గతంలో 2.81 లక్షల గిరిజన కుటుంబాలకు ఆర్థిక సహాయం ఏర్పాటు చేశారు. మరి ఈ సంవత్సరం ఎన్ని కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని మీరు చేస్తారో , ఎంత కేటాయిస్తారో మంత్రి గారు చెప్పవలసిన అవసరం ఉంది. గతంలో మేము గిరిజనులకు రేషన్ కార్డులను ఇచ్చే ఏర్పాటు చేశాము. ఈ సంవత్సరం ఎన్ని కుటుంబాలకు ఎంత కేటాయిస్తున్నారన్న విషయాలను మంత్రిగారు చెప్పవలసిన అవసరం ఉంది.

ఈ రోజు గిరిజనులు చదువు కోవడం కోసం ముందుకు వస్తున్నారు. గిరిజన ప్రాంతాలలో పిల్లల చదువు కోసం మంచి స్కూల్స్, ఇన్‌ఫ్రాక్‌స్ట్రక్చర్, మంచి స్టాఫ్‌ను వేయాలి. ఆ విధంగా ఆ పిల్లలను పైకి తీసుకు రావలసిన అవసరం ఉంది. 1994-95 వ సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య 1 లక్షా, 77 వేలు ఉంటే 2003-04 సంవత్సరం వచ్చేసరికి 2 లక్షల 51 వేల మంది విద్యార్థులు స్కూల్స్‌లో ఉన్నారు. అక్కడ ఇంత మంది చదువు కుంటున్నారు కాబట్టి వారికి ఎక్కువ నిధులు కేటాయించి, హాస్టల్స్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

విశాఖపట్నంలో గిరిజన ప్రాంతాలను చూసినట్లయితే, ఇప్పటికీ మారుమూల గ్రామాలకు రోడ్స్ సరిగా లేవు. విద్యార్థులకు బస్సులలో స్కూల్స్‌కు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాబట్టి రోడ్డును వేయవలసిన అవసరం ఉంది. అలాగే తెలుగు దేశం పార్టీ దీపం పథకం కొరకు 1 లక్షా, 90 వేల కనెక్షన్స్ ఇవ్వడం జరిగిందనీ, అందుకోసం రూ. 34 కోట్లు కేటాయించడం జరిగిందని తెలియజేస్తున్నాను.
సా.4.30

ఇప్పటివరకు 14.74 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. మిగిలిన ఎమౌంట్ రిలీజ్ చేసి వాళ్లను ఆదుకోవలసిందిగా ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మా జిల్లాలో పాడేరు ప్రాంతంలో సుమారు 60 వేల ఎకరాలలో గిరిజన రైతులు కాఫీ ప్లాంటేషన్ వేసి ఆర్థికంగా డబ్బులు సంపాదించే పరిస్థితికి వచ్చారు. దీనిని మనం బాగా ఎంకరేజ్ చేయవలసిన అవసరం వున్నది. గిరిజనులు ఏమి చేస్తున్నారు అంటే సిల్వర్ మొక్కలు వేసుకొని ఆ చెట్ల నీడన కాఫీ తోటలు పెంచుకొని దాంట్లోనే మిర్యాలు వేసుకొని ఒకే ఎకరంలో మూడు పంటలు తీసుకొని వాళ్ల ఆర్థిక పరిస్థితిని బాగుచేసుకొనే అవకాశం వున్నది. గతంలో 60 వేల ఎకరాల్లో మనం చేశామసా. ఈ సంవత్సరం లక్ష ఎకరాలు టార్జెటు పెట్టుకొని వాళ్లను అభివృద్ధి చేసినట్లయితే గిరిజన కుటుంబాలు ఆర్థికంగా బాగుపడుతారని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. గిరిజన ప్రాంతాలలో ఈ రోజు ఆరోగ్యంపైన వాళ్లకి అవగాహన లేదు. ఆసుపత్రులు ఉన్నప్పటికి వారు ఆసుపత్రికి వెళ్లి ట్రీట్‌మెంటు తీసుకోవాలని ఆలోచన కూడా ఇంకా రాలేదు. వాళ్లకి అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా వున్నది. ఆసుపత్రులు ఉన్నా డాక్టర్సును అపాయింట్‌మెంటు చేసిన అక్కడకి వెళ్లే పరిస్థితి లేదు. అందుచేత ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని అక్కడ వారికి ప్రత్యేకమైనటువంటి మెడికల్ సదుపాయలు కల్పించవలసిన అవసరం వున్నది. సంచార ఆసుపత్రులను ఏర్పాటు చేసి గ్రామాలకు తీసుకొని వెళ్లవలసిన అవసరం వున్నది. ఈ గిరిజన ప్రాంతాలలో ఐటిడిఎలు మనకు ఉన్నాయి. ఐటిడిఎ సంస్థలు పరిధిలో వాళ్లకు ఉన్న ఏరియాలో తగు ప్లాన్ ప్రకారం, సిస్టమేటిక్‌గా ఈ సంవత్సరం ఇంత ఆర్థిక సహాయం చేస్తాము, ఇరిగేషన్ సిస్టమ్‌లో అభివృద్ధి చేస్తాము. ఈ సంవత్సరం ఇంత పర్సంటేజి అని చెప్పి ప్లాన్ ప్రకారం చేసినట్లయితే తప్పనిసరిగా గిరిజనులకు చెందవలసిన నిధులు సద్వినియోగం అవుతాయని చెప్పి దానిని స్ట్రెంథన్ చేయడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేయవలసిన అవసరం వున్నది. గిరిజనులకు రిజర్వేషన్ ఉద్యోగాలను కొంతమంది గిరిజనేతరులు దొంగ సర్టిఫికెట్‌తోటి ఉద్యోగం సంపాధించిన

సందర్భాలు మనందరికి తెలుసు. దీనివల్ల గిరిజన సహోదరులు నష్టపోతున్నారు అటువంటివి జరగకుండా మనందరం ప్రయత్నం చేయవలసిన అవసరం వున్నది. దానిని అరికట్టవలసిన అవసరం వుంది. ఆ విధంగా కాకుండా తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించవలసిన అవసరం వున్నది. ఇవాళ గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం డబ్బుతో కానియండి, పనికి ఆహారం పథకంలో వచ్చిన బియ్యంతోటి అనేకమైనటువంటి రోడ్లు వేసుకున్నాము. గత 3,4 సంవత్సరాలుగా వర్షాలు లేక ఈ రాష్ట్రంలో రైతుల అల్లాడి పోతుంటే రైతు కూలీలకు పనిలేకుండా పోతుంటే చంద్రబాబునాయుడుగారు ఆ రోజు ప్రదాన మంత్రిగా ఉన్నటువంటి వాజ్‌పాయిగారిని ఒప్పించి 52 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం తీసుకొచ్చి ఈ రాష్ట్రంలో కార్యక్రమాలు చేస్తే దానిని కూడా విమర్శిస్తున్నారు. మనం తీసుకుంటే ఆనం రామనారాయణరెడ్డిగారు సభ్యులు సభలో లేరు, సభ్యులు లేకపోయినా వాళ్ల మాట్లాడేటప్పుడు నేను కూర్చొన్నాను. నెల్లూరు జిల్లా నుంచి ఆదాల ప్రభాకరరెడ్డిగారు గతంలో మాతోపాటు మంత్రిగా పనిచేశారు. వారితోపాటు ఆనం రామనారాయణరెడ్డి, ఆనం వివేకానందరెడ్డి కూడా చాలా విమర్శలు చేశారు. చాలా గట్టిగా మట్లాడారు. బియ్యం తెలుగుదేశం పార్టీ వారు దోచుకున్నారని తెలుగుదేశం పార్టీలో దొంగలు ఉన్నారని మొత్తం అంతా వాళ్ల దోచుకున్నారని చెప్పారు. ఆ రోజు బియ్యం లేకపోతే రైతుకూలీల పరిస్థితి ఏమిటి? ఆ బియ్యం ఇవాళ రైతులు, రైతుకూలీలే కాకుండా

(అంతరాయం)

వారు ఘాటుగా విమర్శించారు. ఆ బియ్యంతోటే పేద వాళ్ల ఆదుకోవడమే కాకుండా ఇవాళ ఆ కార్యక్రమాలతోటి మంచి ఎసెట్సు క్రియేట్ చేశాము. సిమెంటు రోడ్సు, చెరువులు, కాలువలు త్రవ్వడం అనేక కార్యక్రమాలు చేసుకున్నాము. ఇది వాస్తవం కూడా అందరికి తెలుసు. ఇది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకే ఇవ్వలేదు. ఆ రోజు పంచాయితీ ప్రెసిడెంటు ఉన్నవారి ద్వారా చేయించాము. మండల ప్రెసిడెంటు ద్వారా చేయించాము. ఆ మండల ప్రెసిడెంటు, పంచాయితీలలో మీ పార్టీ వాళ్ల కూడా ఉన్నారు. వాళ్లు ఖర్చు పెట్టారు. ఆనం రామనారాయణరెడ్డిగారు, నేను 1983 నుంచి ఇద్దరం ఎం.ఎల్.ఏగా ఉన్నాము. వారు అంటే చాలా గౌరవం అని నేను మనవిచేస్తున్నాను. ఆదాల ప్రభాకరరెడ్డిగారు మంత్రిగా ఉన్నప్పుడు ఆ ఒక్క జిల్లాకే 65 కోట్లరూపాయల విలువ చేసే బియ్యాన్ని శాంక్షన్ ఇచ్చారు. దాంట్లో రామనారాయణరెడ్డిగారు వాళ్ల నియోజకవర్గానికి 5 కోట్ల రూపాయల విలువగల బియ్యాన్ని తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. దాంట్లో ఎంత డబ్బులు తిన్నారో చెప్పండి. నేను వాళ్లను అనడం లేదండీ. ఎక్కడో తప్పుపోతే. ...............

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి: అధ్యక్షా, డిమాండ్సు మీద చర్చ జరుగుతున్నాయి, హౌసింగ్, సోషల్‌వెల్ఫేర్, గిరిజన వెల్ఫేర్, ఉమన్‌వెల్ఫేర్ వీటి మీద చర్చ జరుగుతున్నది. వారు బియ్యాన్ని గురించి మాట్లాడుతున్నారు. అందరి పేర్లు తీసుకుంటున్నారు. మీకు ఏమైనా నోటీస్ ఇచ్చారా? What is the subject going on here? Has he given notice that he is going to mention all names. మీరు అందరి పేర్లు ఎట్లా తీసుకుంటారండి? మీరు నోటీస్ ఇవ్వండి, వాళ్లు మాకు సర్వచేస్తారు, మేము రిప్లై ఇస్తాము. You are a senior Member here. You have been a Minister here. You cannot take everyone's name and talk. What is this? ఇక్కడ మీకు డిమాండ్సు ఉన్నాయి, మీ ఇష్టం వచ్చినట్లు ఫుడ్ ఫర్ వర్క్ అన్నీ మాట్లాడే దానికి లేదు. దయచేసి మీరు సబ్జెక్టుకు కన్‌ఫైన్ కండీ, రోశయ్యగారి గురించి మాట్లాతారు, మా గురించి మాట్లాడతారు, వివేకానందరెడ్డిగారి గురించి మాట్లాడుతారు ..........................

చైర్మన్: అయ్యన్న పాత్రుడు గారు మీరు సబ్జెక్టు మీద మాట్లాడండి వారి పేర్లు ................

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, ఇది కూడా సంక్షేమ విషయమే.

చైర్మన్: ఒక సభ్యునికి ఏదైనా మాట్లాడితే  సబ్జెక్టు మీద మాట్లాడండి దయచేసి ....................

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, రామనారాయణరెడ్డిగారు, ప్రభాకరరెడ్డిగారు , వారు అటువంటి వ్యక్తులు కాదు నాకు తెలుసు. వాళ్ల తినివేశారంటే ధర్మమా, ఎక్కడైనా చిన్న పొరపాటు జరిగితే  అంతా దొంగలు అంటే  ఎట్లా? తెలుగుదేశం పార్టీ వాళ్లు దొంగలు అయితే కాంగ్రేస్ పార్టీలో గజదొంగలు ఉన్నారు, బ్రహ్మాండమైన గజదొంగలు ఉన్నారు కాంగ్రేస్ పార్టీలో................................

చైర్మన్: మీరు ఇలాంటి మాటలు మాట్లడకూడదు.

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడు:అధ్యక్షా, వాళ్లు తెలుగుదేశం పార్టీ వాళ్లు  దొంగలు అనవచ్చా? దొంగలని వాళ్లు ఏమి మాట్లాడుతారండీ.

చైర్మన్: వాళ్లు అన్నా మీరన్నా  అది తప్పే అని చెబుతున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, ఆరోజు మీరు ఎందుకు చెప్పలేదు.

చైర్మన్: నేను ఇక్కడ కూర్చొన్నప్పుడు  వాళ్లు మాట్లాడ లేదు.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా,  వాళ్లు దొంగలు అని చెప్పి మాట్లాడవచ్చా, తప్పు లేదా?

చైర్మన్: నేను ఇక్కడ కూర్చొన్నప్పుడు దొంగలు అని అనలేదు. మీరు మాట్లాడుతున్నారు ఇప్పుడే, దయచేసి మాట్లాడకండి, ఆ విధంగా బాగుండదు.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, సబ్జెక్టు మీద మాట్లాడుతున్నాను, మీకు వినే ఒపికలేదు,        ఏమి చేయమంటారు.

(అంతరాయం)

మీరు కూర్చోమంటే కూర్చోవాలా? నీవు ఎంఎల్ఏవి, నేను ఎంఎల్ఏని  ఆ విషయం మర్చిపోకు .

చైర్మన్: అందరు నా వైపు చూసి మాట్లాడాలి, అందరు మీరే మాట్లాడుకుంటే ఎట్లా హౌస్ నడిపేది.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్: అధ్యక్షా, గౌరవ సభ్యులు అయ్యన్నపాత్రుడుగారు  ఫుడ్ ఫర్ వర్క్  గురించి చెబుతున్నారు. అసలు జరిగేది అన్నీ సంక్షేమ శాఖలపైన చర్చ జరుగుతోంది. సంక్షేమం  గురించి సలహాలు ఇవ్వండి. ఎక్కడైన పొరపాట్లు వుంటే చెప్పండి. ఏమైన సరిదిద్దుకోడానికి ప్రయత్నం చేస్తాము.     ఫుడ్ ఫర్ వర్క్‌లో అవకతవకలు జరిగాయి. కనుక ఆనం రామనాయణరెడ్డిగారు  విమర్శించారు, అది మరి వాస్తవం, అందులో ఫుడ్ ఫర్ వర్క్‌లో  అవకతవకలు జరిగిన మాట వాస్తవం . ఈ అసెంబ్లీ ఫ్లోర్ నుంచే  20 శాతం వరకు జరిగాయని, జరగవచ్చు అని  మీ మంత్రులు అన్నారు.

సా.4.40

మీరే స్వయంగా, ప్రభుత్వమే సూమోటోగా 20% జరిగాయని అన్నారు. 50% జరిగి ఉండవచ్చు. గత చరిత్రలో ఎప్పుడైనా, ఏవైనా ఫండ్స్ వస్తే సంబంధిత అధికారులు, జిల్లాకలెక్టర్లు, డిపార్ట్‌మెంటల్ హెడ్స్ శాంక్షన్ ఇచ్చేవారు. కాని ఈ ఫుడ్ ఫర్ వర్క్‌లో మంత్రులకు శాంక్షన్ చేసే అధికారం ఇచ్చారు. అందువలననే అవకతవకలు జరిగాయి. దయచేసి ఈ విషయం గుర్తించాలి.

ఛైర్మన్: అయ్యన్నపాత్రుడుగారూ, దయచేసి డిమాండ్స్ మీద మాట్లాడండి. దయచేసి ఇందులో ఏమైనా ఉంటే చెప్పండి.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, సభలో ఇలా జరుగుతుంటే సరదాగా ఉంటుంది. మంత్రిగారూ మట్లాడుతూ సబ్జెక్ట్ కాదని చెప్పారు. గిరిజన సంక్షేమంగురించి మాట్లాడుతూ ఈ బియ్యాన్ని కూడా గిరిజన ప్రాంతాలలో రోడ్లు వేయడంకొరకు ఇవ్వటం జరిగిందని చెప్పాము. నాకు అర్థం అవటంలేదు ఇది సబ్జెక్ట్ కాదంటారా ఏమిటి? నేను విమర్శించలేదు. ఎక్కడో చిన్న పొరపాట్లు జరిగితే అందరూ దొంగలని అనటం పద్ధతి కాదని చెప్పాను. అధ్యక్షా, ముస్లింలకోసం బడ్జెట్‌లో కేటాయింపులు చేశాము. ఎన్నికలకు ముందు ముస్లింలను, క్రిస్టియన్ మైనారిటీలను ప్రలోభపెట్టి వారి మొత్తం ఓట్లు వేయించుకుని ఈరోజు ముస్లింలకు మీరిచ్చిన చెయ్యిని చూసి ఏమి చెప్పాలో అర్థంకావటంలేదు. గతంలో మేము సుమారు రూ.60.49 కోట్లు వారి కోసం కేటాయిస్తే ఈరోజు మాయ మాటలు చెప్పి వారిని ఉపయోగించుకుని కేవలం రూ.39.03 కోట్లు కేటాయించి వారికి అన్యాయం చేశారు. ఎన్నికల ముందు మైనారిటీలకు 10% రిజర్వేషన్ కల్పిస్తామని మీరు ప్రకటించారు. తీరా చూస్తే 5% మాత్రమే కల్పించారు. అది కూడా రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా లేదనే విమర్శలు వస్తున్నాయి. అంటే మీ ఉద్దేశ్యం ఏమిటి? 10% ఇవ్వలేకపోయినా 5% ఇచ్చాము, ఎవరైనా కోర్టుకు వెళితే మమ్మల్ని ఏమిచేయమంటారు, మేము ఇవ్వటం వరకు ఇచ్చాము, మీ ఖర్మ అని చెప్పటం కోసమే ఇది చేశారు తప్ప మీకు చిత్తశుద్ధి ఎక్కడ ఉందని ప్రశ్నిస్తున్నాము. ముస్లింలకు షాదీఖానాలు నిర్మించటం కోసం గతంలో ప్రయత్నం చేశాము. వాటిని కొనసాగించవలసిన అవసరం ఉన్నది. తెలుగుదేశంపార్టీ గతంలో ఇచ్చిన జి.ఓ.లు కొన్ని ఉన్నాయి. తెలుగుదేశంపార్టీ, చంద్రబాబునాయుడుగారు ఇచ్చారు కాబట్టి మేము ఫైనాన్స్ ఇవ్వమని అనకుండా మేము ఇచ్చిన జి.ఓ.లకు ఫైనాన్షియల్ క్లియరెన్స్ ఇవ్వాలి. ఈ బడ్జెట్‌లో వాటిని కూడా రిలీజ్ చేసి వారందరినీ కూడా ఆదుకోవాలి. క్రిస్టియన్ మైనారిటీస్ వారికి కూడా మ్యారేజ్ హాల్స్ కావాలనే డిమాండ్ ఉంది. అది కూడా మీరు ఆలోచన చేయాలి. ముస్లింల పిల్లల్లో ఎక్కువమంది ఎడ్యుకేషన్ లేదు. చాలామంది వర్క్‌షాప్స్‌లో పనిచేస్తారు. వారికి ఎడ్యుకేషన్ ఇవ్వటంలో ప్రయారిటి పెట్టుకోవాలి. ఈరోజు మైనారిటీస్ పేరు మీద కొన్ని ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ పెట్టాము. వారికి ఇవ్వవలసిన సీట్లు ఇవ్వకుండా ఇతరులకు ఇచ్చి డబ్బులు సంపాయించుకునే పరిస్థితి కనపడుతోంది. దానిని చట్టపరంగా అరికట్టి వారికి న్యాయంచేయాలి. మైనారిటీలలోని మహిళలను మనం చూస్తున్నాము. వారిలో చాలామందికి కష్టపడి పనిచేసి పైకి రావాలనే ఆలోచన ఉన్నది. కాని వారికి అవకాశాలు లేవు. మైనారిటీ ఆడపిల్లలు, మహిళలు చాలామంది ఎంబ్రాయిడరీ, రెడీమేడ్ గార్మెంట్స్ తయారుచేయటంలో ముందుకువస్తున్నారు. ఫ్యాషన్ టెక్నాలజీలో ఎక్కువమందికి శిక్షణ ఇచ్చి వారు కుట్టిన బట్టలకు మార్కెటింగ్ చేసుకునే సౌకర్యం కల్పించాలి.

వక్ఫ్‌బోర్డ్ ఆస్తులు ఉన్నాయి. కొన్ని లక్షలు, కోట్లు విలువచేసే ఆస్తులు వక్ఫ్‌బోర్డ్ క్రింద ఉన్నాయి. చాలామంది అన్యాక్రాంతంగా వాటిని ఆక్రమించుకుంటున్నారు. ప్రభుత్వం ఒక కమిటి వేసి వాటిని పరిరక్షించి అవి మైనారిటీలకు ఉపయోగపడేవిధంగా శ్రద్ధ తీసుకోవాలి. మంత్రిగారిని ప్రత్యేకంగా కోరుతున్నాను. విశాఖపట్నం జిల్లాలోని గాజువాక ఏరియాలో ఇస్లాంపేట అనే విలేజ్ ఉంది. అక్కడ ఉర్దూ హైస్కూల్ ఉంది. ఎక్కువమంది మైనారిటి పిల్లలు అక్కడి చదువుకునే అవకాశం

ఉంది. ఆ హైస్కూల్‌ను జూనియర్ కాలేజ్‌గా అప్‌గ్రేడ్ చేయాలి. ఆ మూడు జిల్లాల్లో ఎక్కడా ఉర్దూ జూనియర్ కాలేజ్ లేదు. కాలేజ్ ఏర్పాటుచేసినట్లయితే ఎక్కువమంది పిల్లలు చదువుకోవటానికి అవకాశం ఉంటుంది.

పద్మాదేవేందర్‌రెడ్డిగారు టి.ఆర్.ఎస్. సభ్యురాలు. ఆమెంటే నాకు చాలా గౌరవం. క్రొత్త సభ్యురాలు అయినప్పటికీ మొన్న మాట్లాడినప్పుడు చాలా బ్రహ్మాండంగా మాట్లాడారు. ఆమెను వెల్‌కమ్ చేస్తున్నాను. వారికి అభినందనలు కూడా చెబుతున్నాను. ఆవిడ పిట్లకథ బ్రహ్మాండంగా చెప్పారు. చాలా బాగా చెప్పారు. అందుచేత పిట్టకథలకు తోడుగా హరికథలు కూడా నేర్చుకుంటే వచ్చే బడ్జెట్‌లో బ్రహ్మాండంగా మాట్లాడే అవకాశం ఉంటుందని వారికి చిన్న సూచన. నేను తప్పేమీ మాట్లాడలేదు. అయితే వారు హరికథ ఎక్కడ నేర్చుకోవాలని అనుకుంటున్నారేమో....................

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఇప్పుడు యువ మిత్రులు అయ్యన్నపాత్రుడుగారు నా గురించిగాని, మరెవరి గురించిగాని ఏమి మాట్లాడినా మేము నవ్వుకుంటూ వింటున్నాము. మాకేమీ ఆక్షేపణ లేదు. పాపం మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు తనకు ఉన్న పరిజ్ఞానంతో ఏమి మాట్లాడాలని అనుకున్నారో అన్నీ మాట్లాడుతున్నాడు తప్ప ఏమీ లేదు. కొంతమంది బడ్జెట్‌తో సంబంధం లేదని అన్నప్పటికీ నా వరకు నేను అభ్యంతరపెట్టదలచుకోలేదు. కాని ఒక సోదరీమణి మాట్లాడిన మాటలగురించి ఆ రకంగా వ్యాఖ్యానించటం, హరికథలు కూడా నేర్చుకోమని సలహా చెప్పటం సరైన పద్ధతి కాదు. స్త్రీలపట్ల మీకు ఉండవలసిన గౌరవం ఇది కాదు. అది మర్యాదగా మాట్లాడే మాట కాదు. దయచేసి దీనిపైన అనవసరమైన రాద్ధాంతం చేయకుండా మీ అంతట మీరే ఆ మాటలను విత్‌డ్రా చేసుకుంటే గౌరవప్రదంగా ఉంటుంది.

శ్రీమతి జె. గీతారెడ్డి: అధ్యక్షా, క్రొత్తగా వచ్చిన సభ్యురాలిని ఆవిధంగా అన్నందుకు తప్పకుండా అపాలజి చెప్పాలి. హరికథ చెప్పటం ఏమిటండీ? She is not only an M.L.A. but also a qualified advocate. అటువంటి వారిని పట్టుకుని హరికథలు చెబుతున్నారని అనటం ఏమిటండీ? ఆయన్ను గౌరవంగా మాట్లాడటం నేర్చుకోమనండి.

(అంతరాయం)

శ్రీ డి. శ్రీనివాసరావు(చెన్నూరు): మేము మీలాగా చంద్రబాబునాయుడుగారి ముందు చెక్కభజన చేసే వ్యక్తులం కాదు. మేము చీము, నెత్తురు ఉన్న వ్యక్తులం. ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని కొంచెం హాస్పటల్‌లో చూపించిన తరువాత మాట్లాడటానికి అవకాశం ఇస్తే బాగుంటుంది.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి: క్షమార్పణ చెప్పాలి. రాష్ట్రాన్ని దోచుకుని తిన్నటువంటి దొంగలు ఇట్లా మాట్లాడటం మంచిది కాదు.

శ్రీమతి ఎమ్. పద్మా దేవేందర్‌రెడ్డి: అధ్యక్షా, నిజంగా చాలా విచారకరమైన సంఘటన. ఒక గౌరవప్రదమైన సభగా, అందరూ గౌరవించే సభగా మనం శాసనసభను గుర్తిస్తున్నాము. అటువంటి చోటుకు నేను ఒక క్రొత్త ఎమ్.ఎల్.ఎ.గా వచ్చాను. వారు సీనియర్ సభ్యులు. వారు ఆదర్శప్రాయంగా ఉండాలి. నూతనంగా శాసనసభకు ఎన్నుకోబడ్డ నేను సభా మర్యాదలు పాటిస్తూ, పర్సనల్‌గా ఎవరినీ విమర్శించకుండా, తెలుగుదేశంపార్టీని మాత్రమే, వారు చేసినదానిని మాత్రమే విమర్శించాము. పర్సనల్‌గా ఎవరినీ పేరెత్తి విమర్శించలేదు. జనార్దనరెడ్డిగారు వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారిని విమర్శించారు కాబట్టి నేను వారి

విమర్శను వారికే ఇచ్చాను తప్ప ఇప్పటివరకు ఎవరినీ పేరుపెట్టి విమర్శించలేదు. బడ్జెట్‌పైన మాట్లాడమంటే నేను సభలో ఉన్నప్పుడు వారు పర్సనల్‌గా నా పేరు తీసుకుని అవమానకరంగా మాట్లాడారు. హరికథలు చెప్పుకోండని ఒక సీనియర్ సభ్యుడు చెప్పటం నిజంగా చాలా బాధాకరంగా అన్పిస్తోంది. సీనియర్స్ ఎంకరేజ్ చేసేవిధంగా ఉండాలి. సభలో మర్యాదపూర్వకంగా ఉండాలి. కాని అమర్యాదగా ప్రవర్తిస్తున్నారు. ఈ విషయంలో మహిళలందరూ నా వెనుకే ఉంటారని అనుకుంటున్నాను. వారు క్షమార్పణ చెప్పేవరకు ఈ సభను జరగనీయము. వారు అపాలజి చెప్పాలి.
సా.4.50

అధ్యక్షా, వారు సీనియర్ సభ్యులు. మంత్రిగా పని చేసిన అనుభవం కూడా వుంది. అలాంటి వారు నన్ను అభినందించానంటున్నారు. చాలా సంతోషం. అయితే అభినందించానంటూనే హరికథలు చెప్పుకోమని అనడం ఏమీ బాగాలేదు.ఇది కించపరచడమే అవుతుంది. ఒక మహిళను కించపరచే విధంగా మాట్లాడడం భావ్యంగా లేదు. ఇది ఎంతమాత్రం సమంజసం కాదు. బహుశా వారికి మంత్రిగా వున్నప్పుడు మాట్లాడడానికిఅంతగా అవకాశం రాలేదేమో. అందుకే ఇప్పుడు ఈ విధంగా మహిళలను కించపరచేవిధంగా మాట్లాడుతున్నారు.ఒక మహిళా సభ్యురాలి పట్ల మర్యాదపూర్వకంగాప్రవర్తించడానికి భిన్నంగా తోటి శాసనసభ్యులను, అందునా మహిళా శాసనసభ్యులను అగౌరవంగా మాట్లాడినందుకు వారిని క్షమాపణ చెప్పాలని మీ ద్వారాకోరుతున్నాను.

చైర్మన్ః అయ్యన్న పాత్రుడు గారూ, మీరు మాట్లాడిన పద్ధతికి నేను కూడా ఫీల్ అవుతున్నాను. తోటి శాసన సభ్యుల పట్ల, అదీ ఒక మహిళా శాసనసభ్యురాలి పట్ల మీరు ఆ విధంగా మాట్లాడడం సమంజసం కాదు. మీరు దీనికి క్షమాపణ చెప్పాలి. ఒకవేళ చెప్పకపోయినట్లయితే విధి లేక మీ మాటలు రికార్డుల నుండి తొలగించాల్సి వస్తుంది. అందువల్ల మీరు క్షమాపణ చెప్పాల్సిందే.

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడుః అధ్యక్షా, నేను సోదరీమణిని కించపరచలేదు. బ్రహ్మాండంగా మాట్లాడుతున్నారంటూ అభినందించాను. హరికథలు చెప్పుకోమంటూ వారిని నేను కించపరచడానికి అనలేదు. హ రికథలు చెప్పుకోమంటూ నేను వారిని అన్న మాటలు విత్‌డ్రా చేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఇక మహిళా సంక్షేమం విషయానికి వస్తే మేము ఎన్నో కర్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ రోజు ఆంధ్ర రాష్ట్రంలోని మహిళలు భారతదేశంలోనే ఆదర్శప్రాయంగా వున్నారు. కాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వారు మహిళల సంక్షేమం కోసం ఈ బడ్జెట్‌లో కేవలం రు.213 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది.మన రాష్ట్రంలో ఐదు లక్షల49 వేల డ్వాక్రా సంఘాలున్నాయి.వాటిలో రు.2,188 కోట్ల రివాల్వింగ్ ఫండ్ మొత్తం వుంది.గత ప్రభుత్వం డ్రాక్రా సంఘాలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి ఎంతగానో అభివృద్ధి చేసింది.

(బెల్ )

1987లో మా ప్రభుత్వం మహిళలకోసం తొమ్మిది శాతం రిజర్వేషన్ కల్పించింది. అలాగే మహిళలను రాజకీయ రంగంలో ప్రోత్సహించి మరింత ముందుకు వెళ్లడానికి వీలుగా అనేక చర్యలు తీసుకుంది. మీ ప్రభుత్వం వస్తే మహిళా సంఘాలకు రు.25 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని, వాళ్లకు పావలా వడ్డీకే రుణాలు ఇస్తామని చెప్పడం జరిగింది. మరి మీ బడ్జెట్ కేటాయించిన మొత్తం చూస్తే ఇన్ని లక్షల డ్వాక్రా గ్రూపులకు ఆ మొత్తం ఏమాత్రం సరిపోదని తెలియజేస్తున్నాను. అదేవిధంగా మీ ప్రభుత్వం ప్రతి సిలిండర్ వంద రూపాయలకే ఇప్పించేలా చర్యలు తీసుకుంటామని సోదరీమణులకు రాజశేఖర రెడ్డి గారు వాగ్దానం

చేశారు.మరి మీ బడ్జెట్‌లో కేటాయించిన ఇంత తక్కువ మొత్తంతో ఏవిధంగా అమలు చేస్తారో చెప్పాలని కోరుతున్నాను. ఎన్నికల ముందు రాజశేఖర రెడ్డి గారు మహిళలకు బెల్ట్ షాపులను

(బెల్ )

అధ్యక్షా, మన రాష్ట్రంలో 56 వేల అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ఈ అంగన్‌వాడీ కేంద్రాలు గ్రామాలలోనూ, పట్టణాలలోనూ మహిళా సంక్షేమం మీద, శిశు సంక్షేమం మీద ప్రజలందరికి అవగాహన కల్పిస్తూ వారిని చైతన్యపరచడం జరుగుతున్నది. ఇలాంటి అంగన్‌వాడీ కార్యకర్తలను మరింత బలోపేతం చేసేవిధంగా మీరు చర్యలు తీసుకోవాలి. ఆడశిశువు సంరక్షణ పథకం విషయంలో కాని, మహిళా, శిశు సంక్షేమం విషయంలో కాని గత ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం ద్వారా వారి అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.ఈ విషయంలో కూడా ప్రభుత్వం అత్యంత శ్రద్ధ చూపించాలని కోరుతున్నాను. మన రాష్ట్రంలో అనాథ పిల్లల కోసం రెండు శిశు విహార్‌లు వున్నాయి. అందులో ఒకటి వెనుకబడిన తెలంగాణాలో వుంటే మరొకటి రాయలసీమ లోని చిత్తూరు జిల్లాలో వుంది. ఈ శిశు కేద్రాన్ని మరొక దానిని ఏర్పాటు చేసి దాన్ని విశాఖపట్నంలో నెలకొల్పాలని కోరుతున్నాను.

అధ్యక్షా, వేరే ఊళ్లలో ఉద్యోగం చేస్తున్న స్త్రీలుతమ తలిదండ్రులను వదిలి పెట్టి వుండవలసివస్తుంది. అలాంటి వారికి తగిన రక్షణ కల్పించడం కోసం మరియు భద్రత కోసం వర్కింగ్ వుమెన్ హాస్టళ్లను ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున ఏర్పాటు చేయవలసిన అవసరముందని తెలియజేస్తున్నాను. అదేవిధంగా పదవ తరగతి కంటే పై చదువులు చదనువుకోవడానికి వేరే ఊళ్లకు వెళ్లే అమ్మాయిల కోసం కూడా ఎక్కువ సంఖ్యలో హాస్టళ్లను నిర్మించవలసిన అవసరముంది.

(బెల్ )

అధ్యక్షా, వెనుకబడిన తరగతుల వారి జనాభా ఈ రాష్ట్రంలో 51 శాతం వుంది. అయితే వారి కోసం వారి జనాభా నిష్పత్తిలో నిధులు కేటాయించడం లేదు. వారి కోసం కేవలం రు.266.13 కోట్లు కేటాయిస్తే అవి ఏ మూలకు సరిపోతాయో ఒక్కసారి ఆలోచించవలసిన అవసరముంది. 51 శాతం వరకు వున్న ఆ వర్గాలకు ఇంత తక్కువ మొత్తం బడ్జెట్‌లో కేటాయించడం వలన వారికి చాలా అన్యాయం జరిగింది.

మీరు ఎన్నికల ముందు కాపు, తెలగ, బలిజ కులస్తులను వనుకబడిన తరగతులలో చేరుస్తామని ప్రకటించడం జరిగింది.అయితే దీని గురించి గవర్నర్ గారి ప్రసంగంలో కాని బడ్జెట్ ప్రసంగంలో కాని ప్రస్తావించలేదు. వారంతా తమను వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చాలని ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్నారు. కాబట్టి వారిని ఎంత కాలం లోపల వెనుకబడిన తరగతులలో చేరుస్తారో చెప్పాలని కోరుతున్నాను. అదేవిధంగా బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా వారికి అందించే లోన్స్ సక్రమంగా అందడం లేదు. వారు ఎన్నో ఇబ్బందులనెదుర్కొంటున్నారువారికి అవసరమైనంత మేరకు రుణ సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను. అదేవిధంగా బీసీవిదార్థులకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఎక్కువ మందికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

(బెల్ )

అధ్యక్షా, ఆఖరుగా ఒక మాట. మన రాష్ట్ర జనాభాలో 51 శాతం మంది వెనుకబడిన తరగతుల వారున్నారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మొదలైన వారందరూ కలిసి 86 శాతం మంది వున్నారు. అయితే కేవలం 14 శాతం మాత్రమే వున్న వారే ఈ రాజ్యాన్ని పరిపాలిస్తున్నారు. వారంతా ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి వున్నందువల్లనూ, వారిలో సరియైన చదువు

లేకపోవడం వల్లనూ అదేవిధంగా తగిన ఐక్యత లేకపోవడం వల్లనూ వారు ముందుకు రాలేకపోతున్నారు. అలాంటి వారు ముందుకు రావడానికి వీలుగా మన రాష్ట్ర జనాభాలో 51 శాతంగా వున్న వెనుకబడిన తరగతులవారి అభివృద్ధి కోసం ప్రభుత్వం వారి జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని తెలియజేస్తున్నాను.
సా.5.00

ఆఖరిగా ఒక విషయాన్ని చెప్పి ముగిస్తాను. ఎన్నికల ముందు బస్సు యాత్ర చేసినపుడు ఒక్క డ్రైవరు తప్ప బస్సులో వున్న నాయకులందరూ వాగ్దానాలు చేశారు. ఆ వాగ్దానాలను ఏవిధంగా అమలు చేస్తారు, వాటిని అమలు చేయడానికి ఎంత డబ్బు అవుతుంది, ఆ డబ్బును ఎక్కడి నుంచి తీసుకొస్తారు, బ్యాంకుల నుంచి తీసుకొస్తారా లేక కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకొస్తారని అని అడిగితే అన్నింటికీ ఒకే సమాధానం చెబుతున్నారు. 26 ప్రాజెక్టులను పూర్తి చేస్తామంటున్నారు, ఒక బల్బు వున్న వారికి ఉచితంగా కరెంటును ఇస్తామన్నారు, వీటన్నింటికీ డబ్బులు ఎక్కడి నుంచి తీసుకొస్తారంటే, అందరూ ఒకే సమాధానం – చిన్న నవ్వు, మనసుంటే మార్గం వుంటుందనే డైలాగు . ఇది తప్ప వేరే సమాధానం లేదు. పెద్దలు రోశయ్యగారు హౌస్‌లో వున్నారు. మీకు మంచి అవకాశం వచ్చింది, చేసిన వాగ్దానాలను మరచిపోకుండా మనసులో పెట్టుకుని అమలు చేయండి. ఎన్నికల ముందు ఈ కాంగ్రెస్ నాయకులు చేసిన వాగ్దానాలు ఏవైతే వున్నాయో అవి కాంగ్రెస్ ఎంఎల్ఏ లకు తెలుసా? తెలిస్తే ఒక్కరు లేచి చెప్పండి, మీరు చెప్పలేరు. ఇప్పుడే మీరు మరచిపోతే రాబోయే ఐదు సంవత్సరాలలో ఏమి చేస్తారు? ఎన్నికల మేనిఫెస్టోలో మీరు ఇచ్చిన వాగ్దానాలు గవర్నర్ స్పీచ్‌కు వచ్చేసరికి అందులో కొన్ని లేవు . గవర్నర్ స్పీచ్ నుంచి బడ్జెటుకు వచ్చేసరికి కొన్ని లేవు, మరి అమలుచేసే నాటికి ఎన్ని మాయ మవుతాయో తెలియదు. మీరు చేసిన వాగ్దానాలను మళ్లీ ఒకసారి చూసుకోండి. మీరు చేసిన హామీలు మంచివే అనుకుంటే వాటిని అమలు చేసి, ప్రజలకు సేవ చేసి మంచి పేరు తెచ్చుకోవాలని రోశయ్యగారిని మరీమరీ కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రవిబాబు (శృంగవరపుకోట)ః అధ్యక్షా, ఈరోజు సంక్షేమ కార్యక్రమాల పట్ల ఈ సభలో మాట్లాడే అవకాశం నాకు కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నిజానికి ఈవేళ రాష్ట్రంలో 80 శాతం పైగా వున్నటువంటి జనాభా ఎవరైతే పేదరికంలో, దారిద్ర్యంలో, నిరక్షరాస్యతలో మ్రగ్గిపోయి తరతరాలుగా పేదరికం అనుభవిస్తూ, బయటి ప్రపంచంలోని విషయాల పట్ల అవగాహన లేక సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో అణగద్రొక్కబడిన ప్రజానీకం ఎవరైతే ఉన్నారో ఆ ప్రజానీకానికి సంబంధించినటువంటి అంశాల పట్ల మాట్లాడడం, గత పది సంవత్సరాల నుంచి పరిపాలించిన ప్రభుత్వాలు మారి ఇప్పుడు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెటు గురించి మాట్లాడడం నిజంగా నేను సంతోషంగా ఫీల్ అవుతున్నాను.

అధ్యక్షా, ఈ సభ ముందు ఒక విషయాన్ని ప్రస్తావిస్తున్నాను. ఏదేశంలోనైతే సోషల్ డెమోక్రసీ రాదో, సాంఘిక ప్రజాస్వామ్యం ఏదేశంలోనైతే రాదో ఆ దేశం ఆర్థిక సమస్యలతో సతమతమవుతుందని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆర్థిక శాస్త్రవేత్త, నోబుల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ పేర్కొన్న ఈ విషయాన్ని ఈ సభ ముందు ప్రస్తావిస్తున్నాను. ఇంతకు ముందు అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ, గత పది సంవత్సరాలలో మేము బ్రహ్మాండమైన కార్యక్రమాలు చేశాం, అలాగే సంక్షేమ కార్యక్రమాలు చేశామని వారు ప్రస్తావించడం జరిగింది. అమర్త్యసేన్ చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా మరొకసారి గుర్తు చేయడం నా బాధ్యతాగా గుర్తెరుగుతున్నాను. అభివృద్ధి అనే అంశానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి, సంక్షేమాన్ని కుంటుపడేసిన గత ప్రభుత్వాలు కూడా దీన్ని గుర్తించవలసిన అవసరం వుందని ఈ సభాముఖంగా కోరుతున్నాను. ముందు చెప్పినట్లు ఈ రాష్ట్రంలరో అత్యధిక ప్రజానీకం బాగా వెనుకబడిన ప్రజానీకం . ఈ వెనుకబడిన ప్రజానీకానికి సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలు ఏ ప్రభుత్వాలైతే చిత్తశుద్ధితో అమలు చేయవో , ఉన్నటువంటి మానవ వనరులును సరిగా, సమృద్ధిగా ఉపయోగించుకోలేవో ఆ ప్రభుత్వాలు మనజాలవని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ జనాభా యొక్క శక్తి సామర్థ్యా లు మొత్తం కూడా నిర్వీర్యం అవు

తున్న విషయాన్ని మనం ఒకసారి గుర్తించాలి. అధికంగా వున్న ఈ జనాభా యొక్క సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి, వీళ్లకు సంబంధించిన మానవ వనరులను సద్వినియోగం చేసుకుని, రాష్ట్రాన్ని సామాజికంగా, ఆర్థికంగా బ్రహ్మాండమైన వృద్ధి పథంలో తీసు కెళ్లగలిగితే అక్కడ అభివృద్ధి సాధ్యమవుతుంది . ఈ సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలను విస్మరించిన గత ప్రభుత్వాలు వీటిని మరొకసారి గుర్తించాలని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. అలాగే ఏ దేశ ప్రగతికైనా సరే మానవ వనరులను సమృద్ధిగా ఉపయోగించుకుంటేనే అది ప్రయోజనకరంగా వుంటుందని నేను పేర్కొంటున్నాను. Human Resource Development గురించి అనేక సందర్భాలలో చెప్పిన గత ప్రభుత్వాలు దాన్ని విస్మరించి, ఈ రాష్ట్రంలో వున్న మానవ వనరులను సద్వినియోగం చేసుకోవడంలో ఘోరంగా విఫలమయ్యాయి కాబట్టి దానికి ప్రతిగా ఈ రాష్ట్రంలో వున్న ప్రజానీకం ఇచ్చిన తీర్పు అనూహ్యమైందని, చారిత్రక సత్యంగా మిగిలిపోతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ సంక్షేమానికి సంబంధించి అనేక రంగాలలో బడ్జెటు కేటాయింపులు చేసినప్పటికీ, వాటిని సద్వినియోగం చేసి నటువంటి దాఖలాలు ఏమాత్రం లేవని మనవి చేస్తున్నాను. సంక్షేమ శాఖలో వెల్ఫేర్ యాక్టివిటీకి 1996-97 లో బడ్జెటు కేటా యింపులు సంపూర్ణంగా చేసినా వాటిని వినియోగించుకోవడంలో ఘోరంగా విఫలమయ్యారని ఈ సందర్భంగా చెప్ప వలసిన నైతిక బాధ్యత నా మీద వుంది. 1996-97 లో రూ. 351.8 కోట్ల కేటాయింపులు జరిగితే రూ. 270 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. అలాగే 1997-98 లో రూ. 426.11 కోట్లు కేటాయింగా రూ. 318.55 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టడం జరి గింది. 1998-99 లో రూ. 442.63 కోట్లు కేటాయించగా అందులో రూ. 435.82 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. అదే విధంగా 1990-2000 సంవత్సరంలో రూ. 471.11 కోట్లు కేటాయిస్తే అందులో 364.09 కోట్లు ఖర్చు చేశారు. 2000-2001 లో రూ. 532.32 కోట్లు కేటాయించగా రూ. 474.88 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. 2001-2002 లో 645.58 కోట్లు కేటాయించగా రూ. 402 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. 2003-2004 లో రూ. 807 కోట్లు, ఈ బడ్జెటులో రూ. 865.4కోట్లు కేటాయించడం జరిగింది. గతంలో పది సంవత్సరాల కాలంలో సాంఘిక సంక్షేమ శాఖకు వేలాది కోట్లు కేటాయించినప్పటికీ అందులో 26 శాతమే ఖర్చు పెట్టిన విషయాన్ని గుర్తు చేస్తూ, దానికి గత ప్రభుత్వం ఈ సభకు సమాధానం చెప్పవలసిన బాధ్యత ఉందో లేదో వారే తెలుసుకోవాలి. రాష్ట్రంలో వున్నటువంటి ప్రజానీకం యొక్క సంక్షేమానికి సంబంధించి కేటాయించిన నిధులను ఎందుకు సద్వినియోగం చేయడం లేదు? గత ప్రభుత్వాలు ఆ బడ్జెటును మరొక విధంగా డైవర్ట్ చేసి ఈ ప్రజానీకానికి తీవ్ర అన్యాయం చేసినటువంటి గత చరిత్రను సభ దృష్టికి తీసుకొస్తున్నాను. స్పెషల్ కాంపో నెంట్ ప్లానులో కూడా సాంఘిక సంక్షేమ శాఖ అనేక రకమైన అవకతవకలకు పాల్పడిన విషయాన్ని ఈ సభ దృష్టికి తీసుకరావల సిన బాధ్యత మామీద వుంది. సాంఘిక సంక్షేమంతోబాటు ఈ ప్రజానీకాన్ని మిగిలిన అన్ని రంగాలలో కూడా పైకి తీసుకరావాలనే ఆలోచనతో ఈ స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ను ఏర్పాటు చేయడం జరిగింది.

సా.5.10

దీనిలో కేటాయించిన డబ్బులు సరిగా ఖర్చు పెట్టకుండా వేరే వాటికి డైవర్ట్ చేయడం దురదృష్టకరమైన సంఘటనగా తెలియచేస్తున్నాను. 1997-98లో రు.339.72 కోట్లు కేటాయించగా అందులో రు.213.92 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. 1998-99లో రు.510.82 కోట్లు కేటాయించగా 532.61 కోట్లు ఖర్చు పెట్టారు. 1999-2000లలో రు.545.21 కోట్లు కేటాయించగా అందులో రు.189.43 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. 2000-01లో రు.344.338 కోట్లు కేటాయించగా రు.106 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఈ విధంగా స్పెషల్ కాంపోనెంట్ ఫండ్లో కూడా గత ప్రభుత్వాలు కేటాయించిన బడ్జెట్ మొత్తాన్ని సంపూర్ణమైన మొత్తాన్ని సంక్షేమం కోసం ఖర్చు పెట్టని పరిస్థితి ఎందుకు వచ్చింది? దీనికి గత ప్రభుత్వం సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. ఈ స్పెషల్ కాంపోనెంట్ ఫండ్కు సంబందించిన కార్యక్రమంలో 40 డిపార్ట్మెంట్సుకు ఖర్చు చేయవలసి ఉండగా కొన్ని డిపార్టుమెంట్లకు మాత్రమే ఎందుకు పరిమితం చేసి ఖర్చు పెట్టారని ప్రశ్నిస్తున్నాను. గత ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలలో అన్ని రంగాలకు కేటాయించిన బడ్జెట్ను ఖర్చు చేయకుండా ఈ

బడ్జెట్‌ను రకరకాలుగా మళ్లించి సంక్షేమం పేరిట ఉన్న ప్రభుత్వంలో సంక్షోభాన్ని సృష్టించిన పరిస్థితిని ఈ సంధర్భంలో తెలియ చేస్తున్నాను. కేటాయించిన బడ్జెట్‌లో అనేక రకాల అవకతవకలు జరిగిన సంధర్భాన్ని తెలియ చేస్తున్నాను. గత ఐదు సంవత్సరాలలో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో స్కాలర్‌షిప్స్‌కు సంబంధించి రు.43కోట్లు కుంబకోణం జరిగింది. దీనికి సంబందించి శాసనసభలో హౌస్ కమిటీ వేయగా సంతోష్ కుమార్, శంకర్ రావు అనే అభ్యర్థుల మీద చర్య తీసుకోవాలని కమిటీ గుర్తించింది. వారి మీద తీసుకున్న చర్యలు ఏమిటి? సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించిన బడ్జెట్‌ను సంక్షేమం కోసం ఉపయోగించకుండా అనేక రకాలుగా వాటిని ఉపయోగించడం జరిగింది. సంక్షేమ కార్యక్రమాలలో స్కాలర్‌షిప్స్ కుంబకోణం జరుగుతూ ఉంటే ఈ సంక్షేమాన్ని విస్మరించి బాధ్యత గల ప్రభుత్వం బాధ్యతారహితంగా ప్రవర్తించింది. షెడ్యూల్డ్ కులాలకు, సంబంధించిన అనేక కార్యక్రమాలు చేపడుతున్నాం, చేపడుతున్నామని చెబుతున్నారు. కాని కారంచేడు, చుండూరు లాంటి మానవీయ మారణ హోమాల నుండి మనం నేర్చుకున్న గుణపాఠాలలో అనేక ప్రజా ఉద్యమాలు, దళిత ఉద్యమాల కారణంగా మనం ఎస్‌సి, ఎస్‌టి కమీషన్‌ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఆ కమీషన్‌కు రాజ్యాంగపరమైన బాధ్యతలు అప్పగించకుండా నామమాత్రంగా ఉంటూ, దానిని ఎలక్షన్స్‌కు సంబంధించిన కార్యక్రమంగా ఉపయోగించుకోవడం జరిగింది. దానికి సంబంధించిన విధులను, అధికారాలను, హోదాలను బాధ్యతలను అప్పగించకుండా బాధ్యతాయుతంగా ప్రవర్తించడం జరిగింది. గత ప్రభుత్వం విఫలం అయిన అనేక కార్యక్రమాలను తీసుకుంటే ఈ సభలో రెండు, మూడు రోజులుగా ఒకసారి గుర్తు చేసుకుంటే ఎన్ని రంగాలలో ప్రభుత్వం విఫలమై, ప్రజా ఉద్యమాలు ఏర్పడ్డాయి. ఆ ప్రజా ఉద్యమాల నుండి ఈ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఆ విధంగా బాధ్యత గల ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎలాంటి కార్యక్రమాలు తీసుకుంటూ ఈ ప్రభుత్వం ముందుకు వెళుతుందనేది ముందు ముందు తెలియచేస్తాను. ప్రభుత్వం చేసిన ఫెయిల్యూర్సులో ఒకటైనది, లక్షలాది మంది దళిత, గిరిజన, వెనుకబడిన విద్యార్థులు స్కాలర్‌షిప్స్ మీద ఆధారపడి చదువుకునే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉంది. సూక్ష్మంగా ఆలోచిస్తే గత పది సంవత్సరాల నుండి హాస్టల్సులో చాలీచాలని స్కాలర్‌షిప్స్‌తో అత్యంత హీనంగా బ్రతుకు వెళ్లబుచ్చుతున్నారు. స్కాలర్‌షిప్స్ పెంచమంటే పెంచకుండా విద్యార్థులను అనేక అవస్థల పాలు చేశారు. ఆ విషయాన్ని గుర్తు చేయవలసిన బాధ్యత మా మీద ఉంది. ఇప్పటికి విశ్వ విద్యాలయాలలో, కళాశాలలో , స్కూల్సులో చదువుకునే విద్యార్థులు స్కాలర్‌షిప్స్ సరిపోక తినడానికి ఆ డబ్బులు సరిపోక ఎన్నో ఇబ్బందులు పడుతూ, ఎన్నో రిప్రజంటేషన్సు ఇచ్చినా స్పందన లేని పరిస్థితి ఒకసారి సభ దృష్టికి తీసుకువస్తున్నాను. గత రెండు సంవత్సరాలుగా ఆంధ్ర యూనివర్సిటీలో లక్షలాది మంది విద్యార్థులు చాలీచాలని స్కాలర్‌షిప్స్‌తో ఇళ్లలో ఉన్న ఆస్తులను అమ్ముకొనే దౌర్భాగ్య పరిస్థితి ఉందని ఈ సందర్భంగా తెలియ చేస్తున్నాను. ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలో విద్యను ప్రయివేటీకరణ చేయాలనే దురుద్దేశంతో గత ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని విశ్వ విద్యాలయాలలో, అన్ని కళాశాలలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు ఇంట్రడ్యూస్ చేసింది. ఆ కోర్సులలో వెనుకబడిన తరుగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తరగతుల విద్యార్థులు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులలో అడ్మిషన్సు వసూలుకు సంబంధించి ఫీజులు మొత్తం గవర్నమెంట్ భరిస్తుందని అనౌన్స్ చేసింది. ఆ కోర్సులో ఒక్క సంవత్సరం స్కాలర్‌షిప్స్ ప్రొవైడ్ చేసి ఈ సంవత్సరం ఫెలో షిప్ ను ఆపివేయడం వల్ల వేలాది మంది విద్యార్థులు ఫీజులు కట్టలేని స్థితిలో ఉన్నారు. ఆ కోర్సుకు సంవత్సరానికి రు.లక్ష నుండి రు.1.5 లక్షలు వరకు కట్టవలసి ఉంటుంది. దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతుల విద్యార్థులకు లక్షలాది రూపాయలు కట్ట గల ఆర్థిక స్థోమత ఎవరికైనా ఉందా? ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలో, నాగార్జునా యూనివర్సిటీ పరిధిలో వందలాది మంది విద్యార్థులు సెల్ఫ్ ఫైనాన్సు కోర్సు పూర్తి చేసి ఆ విశ్వ విద్యాలయాలకు, కళాశాలలకు పడ్డ బకాయిలు కట్టలేక టిసిలు, సర్టిఫికెట్సు తీసుకోని దౌర్భాగ్యమైన పరిస్థితులున్నాయి. కనీసం వాటి గురించి పట్టించుకోని పరిస్థితులున్నాయి. సంక్షేమం గురించి మాట్లాడబోయే ముందు రాష్ట్రంలో ఉన్న వెనుకబడిన తరగతులు, దళిత, గిరిజన ప్రజానీకం కోసం ఏమి చేశామని అర్థం చేసుకోవాలి. బలహీన వర్గాల జన్మభూమి, మహిళా జన్మభూమి కార్యక్రమాలలో వెనుకబడిన తరగతులకు, గిరిజనులకు వేలాది కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని గత ప్రభుత్వం చెప్పింది. ఖర్చు పెట్టిన డబ్బు ఆ గ్రామాలలో ఉన్న మహిళలకు, బలహీన వర్గాలకు అందిందా? ఏ రాష్ట్రంలో అయితే సంక్షేమం కావలసిన ప్రజానీకం ఉన్నారో వారి కోసం పాటుపడవలసిన అవసరం ఉంది. ఈ రాష్ట్రంలో సంక్షేమం కోసం ఎదురు చూసే ప్రజానీకం యాభై శాతం పైగా ఉన్నారు. ప్రపంచ దేశాల్లోని అభివృద్ధి చెందిన దేశాలు చూస్తే ఏ దేశంలో

మానవీయ వనరులు సమృద్ధిగా ఉపయోగించుకొని, ఎకనామిక్ డెమోక్రసీ సాధించగలరో ఆ దేశంలో బ్రహ్మాండమైన అభివృద్ధి పథంలో ముందుకు పోగలిగారు. చైనా అత్యధిక జనాభా కలిగిన దేశంగా మంచి ఉదాహరణగా తెలియచేస్తున్నాను. పేద ప్రజల సంక్షేమ కార్యక్రమాలను విస్మరించి కోట్లాది రూపాయలను, బడ్జెట్ మొత్తాన్ని వేరే కార్యక్రమాలకు తరలిస్తే ప్రజా సంక్షేమం ఎలా జరుగుతుంది? ఎక్కడ ఉందో అక్కడ ఉన్న పరిస్థితిని గమనించవలసిన పరిస్థితి ఎంతైనా ఉందని తెలియ చేస్తున్నాను.
సా.5.20

అధ్యక్షా, రాజశేఖరరెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సంక్షేమానికి ఈ రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత యిస్తూ, ఈ రాష్ట్రంలో ఎవరైతే దళిత ప్రజానీకం వున్నారో, గిరిజన ప్రజానీకం వున్నారో, వెనుకబడిన ప్రజానీకం వున్నారో, మహిళా శక్తి వుందో వీరందరికీ సంక్షేమ కార్యక్రమాలలో బ్రహ్మాండమైన అగ్రపీఠం వేయాలనేటటువంటి సదుద్దేశంతో ఈ రోజు ఈ రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళుతూ మున్ముందు కార్యక్రమాలలో కూడా బ్రహ్మాండముగా ఇంకా తీసుకువెళ్లాలనే సదుద్దేశంతో వున్నారని ఈ సందర్భముగా నేను తెలియజేస్తున్నాను.

ఈ రాష్ట్రంలో వున్న కోట్లాదిమంది అణగారిన ప్రజానీకానికి సంక్షేమం కావాలని వారు ఆశించారు. దీనిని ఏ ప్రజా ప్రభుత్వం నెలకొల్పుతుందో ఆ ప్రజా ప్రభుత్వం ద్వారా సంక్షేమం జరుగుతుందని ఆశించారు. ఆ ప్రభుత్వాన్ని నెలకొల్పడమనే బాధ్యతను స్వీకరించినటువంటి వారిని మనస్ఫూర్తిగా అభినందించవలసిన ఆవశ్యకతను ఈ సందర్భముగా తెలియజేస్తున్నాను.
అందుకే రాజశేఖరరెడ్డి గారు షెడ్యూల్డ్ కులాల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి వున్నారు. ఇది ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఈ రాష్ట్రంలో ఎవరైతే అణగారిన ప్రజానీకం వున్నారో దళితులు కాని, గిరిజనులు కాని, మహిళలు కాని, వెనుకబడిన వర్గాలు కాని, మైనారిటీలు కాని ఎవరినైనా, అన్ని రకాల వర్గాల ప్రజానీకాన్ని పైకి తీసుకురావాలనే సదుద్దేశంతో ఈ ప్రభుత్వం కృత నిశ్చయంతో కట్టుబడి వుందని తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాల విద్యాభివృద్ధికి, సాంఘిక సంక్షేమ అభివృద్ధికి, సంక్షేమానికి, అనాథ బాలలకు గృహాలు, సాంఘిక దురాచారులైన జోగినీ వ్యవస్థను రూపుమాపడానికి, వెట్టిచాకిరీని అంతమొందించడానికి, పారిశుద్ధ్య పనివారలకు పునరావాసం కల్పించడానికి, వితంతువులకు పించన్‌లు, బలహీన వర్గాలకు ఇళ్ల స్థలాలు వంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టడానికి ఈ ప్రభుత్వం కృత నిశ్చయంతో కట్టుబడి వుంది. రాష్ట్రంలో స్కాలర్‌షిప్‌ల ద్వారా విద్యాపరమైన కార్యక్రమాలు అమలు చేయడానికి, ఎవరైతే లక్షలాది మంది విద్యార్థులు ఈ రాష్ట్రంలో చదువుకోకుండా వున్నారో వారందరికీ సరైన స్కాలర్‌షిప్‌లు అందించాలనే సదుద్దేశంతో ఈ ప్రభుత్వం కట్టుబడి వుంది.

1955లో పౌరహక్కుల పరిరక్షణ చట్టాన్ని, 1989లో షెడ్యూల్డ్ క్యాస్ట్స్, షెడ్యూల్డ్ ట్రైబ్స్ అత్యాచారాల చట్టాన్ని కట్టుదిట్టముగా అమలు చేయడానికి కట్టుబడి వుంది. వేలాదిగా వున్న బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయడానికి, రిజర్వేషన్ విధానాన్ని రోస్టర్ సిస్టం ద్వారా పటిష్టంగా అమలుచేయాలనే చిత్తశుద్ధితో రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వముందనే విషయాన్ని కూడా ఈ సభా దృష్టికి తీసుకువస్తున్నాను.

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ సహాయ సంస్థను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడానికి, ఆర్థిక సహాయ కార్యక్రమాలతో ఎవరైతే ముమ్మరంగా దళిత ప్రజానీకం అవసరాలను గుర్తించి వారికి సంక్షేమ కార్యక్రమాలను అమలుచేయాలనే ఉద్దేశంతో ఈ రోజున ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో కట్టుబడి వుంది.

రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల బాలబాలికల మేలైన విద్యాభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో, హాస్టళ్లలో, స్కూల్స్ గాని, రెసిడెన్షియల్ కళాశాలలలో మెరుగైన విద్యా సౌకర్యాలు, హాస్టల్ సౌకర్యాలు మెరుగుపరచి ఈ రాష్ట్రంలో వున్న మిగిలిన ప్రజానీకంతో వెనుకబడిన దళిత, గిరిజన ప్రజానీకానికి, విద్యార్థులందరికీ చక్కగా విద్యావకాశాలు కల్పించడానికి, హాస్టల్ సౌకర్యాలు కల్పించడానికి కూడా అన్ని రకాలుగా మెరుగైన కార్యక్రమాలు ఏర్పాటు చేయడానికి కట్టుబడి వుందని ఈ సందర్భముగా తెలియజేస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్ స్టడీ సర్కిల్ ఏర్పాటైన నాటి నుండి ఈ రోజు వరకు కూడా వందలాది మంది అభ్యర్థులు గ్రూప్–1, సివిల్స్, గ్రూప్–2 ఎగ్జామ్స్‌లలో చాలా చక్కని ఉత్తీర్ణతను తీసుకువచ్చిన పరిస్థితి వుంది. దానిని కూడా మెరుగుపరచి ముమ్ముందు కాలంలో బ్రహ్మాండముగా ఏర్పాటు చేయడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి వుంది.

రాష్ట్రంలో వున్న షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగలకు సంబంధించినటువంటి పౌరహక్కుల పరిరక్షణ చట్టం, అత్యాచారాల నిరోధక చట్టంలను అమలుచేయడానికి, అజమాయిషీ, పర్యవేక్షణ చేయడానికి పౌరహక్కుల పర్యవేక్షక విభాగాన్ని బాధ్యతతో ఈ ప్రభుత్వం నిర్వహిస్తుందని మీకు తెలియజేయడానికి సంతోషిస్తున్నాను.

అధ్యక్షా, ఇది ఒక ప్రాధాన్యతా అంశం. రాష్ట్రంలో 55 లక్షలకు పైగా వున్న గిరిజన ప్రజానీకం యొక్క సంక్షేమాన్ని గత ప్రభుత్వాలు విస్మరించాయి, కాని ఈ ప్రభుత్వం దానిని గుర్తించి ఒక బాధ్యతాయుతమైన కార్యక్రమంగా దీనిని నిర్వహించాలనే ఆలోచనను ఈ ప్రభుత్వం చేస్తుంది. దీనిని ఈ సభ ముందుకు తీసుకొనిరావలసిన నైతిక బాధ్యత వుందని నేను మీకు తెలియజేస్తున్నాను.

జాతీయోద్యమ కాలంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన గిరిజన ప్రజానీకం అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ కూడా హక్కుల కోసం పోరాడే నిరంతర సామాజిక ప్రజాస్వామ్య వాదులు ఈ రాష్ట్రంలో వున్నటువంటి గిరిజన ప్రజానీకం అని ఈ సభ ద్వారా మీకు తెలియజేస్తున్నాను.

55 లక్షల గిరిజన ప్రజానీకంలో 30 లక్షల మంది ప్రజానీకం, ఏజెన్సీ ప్రాంతాలలో వుండే 25 లక్షల మంది ప్రజానీకం మైదాన ప్రాంత గిరిజనులుగా గుర్తించబడ్డారు. శ్రమైక జీవన సౌందర్యంతో ముడిపడిన గిరిజన ప్రాంతాలు ఈ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తోరణాలుగా నిలిచాయన్న విషయాన్ని ఈ సందర్భముగా తెలియజేస్తున్నాను.

అందాలు విరజిమ్మే అరకు, అందాలతో కనువిందు చేసే పాపికొండలు, భద్రాచలం, సాంప్రదాయక సాంస్కృతిక కేంద్రాలుగా విరజిల్లే సమ్మక్క, సారక్క జాతరలు, చదువుల సరస్వతిగా పేరుగాంచిన బాసర, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కాఫీని అందిస్తున్న అనంతగిరి, పాడేరు ఏరియాలు, జాతీయోద్యమ శిఖరాలుగా మన రాష్ట్రంలో మిగిలిపోయిన రంపచోడవరం ప్రాంతాలు, నాణ్యమైన పంటలను అందిస్తున్న జంగారెడ్డి గూడెం, పార్వతీపురం, అపారమైన నదులు పుష్కలంగా వున్న ఖనిజ సంపద, విస్తారంగా వున్న అడవులు, ఈ రాష్ట్రంలో వున్న మన్య ప్రాంతానికి సంబంధించిన గిరిజన ప్రజానీకం ఈ రాష్ట్రంలో వున్నారని ఈ సందర్భముగా తెలియజేస్తున్నాను.

సమ సమాజంలో ఏమి జరుగుతుందో తెలియక, నాగరికతకు ఆమడ దూరంలో వున్న ఈ గిరిజన ప్రజానీకం ఈ రోజు సర్వ శక్తులూ ఒడ్డి ఈ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి వాళ్ల వంతు కర్తవ్యాన్ని వాళ్లు నిర్వహిస్తున్నారని తెలియజేస్తున్నాను. అలాంటి గిరిజన

ప్రజానీకానికి సంబంధించిన బడ్జెట్‌లో కూడా గత ప్రభుత్వాలు తీవ్రమైనటువంటి అన్యాయానికి గురి చేశారనే విషయాన్ని ఈ సందర్భముగా తెలియజేస్తున్నాను.

1995-96లో గిరిజన సంక్షేమం కోసం కేటాయించిన బడ్జెట్ 170.88 కోట్ల రూపాయలు కాగా, ఖర్చు పెట్టింది 139.79 కోట్లు మాత్రమే. 1996-97లో 190-09 కోట్ల రూపాయలు కేటాయిస్తే ఖర్చు పెట్టింది కేవలం 163.41 కోట్లు. 1997-98లో 233.34 కోట్ల రూపాయలు కేటాయిస్తే ఖర్చు పెట్టింది 207.41 కోట్లు. 1998-99లో 240.97 కోట్ల రూపాయలు కేటాయిస్తే ఖర్చు పెట్టింది 248.12 కోట్లు. 1999-2000లో 274.79 కోట్ల రూపాయలు కేటాయిస్తే కేవలం 189.6 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. అదే విధంగా 2000-01లో 412-70 కోట్ల రూపాయలు కేటాయించగా 292.88 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. 2001-02లో 320.88 కోట్ల రూపాయలు కేటాయిస్తే 2003-04 433 కోట్ల రూపాయలు కేటాయించారు. ఈ బడ్జెట్‌లో అనగా 2004-05 సంవత్సరంలో 533.50 కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించారని ఇక్కడ స్పష్టంగా చెబుతున్నాను. గత పది సంవత్సరాలలో గిరిజనాభివృద్ధి బ్రహ్మాండముగా చేస్తామంటూ 37 శాతం బడ్జెట్‌ను కేటాయించిన గత ప్రభుత్వం ఆ నిధులను వేరే విధంగా డైవర్ట్ చేశారంటే ఆ ప్రభుత్వానికి గిరిజనాభివృద్ధి పట్ల గల చిత్తశుద్ధి ఏమిటో, కమిట్‌మెంట్ ఏమిటో ఈ రాష్ట్ర ప్రజానీకం గుర్తించాలని తెలియజేస్తున్నాను. ఇప్పుడు చెప్పిన కొన్ని పాయింట్స్‌లో ఇది చాలా ముఖ్యం.

సా.5.30

గిరిజనాభివృద్ధికి గత ప్రభుత్వాలు ఏమి చేశాయి? ఈనాడు ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో రాష్ట్రంలో ఉన్నటువంటి 55 లక్షల మంది గిరిజన ప్రజానీకాన్ని అభివృదిపథంలోకి తీసుకురావాడానికి ప్రయత్నిస్తున్నాయని మీ ద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి అమాయిక గిరిజన ప్రజానీకం అటవీ ఉత్పత్తులను ఆధారంగా చేసుకోని జీవనం కొనసాగిస్తున్నారు. దళారీ వ్యవస్థ నుండి వాళ్లను విముక్తి చేయడానికి ప్రయత్నించాలని కోరుతున్నాను. అడవుల్లో, కొండల్లో ఉన్నటువంటి గిరిజన ప్రజానీకం, వాళ్లు ఏరుకొచ్చిన సంపదను మధ్యదళారి వ్యవస్థలు దోచుకోకుండా, కష్టపడి తెచ్చుకున్న ఫలసాయాన్ని ఆ గిరిజనులకే అందించాలని ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం జి.సి.సిని ఏర్పాటుచేసింది. గిరిజన ఫలసాయన్ని దోపిడీ వ్యవస్థకు గురికాకుడదని, దళారి వ్యవస్థకు గురికాకుడదని జి.సి.సిని ఏర్పాటు చేసింది. అలాంటి మంచి ఉద్దేశ్యంతో ఏర్పాటుచేసిన ఆ సంస్థ నిర్వీర్యం అయ్యింది. గత ప్రభుత్వంలో ఈ సంస్థ పూర్తిగా నాశనమైందని తెలియజేస్తున్నాను. ఏజెన్సీ ప్రాంతాలలోని చింతపండు, తేన, కరక్కాయలు, జిగురు, అడ్డాకుల మీద వచ్చే వందల వేల కోట్ల రూపాయలు దళారి వ్యవస్థకు గురి కాకుండా అడ్డుకోవాలనే ప్రయత్నంలో గత ప్రభుత్వం విఫలం చెందిందని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. గత ప్రభుత్వంలో గిరిజన ప్రాంతాల ద్వారా సేకరించిన చింత పండును కే.జికి కేవలం మూడు నుండి అయిదు రూపాయలకు మధ్యదళారీలు కొనుగోలు చేసి, ప్లాస్టిక్ కవర్ వేసి, జి.సి.సి ముద్ర వేసి దానిని మార్కెట్‌లో ముప్పై రూపాయలకు అమ్మిన సంధర్బాలు ఉన్నాయి. అదే విధంగా తేనేను గిరిజన ప్రాంతాలలో 10 నుండి 15 రూపాయలకు కొని మార్కెట్‌లో డెబ్బై నుండి ఎనభై రూపాయలకు అమ్మారు. అడ్డాకులు రెండు లేక మూడు రూపాయలకు కొని మార్కెట్‌లలో 20,30 రూపాయలకు అమ్మారు. ఈ విధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి ముప్పై లక్షల మంది గిరిజన ప్రజానీకం యొక్క శ్రమని పూర్తిగా దోచుకున్నారు. అటవీ ఫలసాయానికి సరైన ధర ఇవ్వాలనే సదుద్దేశంతో ఈ జి.సి.సిని ఏర్పాటు చేసారు. కాని, దానిని పూర్తిగా నిర్వీర్యం చేశారు. అదే విధంగా కమ్యూనిటీ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో ప్రపంచ బ్యాంకు నిధులు వ్యవసాయ నిధుల క్రింద వన సంరక్షణ సమితులకు 650 కోట్లరూపాయలను గత 5 సంవత్సరాలలో ఖర్చు పెట్టడం జరిగింది. వనసంరక్షణ సమితుల ద్వారా అటవీ ప్రాంతాలలో మొక్కలను విస్తారంగా నాటడం, చెక్ డ్యామ్‌లు వేయడం దీని ప్రధాన ఉద్దేశ్యం. మొత్తం 650 కోట్లు ఖర్చు పెట్టారు కాని ఏజెన్సీ ప్రాంతంలో ఒక మొక్క కూడా కనబడదు, ఒక్క చెక్ డ్యామ్ కూడా కనబడదు. సాయిల్ కన్‌జర్వేషన్ డిపార్ట్‌మెంట్ ఎంత నిర్వీర్యం అయ్యిందో దీనిని బట్టి అర్థం అవుతుంది. అరకు వ్యాలిలో సాయిల్ కన్‌జర్వేషన్ డిపార్ట్‌మెంట్ ఉంది, అక్కడ ఒక అసిస్టెంట్

డైరెక్టర్, 2 అగ్రికల్చర్ ఆఫీసర్స్ ఉంటారు. గత సంవత్సరం మే నెలకు ముందు ఒక ఆఫీసరు డెప్యుటేషన్ మీద అసిస్టెంట్ డైరక్టర్ అఫ్ సాయిల్ కన్‌జర్వేషన్‌కి వచ్చారు. అతనికి డెప్యుటషన్ పీరియెడ్ అయిపోయింది. డెప్యుటేషన్ ఇవ్వాలంటే ఫారెస్ట్ మినిస్టర్ గారి సంతకం ఉండాలి. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన ఛీఫ్ కన్‌జర్వేటర్ సైన్ చెయ్యాలి. ఆ తరువాత కమీషనర్ అఫ్ అగ్రికల్చర్ అతనికి అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఇవ్వాలి. ఫారెస్ట్ మినిస్టర్‌కి సంబంధం లేకుండా, ఛీఫ్ ఫారెస్ట్ ఆఫీసర్‌కి సంబంధం లేకుండా, ఎవరికీ సంబంధం లేకుండా డైరెక్ట్‌గా అతనికి డెప్యుటేషన్‌ని రెనివల్ చేస్తూ కమీషనర్ అఫ్ అగ్రికల్చర్ ఆర్డర్స్ ఇశ్యూ చేసారంటే ఎన్ని లక్షల రూపాయలు చేతులు మారకపోతే ఈ పరిస్థితి వస్తుందో అర్థం చేసుకోవాలి. గత పది సంవత్సరాల నుండి అక్కడ జరుగుతున్నటువంటి అక్రమాలను, అన్యాయాలను బయటకి తీసుకొద్దామని ఎంత ప్రయత్నించినా కూడా ఒక్క అధికారి కూడా సహకరించలేదు. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ నిధులు అధికార యంత్రాంగంలో మ్రుగ్గిపోయి ఏ విధంగా దుర్వినియోగం అవుతున్నాయో అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజానీకాన్ని బాగుచేయాలని, అక్కడ ఉన్నటువంట పరిస్థితులను చక్కదిద్దాలని రాష్ట్రంలో 8 లక్షల హెక్టార్లలో వ్యవసాయం చేసుకొని వాళ్ల బ్రతుకులు బాగుచెయ్యాలని ఐ.టి.డి.ఎ వ్యవస్థలను ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఐ.టి.డి.ఎలు 1976లో బ్రహ్మాండమైన సదుద్దేశంతో ఏర్పాటుచేయబడిన ఒక ఏజెన్సీ ప్రాంతానికి సంబంధించిన సంస్థ. గత ప్రభుత్వ హయాంలో ఈ సంస్థ అధ్వాన స్థితికి చేరుకుంది. ఈ తొమ్మిది ఐ.టి.డి.ఎల సంగతి ముప్ఫై లక్షల మంది గిరిజన ప్రజానీకాన్ని అడిగితే చెబుతారు. ఐ.టి.డి.ఎ అంటే ఎవరికీ సదభిప్రాయం లేదు. ముఖ్యంగా ఇంజనీరింగ్ విభాగం వారికి. ఎవరైనా ఏజెన్సీ ప్రాంతానికి ట్రాన్స్‌ఫర్ చేస్తామంటే అది ఒక పనిష్‌మెంట్‌గా భావిస్తారు. కాని ఏజెన్సీ ప్రాంతానికి, ఐ.టి.డి.ఎ ప్రాంతానికి ఇంజనీర్‌గా వెళ్లాలంటే లక్షలాది రూపాయలు చేతులు మారితే తప్ప అక్కడికి ఇంజనీరుగా వెళ్లనటువంటి ఒక వ్యవస్థను గత ప్రభుత్వం తయారు చేసింది. ఫైళ్లు బయటకు తీస్తే అన్ని విషయాలు తెలుస్తాయి. చాలా మంది ఇంజనీర్లను సస్పెండ్ చేయడం జరిగింది. యాభై లక్షలు ఒక చెక్ డ్యామ్‌కి కేటాయిస్తే కనీసం 5 లక్షలు కూడా ఖర్చు పెట్టలేదు. ఈ విధంగా ఒక రకమైన వ్యవస్థను గత ప్రభుత్వం తయారుచేసింది. దానికి వారే నైతిక బాధ్యత వహించాలి. గిరిజనుల జీవితాలను బాగుచేయడానికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నాం అంటున్నారు, వారి జీతాలలో వెలుగును నింపుతామంటున్నారు. నిజంగా వారికి ఈ డబ్బు అందుతుందా అని అడుగుతున్నాను. గిరిజన ప్రజానీకానికి అందవలసిన డబ్బు నిజంగా వారికి అందితే బ్రహ్మాండమైన ఆర్థికాభివృద్ధిని సాధించేవాళ్లు. వారి బ్రతుకులు నేడు బ్రహ్మాండంగా ఉండేవి. కనీసం పది శాతం నిధులు కూడా వాళ్లకు అందడం లేదు.

సా.5.40

అధ్యక్షా, గిరిజనుల ఆరోగ్య విషయానికొస్తే, అసలు ఏజెన్సీ ప్రాంతంలో వారు ఏ విధంగా ఉన్నారో తెలుసుకోవాలంటే ఒకసారి అక్కడికి వెళ్లి చూడాలి. హాస్యాస్పదంగా మాట్లాడుకునే మాటలు కావివి. విశాఖపట్నంలోని ఏజెన్సీ ప్రాంతంలో చాలా మంది విష జ్వరాలకు, మలేరియా జ్వరాలకు పాల్పడుతున్నారు. దీనికి ప్రధాన కారణాలేమిటని గత ప్రభుత్వం సర్వే చేస్తే, పోషాకాహారం లోపం వల్ల వారు వ్యాధులకు గురవుతున్నారని సర్వేలో వెల్లడి అయ్యింది. కాబట్టి, పోషకాహారం అందించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని మనవి చేస్తున్నాను. చాలా సీరియస్‌గా ఈ విషయాన్ని ఆలోచించాలని మనవి చేస్తున్నాను. అక్కడ ఆకలిచావులతో ప్రజానీకం చచ్చిపోతున్నారు. బయటి ప్రపంచంలో ఒక ఆత్మహత్య జరిగితే బ్రహ్మాండంగా పత్రికలో వస్తుంది. కాని ఏజెన్సీ ప్రాంతంలో ఎవరైనా చనిపోతే మాత్రం బయటి ప్రపంచానికి తెలియదు. అన్ని రంగాలలో ఈ గిరిజన ప్రజానీకాన్ని బాగుచేయాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉందని మనవిచేస్తున్నాను. గిరిజన ప్రజానీకాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని మనవిచేస్తున్నాను. గత ప్రభుత్వంలో ఇవన్నీ ఘోరంగా ఉన్నాయి. ఎడ్యుకేషన్ విషయానికొస్తే, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఘోరమైనటువంటి పరిస్థితులున్నాయి. మారుమూల ప్రాంతాలలో సరైన రోడ్లు లేవు. వారి కుటుంబాలు నివసించడానికి సరైన ప్రాథమికావసరాలు లేవు. తినడానికి తిండి దొరకదు, అలాంటి పరిస్థితులలో ఒక టీచర్ పనిచేయాలంటే ఎంత కష్టమో ఆలోచించాలి. అందుకోసం గత ప్రభుత్వం స్థానికంగా చదువుకున్న విద్యార్థులను టీచర్లుగా నియమించి తద్వారా ప్రాథమిక విద్యను అందించే ఆలోచన చేసినా కూడా అది సఫలీకృతం కాలేదు. వందలాది స్కూళ్లలో ఇప్పటికీ

టీచర్లు లేరు. కొన్ని వందల సార్లు ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాలు, ప్రజా వేదికలు ఎన్ని విజ్ఞప్తులు చేసినా కూడా ఏజెన్సీ ప్రాంతం నిర్వీర్యం అయ్యింది. ఈ ఘనత గత ప్రభుత్వానికి దక్కుతుంది. గత సంవత్సరం మైదాన ప్రాంతాలలో ఉన్నటువంటి సంచార దళిత గిరిజనుల కోసం ఒక ప్రత్యేక ఐ.టి.డి.ఎను నియమించడం జరిగింది. ఈ సభలేనే గతంలో దానిపై చర్చ కూడా జరిగింది. గిరిజన ప్రజానీకం కోసం ఏర్పాటు చేసిన కోట్లాది రూపాయల డబ్బు దుర్వినియోగం అయ్యిందనే విషయాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఐ.టి.డి.ఎ ప్రాంతాలలోని వారికి పలకలు కొని రికార్డులలో చూపించారు. పుస్తకాలు, కంప్యూటర్లు కొన్నట్లు రికార్డులలో చూపించారు తప్ప ఏ ఒక్క పిల్లవాడికి కూడా ఒక్క పలక గాని, కంప్యూటర్ గాని, పుస్తకం కాని ఇవ్వలేదు. ఈ విషయంపై గతంలో కూడా చర్చ జరిగింది. రాష్ట్రంలో ఐ.టి.డి.ఎని ఏ సదుద్దేశంతో పెట్టారో దానిని విస్మరించి, ఐ.టి.డి.ఎని నిర్వీర్యం చేసి నిధులను దుర్వినియోగం చేసిన ఘనత గత ప్రభుత్వానికే దుక్కుతుంది. అన్నింటికి సారాంశం ఏమిటంటే, గిరిజన ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రజానీకం మొతం కూడా అన్నం కావాలని అడిగితే ఆన్ లైన్ల ద్వారా ఐ.టి.డి.ఎలను అనుసంధానం చేసి వారి జీవితాలు బాగుచేస్తామని గత ప్రభుత్వ ముఖ్యమంత్రి గారు అన్నారు, దానిని విస్మరించారు. గిరిజన ప్రజానీకం వారి బ్రతుకులు వారు బ్రతకాలంటే కనీసం ఇప్పటికైనా వారు తింటున్నటువంటి తిండిని, వారు త్రాగేటువంటి నీటిని కలుషితం కాకుండా ఉండాలంటే వన్ అఫ్ సెవెంటీ యాక్ట్ని అమలు చేయవలసిన బాధ్యత గత ప్రభుత్వానికి ఉంది కాని గత ప్రభుత్వం దానిని విస్మరించింది. వన్ అఫ్ సెవెంటీ యాక్ట్ని సవరించాలని ప్రయత్నించడానికి ఇదే చట్ట సభలో కాంగ్రెస్ పార్టీ, వామపక్షాలు రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజాసంఘాలు ప్రయత్నించి విరమించుకున్న సంధర్భాన్ని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో ఉన్నటువంటి గిరిజన ప్రాంతాలలో వన్ అఫ్ సెవంటీ యాక్ట్ని సవరించకపోతే కనీసం తినడానికి తిండి, త్రాగడానికి నీళ్లు కూడా దొరకవు. కాబట్టి అలాంటి చట్టాలను పరిరక్షించి గిరిజనులైనటువంటి వారికి స్వేచ్ఛాపూరిత వాతావరణంలో బ్రతకడానికి అన్ని అవకాశాలను కల్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మనవి చేస్తున్నాను. దానికి కట్టుబడి ఉంటామని ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ప్రకటించినందుకు సంతోషాన్ని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ముప్పై లక్షల మంది గిరిజన ప్రజానీకం ఏజెన్సీ ప్రాంతంలో ఉంటే 25 లక్షల మంది మైదాన ప్రాంతంలో ఉన్నారు. మైదాన ప్రాంతంలో ఉన్నటువంటి 20 లక్షల ప్రజానీకానికి తినడానికి తిండి లేక, త్రాగడానికి నీరు లేక, ఉండడానికి ఇల్లు లేక సంచార జాతులుగా జీవనం కొనసాగిస్తున్న విషయాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ట్రైబల్ సబ్ ప్లాన్ క్రింద వారికి నిధలు కేటాయిస్తున్నారు కాని ఆ నిధులలో రూపాయి కూడా వారికి ఖర్చుపెట్టలేని పరిస్థితి ఉంది. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి ఆ ప్రజానీకాన్ని మైదాన ప్రాంతంలో ఉన్న 25 లక్షల మందిని అభివృద్ధిపథంలోకి తీసుకురావాడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చాలా చిత్తశుద్ధితో ఉందనే విషయాన్ని గుర్తుచేస్తున్నాను. బడ్జెట్లో కేటాయించిన నిధులు రు.544 కోట్లున్నాయి. రాష్ట్రంలో ఉన్నటువంటి 50 లక్షల మంది గిరిజన ప్రజానీకానికి అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి ముఖ్యంగా ఆర్థిక స్వావలంభన, సామాజికాభివృద్ధికి, విద్యాభివృద్ధికి ఖర్చుపెట్టి గిరిజన ప్రజానీకాన్ని బాగుచెయ్యలని, వారిని ముందుకు తీసుకెళ్లాలనే కృతనిశ్చయంతో బడ్జెట్లో చక్కని కేటాయింపు చేసినటువంటి ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. సామాజిక అసమానతలతో, ఆర్థిక అసమానతలతో రాజకీయ అసమానతలతో ఈ ప్రజానీకం ఉన్నారు. సమసమాజంలో ఈ ప్రజానీకాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలి. అందుకే, ఈ అణగారిన ప్రజానీకాన్ని కాపాడాలని, వారి హక్కులను రక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అన్ని విధాలా వారిని కాపాడాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నందుకు రాజశేఖర రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వారి బడ్జెట్లో ఉన్న క్లారిటీని, వారి భావనలో ఉన్నటువంటి ప్యూరిటీని, వారి సిన్సియారిటీని అభినందిస్తు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ ఎస్. బాపు రావు(బోథ్): అధ్యక్షా, నాకు మొట్టమొదటి సారి అవకాశం ఇచ్చినందుకు తమకు నేను కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ముఖ్యంగా నేను, గిరిజనుల సమస్యలను సభ దృష్టికి తేవాలనుకుంటున్నాను. ఈనాడు గిరిజనులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. గిరిజనులు కొండ ప్రాంతాలలో నివసిస్తూ అనేక సమస్యలతో జీవనం

కొనసాగిస్తున్నారు.  గిరిజనుల కోసం ప్రభుత్వాలు అనేక కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నా, వారి పరిస్థితి మాత్రం చాలా వెనుకబడి ఉంది.
సా 5.50

ముఖ్యంగా రాజ్యాంగంలో ఏదైతే గిరిజనుల కోసం చట్టం పొందుపరిచారో వాటిని ప్రభుత్వం తప్పనిసరిగా అమలు చేస్తేనే గిరిజనులు అభివృద్ధి చెందుతారు.  ఒక మనిషిగాని, పశువు గాని, జంతువులు కానీ జీవించడానికి కనీస అవసరాలు ఎంత అవసరమో అలాగే గిరిజనులు జీవించడానికి యాక్ట్ 1/70 అవసరం.  గత ప్రభుత్వం 1/70 చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయలేదు కాబట్టి ఈ ప్రభుత్వం అయినా ఆ చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.  1/70 చట్టం ప్రకారం గిరిజన భూములు గిరిజనేతరులు కొనకూడదు అని ఉంది.  అటువంటి ఆ చట్టం ఎక్కడా అమలు కావడం లేదు.  గత ప్రభుత్వం ఈ చట్టాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది.  కొనడం వరకే ప్రభుత్వాలు చూస్తున్నాయి.  ఈ చట్టంలో అనేక లొసుగులు ఉన్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజన భూములు గిరిజనేతరులకు పోయే ప్రమాదం ఉంది కాబట్టి, దానం, గిఫ్ట్, లీజు అనే పద్ధతి ప్రకారం కూడా ఇతరుల చేతులలోకి పోతున్నాయి కాబట్టి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి తప్పని సరిగా 1/70 చట్టాన్ని కాపాడవలసిన అవసరం ఉంది.

మన రాష్ట్రంలో ఖమ్మం, ఆదిలాబాదు, వరంగల్ జిల్లాల్లో ఎక్కువగా ఇవి జరుగుతున్నాయి.  నా నియోజక వర్గం బోత్ లో ఇచ్చర అనే గ్రామంలో 1/70 చట్టాన్ని అడ్డం పెట్టుకుని తెలుగు దేశం పార్టీ సభ్యుడు నగేష్ రు.3 కోట్ల ను సంపాదించడం జరిగింది.  అనేక మంది చట్టం పేరు చెప్పి డబ్బులు సంపాదిస్తున్నారు.  గిరిజనులకు ఈ చట్టం గుండెకాయలాంటిది. దీనిని కాపాడవలసిన అవసరం ఉంది.  1975 లో మండల రెవిన్యూ అధికారులకు లీజు, దానము, బదలాయింపులు చేయడానికి అధికారాలు జారీ చేయడం జరిగింది. ప్రభుత్వం ఇటువంటి వాటి జోలికి పోలేదు.  లీజు, దానము మరియు బదలాయింపుల వాటి మీద తప్పని సరిగా ప్రభుత్వం చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.  ఎందుకంటే ఒకవేళ ప్రభుత్వం ఈ సమస్య మీద చర్య తీసుకోని యెడల గిరిజనులు మళ్లీ అడవులకు పోతారు.  ఇప్పటికే గిరిజనులు అడవులు కొట్టి పోడు వ్యయసాయం చేసుకుంటున్నారు.  ప్రభుత్వం ఈ చట్టాన్ని కాపాడకపోతే గిరిజనులు మళ్లీ పోడు వ్యవసాయం చేసుకుంటారు కాబట్టి, ఈ పోడు వ్యవసాయం వల్ల వాతావరణ కాలుష్యం ఏర్పడుతుంది.  పకడ్‌బందీగా చట్టంతోబాటు అడవులను కాపాడవలసిన అవసరం ప్రభుత్వం పైన ఉంది.  అడవులను వాతావరణ కాలుష్యం నుంచి కాపాడవలసిన అవసరం ఉంది.  గిరిజనులు అడవులలో పోడు వ్యవసాయం చేసుకుంటున్న వారికి 1980 లో కేంద్ర ప్రభుత్వం పట్టాలు ఇస్తామని ఆర్డర్స్ జారీ చేయడం జరిగింది.  కానీ పోడు వ్యవసాయ భూములకు పట్టాలు ఇవ్వలేదు.  1998 లో యాక్ట్ నెం.7 /షెడ్యూలు తెగలు లో గ్రామ సభలకు కొన్ని అధికారాలు ఇవ్వడం జరిగింది.  ఈ అధికారాల వల్ల గ్రామ సభలకు అటవీ ఫలసాయాన్ని కొనడానికి అధికారాలు ఇచ్చారు.  గ్రామ సభల పరిధిలో విప్పపువ్వు, చింతపండు మొదలైన అటవీ ఫలసాయాన్ని తీసుకోవడానికి అవకాశం ఉంది.  అదే విధంగా జిసిసి ద్వారా బీడీ ఆకులు కొనాలి.

విద్య గిరిజనులకు చాలా దూరంగా ఉంది అంటున్నారు.  విద్య గురించి ప్రభుత్వం ఇప్పటికే నాలుగు రకాలుగా చేస్తున్నది. ఆదిలాబాదు జిల్లాలో అని కాకుండా రాష్ట్రంలో కూడా జివికె అనే ప్రాథమిక పాఠశాలలను విద్య కోసం ఏర్పాటు చేయడం జరిగింది. వీటిలో అనేకమంది విద్యార్థులు చదువుకుంటున్నారు.  ఆశ్రమ పాఠశాలల్లో, గురుకుల పాఠశాలల్లో హాస్టల్ వసతి కల్పిస్తున్నారు. కానీ గిరిజన విద్యార్థులకు చదువుకోవడానికి సరిపోయినన్ని సీట్లు దొరకడం లేదు.  గిరిజనులు ఎవరైతే చదువుకోవాలనుకుంటున్నారో వారికి ప్రభుత్వం తప్పని సరిగా అవకాశం కల్పించాలని కోరుతున్నాను.  1987 లో జి.వి.కె స్కూల్స్‌లో కంట్రాక్టు ఉపాధ్యాయులను నియమించడం జరిగింది.  వీరి పరిస్థితి చాలా ఘోరంగా ఉంది.  జి.వి.కె టీచర్లకు అప్పుడు 1010 బేసిక్‌లో ఇచ్చారు.  గత ప్రభుత్వం ఆలోచించి వీరికి ఎందుకు ఇచ్చారంటే నక్సల్స్ ప్రభావం రాష్ట్రంలో ఎక్కువగా

ఉంది, అందుచేత గిరిజనులను ఆదుకోవాలని వీరంతా నక్సల్స్‌లో కలుస్తారని 3 వేల మందిని ఆ పోస్టులలో భర్తీ చేశారు. ఇప్పటి వరకు వారికి జీతాలు ఇవ్వలేదు. కాబట్టి జి.వి.కె టీచర్లకు ప్రభుత్వం తప్పని సరిగా ట్రెజరీస్ ద్వారా ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఆదిలాబాదు జిల్లాలో ఆశ్రమ పాఠశాలల్లో తాగడానికి నీళ్లు లేవు. ఆశ్రమ పాఠశాలల్లో తప్పని సరిగా అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను. అదే విధంగా గిరిజనులు 10 వ తరగతి వరకే హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్నారు. 10 వ తరగతి తరువాత ఇంటర్మీడియెట్‌లో ఉత్తీర్ణతా శాతం తగ్గుతోంది. దీనికి కారణం 10 వ తరగతి వరకు హాస్టల్ వసతి ఉండి ఆ తరువాత ఇంటర్మీడియెట్‌లో ఆశ్రమ వసతి లేక, అమాయకులు, బీద వారు బయట ఉండవలసి వస్తున్నది. ఇంటర్మీడియెట్‌లో కూడా చదువుకోవాలని ఆశక్తి ఉన్న గిరిజన విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించి ఆదుకోవలసిన అవసరం ఉంది.

గిరిజన ప్రాంతాలలో అనేకమంది వర్షాకాలంలో అతి సార వ్యాధికి, సీతా కాలం విషజ్వరాలకు, ఎండా కాలం వస్తే ఎండదెబ్బలు సోకి అనేక వ్యాధులకు గురయ్యి చనిపోతున్నారు. కాబట్టి ప్రభుత్వం తప్పని సరిగా గిరిజనులను అన్ని విధాలుగా ఆదుకోవలసిన అవసరం ఉందని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సా.6.00

శ్రీమతి బి. శారారాణి(పర్కాల): అధ్యక్షా, ఈనాడు మహిళా సంక్షేమం మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. స్త్రీ బాగుంటేనే కుటుంబం బాగుంటుంది. కుటుంబం బాగుంటేనే గ్రామం బాగుంటుంది. గ్రామం బాగుంటేనే దేశం బాగుంటుందని మన పెద్దలు పండిట్ నెహ్రూ అన్నారు. మరి ఈనాడు స్త్రీ బాగుందా అంటే చాలా వరకూ బాగా లేదనే చెప్పవచ్చును. దళిత, బలహీనవర్గాలకు చెందిన కుటుంబాల్లో స్త్రీలు, పిల్లలు నేక కష్టాలు పడుతున్నారు. నూటికి 70 శాతం పైగా వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలున్నాయి. గ్రామాల్లో సాగునీటి వసతి లేక, భూగర్భ జలాలు అడుగంటి వ్యవసాయ పనులు లబించడం లేదు. పనులు దొరకక లక్షలాది మంది నిరుపేదలు పస్తులు వుంటున్నారు. పిల్లలకు కనీసం తిండి పెట్టలేని దుస్థితి దాపురించింది. ఇక పౌష్టికాహారం లోపం వలన స్త్రీలు, పిల్లలు రోగాల పాలవుతున్నారు. పనుల కోసం దూర ప్రాంతాలకు వలస పోతున్నారు. దూర ప్రాంతాలకు ఎదిగిన కొడుకులు వలసపోగా ఇంటి వద్ద వృద్ధులైన స్త్రీలు కష్టనష్టాలు పడుతున్నారు. వారికి తిండి, తిప్పలు దొరకక పస్తులుంటూ ఆఖరికి పసిపిల్లలు ఆకలితో అలమటిస్తూ పల్లెల్లో ఆకలితో చనిపోతున్నారు. వీరి ఆకలి తీర్చే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. గ్రామాల్లో ముఖ్యంగా కరువు పీడిత గ్రామాల్లో ఆకలితో బాధపడుతున్న స్త్రీలు, పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా తిండి పెట్టాలి. లేదా వారికి ఉచితంగా బియ్యం, కొంత డబ్బు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. గత ప్రభుత్వ హయాంలో అమలు జరిపిన స్త్రీ , శిశు సంక్షేమ పథకాలను పునః పరిశీలించి మరింత అభివృద్ధికరమైన పథకాలను ప్రవేశపెట్టాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తెలంగాణాలో ఫ్లోరోసిస్‌బారిన పడిన గ్రామాలు 1,000కి పైగా ఉన్నాయి. ఈ గ్రామాల్లో ఫ్లోరోసిస్ విషపు నీరు త్రాగి వికలాంగులైన స్త్రీలు, పిల్లలకు అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఈ గ్రామాల కోసం ఒక ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలి. ఈ గ్రామాల్లో ఫ్లోరోసిస్ బారినపడిన స్త్రీల చేతులు, కాళ్లూ వంకర్లు అయ్యాయి. పనులు చేయలేని స్థితిలో వారున్నారు. అటువంటి స్త్రీలకు పెన్షన్ పథకాన్ని అమలుచేయాలని, వారంతా అలా చేస్తే ప్రభుత్వాన్ని మెచ్చుకుంటారని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. గ్రామీణ ప్రాంతాల్లో డ్వాక్రా గ్రూపులకు సంబంధించి మహిళలు పొదుపు చేసిన డబ్బును కొంత మార్జిన్ మనీగా స్వీకరిస్తూ కుటీర పరిశ్రమలను మార్కెటింగ్ అవకాశాలను కల్పించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తద్వారా స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం వస్తుంది. తద్వారా కుటుంబాన్ని అంటే భర్త సంపాదన తక్కువ ఉన్నా, అభివృద్ధి పథంలోకి నడపడానికి తోడ్పడి పిల్లల చదువుకు తోడై అభివృద్ధి పనులు చేసుకుంటుంది. ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన గ్రామాలలో స్త్రీల అక్షరాస్యతా శాతం చాలా తక్కువగా ఉంది. ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వీరిలో అక్షరాస్యతా శాతాన్ని పెంచాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అంతేకాక, గ్రామాల్లో దళిత కుటుంబాల్లో స్త్రీల అక్షరాస్యత శాతం తక్కువ. అందుకుగాను వీరిని విద్యావంతులుగా చేస్తూ, ఉపాధి కల్పించేవైపుగా పథకాలను రూపొందించాలి. కొన్ని గ్రామాల్లో అంగన్‌వాడి కేంద్రాలు లేవు. ప్రతి గ్రామంలో ఈ కేంద్రాలు వుండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సరైన వైద్యసదుపాయాలు, మందులు లభించడం లేదు. వీటిని అందుబాటులోకి తేవాలి. అంతేకాకుండా, ప్రతీ మండలానికి ఒక ప్రసూతి వైద్యశాలను ఏర్పరచాలి. ఎందుకంటే ఈ ప్రసూతి వైద్యశాలలు అందక చాలా మంది మహిళలు మృత్యువాత పడుతున్నారు. ప్రతీ మండలానికి ఒక ప్రసూతి వైద్యశాలను విధిగా ఏర్పాటు చేసి, అక్కడ మహిళా డాక్టరును నియమించాలి. వితంతువులైన వృద్ధ స్త్రీలందరికి విధిగాప్రతి నెలా పెన్షన్‌ను అందేలా చూడాలి . ఈ పెన్షన్ రు.75 ఉండింది. కొన్ని చోట్ల రు. 75 కూడా ఇవ్వడం లేదు. బ్రతకడానికి చాలా కష్టంగా ఉంది. దానిని రు.200లకు పెంచితే చాలా బాగుంటుంది. జిల్లా స్థాయిలో ప్రతీ నియోజక వర్గానికి కనీసం ఇద్దరు చొప్పున ఓల్డేజ్ హోంలను నెలకొల్పి ఏ ఆధారం లేని వృద్ధులకు భోజన, సదుపాయాలు కల్పించాలి. ఎందుకంటే ఏ గ్రామానికి వెళ్లినా, వృద్ధులు చాలా మంది ఉన్నారు. వారంతా ఆకలితో అలమటిస్తున్నారు. ఏ దిక్కూ లేదు. వీరికి ఆర్థిక సదుపాయం కల్పించి రెండు ఓల్డేజ్ హోంలను నెలకొల్పితే బాగుంటుంది. ఇదివరకు ఇస్తామన్నది ఇంప్లిమెంట్ చేస్తే బాగుంటుంది. గ్రామీణ ప్రాంతాల్లోని భూమిలేని వారికి సీలింగ్ భూములను పంపిణీ చేసేటప్పుడు స్త్రీల పేరన పట్టాలివ్వాలి. ఈ విధంగా ఇవ్వడం వలన ఆ భూములను ఆ మహిళలు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోగలుగుతారు. వివిధ వృత్తి పనుల్లో పాల్గొనే స్త్రీలకు ప్రత్యేక రుణ సదుపాయం కల్పించాలి. ముఖ్యంగా బర్రెలను, ఆవులను, గొర్రెలు, మేకలు తదితర వృత్తులలో ఎక్కువగా స్త్రీలు పాల్గొంటున్నారు. వీరికి స్వయం ఉపాధి పథకం క్రింద ప్రభుత్వ కార్పొరేషన్ల ద్వారా నేరుగా రుణసదుపాయం కల్పించాలి. గత ప్రభుత్వం స్త్రీల గురించి తరచుగా మాట్లాడేది మహిళల ఓట్లను ఆకర్షించడానికి మహిళా జన్మభూమి వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ, మభ్యపెట్టడానికి ప్రయత్నించింది. మండుతున్న ఎండల్లో, కురిసే వర్షంలో బడిపిల్లలను రోడ్డుపైకి తెచ్చి జన్మభూమి కార్యక్రమంలోకి దించి అనేక విధాలుగా బాధపెట్టింది. ఆచరణలో గత పదేళ్ల తెలుగుదేశం పాలనలో మహిళలు, పిల్లలు బాగుపడిందేమీ లేదు. మద్యపానంపై నిషేధాన్ని ఎత్తివేయడం వలన లక్షలాది కుటుంబాలు వీధిన పడినాయి. ఆర్థికంగా చితికిపోయి అప్పులపాలై చివరికి ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి ఏర్పడింది. తెలుగుదేశం పాలనలో కల్తీకల్లు ఏరులై పారింది. ఈ కల్తీ కల్లు త్రాగి ఎన్నో కుటుంబాల్లో పుస్తెలు తెగినాయి స్త్రీలు దిక్కులేని వారైనారు. పిల్లలు బడి మాని కూలీలుగా మారినారు. ప్రభుత్వ అండతో తెలుగుదేశం నాయకులు, ప్రజా ప్రతినిధులే ఈ కల్తీ కల్లును గ్రామ గ్రామానికి సప్లై చేసె కాంట్రాక్టర్లుగా అవతారం ఎత్తినారు. మహబూబ్‌నగర్ జిల్లా, గద్వాల నియోజకవర్గంలోని గట్టు మండలం, రాయపుర గ్రామంలోని ప్రతి ముగ్గురు యువతులలోఇద్దరు యువతులు ఈ కల్తీకల్లు వలన వితంతువులుగా మారినారు. ఈ గ్రామంలో కూలీపనికి పోతే విధిగా కల్తీకల్లు సీసా ఇవ్వడం ఆనవాయితీగా వస్తున్నది ఈ గ్రామాల్లో కల్తీకల్లు సప్లయి చేసింది గత ప్రభుత్వంలో ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించిన శాసనసభ్యుడేనని పత్రికలు ఘోషించాయి. మద్యపాన నిషేధాన్ని దశలవారీగా అమలు జరిపే విషయాన్ని పరిశీలించి వెంటనే చర్యలు ప్రారంభించవలసిందిగా ముఖ్యమంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను. త్రాగునీటి సమస్య గ్రామాల్లో తీవ్రంగా ఉంది. ఈ సమస్య వలన ప్రత్యక్షంగా బాధలను అనుభవిస్తున్నది ఎక్కువగా స్త్రీలే. రెండు మూడు కిలోమీటర్లు నడిచివెళ్లి నీళ్లు మోసుకు రావలసి వస్తున్నది. త్రాగునీటి సౌకర్యం లేని గ్రామాల్లో బావులు, బోర్లు ఎండిపోయిన గ్రామాల్లో తక్షణమే త్రాగునీటి సౌకర్యం కల్పించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గత 48 ఏళ్ల ఆంధ్రప్రదేశ్‌లో పల్లెల అభివృద్ధికి, వ్యవసాయ అభివృద్ధికి, కుటీర పరిశ్రమల, వ్యవసాయధారిత పరిశ్రమల అభివృద్ధికి సరైన దిశలో చర్యలు తీసుకోనందుకు పనుల్లేక పట్టణాలకు వలసలు పెరిగాయి ముఖ్యంగా జంగనగరాల్లో 1921లో మూడు లక్షల జనాభా ఉండాగా ప్రస్తుతం 70 లక్షలకు పెరిగింది. పల్లెల నుండి వచ్చే ప్రజలు సిటీలో కూలిలుగా పనిచేస్తున్నారు. గ్రామాల్లో సాగునీరు లేక 50, 60 ఎకరాల ఆసామి ఇక్కడ అడ్డా కూలీగా మారాడు. ఈ జనంతో సిటీలో మురికివాడలు, బస్తీల సంఖ్య 1,000 దాటింది. వలస వచ్చిన స్త్రీలు, పిల్లల కష్టాలు చెప్పనలవి కాదు. అడ్డా కూలీలుగా పనిచేసే స్త్రీలను కూలీ పనుల పేరుతో తీసుకెళ్లి మాయం చేసిన సంఘటనలు చాలాఉన్నాయి

**సా.6.10**

మరి ఇంతవరకు వారు చనిపోయారో, లేదా ఎక్కడైనా వెళ్లారో  తెలియదు.  పోలీసు స్టేషన్‌లో కంప్లయింట్ ఇచ్చినా దాని మీద ఇంతవరకు చర్యలు తీసుకున్న పాపాన పోలేదు.

మురికి వాడల్లో, అపరిశుభ్ర వాతావరణంలో నివసించే ఈ వలస కూలీల జీవితాలు బాధాకరం.  తెలుగుదేశం ప్రభుత్వం ఈ మురికి వాడల్లో  నివసించే స్త్రీలు, పిల్లలను గత పదేళ్లుగా పట్టించుకోలేదు.  వీరి కోసం ప్రత్యేక  స్త్రీ శిశు సంక్షేమ పథకాలను రూపొందించాలి.  వరంగల్, నిజామాబాద్, హైదరాబాద్ నగరాల్లో లక్షలాది మంది మహిళలు బీడీ పరిశ్రమల్లో పనిచేస్తున్నారు.  ఈ రంగంలో పనిచేసే స్త్రీలు క్షయ, క్యాన్సర్ వంటి రోగాలకు గురవుతున్నారు.  ఈ స్త్రీల ఆరోగ్యం గురించి ప్రభుత్వం పట్టించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

చేనేత రంగంలో పనిచేసే మహిళలు ఉపాధి కోల్పోయి ఆకలి చావులకు గురవుతున్నారు.  వారి ఉపాధి కోసం ప్రత్యేక పెన్షన్ పథకం ఏర్పాటు చేస్తే బాగుంటుందని నేను ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

అలాగే లంబాడీ తండాల్లో  దుర్భరమైన దారిద్ర్యం వలన తల్లులు, పసి పిల్లలను అమ్ముకుంటున్నారు.  ఈ దుష్ట సాంప్రదాయం తెలుగుదేశం పాలనలోనే మొదలైంది.   తండాల్లోని స్త్రీలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలి.  వారి ఆర్థిక అభ్యున్నతికి తగిన పథకాలు రూపొందించవలసిన అవసరం ఎంతైనా ఉందని నేను ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

ఇక పట్టణాల విషయానికి వస్తే,  మహిళను విలాస వస్తువుగా , ఆటబొమ్మగా పరిగణించే సంస్కృతి రోజు రోజుకు పెరుగుతున్నది.   అర్థరాత్రివరకు బార్లు, రెస్టారెంట్లలో అర్థనగ్న  నృత్యాలు కొనసాగుతున్నవి.  సినిమాల్లో అసభ్య సన్నివేశాలు పెరుగుతున్నాయి.   ఈ దృశ్యాలు చూసిన యువకుల్లో చెడు సంస్కృతి పెరిగి, స్త్రీల పైన అత్యాచారాలకు, వేధింపులకు పాల్పడుతున్నారు.  రీసెంట్‌గా శ్రీలక్ష్మి కేసు విషయమే అందుకు నిదర్శనం .  ఆ అమ్మాయి పోలీసు స్టేషన్‌కు వెళ్లి అంతకు ముందు కంప్లయింట్ చేసినా పట్టించుకోలేదు.  ఒక మహిళ పోలీసు స్టేషన్‌కు వచ్చిదంటే అయ్యో, ఆమెకు ఏమి కష్టం వచ్చిందో అనే అవగాహన లేకుండా నిర్లక్ష్యం వహించడం బాధాకరం .  సాధారణంగా మహిళలు పోలీసు స్టేషన్‌కు వెళ్లడానికి జంకుతారు, ఎక్కడ తమ పరువు పోతుందో అని బాధపడతారు.  అటువంటి పరిస్థితుల్లో ఆ అమ్మాయి అనేకసార్లు పోలీసు స్టేషన్‌కు వెళ్లి కంప్లయింట్ చేసినా పట్టించుకోలేదు.  అంతేకాకుండా మహిళల పట్ల పురుషులు ప్రదర్శించే వివక్షతకు మరో నిదర్శనం, రీసెంట్‌గా సినిమా యాక్టర్ బాలకృష్ణ జరిపిన కాల్పుల సంఘటన.   బాలకృష్ణ తన రివాల్వర్‌తో కాకుండా,  తాను సేఫ్‌గా ఉండాలి, తన భార్యకు ఏమైనా పరవాలేదు అనే భావనతో  తన భార్య రివాల్వర్‌తో కాల్పులు జరిపాడు.  ఇటువంటి వివక్షతా భావం మగవాళ్లలో సమసిపోవాలని కోరుకుంటున్నాను.

అర్థరాత్రి స్త్రీ  నడివీధిలో నిర్భయంగా తిరగగలిగిన  నాడే ఈ దేశానికి స్వతంత్ర్యం వచ్చినట్లుగా జాతిపిత మహాత్మా గాంధీ అన్నారు.  కాని ఈనాడు మధ్యాహ్న పూట గూడ తిరగలేని పరిస్థితులున్నాయి.   బస్ స్టాండుల్లో  నిలబడి అమ్మాయిల కోసం బీట్ వేయడం, అదే విధంగా సాయంత్రం పూట ఆఫీసులు వదిలిన టైమ్‌కు తప్పకుండా అక్కడ బీట్ వేయడం జరుగుతుంటుంది. వీటిని అరికట్టాలంటే తప్పనిసరిగా పోలీసు పెట్రోలింగ్ నిర్వహిస్తూ, పోలీసులు చట్టం ప్రకారం తమ పనులను చేసుకుంటూ పోతే ఇటువంటివి జరగవని అనుకుంటున్నాను.

ఇక ఎయిడ్స్ విషయానికి వస్తే,  ఎయిడ్స్ జబ్బు బారిన పడుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతూ ఉన్నది. విచ్చలవిడి వ్యభిచారం ఎయిడ్స్ వ్యాప్తికి కారణం అవుతున్నది.  గత పదేళ్ల తెలుగుదేశం పాలన  పుణ్యామా అని వ్యభిచారంలో మన రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో  ఉన్నది.  ఇదెంతో విచారకరమైన విషయం .  దేశంలోని అన్ని ప్రధాన నగరాలకు వ్యభిచారులు

మన రాష్ట్రం నుండే సప్లయ్ చేయబడుతున్నట్లు పత్రికల్లో తరచూ వార్తలు వస్తున్నాయి. ఇదెంతో అవమానకరం . పేదరికం వల్లనే మహిళలు వ్యభిచారానికి పాల్పడుతున్నారని పత్రికలు ఘోషిస్తున్నాయి. పేదరిక నిర్మూలన కానిదే వ్యభిచారాన్ని మనం అరికట్టలేము. కనీసం వ్యభిచారిణులను ఎయిడ్స్ బారిన పడకుండా కాపాడగలగాలి. బొంబాయి, ఢిల్లీ నగరాల్లో వ్యభిచారిణులకు లైసెన్స్ విధానాన్ని కల్పించి, రెగ్యులర్ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇదే విధానాన్ని మన రాష్ట్రంలోని వ్యభిచారం కేంద్రాల్లో ప్రవేశపెట్టాలి. లైసెన్స్ విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవడానికి కాదు అనేది గుర్తుంచుకోవాలి. కేవలం వ్యభిచారిణుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, ఎయిడ్స్ వ్యాప్తిని అరికట్టడానికి నేను ఈ ప్రతిపాదన చేస్తున్నాను.

మహిళలకు ప్రైవేట్ ఉద్యోగాలలో కూడా 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి. ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు కేటాయించిన 33 శాతం రిజర్వేషన్లను పూర్తిగా అమలు జరపాలి. బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.

గత ప్రభుత్వం అంగన్ వాడీ టీచర్లను గుర్రాలతో తొక్కించి లాఠీ ఛార్జీ చేసి మహిళల పట్ల గతంలో ఏ ప్రభుత్వం అనుసరించని అవమానకర పద్ధతులకు దిగింది. ఫలితంగా ఈ ఎన్నికల్లో మహిళల కోపాగ్నికి తెలుగుదేశం పార్టీ గురయింది.

మన ప్రభుత్వం వెంటనే అంగన్ వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి.

గతంలో స్త్రీ వంటింటికే పరిమితమై ఉండేది. కానీ ఈనాడు అన్ని రంగాల్లో మహిళలు ముందుకు వస్తున్నారు. విద్యావంతులైన మహిళలు వేలాదిగా నిరుద్యోగులుగా ఉన్నారు. విద్యావంతురాలైన ప్రతి మహిళకు ప్రభుత్వం, ఉద్యోగం, ఉపాధి చూపగలగాలి. గత ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో మహిళా లోకాన్ని మోసం చేసింది. ఇందిరమ్మ రాజ్యం తేగలమనే నమ్మకంతోనే మహిళలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించి, అధికారాన్ని అప్పగించారు.

గ్రామంలో ప్రతి శిశువుకు అయిదేళ్లు రాగానే విధిగా స్కూల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలి. ఇటీవల పార్లమెంట్ ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి చేసిన ప్రసంగంలో Free and Compulsory education ప్రాధాన్యత గురించి చెప్పడం జరిగింది అధ్యక్షా. దళిత, బలహీన కుటుంబాల్లో పిల్లల విద్యను ప్రోత్సహించడానికి తగిన ప్రోత్సహకాలు అంటే 75 రూపాయలో, 50 రూపాయల్లో ఇచ్చినట్లయితే చదువు మీద శ్రద్ధ పెరగడానికి అవకాశం ఉంటుంది.

ఇకపోతే అధ్యక్షా, బాల కార్మికుల గురించి చెప్పాలి అధ్యక్షా. బాల కార్మికులను నిర్మూలించాలని ఎంత ప్రయత్నం చేసిన నిర్మూలించలేకపోతున్నాము. స్వయంగా నేను ఒక దగ్గర చూశాను. ఒక ఇంట్లో ఒక అమ్మాయిని బాలకార్మికురాలుగా పనిలో పెట్టుకున్నారు. దాని మీద నేను కంప్లయింట్ ఇవ్వడం జరిగింది. మొత్తానికి ఆ అమ్మాయిని బయటకు పంపించివేయాలని ప్రయత్నం చేసేటప్పటికీ, వారందరూ ప్లేట్ ఫిరాయించారు. ఆ అమ్మాయి తమ బంధువుల అమ్మాయి అని, తమను చూడటానికి వచ్చిందని చెప్పారు. ఈ విధంగా తప్పించుకునే విధంగా చట్టంలో లొసుగులు ఉంటే, వాటిని తొలగించడానికి ప్రయత్నం చేయడం ఎంతైనా అవసరం .

ఈ రోజున బాలికల స్కూల్స్ చాలా అధ్వాన స్థితిలో ఉన్నాయి. స్కూల్స్‌కు పంపాలంటే అవి ఎక్కడ కూలిపడతాయో అనే భయంతో తల్లిదండ్రులు ఉన్నారు అధ్యక్షా. మన మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మిగారు స్కూల్స్ రిపేర్స్ గురించి చెపుతూ, బాత్‌రూమ్స్ మరియు ప్రహరీ గోడలు మరియు నీటి సౌకర్యం గురించి శ్రద్ధ తీసుకుంటామని అన్నందుకు వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మరి గత ప్రభుత్వంలో జన్మభూమి, శ్రమదానం అంటూ పసి పిల్లలను హింసించిన ఘనత గత

ప్రభుత్వానికి చెందుతుంది. అప్పట్లో పిల్లలను స్కూల్స్‌కు పంపాలంటే ముందుగా తల్లులకే జ్వరం వచ్చేది. ఈ రోజు ఏమైనా జన్మభూమి ఉందా, శ్రమదానం ఉందా అని భయపడేవారు.

అధ్యక్షా, ఇక హాస్టల్స్ విషయానికి వస్తే, ఎస్.సి. హాస్టల్స్‌ను ప్రతి మండలానికి ఉన్నా కూడా అధ్యక్షా, స్ట్రెంథ్ ఎక్కువుగా ఉన్నందున సీట్లు లేవంటే మరి పిల్లలు చదువు మానేయవలసి వస్తున్నది. దాంతో వారు కూలీ పనులకు వెళ్లుతున్నారు అధ్యక్షా. కాబట్టి ఎస్.సి., బి.సి., ఎస్.టి. హాస్టల్స్‌లోని స్ట్రెంథ్‌ను పెంచవలసిన అవసరం ఉంది. అదే విధంగా ఇంటర్మీడియేట్, డిగ్రీ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం లేదు. దాంతో ఆడపిల్లలను ముఖ్యంగా దూరంగా ఉంచి వేరే రూమ్స్‌ల్లో ఉంచుతూ చదివించాలంటే తల్లిదండ్రులు భయపడి, చదువులను మాన్పించి వేస్తున్నారు. ఒకప్పుడు అయితే కాలేజీ, మెడిసన్ చదువుల వరకు కూడా హాస్టల్ వసతి కల్పించబడేది. మరి ఇప్పుడు అలాంటివి చుద్దామన్నా కనబడటం లేదు. స్టయిఫండ్ ఇస్తున్నారు కాని డబ్బు చేతిలో పడ్డాక ఏదో అవసరం ఉందని తల్లిదండ్రులు తీసుకోవడంతో వారి చదువులకు ఆటంకం కల్గుతున్నది. కాబట్టి డిగ్రీ స్థాయి వరకు హాస్టల్ సదుపాయాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

అధ్యక్షా, తెలుగు మీడియం వాళ్లకు అయితే స్కూల్స్ వరకు ఎస్.సి. హాస్టల్స్ కొన్ని ఉన్నాయి. మరి ఇంగ్లీష్ మీడియం చదువుకోవాలనే ఆశ ఉన్న వారికి హాస్టల్స్ లేక చాలా మంది పిల్లలు బాధపడుతున్నారు. అధ్యక్షా, పేదరికంలో పుట్టామే అని వాళ్లు బాధపడుతున్నారు. అయితే అధ్యక్షా, గత ప్రభుత్వంలో వరంగల్ జిల్లాలో శ్రీహరిగారు సోషల్ వెల్ఫేర్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదువుకునే వారికి హాస్టల్స్ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేశారు. పరవాలేదు తెలుగుదేశం మంత్రికి కూడా తెలంగాణా పిల్లల మీద ఎంత ప్రేమ ఉందో అనుకున్నాము. మరి మూడే సంవత్సరాల్లో ఆ పద్ధతి తీసేశారు. మరి అధ్యక్షా, ఎక్కడ పేద ప్రజలు గొప్ప గొప్ప వాళ్లు అయిపోతారో అని లేదా తెలంగాణా పిల్లలు గొప్ప వాళ్లు కావటానికి వీల్లేదంటూ మరి ఏమన్నా ఆర్డర్ వేశారేమో తెలియదు కాని, ఆ స్కీమ్‌ను కాస్త నీరుకార్చారు. కాబట్టి, అధ్యక్షా, మరి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదవాలని ఆశ ఉన్న పిల్లలకు మరి ఈ హాస్టల్స్ అనే పద్ధతి బాగున్నది. కాబట్టి మళ్లీ పిల్లలకు ప్రభుత్వ హాస్టల్ సౌకర్యం కల్పించాలి అని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక వికలాంగుల సంక్షేమ విషయానికి వస్తే అధ్యక్షా, గ్రామాల్లో ఎక్కడ చూసినా చాలా మంది వికలాంగులు కనిపిస్తుంటారు. మేము ఎందుకు పుట్టామా అని వారు, వారు ఎందుకు పుట్టారా అని తల్లిదండ్రులు బాధపడుతూ ఉంటారు. కాబట్టి అటువంటి వారికి కనీసం ఉండటానికి ఒక ఇల్లు కట్టించి ఇస్తే సంతోషంగా ఉంటారు. చిన్నపిల్లలు వికలాంగులుగా ఉంటే వారికి ప్రత్యేంగా పెన్షన్ లాంటి ప్రత్యేక సదుపాయం కల్పిస్తే బాగుంటుంది.

ఈ ప్రభుత్వం అందరి ప్రభుత్వం, అందరి మన్ననలు అందుకుంటున్న ప్రభుత్వం రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వం కాబట్టి నేను ఇప్పుడు చెప్పిన విషయాలన్నింటిని సానుకూలంగా పరిశీలించి,అమలుచేస్తారని ఆశిసూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. దేముడు : అధ్యక్షా, ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనార్టీల సంక్షేమ శాఖలకు సంబంధించిన డిమాండ్స్ మీద మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు ముందుగా తమరికి ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. వాస్తవానికి ఈ డిమాండ్లు అసలు చర్చకు రాకుండా, గిలిటిన్ అవుతాయామో అని అనుకున్నాము, కాని చర్చకు వచ్చినందుకు సంతోషంగా ఉంది.

సా. 6.20

అధ్యక్షా, ఇప్పుడు ఎస్‌సి, ఎస్‌టి, బిసి ల గురించి డిస్‌కషను అయినపుడు సంబంధిత మంత్రులే కాకుండా ఆర్థిక మంత్రి రోశయ్య గారు, రెవెన్యూ మంత్రి గారు, హోం మంత్రి గారు కూడా ఉంటే బాగుండేది. ఎందుకంటే ఎస్‌సి, ఎస్‌టి, బిసిల గురించిన సమస్యల్లో వీటికి లింక్సు ఉన్నాయి కాబట్టి వారు కూడా ఉండివుంటే బాగుండేది.

అధ్యక్షా, మన రాష్ట్రంలో గిరిజన తెగలు 33 ఉన్నాయి. భౌగోళికంగా చూసినా, కల్చరల్‌గా చూసినా ఇవి వేర్వేరుగా ఉన్నాయి. భాష, కట్టుబొట్టుల్లో తేడాలున్నాయి. జీవన విధానంలో తేడాలున్నాయి. ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క విధంగా అక్కడున్న జీవన విధానం, ప్రమాణాలు ఉన్నాయి. మైదాన ప్రాంతాలలో కొంతమంది నివశిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో కొంతమంది గిరిజనులు నివశిస్తున్నారు. వాళ్లకు సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమీ పట్టించుకోవడం లేదని నేను అనను. కోట్లాది రూపాయలు ఎస్‌సి, ఎస్‌టి, బిసి లకు సంబంధించి ఖర్చు చేస్తున్నారు. దానిలో ఎటువంటి సందేహం లేదు. కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ నేటికి కూడా వీరెందుకు పైకి రాలేకపోతున్నారు? దీనికి గల కారణాలు ఏమిటి? ఇవన్నీ ఏ ప్రభుత్వమైనా ఆలోచించాలి. వెనక్కి వెళ్లి చూడాలి. ఎందుకు వీరు పైకి రాలేకపోయారనే దానికి కారణాలు చూడాలి. మనం చేసే కార్యక్రమాలు ఏమిటి అని తిరిగి చూస్తే కాని కాదు. నేను మాట్లాడే అంశం ట్రైబల్ వెల్ఫేర్ గురించి. తర్వాత ఎస్‌సి, బిసి వెల్ఫేర్ గురించి, మైనారిటీల గురించి మా సోదరులు మాట్లాడతారు.

గిరిజనులకు సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేసి, అన్ని రంగాలలో వాళ్లని అభివృద్ధి చేసి ముందుకు తీసుకుపోవాలని ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రంలో ఐ.టి.డి.ఎ.లు 33 – 34 సంవత్సరాల క్రితం పుట్టాయి. కేవలం గిరిజనుల అభివృద్ధి కోసమే వీటిని నెలకొల్పారు. వీటి ద్వారా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా విద్య గురించి ఏ విధంగా ఉందో మీ ద్వారా తెలియజేస్తున్నాను.

గిరిజనులలో విద్యాభివృద్ధి కోసం అనేక పాఠశాలలు ఉన్నాయి. గిరిజన విద్యా వికాస కేంద్రాలు పెట్టారు. గవర్నమెంటు స్కూల్సు పెట్టారు. ఎంపిపి స్కూల్సు పెట్టారు. ఆశ్రమ పాఠశాలలు పెట్టారు. కొన్ని డిగ్రీ, ఇంటర్మీడియెట్ కాలేజీలు పెట్టారు. అయితే పిల్లలు బడికి వెడుతున్నారు గాని, అక్కడి పరిస్థితులు ఎలా ఉన్నాయనేది చూడాలి. ఈ ప్రభుత్వమా ఆ ప్రభుత్వమా అని కాదు. పరిస్థితులు ఎలా ఉన్నాయో పరిశీలన చేయాలి. ఇప్పుడున్న ఆశ్రమ పాఠశాలలు ముఖ్యంగా బాలికలున్న హాస్టల్సు చూస్తే అక్కడ కావలసిన సదుపాయాలు ఉండవు. ఒక హాస్టలు బిల్డింగు కడితే దానిని సంపూర్ణంగా కరెంటు, వాటర్, మరుగుదొడ్ల వంటి సదుపాయాలతో కట్టాలి. కట్టే వారికి తెలియదా కట్టేటప్పుడు? తెలియకుండా ఎలా కట్టేరు? ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న బాలికల ఆశ్రమ పాఠశాలల హాస్టళ్లను ఒక కమిటీ వెళ్లి పరిశీలించమనండి. అక్కడ ఒకటుంటే ఇంకొకటుండదు. కరెంటు ఉంటే మరుగుదొడ్లు ఉండవు. స్నానాల గదులుండవు. ఆడపిల్లలు కాలవలకు వెళ్లి స్నానం చేస్తున్నారు. కొండ కాలవలలో స్నానాలు చేస్తూ వుంటే వర్షాకాలంలో పిల్లలు కొట్టుకు పోతున్నారు. ఆ నీళ్లు తాగి జబ్బులు పడుతున్నారు. ఓపెన్‌గా ఆడపిల్లలు స్నానాలు చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కారం చేయాలి. బిల్డింగ్సు కట్టేటప్పుడు ఈ సదుపాయాలు కల్పించాలని కట్టించే వారికి తెలియదా? ఒకటి ఉంటే ఇంకొకటి ఉండదు. ఈ సమస్యల వల్ల బాలికల పాఠశాలల్లో చాలా ఇబ్బంది పడుతున్నారు.

పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్సు లేరు. పెద్ద బిల్డింగ్సు కట్టేరు బాగానే ఉంది గాని, సబ్జెక్టు టీచర్సు లేరు. ఒక సబ్జెక్టుకి టీచరుంటే ఇంకొక సబ్జెక్టుకి ఉండరు. ఒక్కొక్క సబ్జెక్టుకి 1 : 20 కాదు, 1 : 100 కూడా ఉండరు. ఈ విధంగా ఉంది ఎడ్యుకేషను విషయంలో. అదే విధంగా సైన్సు ల్యాబ్స్ కొన్ని ఆశ్రమ పాఠశాలల్లో ఉన్నాయి తప్ప మిగిలిన చోట్ల లేవు. ఎక్కువ మంది పిల్లలు 10వ తరగతి తర్వాత సి.ఇ.సి. గ్రూపు తీసుకుంటున్నారు తప్ప సైన్సు గాని లెక్కలు గాని తీసుకోవడం లేదు. దీనికి కారణం టీచర్సు కొరత, సైన్సు ల్యాబ్సు లేకపోవడం. గంధకం నీళ్లలో కరుగుతుందా కరగదా అని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న పాఠశాలల్లో 9 వ తరగతి గాని 10 వ తరగతి గాని చదువుతున్న పిల్లల్ని అడిగి చూడండి ఏం చెబుతారో. పాదరసం కరుగుతుందో కరగదో అడిగి

చూడండి. దీనికి కారణం ఏమిటంటే, దీనికి సంబంధించిన మెటీరియల్ లేదు. చెప్ప గలిగిన టీచర్సు ఉన్నా, మెటీరియల్ ఉండటం లేదు. పాఠశాలల పరిస్థితి అలా ఉంది.

10 వ తరగతి వరకూ హాస్టల్సు ఉంటాయి. ఇంటర్మీడియెట్, డిగ్రీకి లేవు. అందువల్ల అందరూ 10వ తరగతి వరకూ చదివిస్తున్నారు. అంతకన్నా ముందుకు వెళ్ల లేకపోతున్నారు. ఆడపిల్లల పరిస్థితి ముఖ్యంగా 10వ తరగతి వరకూ చదివి ఆపేస్తున్నారు. అందువల్ల వారికి అటు ఉద్యోగాలు లేక, ఇటు చదువూ లేక, పెళ్లి చేసి పంపిస్తే, అత్తవారింట్లో, మీ కన్నవారు ఇలా చేస్తున్నారా అని తిట్లు తిడుతున్నారు. అటు చదువు లేక ఇటు పనీ లేకుండా ఉంటున్నారు. పై చదువులు చదివే ఎస్సి, ఎస్టి, బిసిలకు సంబంధించిన వారికి కూడా సమస్య ఉంది. జీవో నెం. 56 పెట్టారు. దానిని రద్దు చేయాలి. దాని వల్ల రూ.20 వేల వరకే రాయితీలు పొందుతున్నారు. అంతకన్న పొందే అవకాశం లేదు. పై తరగతులకు వెళ్లే వాళ్లు బిఇడి, ఎంఇడి, ఎంసిఎ, బిసిఎ వంటి కోర్సులు చదివే వారిని ఫీజు వాళ్లనే కట్టుకోమని అంటున్నారు. తినడానికి తిండి లేని వాళ్లు అంత డబ్బు కట్టి చదవ లేకపోతున్నారు. కష్టపడి డబ్బు కట్టినప్పటికీ రీయింబర్సు చేయడం లేదు. నేను కోరేది, గిరిజనులను విద్యలో పైకి తీసుకువెళ్లే విషయంలో చిత్తశుద్ధి ఉంటే, ముందుగా ప్రభుత్వాన్నే డబ్బు కట్టమనండి. లేదా, కడతామని హామీ ఇస్తూ ఒక జీవో ఇవ్వండి. డబ్బు తర్వాత ఇస్తామని చెప్పండి. అందువల్ల ఈ ప్రాబ్లెం రాదు. దీని వల్ల వీరు చదవలేకపోతున్న పరిస్థితి ఉంది. ఇబ్బంది ఉంది.

అధ్యక్షా, వైద్యం గురించి మీకు తెలుసు. ఏజెన్సీలో వైద్యశాలలు అంతంత మాత్రమే ఉన్నాయి. చాలీచాలని మందులు, వైద్యుల కొరత, అర్హులైన గిరిజనులున్నప్పటికీ, బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ అవి అలా ఖాళీగానే ఉన్నాయి. ప్రతి సంవత్సరం చూస్తున్నాము. మలేరియా జ్వరాల వల్ల చాలా మంది చనిపోతున్నారు. రేడియోల్లోనూ, పత్రికల్లోనూ, టీవీల్లోనూ చూస్తున్నాము. వింటున్నాము. చాలీచాలని మందులు. మెడికల్ ప్రాబ్లెం ఉంది.

దీనికి లింకుగా రహదారులు లేవు. వైద్యులు వెళ్లలేరు. పేషెంట్సు బయటకు రాలేరు. మంచినీళ్ల బోర్లు కట్టాలన్నా, డెవలప్ చేద్దామన్నా రహదారులు లేకపోవడం వల్ల ఇబ్బందిగా ఉంది. రహదారులు కమ్యూనికేషను లేనపుడు ఎంత ఖర్చు చేసినప్పటికీ డెవలప్‌మెంటు ఉండదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టు ఉంటుంది. రహదారి ఉంటేనే అన్ని రంగాలలో అభివృద్ధి ఉంటుంది.

అలాగే త్రాగునీరు, సాగునీరు విషయానికి వస్తే, కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నాము. వాటర్ వేస్టుగా పోతోంది. కొండల నుంచి జీవ నదులు ఉన్నాయి. ఏం చేస్తే బాగుంటుందో ఆలోచించాలి. పెద్ద పెద్ద డ్యామ్సు కట్టనక్కర లేదు, చిన్న చిన్న చెక్ డ్యామ్సు కట్టి సాగు నీటిని, త్రాగు నీటిని నిలవ చేయడానికి అవకాశం ఉంటుంది.

ఐ.టి.డి.ఎ. లు ప్రయోగశాలలుగా తయారయ్యాయి. ఒక పి.ఓ. వస్తాడు, ఒక పథకం పెడతాడు. తర్వాత ఒక సంవత్సరానికి ట్రాన్స్‌ఫర్ అయిపోతాడు. తర్వాత ఇంకొకడు వస్తాడు అతడొక ప్రయోగం చేస్తాడు. ఇలా ప్రయోగాలు చేస్తున్నారే తప్ప మరొకటి కాదు. నేను కోరేది, పి.ఓ.ని వేస్తే అతడు 3 సంవత్సరాలు అక్కడ ఉండాలి. ఉంటే అతడు కంప్లీట్ అవగాహన చేసుకుంటాడు. ఒక ప్రభుత్వం వచ్చి, తర్వాత ఇంకో ప్రభుత్వం వస్తే ఉన్న పథకాలు తీసివేస్తున్నారు. డెవలప్‌మెంటు కరెక్టుగా జరగాలంటే పి.ఓ.లను మార్చకుండా 3 సంవత్సరాలు ఉంచాలి.

సా 6 . 30

ఏజెన్సీ ఏరియాలలో మొక్కలు జిసిసి నాటుతున్నారు, ఐటిడిఏ నాటుతున్నారు, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ మొక్కలు నాటుతున్నారు . 33 సంవత్సరాల నుండి నాటుతూనే వున్నారు . మన రాష్ట్ర విస్తీర్ణం ఎంత ? మనకున్న ఏజెన్సీ ఏరియా

ఎంత ? ఇన్ని ఏజెన్సీలు వేసిన మొక్కలు వున్నాయ్యా మనుషులు పెరుగుతారు గానీ భూమి పెరగదు . కోట్ల రూపాయలు మొక్కలు నాటడానికి ఖర్చుచేస్తున్నారు . ఈ మొక్కలు, ఈ మూడు సంస్థలు ఎక్కడెక్కడ వేస్తున్నారు, ఎక్కడ పెరుగుతున్నాయి, ఉన్నాయా అనే విషయం ప్రభుత్వం ఒకసారి పరిశీలించాలి . మొక్కలు పెంచే విస్తీర్ణం పెరుగుతుందా అనే విషయం కూడా ప్రభుత్వం పరిశీలించాలి . కోట్ల రూపాయలు ఈ విధంగా దుర్వినియోగం జరుగుతోంది .

లోన్ల విషయానికి వస్తే చాలా జాగ్రత్తగా ఆలోచించాలి . కోట్ల రూపాయలు లోన్లు ఇస్తున్నారు . ఈ ప్రభుత్వం,ఆ ప్రభుత్వం అని కాకుండా ఆ డబ్బు అసలైన లబ్ధిదారునికి అందిందా లేదా అనేది చూడాలి . ట్రాక్టర్లు, వ్యాన్లు, రైస్‌మిల్లులు ఇస్తున్నారు . అందులో నిజమైన లబ్ధిదారులు ఎంత ? దానికి ఒక కండిషన్ ఉంది . జీప్ ఇస్తున్నారు గానీ తీసుకునే ముందు రు 50 వేలు కట్టాలి . అందుకని ఎవరినో తెచ్చి అప్పు తీసుకుని కట్టిస్తారు, ఆ అప్పు చెల్లించలేకపోతాడు, అవసరం ఉండి జీప్ తీసుకుంటాడు, చివరకు ఎవరయితే డబ్బు ఇచ్చారో వారికే ఆ జీప్ ఖాయం అవుతుంది . ఇక రైస్ మిస్ విషయం, ఈ విధంగా ఎక్కువ డబ్బుతో శాంక్షన్ అయేది దుర్వినియోగం అవుతుంది . ఇటువంటి ధ్వంసాన్ని జాగ్రత్తగా ఆలోచించాలి, వారికి బ్యాంకు అప్పు ఇవ్వదు, బ్యాంకు తరఫున ప్రభుత్వం హామీ ఉండి ఇప్పించితే అతను నడుపుకుంటే కట్టించండి తప్ప లేదు . ఈ విధంగా చాలా ఇబ్బంది కలుగుతున్నది . కోట్ల రూపాయలు మిస్‌యూజ్ అవుతున్నాయి . ఇక కులాంతర వివాహం బయట నుండి వచ్చి చేసుకుంటాడు . ముందే అతనికి భార్య ఉంటుంది . వ్యాపారరీత్యా అక్కడకు వచ్చి అమ్మాయిని ఉంచుకుని నా భార్య అంటున్నారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ప్రతి రాయితీ కూడా వారికి తెలుసు . వాటిని తెలివిగా వచ్చేవాటిని ఈవిడ పేరున పెడుతున్నాడు, భూమి కూడా ఈవిడ పేరుననే పెట్టుకుంటున్నాడు . ఈ బోర్డు కూడా ఏమీ చేయలేదు . భార్య పేరున పెట్టి చూపెడుతున్నాడు, ఈ విధంగా డబ్బు దుర్వినియోగం అవుతున్నది . అంతే తప్ప ఇవి గిరిజనులకు ఏ మాత్రం ఉపయోగపడడంలేదు . జిసిసి వంటి సహకార సంస్థలు ఉంటున్నాయి గానీ ఇవి స్వాహకార సంస్థలుగా మారుతున్నాయి తప్ప గిరిజనులకు ఏ మాత్రం ఉపయోగపడడం లేదు . గిట్టుబాటు ధర ఇవ్వాలని ఏ ప్రజా సంఘలయినా కేకలు వేసినపుడు వారికి అవసరం అయిన వస్తువు కొంటుది తప్ప అవసరం లేని వస్తువు కొనడంలేదు . వేరే వాళ్లు కొనుక్కుని ఎట్లాగో చేసుకుంటున్నారు . దీని విషయం మొన్న కూడా మాట్లాడాము . మూడు నాలుగు డిపోలు ఉన్నాయి గానీ ఇన్‌చార్జి ఒక్కరే ఉన్నారు . ఒక గ్రామం నుండి ఇంకొక గ్రామానికి ఇలా దూరం నుండి రావాలి . గిరిజనులు పండించిన పంట జిసిసి కొనాలి గానీ కొనడంలేదు . ఇక బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయకపోవడం వలన నిరుద్యోగులు ఎక్కువ అయ్యారు, ఖాళీగా ఉంటున్నారు . విద్యారంగానికి వస్తే పాఠశాలలు చాలా వున్నాయి గానీ డిగ్రీకాలేజ్‌లు కట్టవలసి ఉంది . డిగ్రీ కాలేజ్‌లు ఎక్కడయితే ఓపెన్ చేస్తునాన్నామో అక్కడ, జూనియర్ కాలేజ్‌ల దగ్గర హాస్టల్ కట్టాలి . అప్పుడు పిల్లలంతా చదువుకోడానికి అవకాశం ఉంటుంది . ఎస్‌సి వెల్ఫేర్‌కు సంబంధించి విద్యపట్ల అందరూ ఇంటరెస్ట్ చూపి పంపుతున్నారు . రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయి, మమూలు స్కూల్స్ ఉన్నాయి, ఇవి అద్దె భవనాలలో ఎన్ని ఉన్నాయి, స్వంత భవనాలలో ఎన్ని వున్నాయనేది చూస్తే, కమిటీ తిరిగినప్పుడు చూస్తే తెలుస్తుంది . బాలికల హాస్టల్స్, బాలుర హాస్టల్స్ ఎన్ని వున్నాయనేది కూడా తెలుస్తుంది . హాస్టల్స్‌లో చేరే ఆడపిల్లల సంఖ్య గానీ, మొగపిల్లల సంఖ్య గానీ పెరుగుతున్నది . సీట్లు ఇవ్వడంలేదు . చాలా ఇబ్బందికరంగా పరిస్థితి ఉంటున్నది . ప్రభుత్వం నుండి ప్రభుత్వరంగ సంస్థల నుండి కేంద్ర రాష్ట్రం ప్రభుత్వాల నుండి వస్తున్న సహాయాలు ఏ విధంగా జరుగుతున్నాయనేది గమనించాలి . పలుకుబడి తనం, మోతుబరితనం ఉన్నవాళ్లు వాళ్లపేర్లు వీళ్లపేరు పెట్టి ఎక్కు వ లోన్స్ డ్రా చేసుకోవడం జరుగుతున్నది . వివాహ విషయంలో వారి పేర్లు పెట్టి లోన్ డ్రా చేసుకోవడం చేస్తున్నారు . ఎస్‌సి, ఎస్‌టి యాట్రాసిటీకి సంబంధించి యాక్ట్ ఉన్నప్పటికీ కూడా ఈ విధంగా జరుగుతున్న వాటిపై ఏమన్నా చేస్తున్నారా ? ఒక రైతును ఏ విధంగా కొట్టారు, చంపారు, మానభంగాలు రోజూ పేపర్లో చూస్తున్నాము . దీనికి చట్టాలు పెట్టాలి . అవి సక్రమంగా అమలు జరపకపోవడం వలన ఈ రకంగా జరుగుతున్నది . జస్టిస్‌పున్నయ్య కమీషన్ పెట్టారు . మొన్ననే నర్సింహయ్యగారు చెప్పారు . అరాచకాలు తగ్గడానికి పెట్టారు . వారికి ఏమి హక్కులు ఇచ్చారు . ఏమన్నా జరిగితే ఎక్కడికక్కడ వారు ఏమి పరిష్కారం చేయగలుగుతారు అనేది చూడాలి . పెద్దవాడు చేసిన తప్పు మాసిపోతుంది . చిన్నవాడు

చేస్తే ఇరికించివేస్తారు . భూమి విషయానికి వస్తే ఎస్‌టిలకు ఏ విధంగా ఉందో ఆలోచించాలి . ఉదయం ఒంగోలు భూమి విషయం చర్చకు వచ్చింది . సీలింగ్ భూమి ఎస్‌సిలకు ఇచ్చారు, పట్టాలు ఇచ్చారు గానీ భూమి అప్పగించలేదు . నేటికి నా జిల్లాలో ఈ పరిస్థితి ఉంది . గౌరవ రెవిన్యూ మంత్రిగారు మీటింగ్ పెట్టినపుడు ఈ ఇష్యూ మీద చాలా స్పందించారు . వారికి నా అభినందనలు తెలుపుతున్నాను . ఇలా ఉంటుంది అంటే మేము కూడా అదే సబ్జక్టు మాట్లాడబోతున్నాము అన్నారు, చాలా మంది పెద్దల భూమి తీసి ఎస్‌సిలకు ఇచ్చారు . పట్టాలు చేతిలో పెట్టారు గానీ 10, 15 సంవత్సరాలవుతున్నా భూమి ఇవ్వలేదు . వారి దగ్గరే భూమి ఉంది . వాళ్లు ఇచ్చారు, తీసుకున్నారు, ఆ భూమిలోకి వెళ్లాలంటే ఏమి చేస్తారో, ఏ కేసులో ఇరికిస్తారో, ఏ రకంగా బాధపెడతారో అని ఆ రకంగా ఉన్నారు . కొన్ని చోట్ల భూమి ఇస్తున్నారు ఎందుకూ పనికిరాని భూమి, రాటపట్టిన, బంజరు, ఎందుకుపనికిరాని, వ్యవసాయ యోగ్యం కాని భూమి ఇస్తున్నారు . దీనిపై ఏ ప్రభుత్వానికి గానీ చిత్తశుద్ధి ఉంటే వ్యవసాయానికి అనువైన భూమి కొని అయినా ఇవ్వాలి . కొన్ని చోట్ల భూమి కొని ఇవ్వాలని అనుకున్నా ఆ రేటులో రాదు . ఒక లక్ష తో కొనుగోలు చేయాలి గానీ భూమి ఎకరం రెండు లక్షలు ఉంటుంది, ఒక లక్షకు ఎక్కడయినా ఉంటే చూపించండి అంటున్నారు, ఎక్కడ చూపిస్తాము ? ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుని, రెండు, మూడు లక్షలున్నా, మనిషికి 1 ఎకరం పెట్టించి, లోన్ ఇవ్వండి, వారు బాగుపడతారు . ఆ విధంగా కుటుంబం పైకి రావడానికి అవకాశం ఉంటుంది . ఎస్‌టిల మాదిరిగానే, ఎస్‌సిలకు కూడా అన్యాయం జరుగుతున్నది . ఇక బిసి వెల్ఫేర్‌కు సంబంధించి కూడా లోన్లలో చాలా అవకతవకలు జరిగాయి . వేరే వారి అవకతవకలు కాదు . డబ్బు ఉన్నవాడు లోన్స్ వస్తే పైరవీలు చేసి గజిబిజి చేసి ఉన్న వాడే కుక్కపేరు, నక్కపేరు పెట్టి లోన్ తీసుకుంటున్నాడు . తప్ప నిజమైన బిసి అక్కడే ఉంటున్నాడు . ఎడ్యుకేషన్ విషయానికి వస్తే చాలా బాధాకరం . బిసిలు ఎక్కువమంది ఉంటే హాస్టల్స్ తక్కువ ఉన్నాయి . బాలికలను అంతకుముందు పంపేవారుకాదు, ఇప్పుడు పంపుతున్నారు, వ్యవసాయం పనులు మానిపించారు . హాస్టల్స్‌కు వెళితే సీట్లు లేవు . మన రాష్ట్రంలో ఎక్కడ తిరిగినా, ఆడపిల్లలు, ఇంటర్మీడియట్ గానీ, డిగ్రీ కాలేజీలు గానీ హాస్టల్స్‌లో సీట్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు . పేదవారి పిల్లలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు . దీనిపై గత ప్రభుత్వం న్యాయం చేయగలిగిందా లేదా అనేది తరువాత అంశం గానీ అది చేయకపోవడం వలన ఈ ప్రభుత్వమైనా దీనిని గుర్తించి, బిసి మహిళలకు మొగవాళ్లకంటే ఆడపిల్లలకు ఎక్కువ స్కూల్స్ లేవు, కనుక హాస్టల్స్ కల్పించి వారికి చేయాల్సిన బాధ్యత ఈప్రభుత్వం మీద ఉంది . చాలా అంశాలలో చాలా విధాలుగా తేడాలు, అసమానతలు ఉన్నాయి . వీటిని ఏ ప్రభుత్వమైనా చాలా జాగ్రత్తగా గమనించాలి . ఏ పథకం ఎవరికి ఇస్తున్నాము, అది వారికి కరక్టుగా అందుతుందా లేదా అనేది చూడకపోతే అభివృద్ధి ఉండదు, డబ్బు లెక్కప్రకారం కాగితం మీద ఉంటుంది . ఎవరు అభివృద్ధి చెందారు అంటే, ఎవరో చెందుతారు తప్ప, అక్కడ మెయిన్ గా వున్నవాళ్లు అభివృద్ధి చెందడానికి లేదు .

సా.6.40

కేవలం బి.సి.లలో వృత్తి విద్యల వారు వున్నారు. గొల్లలు, చాకలి, మంగలి, వీవర్స్, ఇలా రకరకాల కులాల వారున్నారు. ఒక్కొక్కరు ఒక్కొక్క రకమైన వృత్తిని ఆధారంగా చేసుకుని బ్రతుకుతున్నారు. గతంలో 'ఆదరణ' పథకం అన్నారు. అది ఆగిపోయింది. అది ఎక్కడిదాకా వచ్చింది, ఎక్కడ ఆగిపోయిందని చూస్తే, ఆ పథకాల ద్వారా ఏ వృత్తుల వారికి ఏమి ఇచ్చారనేది చూడాల్సి వుండగా, గత ప్రభుత్వం అటువంటి చర్యలు తీసుకోలేదు. ఉదాహరణకు యాదవులకు ఒక చిన్న సైకిల్, ఒక బిందె ఇచ్చారు. మంగలి వృత్తి చేసుకునే వారికి ఒక చిన్న పొదె ఇచ్చారు. చాకలికి ఒక తోపుడు బండి, ఇస్త్రీ పెట్టె ఇచ్చామని అన్నారు కాని, చాలా చోట్ల తోపుడు బండి ఇస్తే, ఇస్త్రీ పెట్టె ఇవ్వలేదు, ఇస్త్రీ పెట్టె ఇస్తే, తోపుడు బండి ఇవ్వలేదు. ఆ ఇచ్చిన తోపుడు బండి కూడా కొంత దూరం వెళ్లేసరికి దానికి వున్న ఒక చక్రం ఊడిపోతుంది. అటువంటివి ఇచ్చారు.

గ్యాస్ స్టవ్ ఇస్తే, గ్యాస్ ఇవ్వలేదు, గ్యాస్ ఇస్తే, స్టవ్ ఇవ్వలేదు. ఈ విధంగా చేతి వృత్తుల వారికి ప్రభుత్వం ఇచ్చిన కిట్స్ విషయంలో 80 శాతం వృధా అయిపోయింది. డబ్బు ఖర్చయిపోయింది, వస్తువులు పనికి రాకుండా పోయాయి. నిర్దిష్టంగా ఏ

వస్తువు ఇస్తే బాగుపడతాడు అనేది ఆలోచించి చేయాల్సి వుండగా, ఆ విధంగా జరగలేదు. 100 మందికి ఒకేసారి చేయలేము. కాని ఆ చేసే 10 మందికి బాగా ఆలోచించి నిర్దిష్టమైన ప్రణాళికతో సహాయం అందిస్తే, ఒకసారి చేస్తే వారు శాశ్వతంగా బ్రతకాలి.

గతంలో ప్రభుత్వం ఏమి చేసింది, ఏమి పోయింది అనే విషయాల జోలికి నేను వెళ్లను. ' ఈ ప్రభుత్వం కార్మిక ప్రభుత్వం, రైతు ప్రభుత్వం, పేదల ప్రభుత్వమని, అన్ని వర్గాల వారికీ న్యాయం చేస్తామని ' మన ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ప్రతి చోటా చెప్పారు. అన్ని గ్రామాలలో, అన్ని వర్గాల ప్రజలకూ ఈ ప్రభుత్వం మీద నమ్మకం వుంది. ఈ ప్రభుత్వమైనా న్యాయం చేస్తుంది, కార్మికులు, కర్షకులు, శ్రామికులు, ఎస్.సి., ఎస్.టి., బి.సి. మొదలైన వర్గాల వారిలో ప్రభుత్వం పట్ల నమ్మకం వుండబట్టే ఈ ప్రభుత్వాన్ని గెలిపించారు.

కాబట్టి మీరు ప్రవేశపెట్టే పథకాలు అన్నీ అమలు జరుగుతున్నాయా లేదా అనేది పరిశీలించి చూడాలి. ఒక రకమైన బాధ్యత వుండాలి. ఆ అధికారులు ఎవరైతే ఇంప్లిమెంట్ చేస్తున్నారో, వారిలో పై స్థాయి నుంచి, క్రింది స్థాయి వరకూ సరియైన సూపర్‌విజన్ వుండాలి. మారు మూల ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధికి సంబంధించి బాగా లోపలకు వెళ్లాలి. కొంత మంది క్రింది స్థాయి అధికారులు ' సర్, లోపలకి వెళితే ప్రమాదం, నక్సలైట్లు వుంటారు, వెళ్లకండి ' అని చెప్పి, తప్పుదారి పట్టించే పరిస్థితి కూడా వుంది. ఇప్పుడు నక్సలైట్ల సమస్య లేదు కాబట్టి పై స్థాయి అధికారులు మారు మూల ప్రాంతలలోకి వెళ్లి, ఆ పథకాలు సరిగ్గా అమలు జరుగుతున్నాయా లేదా అనేది పరిశీలన చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉదాహరణకు నల్గొండ జిల్లాలోని దేవరకొండ నియోజక వర్గంలో లంబాడీ కుటుంబాల వారు తమ ఆడ పిల్లలను అమ్ముకున్నారంటే, అసలు పరిస్థితి ఏమిటి ? తమ ఆడ పిల్లలను అమ్ముకునేటంత స్థాయికి వారు దిగజారారు అంటే వారి జీవన స్థితిగతులు ఏ విధంగా వున్నాయి, వారికి ప్రభుత్వం అమలు చేసే పథకాలు, ఇచ్చే ప్రోత్సాహకాలు క్రింది స్థాయిలో లబ్దిదారులకు సరిగ్గా అమలు జరుగుతున్నాయా లేదా అనేది పరిశీలించాలని కోరుతున్నాను.

గిరిజన ప్రాంతాలలోని మైదాన ప్రాంతాలలో ఒక గ్రామంలో 500 మంది జనాభా వుంటే, ఆ గ్రామాన్ని పంచాయతీగా చేస్తామని ముఖ్యమంత్రి గారు గతంలో చెప్పారు. అటువంటి మైదాన గిరిజన గ్రామాలను పంచాయతీలుగా గుర్తించమని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇక మైదాన గిరిజన గ్రామాలకు సంబంధించి జి.ఒ. నెం.3 ని పెట్టారు. దాని వల్ల చాలా ఇబ్బందులు వున్నాయి. జి.ఒ. నెం.3 వున్నప్పటికీ, మైదాన ప్రాంతాలలో వుండే గిరిజనులకు ఒక ప్రత్యేక ప్యాకేజ్‌ను ప్రకటించి, ఆ గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని మనవి చేసుకుంటున్నాను.

భూములకు సంబంధించి ఇచ్చే రుణాల విషయంలో ఏ విధంగా మోసాలు జరుగుతున్నాయనేది, ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు ఇచ్చే రాయితీలు అన్నీ భవిష్యత్తులో లబ్దిదారులకు నేరుగా అందే లాగ, మిస్‌యూజ్ జరగకుండా చూడాలని, అన్ని రంగాలలో కూడా గిరిజనులకు ప్రత్యేక ప్యాకేజెస్‌ను పెట్టి మైదాన ప్రాంతాల వారిని అభివృద్ధి పరచాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మస్కు. నరసింహ : అధ్యక్షా, ఈ బడ్జెట్‌కు సంబంధించి సాంఘిక సంక్షేమ శాఖ, దళితుల సంక్షేమం అనే రెండు అంశాల మీద నేను మాట్లాడదలచుకున్నాను.

2004-05 సంవత్సరంలో సాంఘిక సంక్షేమ శాఖ డిమాండ్‌కు రు.860 కోట్ల 54 లక్షల 51 వేల రూపాయలను ప్రతిపాదించడమనేది జరిగింది. అయితే గతంలో ప్రభుత్వం ప్రతిపాదించిన బడ్జెట్‌లో, సాంఘిక సంక్షేమ శాఖకు కేటాయించిన

మొత్తాలను సరియైన పద్ధతులలో ఖర్చు చేయలేదని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మొత్తం బడ్జెట్‌లో కేటాయించిన నిధులు కేవలం 1.68 శాతం మాత్రమే. అయితే దళితులు 17 శాతం మంది వున్నారు. అయినా 15 శాతం నిధులు కూడా ఇవ్వడం లేదు.

అయితే ప్రతి సంవత్సరమూ అన్ని శాఖలలో కేటాయించబడుతున్న నిధులలో దళితులకు 15 శాతం నిధులు ప్రత్యేకంగా ఇవ్వాలని ఒక జి.ఓ. వుంది. అయినా ఆ విధంగా కేటాయించడం లేదు. గత 10 సంవత్సరాల నుంచీ మొత్తం రు.600 కోట్లు దళితుల బడ్జెట్ నుంచి ప్రక్కకు మళ్లించారని మనవి చేస్తున్నాను. అయితే ప్రస్తుత బడ్జెట్‌ను అట్లా కాకుండా ఏదైతే దళితుల సంక్షేమానికి ప్రత్యేకంగా కేటాయించారో, ఖచ్చితంగా ఆ నిధులను వారి అభివృద్ధికి కేటాయించాలని మనవి చేస్తున్నాను.

ఈనాడు దళితులే దేవుళ్లు, దళితుల ఉద్ధరణ కోసం మేము పనిచేస్తాము, దళితులకు రక్షణ ఇస్తాము, దళితులను కాపాడతామని అనేక రాజకీయ పక్షాలు ఇటు అసెంబ్లీలోనూ, అటు పార్లమెంట్‌లోనూ చెబుతున్న పరిస్థితిని చూస్తున్నాము. కాని శాసన సభ్యులు గెలిచిన తరువాత, మంత్రులు అయిన తరువాత, ముఖ్యమంత్రులు అయిన తరువాత, ఈనాడు దళితులను మరచిపోతున్న పరిస్థితిని మనం చూస్తున్నాము. గతంలో, 2002 సంవత్సరంలో, ఈ రాష్ట్రంలో దళితులకు రక్షణ కల్పించాలని, ఈ రాష్ట్రంలో దళితులకు దేవాలయ ప్రవేశం కల్పించాలని, రెండు గ్లాసుల పద్ధతిని సమూలంగా నాశనం చేయాలని, ' కుల వివక్ష పోరాట సంఘం ' వారు ఉద్యమం చేసి, పోరాటాలను నడిపి, జస్టిస్ పున్నయ్య కమిషన్‌ను నియమించిన సంగతి మనకు అందరికీ తెలుసు.

అయితే జస్టిస్ పున్నయ్య కమిషన్‌కు ఎటువంటి జుడిషియల్ అధికారాలూ లేవు. వారికి కనీసం ఆఫీసు కూడా ఇవ్వలేదు. దాని గురించి కూడా పోరాటం చేసి, వారికి ఆఫీసును ఇప్పించడం జరిగింది. అయితే కార్యాలయమైతే వచ్చింది కాని వారికి ఎటువంటి జుడిషియల్ అధికారాలనూ ఇవ్వలేదు. ఆ కమీషన్ రెగ్యులర్‌గా వారానికి ఒక రోజు ఒక గ్రామానికి అక్కడ స్థానిక ఎం.ఆర్.ఓ., ఎస్.ఐ., ఇతర అధికారులతోనూ వెళ్లి ఆ రోజు ఆ ఊళ్లో వున్న అంటరానితనాన్ని గురించి చర్చించాలనే ఒక నార్మ్ వుంది. కాని అది ఎక్కడా అమలు జరగడం లేదు. ప్రతి నెలా చివరి రోజున పౌర హక్కుల దినంగా పాటించాలని చెబుతున్నాము. అదే రకంగా ఈ రోజు దళితులు సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి వున్నారు. దీనికి గల కారణం భూమి. ఈ రోజు అనేక ప్రభుత్వాలు దళితులకు భూమిని ఇస్తామని చెబుతున్నాయి కాని ఇప్పటి వరకూ దళితులకు భూమిని ఇవ్వకపోగా, ఇచ్చిన భూమిని కూడా కొంతమంది పెత్తందార్లు గుంజుకుంటున్న పరిస్థితి వుంది. మెదక్ జిల్లాలోని పటాన్ చెరువు మండలంలో బానూరు గ్రామంలో తరతరాల నుంచీ ఎస్.సి.లు సాగుచేస్తున్న 18 ఎకరాల 13 కుంటల భూమి సర్వే నెం.470లో వుండగా ఆ భూమిని కొంత మంది పెత్తందార్లు తప్పుడు రికార్డులను సృష్టించి దళితుల నుంచి గుంజుకున్న పరిస్థితిని చూస్తున్నాము.

అదే రకంగా నిన్న కాక మొన్న ప్రకాశం జిల్లా ఒంగోలులో ' మా భూమిని కొంత మంది వ్రాయించుకున్నారు, మా భూమిని మాకు ఇప్పించాలని ' 45 రోజుల నుంచీ నిరాహార దీక్ష చేసినా, అక్కడ జిల్లా కలెక్టర్ దానిని పరిష్కరించకపోతే, అందులో ఒకరు ఆత్మహత్యా ప్రయత్నానికి పాల్పడి, చనిపోయిన విషయం మీద మన హౌజ్‌లోనే చర్చ జరిగిన పరిస్థితి వుంది.
సా.6.50

దళితులకు ఖచ్చితంగా ఆ భూమి ఇవ్వాలి. ఈనాడు దళితులు అనేక రకాలుగా వెనకబడి ఉన్నారు. గ్రామంలో ఇప్పటికీ రెండు గ్లాసుల పద్ధతి ఉంది. దేవాలయాలకు ప్రవేశం లేదు. ఈనాడు రంగారెడ్డి జిల్లాల్లో మూఢ నమ్మకాల పేరుతో దళితుల మీద దాడులు జరుగుతున్నాయి. నిన్న కాక మొన్న మళ్లీ జరిగింది. వికారాబాద్ జిల్లాలో మర్పల్లి మండలంలో ఇద్దరు దళితులకు బట్టలు ఊడదీసి యాసిడ్ పోసి చిత్ర హింసలకు గురి చేసిన సంఘటన చూశాము. ఈనాడు దళితులకు రక్షణ కల్పించాలి. దళితులందరి కోసం ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉండాలనీ, కృషి చేయాలనీ మనవి చేస్తున్నాను. ఎన్నో సాంఘిక సంక్షేమ హాస్టల్స్

ఉన్నాయి. అక్కడ ఎటువంటి సౌకర్యాలు లేని పరిస్థితి ఈనాడు ఉంది. నాసిరకం భోజనం పెడుతున్నారు. అక్కడ విద్యార్థులకు అనేక రకాలయిన జబ్బులు వస్తున్నాయి. ఏ చర్యా వారిపై తీసుకోలేదు. ప్రత్యేకమైన వైద్య సదుపాయం కల్పించాలి. కాబట్టి వైద్య సదుపాయం కల్పించవలసిందిగా కోరుతున్నాను.

రాష్ట్రంలో 1,780 హాస్టల్స్‌కి సొంత భవనాలు లేవు. ఈ సంవత్సరం 340 హాస్టల్స్‌కి సొంత భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. మిగతా వాటికి సొంత భవనాలు ఎప్పుడు నిర్మించాలని కోరుతున్నాను. ఈ నాడు పాఠశాలల్లో దళిత విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇవ్వడం లేదు. హాస్టల్స్‌లో సీట్లు పెంచాలి. పెంచకపోవడంవల్ల అందువల్ల దాదాపు 20 శాతం దళిత విద్యార్థులు చదువుకోలేక బాల కార్మికులుగా మారుతున్న పరిస్థితి ఉంది ఈనాడు దళిత విద్యార్థులకు హాస్టల్ సీట్లు పెంచాలనీ, చదువుకోవడానికి అవకాశం కల్పించాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను. పాఠశాలల్లో స్కాలర్‌షిప్స్ ఇవ్వకపోవడంవల్ల, కొంత మంది ప్రైవేట్ స్కూల్స్‌లో వెళ్లడం స్కాలర్‌షిప్స్ రాకపోవడం అందువల్ల వారు ఆ పాఠశాలలో కట్టే ఫీజు కట్టకపోవడం, అందుకే వారికి టి.సి. లభించకపోవడం, వేరే పాఠశాలలో చేరాలంటే టి.సి లేకపోవడం ఈ విధంగా చదువుకోలేక పని మనుషులుగా మారుతున్న పరిస్థితి ఉంది. ఈ హాస్టల్స్‌లో సౌకర్యాలు మెరుగుపరచాలి. కరెంటు, కాంపౌండు గోడలు మొదలైన సదుపాయాలన్నీ కల్పించి, హస్టళ్లను మెరుగుపరచాలని తమ ద్వారా సభా ముఖంగా మనవిచేస్తున్నాను.

ఈనాడు ప్రైవేట్ పరిశ్రమలు ఉన్నాయి. దేశంలో 71 శాతం పరిశ్రమలు ప్రైవేట్‌వే ఉన్నాయి. 29 శాతం ప్రభుత్వానివి ఉన్నాయి. ప్రైవేట్ పరిశ్రమల్లో కూడా దళితులకు రిజర్వేషన్‌ని కల్పించాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్‌ని కల్పిస్తామనీ, ప్రభుత్వ రంగ పరిశ్రమలు మూతపడినవి తెరిపిస్తామని, దళితులకు రక్షణ కల్పిస్తామని ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. గత ప్రభుత్వం వాగ్దానాలను వాగ్దానాలుగానే ఉంచింది. ఈ ప్రభుత్వమైనా, చిత్తశుద్ధితో దళితులకు రక్షణ కల్పించాలనీ, వారికి ఉద్యోగాలు ఇప్పించాలని కోరుతున్నాను. పెద్ద పెద్ద కంపెనీలకు, పెద్ద పెద్ద పెట్టుబడిదార్లకు ప్రభుత్వం రాయితీలు కల్పిస్తోంది. బ్యాంకులు లోన్స్ ఇస్తున్నాయి.

వారికే కాకుండా ఈనాడు దళిత యువతీయువకులకు రాయితీ ఇచ్చి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. ఈ రాష్ట్రం మొత్తం మీద బ్యాక్‌లాగ్ వెకెన్సీస్ 40,000 వరకూ ఎస్.సి., ఎస్.టి., బి.సిలవి ఉన్నాయి. వీటన్నింటినీ భర్తీ చేస్తామని ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.కాబట్టి చిత్తశుద్ధితో ఈ ఎస్.సి,ఎస్.టి బ్యాక్‌లాగ్ వెకెన్సీస్ భర్తీ చేయాలని కోరుతున్నాను. ఇక భూములు కొనే విషయానికి వస్తే కొనుగోలు రెండు రకాలు. 1) ఎస్.సి కార్పొరేషన్ ద్వారా 2) వెలుగు పథకం ద్వారా ఏదయితే చేస్తున్నారో, వెలుగు పథకం గురించి అంటున్నారో, అది నామమాత్రంగానే, కంటి తుడుపు చర్యగా ఉంది. చిత్తశుద్ధితో ఎస్.సి కార్పొరేషన్ ద్వారా వెలుగు పథకం ద్వారా ఎస్.సిలకు ఈ భూములు కొని, బోర్లు మొదలైన కరెంటు పనులకు శాంక్షన్ ఇచ్చి అభివృద్ధి చేయాలని తమద్వారా వారిని కోరుతున్నాను.

ఇప్పుడు ఈ ప్రభుత్వం చెప్పింది చెప్పినట్లుగా ఖచ్చితంగా చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరుతున్నాను. గ్రామాలలో ఎస్.సి., ఎస్.టి వాడలు అభివృద్ధికి నోచుకోకుండా ఉన్నాయి. రాజకీయ నాయకులు ఎన్నికల ముందు ఏ ఎస్.సి., ఎస్.టి వాడలకు వెళ్లినప్పుడు మేము బాగా చేస్తాముఅని అనేక రకాలుగా వాగ్దానాలు చేసిన పరిస్థితి ఉంది. బడ్జెట్‌లో ఎస్.సి సంక్షేమానికి కేటాయించిన దానితో ఎస్.సి వాడలను కూడా అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. అంతేకాదు, అక్కడ కమ్యూనిటి హాల్స్, అంతర్గత రోడ్లు లేవు. మురికి కాలువలు ఉన్నాయి. చదువుకోవడానికి గ్రంథాలయాలు లేవు. అక్కడంతా వారు చిన్న చిన్న ఇళ్లలో ఉంటున్నారు. పెళ్లిళ్ల మొదలగు కార్యక్రమాలకుగాను వారికొక కమ్యూనిటి హాలు అవసరం ఉంటుంది. ప్రభుత్వం ఇచ్చే వాగ్దానాలు కూడా నెరవేరుతాయి. దళిత బాలికల కోసం నర్సింగ్ స్కూల్స్ పెట్టారు. అందులో వారికి రకరకాలు వేదింపులు జరుగుతున్నాయి. వాటన్నింటిని అరికట్టాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఈనాడు ముఖ్యంగా రెండు రకాల హాస్టల్స్ ఉన్నాయి. 1) గురుకుల పాఠశాలలు 2) స్పెషల్ హాస్టల్స్. జనరల్ హాస్టల్స్. అన్ని చోట్ల ఖచ్చితంగా సీట్లు పెంచాలి. వీటికిగాను బడ్జెట్ పెంచాలి. ప్రభుత్వం ఎస్.సి., ఎస్.టి.,మైనారిటీ వర్గాలు చదువుకోడానికి ప్రోత్సహించి వారిని ముందుకు నడిపించాలి. వెనకబడిన తరగతుల వారికోసం ఆదరణఅని అనేక రకాల పేర్లతో గతంలో ఇచ్చారు. అదే విధంగా ఈనాడు ముస్లిం మైనారిటిలకు, క్రిస్టియన్ మైనారిటీలకు అనేక రకాల సంక్షేమ పథకాలు ఇచ్చి ఆదుకోవాలని కోరుతూ, ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరుతూ, నాకు మాట్లాడడానకి అవకాశం ఇచ్చినందుకు దన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

రా.7.00

శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్ (అమరచింత):- అధ్యక్షా, 2004-05 నిర్వహణ బడ్జెట్‌కు సంబంధించి మహిళాభ్యుదయం, మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ బడ్జెటులో మహిళా సంక్షేమానికి రూ.8.11 కోట్లు, పౌష్టికాహారానికి రూ.139.60 కోట్లు కేటాయించి ఈ ప్రభుత్వం మహిళాభ్యుదయంపై తమకున్న చిత్తశుద్ధిని నిరూపించుకుంది. ఈ సందర్భంలో ఒక విషయం మీ దృష్టికి తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉంది. ఎక్కడ స్త్రీలు, పూజింపబడతారో అక్కడ దేవతలు విహరిస్తారని పురాణాలు ఏనాడో చెప్పాయి. ప్రకృతి పరంగా స్త్రీలు బలహీనులైనా, నేటి స్త్రీలు అన్ని రంగాల్లోనూ, పురుషలకు దీటుగా, ఇంకా చెప్పాలంటే పురుషుల కంటే గొప్పగా రాణిస్తున్నారు. భారతదేశంలో ఒక స్త్రీ ప్రధానిగా రాణించి, ముందుకు రావడమా అని ప్రశ్నించిన వారందరికీ సమాధానంగా ఎన్నో సరస్కరణలనుచేసి, ఎంతో మంది రాజకీయ ఉద్దండులను సైతం ఆశ్చర్యపరచి, చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించిన ఘనత శ్రీమతి ఇందిరాగాంధి గారిదే అని తెలియజేస్తున్నాను. స్త్రీల శక్తిని గుర్తించి, సమాజంలో మహిళలకు జరుగుతున్న అన్యాయాలకు చెలించి, వారి హక్కులను కాపాడాలన్న సదుద్దేశ్యంతో మహిళలకు 33 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తూ, చట్టాన్ని తీసుకురావడానికి ముందుకు వచ్చిన ఘనత స్వర్గీయ రాజీవ్‌గాంధీగార్కే దక్కుతుంది. స్త్రీలు త్యాగమూర్తులు, వారు ఎంతటి త్యాగానికైనా వెనుకాడరన్న నిజాన్ని నిర్ధారణ చేస్తూ, దేశంలోని అత్యున్నత పదవిని సైతం తృణప్రాయంగా భావించి, పదవికంటే ప్రజల సంక్షేమమే ముఖ్యమని చాటిచెప్పి, కోట్లది ప్రజల గుండెల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించిన శ్రీమతి సోనియాగాంధీ భారతజాతికే గర్వకారణమనడంలో సందేహం లేదు. శ్రీమతి సోనియాగాంధీ కూడా స్త్రీలకు రిజర్వేషన్స్ కల్పించాలన్న ధృడ సంకల్పంతో కృషి చేస్తుంటే, కొందరు స్వార్ధపరశక్తులు స్త్రీల ఎదుగుదలను చూడలేక, పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్ పాస్ వకాకుండా, అడ్డుతగులుతున్నారన్న విషయం మనందరికీ తెలిసిందే అని మనవి చేస్తున్నాను.

ఎన్నికలప్పుడు వేదికలెక్కి స్త్రీ సంక్షేమాన్ని మనసా, వాచా, కర్మణా మేము కోరుకుంటున్నాం. వారి అభివృద్ధి కోసం మా చివరి రక్తపు బొట్టును కూడా వెచ్చిస్తామంటూ ఉపన్యసించి గద్దెనెక్కిన వారంతా, ఈ రోజు ఒక చిన్న చట్టాన్ని అమలు లోకి తీసుకురాలేక పోతున్నారంటే వాళ్ల చిత్తశుద్ధిని శంకించాల్సి వస్తుంది అధ్యక్షా. గౌరవనీయులైన మన రాష్ట్రపతి గారు కూడా మొన్న శాసనసభలో ప్రసంగిస్తూ, My Government is committed for reservation of 33% for Women both in Legislature and Parliament అని చెప్పడంతో మళ్లీ ఆశలు చిగురించాయి.

ఒక కుటుంబంలోని స్త్రీ విద్యావంతురాలైతే, ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందన్న విషయం అందరికీ తెలిసిందే. కుటుంబం ఎప్పుడైతే అభివృద్ధిలోకి వస్తుందో, అప్పుడు ఆ సమాజం తప్పక అభివృద్ధి పథంలో పయనిస్తుందనడం ఎవరూ కాదనలేని సత్యం అని తెలియజేస్తున్నాను. కానీ, మన దేశ పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉందనడానికి నిదర్శనం, మెహబూబ్‌నగర్ జిల్లాని తీసుకుంటే ఇక్కడ పురుషుల అక్షరాశ్యత 57.87 శాతం ఉండగా, స్త్రీలు 32.83 శాతం ఉంది. ప్రభుత్వ పరంగా ఎన్ని సంస్కరణలు చేసినా, స్త్రీలలో మార్పు రావాలంటే స్త్రీలంతా అక్షరాస్యులు కావాలి. వీరు అక్షరాస్యులైనప్పుడే, సమాజంలో మార్పు

తప్పక వస్తుందన్న విషయాన్ని గుర్తించాలి. గ్రామీణ స్త్రీలలో అక్షరాస్యతా శాతాన్ని పెంచడానికి కృషి చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్న విషయం మర్చిపోరాదు.

ఈ కంప్యూటర్ యుగంలో కూడ ఆడ పిల్ల పుట్టుకే ఒక శాపంగా భావిస్తున్నిందువల్లే, స్త్రీలు అబార్షన్స్‌కు పాల్పడుతున్నారన్న విషయం ఎంత శోచనీయమో మీరే ఆలోచించాలి. ఈ పరిస్థితి మారాలంటే, ముందుగా ఇటువంటి కేసులను టేకప్ చేస్తున్న డాక్టర్లపై కఠిన చర్యలను తీసుకోవాల్సిందిగా మీ ద్వారా గౌరవనీయులైన ముఖ్యమంత్రిగార్కి విన్నవిస్తున్నాను. జాతి నిర్మాణంలో స్త్రీ శక్తిని వినియోగించుకోగలిగితే, సమసమాజం నిర్మాణమౌతుందనడంలో సందేహం లేదు. స్త్రీలు అశక్తులు, అబలలనే భావం చాలామంది పురుషుల్లో నాటుకుంది. కానీ, చరిత్ర పుటల్ని తిప్పి చూస్తే, ఒక్క రాజకీయ రంగమునేముంది, ఎడ్యుకేషన్, మెడిసిన్, నర్సింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, ఫ్యాషన్ టెక్నాలజీ, బ్యాంకింగ్ వంటి అనేక రంగాల్లో పురుషులతో పోటీ పడి, వారికంటే గొప్పగా రాణిస్తున్నారని చెప్పడానికి ఎంతో గర్విస్తున్నాను. అంతేకాకుండా, డిఫెన్స్, ఎయిర్‌ఫోర్స్, నేవీ మరియు పోలీసు వంటి తదితర శాఖల్లో ఆడవాళ్ళు పనిచేయలేరన్న ప్రచారం ఉన్నా, ఆయా రంగాల్లో కూడా వీరు ప్రవేశించి,పురుషులతో సమానమైన మన్ననలు పొందుతున్న మహిళలు ఎందరో ఉన్నారని తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వం చేసిన పెద్ద పొరపాటు ఏమంటే, ఆడవాళ్ళు అమాయకులు, అల్ప సంతోషులన్న భావంతో వారిని మటలతో మోసగించి గద్దెనెక్కగలమన్న అపోహతో వారిపై ఎంతో అభిమానం ఉన్నట్లుగా నటించినా, వారి ఆశలను అడియాసలు చేసి, ఆడవాళ్ళు అమాయకులం కాదు, అవసరమైతే, ఆదిశక్తులమై అధఃపాతాళానికి తొక్కివేయగల మని నిరూపించారు. అంతేకాదు, ఎన్నికల ముందు స్త్రీ సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ, పావలా వడ్డీకే డ్వాక్రా గ్రూపు మహిళలకు ఋణాలు ఇస్తున్నట్లుగా ప్రకటించారు. అయితే, వారికి ప్రయోజనం కలిగించే ఒక్క ఋణసౌకర్యమే కాకుండా ఇంకా వారిక ఉపయోగపడే స్కీమ్స్ అన్నింటినీ ప్రవేశపెట్టాలని గౌరవనీయులైన ముఖ్యమంత్రి గార్ని కోరుతున్నాను. ఈ చర్యల వనల్ల కుటుంబంలోని స్త్రీలకు సముచిత స్థానం కలగడమే కాదు, ఆమెకు రక్షణ కూడా లభిస్తుందన్న విషయాన్ని కాదనలేము. గత ప్రభుత్వం డ్వాక్రా సంఘాలకు ఎన్నో చేస్తున్నాఅమని ప్రకటించినా, నిజానికి ఆ సంఘాల్లోని సభ్యులందరినీ తమ పార్టీని బలోపేతం చేయడానికే ఉపయోగించడం ఆ పార్టీకే కాదు, డ్వాక్రా సంఘాలకే ఓ మచ్చను తెచ్చి పెట్టాయనడంలో సందేహం లేదు. అందుకే వాళ్ళ మాదిరిగా మొహాలు చూసి బొట్టు పెట్టే పద్ధతి కాకుండా, నిజంగా, జన్యూన్ గా పనిచేసే గ్రూపులను ఎంకరేజ్ చేయాలని కోరుకొంటున్నాను. అంతేకాకుండా, అవసరమైతే, దీని కోసం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ఆ కమిటీ ద్వారా నిజంగా అర్హులైన గ్రూప్స్‌ని ఎన్నిక చేసి వాళ్ళందరికీ రివాల్వింగ్ ఫండ్ అందేట్లు చూడాలని కోరుతున్నాను.

మన రాష్ట్రంలో ఎన్నో అనర్థాలకు దారి తీస్తున్న నాటుసారా, కల్తీకల్లు, అక్రమ మద్యాన్ని అరికట్టగల్గితే, మహిళల జీవితం మెరుగుపడటమే కాక ప్రభుత్వ వ్యయం కూడా పెరుగుతుంది అనడంలో సందేహం లేదు. నిజానికి సంఖ్యలో సగభాగం ఉన్న మేము, అన్నింటా సగభాగం కోరాలి కానీ, తరాలుగా పురుషాధిక్యత కలిగిన సమాజంలో ఉంటున్నాము, కాబట్టి ఒక్కసారిగా 50 శాతం అంటే వారిని బాధపెట్టినట్లు అవుతుందని కేవలం 33 శాతం కోరుకుంటున్నాం. చివరగా ఒక విషయం చెప్పాలి. ఈ అసెంబ్లీ హాల్‌లో ఎందరో నాతోటి సోదరులు ఉన్నారు. వాళ్లంతా పార్టీలేమైనా, ఎంతో విశాల హృదయం కలవారన్న విషయం అతి తక్కువ కాలంలోనే గ్రహించాను. అందుకే, మీ తోటి ఆడపడుచుగా మీ అందరినీ నేను కోరేదేమంటే, పార్టీలకు అతీతంగా, అంతా ఏకమై ఈ అసెంబ్లీలోనే స్త్రీలకు 33శాతం రిజర్వేషన్స్ తప్పక కావాలని ఒక తీర్మానం చేసి పంపిస్తే, ఇది మిగిలిన వారందరికీ మార్గదర్శకం కాగలదు. ఇది నా వ్యక్తిగత అభిప్రాయమేనని మనవి చేసుకుంటూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎల్.రాజారావు :- అధ్యక్షా, గిరిజన సంక్షేమం, ఎస్.సి., బి.సి., మరియు మైనారిటీ వెల్ఫేర్‌కి సంబంధించిన ఈ డిమాండ్స్‌పై మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. విచారకరమైన విషయమేమంటే, ఈ డిమాండ్స్‌పై చర్చిద్దాం అనుకొంటే, సభలోని కుర్చీలన్ని ఖాళీగా కనిపిస్తున్నాయి. ఎస్.సి., ఎస్.టి., బి.సి., మరియు మైనారిటీలు

మన జనాభాలో 85శాతం ఉంటారు. వారి ఓట్లను పొందే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న విషయం మర్చేపోరాదు. ఈ రోజు ముఖ్యమంత్రి గారు అఖిలపక్షం వెంట ఢిల్లీకి వెళ్లారు. వారి విషయంలో మాట్లాడ దలచుకోలేదు. కనీసం మా ప్రాంతంలో ఉన్న పవర్ సమస్యలపై మాట్లాడదామనుకొంటే పవర్ మినిస్టర్ లేడు. ఫైనాన్స్ మంత్రి గారు సభలో లేరు. గిరిజన శాఖ మంత్రి గారు సభలో ఉన్నారు. గిరిజనశాఖ మంత్రి గారు చెప్పినా, ఫైనాన్స్ మంత్రి, ముఖ్యమంత్రి గార్లే మా వినతులకు సంబంధించిన పరిష్కారం చేయగలరు. వారు సభలో లేరు. రాజ్యాంగ పరమైన అంశాల్లో కూడా మా ప్రాంతం నిర్లక్ష్యానికి గురౌతోంది. ముఖ్యమంత్రి గారు సభలో ఉండగా మేము వివిధ అంశాలపై చర్చిస్తే, చాలా సమస్యలు పరిష్కారం కావడానికి అవకాశం ఉంటుంది. సభలో హత్యలకు సంబంధించి, రోజుల తరబడి మనం చర్చించాము. ఆ సమయాల్లో ముఖ్యమంత్రి, ఫైనాన్స్ మంత్రి తదితర మంత్రులు సబలో ఉన్నారు. ఎస్.సి., బి.సి., మరియు మైనారిటీల ఓట్లు తీసుకొని ఇక్కడకువచ్చి మనం వీరికి సంబంధించిన డిమాండ్స్‌పై చర్చించేప్పుడు ఈ సభలో సభ్యులు లేక సీట్లు ఖాళీగా ఉండగా ఈ డిమాండ్స్‌పై చర్చించుకోవడం చాలా బాధా కరమని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు రేపు ఇక్కడకు వస్తారు కాబట్టి ఈ సభను రేపటికి వాయిదా వేసి సభలో సభ్యులంతా ఉన్నప్పుడు చర్చిస్తే మంచిగా ఉంటుందని భావిస్తున్నాను. ఇది న్యాయమైన కోరిక మీరు ఆలోచించండి.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి :- అధ్యక్షా, మన రాష్ట్రానికి నీటిని విడుదల చేయించే నిమిత్తం, ప్రభుత్వ పనిమీదే ముఖ్యమంత్రి గారు ఢిల్లీకి వెళ్లారు. ఫైనాన్స్ మంత్రి గారు తన ఛేంబరులో ముఖ్యమైన అంశాలపై ఎమ్.ఎల్.ఏ.లతో చర్చిస్తున్నారు. ఫైనాన్స్ మంత్రి గార్కి ఈ చర్చతో సంబంధం లేదు. డిమాండ్స్‌కి సంబంధించిన మంత్రులు సభలో ఉన్నారు. మీరు నూతనంగా ఎన్నిక కాబడిన సభ్యులు. మీకు కొన్ని విషయాలు తెలియవు. సభ్యులు మాట్లాడిన వెంటనే ఫైనాన్స్ మంత్రి గారు నిధులను మంజూరు చేయరు. దయచేసి సభను జరగనీయండి. ఈ విధంగా డిమాండ్స్‌పై చర్చను వాయిదా వేసుకొంటూ వెళితే కష్టం అని తెలియజేస్తున్నాను.

రా.7.10

ఈ రోజుకు ఈ బిల్ అవ్వాలి. ఇప్పుడు ఎక్కువ మంది కొత్త సభ్యులు వచ్చారు కాబట్టి అందరికీ అవకాశం ఇవ్వడం కొరకు ఈ విధంగా ప్రొలాంగ్ చేస్తున్నాం . మీరు మాట్లాడదలచుకుంటే మాట్లాడండి. దయచేసి మీరు పూర్తి చేయండి. లేకపోతే వేరే వాళ్లు మాట్లాడతారు.

శ్రీ ఎల్. రాజా రావు : అధ్యక్షా, బోధ్ నుంచి సమాజ్ వాదీ పార్టీ తరఫున నేను సభకు ఎన్నికైన సభ్యుణ్ణి, నన్ను మీరు ఫ్లోర్ లీడర్‌గా గుర్తించారు. మా ప్రాంతంలోని సమస్యల మీద మాట్లాడేందుకు నాకు సమయం కేటాయించడంలో మీరు పక్షపాతం చూపిస్తున్నారు. సరైన సమయం కేటాయించడం లేదు. అన్‌టచబుల్ పార్టీ అనా? ఎందుకు ఇలా చేస్తున్నారు? మా పార్టీని వెలివేశారా? మాకు మాట్లాడుతూ ఉంటే 5 నిమిషాలు కూడా సమయం ఇవ్వకుండా వెంటనే మీరు బెల్ నొక్కుతున్నారు. మేం అసలే ట్రైబల్స్‌మి. మీరు బెల్ కొడతారు మా గుండె జల్లుమంటుంది.

ఇక్కడ ఎవరికి మద్దతు ఇస్తారో, ఎవరికి ఇవ్వరో , ఇస్తారో లేదో కూడా మాకు తెలియడం లేదు. మేము కోరుకుంటున్నది, మా ప్రాంతంలో చాలా సమస్యలున్నాయి. వాటిని చెబుతున్నప్పుడు ముఖ్యమంత్రి గారు, ఫైనాన్సు మినిస్టరు గారు వింటే మాకు బాగుంటుంది. మేము సమస్యలను చెబుతున్నపుడు ప్రత్యక్షంగా వారు వినడానికి అవకాశం ఉంటుందన్నదే నా అభిప్రాయం తప్ప ఇంకేమీ కాదు. అందువల్ల ఈ విధంగా నా ఉద్దేశ్యం మీ ముందు ఉంచడం జరిగింది.

ముఖ్యంగా ఈ ప్రభుత్వం మా ట్రైబల్ వెల్ఫేర్ కొరకు కేటాయించిన బడ్జెట్ జోలికి నేను వెళ్లడం లేదు. మా ప్రాంతం అభివృద్ధి కోసం మీరు కేటాయించిన బడ్జెట్ సరిపోతుందా లేదా అన్న విషయాన్ని నేను ప్రభుత్వ విజ్ఞతకే వదలి వేస్తాను.

ముఖ్యంగా మా ప్రాంతంలో ఎడ్యుకేషన్‌కు సంబంధించిన విద్యాపరమైన సమస్యలను చూసినట్లయితే, అక్కడ బి.ఇడి. టీచర్స్ లేరు. మాథెమెటిక్స్, సైన్స్, సెకండరీగ్రేడ్ టీచర్స్ లేరు. జి.వి.కె. పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయి. ఇన్ని విధాలుగా ఉన్నా , టీచర్స్ లేకపోయినా పాఠశాలలు మాత్రం బ్రహ్మాండంగా నడచిపోతున్నాయి. మంచి ఫలితాలు వస్తున్నాయి. దీని పర్యవసానం ఏమిటంటే ఇక్కడ అధికారులు రిజల్ట్స్ రావాలని అడుగుతున్నారు. ఉపాధ్యాయులు లేకుండా 70,72,75,80 శాతం ఫలితాలు ఆ పాఠశాలల్లో ఎలా వస్తున్నాయి? ఆ ఫలితాలు వారు ఎలా సాధిస్తున్నారు? అది తెలియడం లేదు. దీని పర్యవసానం ఏమిటో అర్థం కావడం లేదు. ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు మాత్రం తమకు ఫలితాలు కావాలంటున్నారు. అదే విధంగా అక్కడ రిజల్టు వస్తున్నాయి. స్కూల్స్ ఉన్నప్పటికీ అకామిడేషన్ లేదు. అక్కడ 8, 9 సంవత్సరాల క్రితం జి.వి.కె. పాఠశాలలను మంజూరు చేశారు. ప్రాథమికమైన దశలో సరైనటువంటి పర్యవేక్షక సిబ్బంది లేకుండా, సరైన సదుపాయాలు లేకుండా ఉన్నాయి. నిజానికి రాయడం , చదవడం ప్రాథమిక దశలో రాదు. అ ఆ లు రాయడం రాని వారిని తెచ్చి ఆశ్రమ పాఠశాలలో 6 వ తరగతిలో జాయిన్ చేయడం జరుగుతోంది. మరి అక్కడ విద్యార్థులు 6 వ తరగతి నుంచి పదవ తరగతి వరకు పాస్ అవడం గానీ ఫెయిల్ అవడం గానీ జరుగుతోంది.

జివికె పాఠశాలలు మా ప్రాంతంలోని 11 మండలాలలో 550 ఉన్నాయి. ఈ రోజు వరకు వాటికి సంబంధించి భవనాలు లేవు. షెడ్సు లేవు. కనీసం పెంకులను సరఫరా చేయవలసిందిగా మేము ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఆ విధంగా ఇస్తే , చిన్న గుడిసెలు గానీ , పాకలు గానీ వేసుకొని, పాకలలో గానీ, గుడిసెలలో గానీ పిల్లలకు చదువు చెప్పవచ్చు. అయితే పాఠశాలలకు పక్కా భవనాలు లేవు. అందుచేత వర్షాలు పడితే పిల్లలకు కూర్చునేందుకు చోటుండదు. చలి కాలంలోనూ చలితో పిల్లలు కష్టపడతారు. దీనితో ఇంచుమించు గత్యంతరం లేని పరిస్థితులలో అక్కడ ఉన్న పాఠశాలలకు ఆరు మాసాల కాలం అప్రకటిత సెలవులే ఉంటున్నాయి. ఆ విధంగా పిల్లలు, ఇళ్లలోని వరండాలలో చదువులు ఎలా చదవగలుగుతారు?

విశాఖపట్నం ఏజెన్సీ ఏరియాలోని 11 మండలాలలో 110 వరకు హాస్టల్స్, పాఠశాలలు ఉన్నాయి. గిరిజన సంక్షేమ అధికారి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వైద్యానికి సంబంధించిన పర్యవేక్షణ చేయడానికి, పిహెచ్‌సి లలో వైద్యం ఏ విధంగా ప్రజలకు అందుతున్నదీ, కావలసిన సదుపాయాలు ఉన్నాయా లేదా అని పర్యవేక్షించడానికి ఎడిషినల్ డిఎమ్ అండ్ హెచ్ ఓ ఆఫీసు ఉంది. అక్కడ పర్యవేక్షణాధికారి పోస్టు గత రెండు సంవత్సరాలుగా ఖాళీగానే ఉంది. గిరిజన ప్రాంతాలలోని పరిస్థితులు ఈ విధంగా ఉన్నాయని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ పోస్టుగాని, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులు, ఎస్ఎమ్ఇ, జెఇ పోస్టులు, డిఆర్ఇ పోస్టులు, ఎండిఓ, ఎమ్ఆర్ఓలు మొత్తం ఈ అన్ని పోస్టులూ ఖాళీగానే ఉన్నాయి. స్కూల్‌లో బిఇడి టీచర్ పోస్టులు అన్నీ కూడా భర్తీ చేయకుండా ఖాళీగానే ఉన్నాయి. అన్ని పోస్టులలోనూ ఇన్‌చార్జీలే ఉన్నారు. ఈ విధంగా ఇన్‌చార్జీలతోనే గిరిజన ప్రాంతాలలో పరిపాలన సాగుతున్నది. ఈ విధంగా ఉంటే గిరిజనాభివృద్ధి ఏ విధంగా సాగుతుంది.

12 వేల మంది విద్యార్థులకు మొత్తం 863 మంది హాస్టల్ వర్కర్స్ అవసరం ఉంది. కానీ ఇక్కడ ఉన్న వారు 461 మంది మాత్రమే. వీళ్లంతా కూడా డెయిలీ వేజ్ వర్కర్సే. పని చేస్తూ ఉండగా వారు చచ్చి పోతే , వారి తర్వాత కనీసం మళ్లీ ఆ కుటుంబానికి సంబంధించిన వ్యక్తులకో, అతని భార్యకో ఉద్యోగం ఇచ్చే అవకాశం కూడా అక్కడ లేదు. ఎందుకంటే అసలు ఈ పని చేసే వారే డెయిలీ వర్కర్స్. వారికే ఉద్యోగ భద్రత లేదు. వారు పర్మెనెంట్ ఉద్యోగులు కాదు. కానీ వారు చాలా శ్రమ పడుతున్నారు. అలాంటి పోస్టులు ఇంకా 402 మందిని భర్తీ చేయవలసిన అవసరం ఉంది. ఆ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

మా ఏరియాలో ఎపిఆర్ ట్రైబల్ హై స్కూల్స్, కాలేజీలు ఉన్నాయి. వాటికి సంబంధించి టీచర్స్‌గానీ, లెక్చరర్స్ గానీ పర్మినెంట్ ఉద్యోగులు ఎవరూ లేరు. టిజిటి లు, టిఆర్‌సిలతో ఈ ట్రయిబల్ వెల్ఫేర్‌ను డైవర్ట్ చేయడం జరిగింది. అంతకు ముందు సోషల్ వెల్ఫేర్ ప్యాట్రన్‌లో ఉన్నప్పుడు కావలసినంత మంది టీచర్స్, లెక్చరర్స్ ఉండే వారు. ఈ విధంగా ట్రైబల్ వెల్ఫేర్‌ను విడదీసిన తర్వాత టీచర్స్, లెక్చరర్స్ ఉండకపోవడంతో, ఇది ట్రైబల్ వెల్ఫేర్ కాదు, ఆ మాటను ప్రక్కన పెట్టి ట్రబులిజమ్ అయింది. ఈ విధంగా ట్రైబల్ వెల్ఫేర్ నుండి విడదీయబడటం మూలంగా వీరి సమస్యలు ఎక్కువగా, సత్వరం పరిష్కారం చేయడానికి అవకాశం ఉంటుందని అనుకున్నప్పటికీ ఆ విధంగా మాత్రం జరగడం లేదు. ఇంకా పరిస్థితులు క్లిష్టతరమయ్యాయి. అది వరకు విద్యలో నాణ్యత ఉండేది. ఇప్పుడు పరిస్థితి అధ్వాన్నంగా మారింది.

కొయ్యూరులో జూనియర్ కాలేజీ ఉండేది. ఆ కాలేజీలో పిల్లలు చదువు కోవడం మూలంగా అక్కడ నక్సలైట్స్ తయారవుతున్నారని చెప్పి, ప్రభుత్వం ఆ కాలేజీని ఎత్తివేయడం జరిగింది. అధ్యక్షా, తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. కొయ్యూరులో ఉన్న కాలేజీలో చదివితే నక్సలైట్స్ తయారవుతారన్నారని కాలేజీని మూయించారు. మరి ఉస్మానియా, కాకతీయ యూనివర్శిటీలు నక్సల్స్‌ను తయారు చేసే కర్మాగారాలని అప్పుడు చెప్పారు. ఆ విషయం వార్తా పత్రికలలో రాశారు. మరి ఆ యూనివర్శిటీలను ఎందుకు ఎత్తి వేయడం లేదు. ఇంకా ఎందుకు కొనసాగిస్తున్నారు.

ట్రైబల్ ఏరియాలో మండలానికి ఒక హైస్కూల్ ఉంది. అక్కడ పదవ తరగతి వరకు హాస్టల్ సదుపాయాలున్నాయి. స్కూల్, జూనియర్ కాలేజీలు అక్కడ ఉన్నప్పటికీ లెక్చరర్స్ లేరు, భవనాలు, ఫర్నిచర్ ఏదీ లేదు. మండలానికి రెండు కాలేజీల చొప్పున దాదాపు 15, 16 కాలేజీలు ఏజెన్సీ ఏరియాలో పెట్టారు. పాడేరులో ఒకే ఒక్క డిగ్రీ కాలేజీ ఉంది. దానికి సఫిషియెంట్ అకామిడేషన్ లేదు. స్టాఫ్ లేరు. ఆ సదుపాయలను కల్పించి, శాశ్వత బోధనా సిబ్బందిని నియమించాలి.

అరకు లో గవర్నమెంట్ జూనియర్ కాలేజీని పెట్టారు. మహిళలకు సంబంధించిన జూనియర్ ఎపిఆర్ఇడబ్ల్యు గరల్స్ కాలేజీ ఉంది. దానిని డిగ్రీ కాలేజీ స్థాయికి పెంచాలి. అదే విధంగా చింతపల్లిలో ఎపిఆర్ఇడబ్ల్యుని డిగ్రీ కాలేజీగా పెంచాలి. అలాగే ఒక బిఇడి కాలేజీ ఇవ్వాలి అలాగే పాడేరుకు ఒక యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. విశాఖపట్నం, విజయనగరానికి 45 కి.మీ. దూరంలో యూనివర్శిటీ ఉంది. అక్కడి నుంచి కాకినాడకు సంబంధించి కొంత దూరంలో ఒక యూనివర్శిటీ ఉంది. విశాఖపట్టణానికి 110 కి. మీ. దూరంలో పాడేరు ఉంది. అక్కడ హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి యూనివర్శిటీ లేదు. అందుచేత ఒక యూనివర్శిటీ ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.
రా.7.20

అధ్యక్షా, ఈ సభలో మా పార్టీ తరుపున ఒక్కడనే అతి తక్కువ సమయం ఇస్తున్నారు. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి చాలామంది ఎస్.టి.లు, ఎస్.సిలు, బి.సి.లు, మైనారిటీస్ వారి సమస్యలు నా దృష్టికి తీసుకొస్తారు. తను ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొనిరావాలి, సమయం సరిపోదు. చివరిగా ఈ బడ్జెటు రూపొందించే ముందు ముఖ్యమంత్రిగారి సమక్షంలో ట్రైబుల్ ఏరియాస్‌కు సంబంధించిన మొత్తం ఎంఎల్ఏలతో సంబంధిత అధికారులతో ఒక సమావేశము ఏర్పాటు చేసిన తరువాత సమస్యలు అన్ని మాట్లాడడానికి అవకాశం వుంటుంది. ఆ తరువాత బడ్జెటు రూపొందించినట్లయితే అవసరాలకు అనుకూలంగా మా సమస్యల పరిష్కారానికి అనుకూలంగా బడ్జెటు రూపొందించడానికి అవకాశం వుంటుందని తమరి ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఇప్పుడైనా సరే మా ట్రైబల్ ఎంఎల్ఏలతో సంబంధిత అధికారులతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్.రవీంద్రకుమార్(దేవరకొండ):అధ్యక్షా, ఈ రోజు గృహ నిర్మాణ పద్దులపైన మాట్లాడడానికి అవకాశం కల్పించిన పార్టీకి అదే విధంగా అధ్యక్షుల వారికి నమస్కారములు తెలియచేస్తున్నాను. ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా పక్కా గృహాల నిర్మాణం మన అందరికి తెలుసు. ఆర్‌పిహెచ్ క్రింద 22,500 రూపాయలు కేటాయిస్తున్నారు. పేద వారికి వసతి కల్పించడం కొరకు పక్కా గృహాలు నిర్మాణం చేయడం కొరకు 40 నుంచి 50 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుంది. అలాంటిది 22,500రూపాయలతోటి ఈ గృహ నిర్మాణం కోసం చాలా ఇబ్బంది పడుతున్నారు. అదే విధంగా ఐఏవై లో 20 నుంచి 25 వేల రూపాయలకు పెంచారు కాని ఇంతవరకు ఇవ్వడం లేదు. లబ్దిదారులు బ్యాంకుల ద్వారా ఎకౌంట్ ఓపెన్ చేసి తద్వారా వాళ్లకి పేమెంటు చేయడం వల్ల బ్యాంకులు చుట్టూ తిరుగుతున్నారు. కాబట్టి వారికి ప్రభుత్వమే డైరక్టుగా చెక్‌ల ద్వారా పేమెంటు చేసే విధంగా ఆలోచన చేయాలి, చెక్ ద్వారా పేమెంటు చేస్తే ఎలాంటి అవినీతికి ఆస్కారం వుండదు, లబ్దిదారులకు సమయం వృధా కాకుండా వుంటుంది. పక్కా గృహాలకు సంబంధించి డి.ఇ.లు రెవెన్యూ డివిజన్‌కు ఒక్కరు మాత్రమే ఉన్నారు. అలాంటి సందర్భంలో 4,5 నియాజకవర్గాలకు సంబంధించి డి. ఇ. ఒక్కరే ఉండడంవల్ల చాలా సమయం వృధా అవుతుంది దయచేసి రెవిన్యూ డివిజన్‌లో కనీసం 2 డిఇలను ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. ఈ పక్కా గృహాలకు సంబందించి కోటాలు ఉన్నాయి , ఎప్పుడు ఈ సమస్య తీరడం లేదు కాబట్టి గ్రామాన్ని కాని మండలాన్ని కాని యూనిట్‌గా తీసుకొని నిజమైన పేదవారికి ఈ పక్కా గృహాలు అందేటట్లు ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎప్పుడో ఎస్.సి., ఎస్.టిలకు ఇచ్చిన ప్రభుత్వ గృహాలు కూలిపోయినాయి . అట్టి వారిని గుర్తించి ప్రభుత్వం స్పె షల్ కోటా క్రింద వారికి గృహ నిర్మాణం చేపట్టాలని తెలియచేస్తున్నాను. ఐఏవై గృహాలు కూలిపోయి , ప్రమాదవశాత్తు తాండాలలో కాలిపోయిన ఇళ్లు కాని సహాయం చేయకుండా చాలా కాలయాపన చేస్తున్నారు. అందులోభాగంగానే దేవరకొండ నియోజకవర్గంలో సందిపేట మండలం పోలియానాయక్ తాండా ముడదల్ల గ్రామ పంచాయితీలో సంబంధించి వున్నది. దాదాపు 2 సంవత్సరాల క్రితం 40 గృహాలు కాలిపోయినాయి. ఇంతవరకు ఎలాంటి మంజూరు ఇవ్వక ఇళ్లు లేక అలాంటి గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాలిపోయిన వారికి వెంటనే మంజూరు ఇప్పించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. శిశు సంక్షేమానికి సంబంధించి రాష్ట్రం మొత్తం మీద350 ప్రాజెక్టులు ఉన్నాయి అందులో 100 ప్రాజెక్టులు కాంట్రాక్టు బేసెస్‌లో పనిచేస్తున్నాయి అలాంటి వాటిని రెగ్యులర్ చేయాలని వర్కింగ్ ఉమెన్ హాస్టల్‌ను జిల్లాకు ఒకటి ఏర్పాటు చేయాలని,అంగన్‌వాడీ టీచర్సుకు నెలకు వెయ్యి రూపాయలు జీతం ఇస్తున్నాము, అలాంటి అంగన్ వాడీ టీచర్సుకు ప్రతినెల జీతం ఇవ్వకుండా 4,5 నెలలకు బడ్జెటు కేటాయించడంవల్ల వాళ్లకి జీతాలు లేక ఇబ్బంది జరుగుతుంది. అలాంటి వారికి ప్రతి నెల మొదటి వారంలో జీతాలు చెల్లించాలి. అదే విధంగా ఆయాలకు జీతం 260 నుంచి 500 రూపాయలకు పెంచారు. వారికి ప్రతి నెల జీతాలు ఇవ్వాలని, అదే విధంగా గిరిజనుల తండాలలో ఆడపిల్లలను అమ్ముకొనే పరిస్థితులు చాలా ఉన్నాయి కాబట్టి ఇప్పటికే తండాలలో అంగన్ వాడి కేంద్రాలు ఏర్పాటు చేయాలి, ఆడశిశువు సంరక్షణ పథకం క్రింద ఇంతకు ముందు 5 వేల రూపాయల ఇచ్చే వారు ఇప్పుడు 4 వేల రూపాయలకు తగ్గించారు. దానిని 5 వేల రూపాయలకు పెంచి అమలు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సమభావన సంఘాల పేరుతోటి మహిళలను ఎంఆర్ఓ, ఎండిఓ ఆఫీసులు చుట్టూ తిప్పుతున్నారు. సమభావన సంఘాలకు ఇప్పటివరకు కొన్ని సంఘాలకు మ్యాచింగ్ గ్రాంట్ కూడ ఇవ్వలేని పరిస్థితి , ఆ మ్యాచింగ్ గ్రాంట్ ఇప్పించి వాళ్లని కాపాడవలసిన ఉన్నదని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ.గోవిందనాయక్(ఖానాపూర్): అధ్యక్షా, 2001 సంవత్సరం లెక్కల ప్రకారంగా ఆంధ్రప్రదేశ్‌లో 33 తెగలతో 5,938గ్రామాలలో 50 లక్షల 20 వేల జనాభాతో కూడుకొని వుంది. ఇందులో జనాభా ప్రాతిపదిక ప్రకారంగా 6.59 శాతం ఫండ్సు రావలసి వుంది. ఆ విధంగా జరగలేదు, అయితే సంతోషం ఏమంటే గత సంవత్సరం 433.50లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం 544.50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. గత సంవత్సరం కంటే 111 కోట్ల రూపాయలు ఎక్కువ కేటాయించడం జరిగింది. ఎస్.సిలకు గత సంవత్సరం కంటే ఎక్కువ కేటాయించడం జరిగింది. అయితే కేటాయింపుల్లో గత సంవత్సరం విద్యకొరకు మొత్తం ఎమౌంట్‌లో 55శాతం బడ్జెటు కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం

పెంచడం పోయి 51 శాతమే కేటాయించడం జరిగింది. దీనివల్ల కాస్త ఇబ్బందులు ఫీల్ పడుతున్నది వాస్తవం . అయితే విద్య అతి ముఖ్యమైనది. గిరిజనులకు, ఎస్.సిలకు, బిసిలకు, మైనారిటీస్ వాళ్లకి దానివల్లనే ఉన్నతిచెందేది, ముందుకుపోయేది వున్నది. విద్య గురించి మీ ద్వారా ప్రభుత్వానికి ఇంతకుముందు ఎవరు ఏది చేసినా ఇప్పుడు అపారమైన అనుభవం అవగాహన కల్గిన రెడ్యానాయక్ లాంటి వాళ్లు మంత్రిగారు చూస్తున్నారు. దీనిని తప్పకుండా పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. చాలామంది గౌరవ సభ్యులు చాలా విషయాలు తెలియపర్చడం జరిగింది. వాటిజోలికిపోకుండా ఒక్క నాలుగు ముఖ్యమైన సమస్యల మీద ప్రభుత్వ దృష్టికి తీసుకొనివెళుతాను. గిరిజనులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో 11లక్షల 80వేల మంది విద్యార్థులు విద్య నేర్చుకోడానికి పోతున్నారు. అందులో హాస్టల్సు, ఆశ్రమ స్కూల్సు, రెసిడెన్షియల్ స్కూల్సు, బెస్టు ఎవైల్‌బుల్ , ద్వారా 2 లక్షల 62 వేల గిరిజన విద్యార్థులు ప్రభుత్వ పరంగా అన్ని సౌకర్యాలు పొందుతున్నారు. 9 లక్షల మంది గిరిజన విద్యార్థులు వట్టిగా స్కూలుకు పోయి మిడ్డేమీల్స్, ఫ్రీ బుక్స్ ద్వారానో చదువుకుంటున్నారు. లిట్రసీరేటు ముందుకుపోలేకపోతున్నది.
రా.7.30

కాబట్టి దీనిపై ప్రభుత్వం చాలా శ్రద్ధ చూపించవలసిన అవసరం ఉన్నది. ఆ 2,62,000 మందికి ఏవిధంగా ప్రభుత్వం సహాయసహకారాలు అందిస్తోందో అదేవిధంగా మా 9 లక్షల మందికి కూడా సహాయసహకారాలు అందిస్తేనే ముందుకుపోయే అవకాశం ఉంది కాబట్టి దీనిపై ప్రభుత్వం శ్రద్ధ చూపించవలసిన అవసరం ఉన్నది. ఎస్.సి., ఎస్.టి.ల మధ్య కొన్ని వ్యత్యాసాలు పాటిస్తూ ఉండటంవలన ఎస్.టి.లకు కొంత అన్యాయం జరుగుతోంది. ఎస్.టి.లకు రామాంతపూర్, బేగంపేట పబ్లిక్ స్కూల్స్‌లో బ్రైట్ బాయ్స్ స్కీమ్ ఉండేది. అదే స్కీమ్ ఎస్.సి.లకు కూడా ఉన్నది. ఎస్.టి.లకు వచ్చేసరికి దాంట్లో కొంత డిఫరెన్స్ వచ్చింది. బెస్ట్ ఎవైలబుల్ స్కీమ్ అని వారు పెట్టటం జరిగింది. ఆ స్కీమ్‌లో ఏ స్కీమ్‌లో ఎంత కావాలో అంత స్కాలర్‌షిప్ రాకపోవటంవలన నానా ఇబ్బందులుపడుతున్నారు. ఎస్.సి.లకు ఏవిధమైన విద్యా సౌకర్యాలు కల్పిస్తున్నారో ఎస్.టి.లకు కూడా అదేవిధమైన విద్యా సౌకర్యాలు కల్పించవలసిన అవసరం ఉన్నది.

ఈనాడు ఏజన్సీ ఏరియాలోని అన్ని మండలాలలో జూనియర్ కళాశాలలు నిర్మించటం జరిగింది. అన్ని మండలాలలో జూనియర్ కళాశాలలు నడుస్తున్నాయిగాని డిగ్రీ కళాశాలలు లేవు. డిగ్రీ కళాశాలలు లేనిచోట్ల అవి ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. ముస్లిం మరియు క్రిష్టియన్ మైనారిటీలకు ఏవిధంగా అయితే మెడికల్ మరియు ఇంజనీరింగ్ కాలేజెస్ ఇస్తున్నారో అదేవిధంగా ట్రైబల్స్‌కు కూడా కాలేజెస్ కేటాయిస్తే ఇంకా ఎక్కువమంది చదువుకునే అవకాశం ఉంది. ఆదిలాబాద్ జిల్లాలో ఉట్నూరు ఏజన్సీ ఏరియాలో ఒక ట్రైబల్ యూనివర్సిటి నిర్మిస్తే విద్యా విధానంలో మార్పులు వచ్చి గిరిజనుల్లో లిటరసీ రేటు పెరగటానికి గొప్ప అవకాశం ఉన్నది. రామాంతపూర్, బేగంపేట పబ్లిక్ స్కూల్స్‌కు జిల్లాలనుండి 5వ తరగతిలో అడ్మిషన్‌కు స్టూడెంట్స్‌ను పంపిస్తారు. అక్కడ వారు చదివేది తెలుగు మీడియం. తెలుగు మీడియంలో చదివిన విద్యార్థులను రామాంతపూర్, బేగంపేట పబ్లిక్ స్కూల్స్‌లో 5వ తరగతి అడ్మిషన్‌కు పంపిస్తే వారు ఏవిధంగా సెలెక్ట్ అవుతారు? గవర్నమెంట్ దీనిపై సరైన శ్రద్ధ చూపించి పరిశీలించాలి.

వీటన్నింటినీ సరిదిద్దాలంటే ఉప ప్రణాళిక ఒక్కటే శరణ్యం. మహారాష్ట్ర ప్రభుత్వం ఉప ప్రణాళికద్వారా డెవలప్‌మెంటల్ ఫండ్స్ అన్నింటినీ ఏవిధంగా ఒకచోటకు తీసుకువచ్చిందో ఆవిధంగా చేస్తే తప్ప ప్రస్తుత కష్టాలు, బాధలు తీరవు. అవి తీర్చటానికి ఇదొక్కటే మార్గం. ప్రభుత్వం దానిపై శ్రద్ధ చూపించాలి. రూ.13 కోట్ల బడ్జెట్‌లో 6% ఈ ఉప ప్రణాళికతో ఒకచోట డిపాజిట్ చేస్తే దాదాపు రూ.800 కోట్లు జమ అవుతాయి. ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో నీరు లేక, రోడ్లు లేక, కరెంట్ లేక ఇబ్బందులుపడుతున్నాము. ఉప ప్రణాళిక క్రింద రూ.800 కోట్లుగాని, రూ.400 కోట్లుగాని కేటాయిస్తే ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్లు, ఇళ్లు, రోడ్లు నిర్మించుకోవచ్చు. డ్రింకింగ్ వాటర్‌కు రూ.100 కోట్లు లేక రూ.50 కోట్లు ఇచ్చి సమస్యను పరిష్కరించుకోవచ్చు. రూ.100 కోట్లు లేక రూ.50 కోట్లు ఎలక్ట్రిసిటీకి కూడా ఇచ్చుకోవచ్చు. అందువలన మహారాష్ట్ర తరహాలో ఉపప్రణాళికద్వారా ఫండ్స్

అన్నింటినీ ఒకచోట చేరిస్తే ఇవన్నీ తీర్చుకోవటానికి అవకాశం కలుగుతుంది. గిరిజనులు ఎక్కువమంది వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకుతారు. కనుక వ్యవసాయంపైన చాలా శ్రద్ధ చూపించాలి. 1980 కంటే ముందునుండి వారు ప్రభుత్వ భూములు సాగుచేసుకుంటున్నారు కాబట్టి వారి పేరు మీద పట్టాలు ఇప్పిస్తే వారికి సౌకర్యవంతంగా ఉంటుంది.

గిరిజనులు సేద్యంచేసుకోవటానికి ప్రభుత్వపరంగా రూ.40,000 ఇచ్చి ఒక బావి త్రవ్విస్తున్నారు. దానికి రూ.18,000తో ఒక కరెంట్ మోటారు ఇస్తున్నారు. 3, 4 ఎకరాల భూములకు పట్టాలు ఇస్తున్నారు. ఎడ్ల జతలు మొదలైన అన్ని సౌకర్యాలు ఐ.టి.డి.ఎ. ద్వారా, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌ద్వారా రైతుల కొరకు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి అందిస్తున్నారు. కాని తరువాత దానిని చూడటంలేదు. ఫ్యూజ్ పోయినా ఆ రైతు ఫ్యూజ్ కొనుక్కునే పరిస్థితిలో లేడు. తుఫాను వచ్చి పోల్స్ వంగిపోతే పోల్స్‌ను చక్కగా నిలబెట్టుకుని కరెంట్ పొందగలిగే స్థితిలో కూడా రైతు లేడు. కాబట్టి ఫాలో అప్ యాక్షన్ చేస్తే తప్ప ఈ లక్షల రూపాయల ఖర్చుకు సార్థకత ఒకగూరదు. ఫాలో అప్ చేయాలి. అప్పుడు అభివృద్ధి దిశలో ముందుకుపోవటానికి అవకాశం ఉంది.

నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు సకాలంలో సరఫరా చేయాలి. మనం ప్రతిరోజు చూస్తున్నాము. రోడ్డు మీద ప్రతి దుకాణంలో సీడ్స్ అమ్ముతున్నారు. నాణ్యత లేని సీడ్స్ పోతున్నాయి. గిరిజనులు పండిస్తున్న పంట దళారీల పాలుకాకుండా జి.సి.సి. ద్వారా కొనుగోలుచేసి గిరిజనులకు మంచి రేట్లు ఇచ్చేట్లుగా చూడాలి. మన ముఖ్యమంత్రిగారు రైతు బాంధవుడు, రైతు నాయకుడు కాబట్టి రైతులు పండించిన పంటలకు నాణ్యమైన ధర కల్పించి ప్రతి సంవత్సరం 10% రేటు పెంచవలసిన అవసరం ఉన్నది.

చాలా అన్యాయాలు జరుగుతున్నాయి. మాలో మాకే, ఎస్.సి.లకు మరియు ఎస్.టి.లకు మధ్య విభేదాలు తెస్తున్నారు. ఎస్.సి.లకు భూములు పంచుతున్నారు, ఎస్.టి.లకు లేదు. ఎస్.సి.లకు లిమిట్ లేకుండా అన్ని లోన్స్ ఇస్తున్నారు. మాకు లిమిట్ పెడుతున్నారు. సబ్సిడీలో లిమిట్, మార్జిన్ మనీలో లిమిట్. అన్నింటిలో మాకు లిమిట్ పెట్టారు. కాబట్టి ఈ ప్రభుత్వం దయచేసి ఎస్.సి.లకు ఏవిధంగానైతే అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారో అదే విధంగా మాకు కూడా అన్ని సౌకర్యాలు కల్పించవలసిన అవసరం ఉన్నది. జి.సి.సి., మరియు ట్రైకార్‌లు ఉన్నాయి. గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్‌ద్వారా రైతులు పండించిన పంటకు మంచి ధరలు ఇప్పించాలి. గిరిజనులు బంక తీస్తారు, కత్తాలు తీస్తారు, బీడీ లీవ్స్ కలెక్ట్ చేస్తారు. బంక చెట్లు రోజు కొట్టికొట్టి అన్నీ పోయాయి. అదేవిధంగా విప్పపూల చెట్లు, కత్తా చెట్లు, బీడీ చెట్లు కనుమరుగైపోతున్నాయి. కనుమరుగవుతున్న కత్తా చెట్లు, బంక చెట్లు, విప్పపూల చెట్లు, చింత చెట్లు, మామిడి తోటల స్థానంలో జి.సి.సి. క్రొత్తవాటిని పెంచటంలేదు. గిరిజనులు వాటితోనే బ్రతుకుతారు. కాబట్టి ఆయా చెట్లను జి.సి.సి. మరలా పెంచటంద్వారా గిరిజనుల ఉన్నతికి తోడ్పడవలసిన అవసరం ఉన్నది.

నక్సల్స్ సమస్య ఉన్నది. నక్సల్స్ ఎక్కడైనా గొడవ చేసినా, బ్లాస్టింగ్ చేసినా, పోలీసులను నక్సల్స్ ఎక్కడైనా చంపినా గిరిజనులందరినీ, ఊరికి ఊరు, 50మంది, 200 మందిని తీసుకెళ్లి పోలీస్ స్టేషన్‌లో కూర్చోపెడుతున్నారు. వారికి బువ్వ పెడుతున్నారని, వారికి సహాయం చేస్తున్నారని, తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేయలేదని, టి.ఆర్.ఎస్.నుండి ఎవరైనా గెలిచినా వారందరినీ పోలీస్ స్టేషన్లకు తీసుకెళ్లి నానా ఇబ్బందులుపెడుతున్నారు. రోజూ ఎక్కడ గొడవైనా వారందరినీ పోలీసు స్టేషన్లకు తీసుకెళ్లడం, వారు అక్కడే పండుకోవటం, పోలీసు స్టేషన్‌లో రోజూ హాజరవ్వటం జరుగుతోంది. దీనితో గిరిజన రైతులు వేసుకున్న పంటలను పిట్టలు తినిపోతున్నాయి, పశువులు తినిపోతున్నాయి, జంతువులు తినిపోతున్నాయి. దానికి వెంటనే స్వస్తి చెప్పవలసిన అవసరం ఉన్నది. వారిపై పెట్టిన కేసులన్నీ మాఫీ చేయవలసిన అవసరం ఉన్నది.

రా.7.40

అధ్యక్షా, అదేవిధంగా హౌసింగ్ కాని, బీసీ వెల్ఫేర్,ట్రైబల్ వెల్ఫేర్, వుమన్ వెల్ఫేర్, చైల్డ్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్ వికలాంగుల వెల్ఫేర్ మొదలైన అన్ని వెల్ఫేర్ శాఖలకు సంబంధించి బడ్జెట్ పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఆ బడ్జెట్‌ను పూర్తిగా ఖర్చు చేయాలని సంబంధిత మంత్రులను కోరుతూహృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకంటున్నాను.

శ్రీ నాజర్ వలి(విజయవాడ– పడమర)ః అధ్యక్షా, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం కోసం ఈ బడ్జెట్‌లో కేటాయించిన మొత్తం గతంలో కంటే తక్కువగా వున్నది కాబట్టి దాన్ని మరింత పెంచవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యంగా వక్ఫ్ బోర్డుకు సంబంధించి మసీదులు, శాదీఖానాల నిర్మాణం అదేవిధంగా పాత మసీదుల పునరుద్ధరణ, జామియా మసీదు నిర్వహణకు సంబంధించి మొత్తం ఈ బడ్జెట్‌లో రు.39 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది.ఇది ఏమాత్రం సరిపోదు. దీనిని పెంచవలసిన అవసరముంది. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలు 84 లక్షల మంది వున్నారు. వీరిలో అత్యధికులు నిరక్షరాస్యులుగా వున్నారు వారంతా చాలా హీన స్థితిలో బ్రతుకుతున్నారు అలాంటి వారిని పైకి తీసుకురావడానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలి.బడ్జెట్‌లో మీరు కేటాయించిన నిధులు సగటున ఒక్కొక్కరికి రు.47/- మాత్రమే వస్తుంది. ఇది ఏ మూలకు సరిపోతుందో ప్రభుత్వం ఆలోచించాలి.అందువల్ల మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే భవిష్యత్‌లో నైనా వారికి ఎక్కువ కేటాయింపులు చేయాలి. ముస్లిమ్ మైనారిటీలకు ఇళ్లస్థలాల మంజూరు విషయంలో కాని గృహ నిర్మాణం విషయంలో కాని అత్యధిక ప్రాధాన్యమివ్వాలి. ఈ నాడు ముస్లిమ మైనారిటీలకు గృహ నిర్మాణం విషయంలో కేవలం పది శాతం కూడా అమలు పరచడం లేదు. 1985లో మైనారిటీల ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. దాని ద్వారా వారికి తత్కాల్ స్కీమ్ ద్వారా పళ్ళు, కూరగాయలు లాంటి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకోవడానికివారికి విరివిగా రుణాలు మంజూరు చేసి వారి జీవనోపాధి కోసం తోడ్పడవలసి వుండగా ఈ నాడు ఆ కార్పోరేషన్‌ద్వారా సక్రమంగా రుణాలు అందడం లేదు.దానికి కారణం ఆ ఆర్థిక సహకార సంస్థకు ప్రభుత్వం సరియైన నిధులు కేటాయించకపోవడమే. కాబట్టి దానికి సరియైన స్థాయిలో నిధులు కేటాయించి పేద ముస్లిమ్ మైనారిటీ ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నాను.అదేవిధంగా ముస్లిమ్ మైనారిటీ యువకులకు ఆటోనగర్‌లో ఆటోమొబైల్ వర్క్‌షాపులు పెట్టుకోవడానికి అదేవిధంగా ముస్లిమ్ మహిళలుబయటికి రారు కాబట్టి వారు ఇళ్లల్లోనే చేసుకునేందుకు వీలుగా కుటీర పరిశ్రమలు నెలకొల్పుకొని జీవనోపాధి పొందడానికి వీలుగా రుణ సహాయం అందించాలి. ముస్లిమ్ మైనారిటీల కొరకు ఈ నాలుగు పథకాలకు బడ్జెట్‌లో పద్నాలుగుకోట్ల పది లక్షల రూపాయలు మాత్రమే కేటాయించడం జరిగింది. ఇది ఎంత మాత్రం సరిపోదు. కాబట్టి దీనిని ఇంకా పెంచవలసిన అవసరముంది. ముస్లిమ్ మహిళలకు డ్వాక్రా గ్రూపు మహిళలతో సమానంగాఆర్థిక సహాయం అందించి వారిని ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరముంది. ముస్లిమ్ మహిళలు తమ జీవనోపాధికి అవసరమైన వృత్తులు కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకొనడానికి వారికి ఇతోధికంగాసహాయపడాలని కోరుతున్నాను.ముస్లిమ్ మహిళలు ఈనాడు సరియైన చదువు సంధ్యలు లేనందువల్ల ఆరోగ్యం పట్ల అవగాహన లోపించి తరచుగా అనారోగ్యం పాలవుతున్నారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలుఎక్కువ సంఖ్యలో మృత్యువాతపడుతున్నారు.

అలాంటి వారిచికిత్సలకోసం ఆర్థిక సహకార సంస్థ ద్వారా ఆదుకోవలసిన అవసరముంది.అందుకోసం ఈ బడ్జెట్‌లో కేవలం రు.25 లక్షలు మాత్రమే కేటాయించడం సబబు కాదు.దాన్ని ఇంకా పెంచాలి.

ఈనాడు వక్ఫ్ ఆస్తులు దాదాపు 156 లక్షల వరకు ఉన్నాయి. అవన్నీ అన్యాక్రాంతమయ్యాయి. వీటిని పరిరక్షించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి.ఇవి పలు జిల్లాలలో దురాక్రమణకు గురై స్వాహాకు గురవుతున్నాయి. వాటిని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నది. ఈ నాడు ఉర్దూ మీడియమ్‌లో చదువుకునే వారికి మెరుగైన విద్యావకాశాలు కల్పించాలి. మా విజయవాడలో ఉర్దూ మీడియమ్‌లోఇంటర్మీడియట్‌చదువుకున్న 40 మంది విద్యార్థులకు ఉర్దూ మీడియమ్‌లో డిగ్రీ చదువుకునే

అవకాశం లేనందువల్ల వాళ్లు వేరే ప్రాంతాలకు వెళ్లి చదువుకోవలసి వస్తున్నది. లేకపోతే అంతటితో చదువును మానివేయవలసి వస్తున్నది. కాబట్టి విజయవాడలోనే డిగ్రీలో ఉర్దూ మీడియమ్ కోర్సు ప్రవేశపెట్టాలని కోరుతున్నాను.

చైర్మన్: పడాల అరుణ గారూ.... మాట్లాడండి......

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, మనం డిమాండ్స్ మీద చర్చ జరిపి వాటిని పాస్ చేసుకోవాలనే ఉద్దేశంతోనే సాయంత్రం సమావేశాలు పెట్టుకున్నాము. అవసరమైతే శనివారం కూడా సమావేశాలు జరపాలనిఅనుకున్నాము. అయితే చాలా మంది సభ్యులు శనివారం వద్దంటున్నారు. శనివారం కూడా సమావేశం జరపడానికి గవర్నమెంటు సిద్ధంగా వున్నది. అయితే సభ్యులంతా వద్దంటున్నారు కాబట్టి, రేపు శుక్రవారం కాబట్టి నాన్ అఫిషియల్ బిజినెస్ వుంటుంది కాబట్టి ఈ రోజే పార్టీకి ఇద్దరు లేదా ముగ్గురు చొప్పున మాట్లాడిన తరువాత రిప్లై కూడా ఈ రోజే పెట్టుకుని పూర్తి చేస్తే గౌరవప్రదంగా వుంటుంది.దీనికి అందరూ సహకరించాలి.

అమ్మా అరుణ గారూ, మీరు ఈ డిమాండ్ల మీద మాట్లాడడానికి ప్రిపేర్ కాకుండా వున్నట్లయితే మీరు మాట్లాడతానంటే వేరే డిమాండ్ అయినా సరేతీసుకుందాము.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: స్పీకర్ సర్, మనం బీ ఏసీ లో కూడా అనుకున్నాము. ఈవెనింగ్ సెషన్ లో మనం డిమాండ్స్ పెట్టుకుని సాయంత్రం ఆరున్నర వరకు సభను నడుపుకోవాలనుకున్నాము. ఆరున్నర కాకపోతే ఏడు వరకైనా సరే అనుకున్నాము. కాని ఇప్పుడు ఎనిమిది అవుతున్నది. సభ్యులు ఇంకా మాట్లాడవలసి వున్నది. దానిపై మినిస్టర్స్ రిప్లై వుంటుంది. దానిపై మళ్లీ సభ్యుల క్లారిఫికేషన్స్, మళ్లీ మినిస్టర్ల రిప్లై....... ఇవన్నీ జరగాలంటే చాల టైమ్ పడుతుంది. పైగా ఇవి వెల్ఫేర్‌కు సంబంధించిన డిమాండ్స్. చాలా ఇంపార్టెంట్ డిమాండ్స్ కాబట్టి వీటి మీద సభ్యులంతా మాట్లాడతారు. మేము కూడా మీకు సహకరిస్తున్నాము.

అసలు ఇంత ఇంపార్టెంట్ వెల్ఫేర్ డిమాండ్స్‌ను మీరు లాస్ట్‌లో పెడితే మేమే వాటిని ముందుకు జరిపించాము. ఇప్పుడు ఎనిమిది కావస్తోంది కాబట్టి దయచేసి ఇప్పటికి క్లోజ్ చేయండి. కావాలంటే రేపు ఒక గంటా, గంటన్నర ఎక్కువ సేపు తీసుకొని పూర్తి చేయవచ్చు. దయచేసి మీరు కూడా సహకరించాలని కోరుతున్నాను.
రా.7.50

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, దేవేందర్‌గౌడ్ గారు చాలా అనుభవం ఉన్న వారు. వారు తొమ్మిదేళ్లు పరిపాలన చేశారు. డిమాండ్స్ మీద ఏమేరకు చర్చ చేశారు, ఎన్ని గంటలు జవాబు చెప్పారు, ఒక్కొక్క డిమాండ్ మీద ఒక పార్టీ నుంచి ఎంతమంది మాట్లాడారో ఒకసారి గుర్తు చేసుకోండి. ఇద్దరం, ముగ్గురం మాట్లాడుతామన్నా ఓపిగ్గా కూర్చున్నాము. మనం అనుకున్న రీతిలో రేపు మధ్యాహ్నం అందరూ ఇళ్లకు వెళ్లాలి, ఇలాగైతే ఎప్పుడు పూర్తి అవుతాయి, ఒక్క గంట ఓపిక పట్టండి. మీరు మాట్లా డిన తర్వాత మా వాళ్లు రిప్లై చెబుతారు . మా పార్టీ తరపున ఇంకా మొత్తం సభ్యులు మాట్లాడాలంటే ఇదెక్కడి సాంప్రదాయం గౌడు గారూ? ఎప్పుడైనా ఒక్కొక్క పార్టీ తరపున సభ్యులందరూ ఒకే డిమాండ్ మీద మాట్లాడిన సందర్భం ఈ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడైనా వుందా? దయచేసి సహకరించండి, అర్థం చేసుకోండి. డిమాండ్స్‌ను పూర్తిగా చర్చించి ఆమోదించారని మీకు ఒక్క

రికే ప్రధానంగా గౌరవం వస్తుంది. ప్రతిపక్షం కూడా డిమాండ్ల మీద చర్చకు దోహదపడింది, డిమాండ్ల మీద బాగా చర్చించారనే గౌరవం ముందు మీకు వస్తుంది, తర్వాత మాకు కొద్దిగా వస్తుంది. కొత్తగా దీనిమీద చర్చ వద్దు . ఆమెగారు(తెలుగుదేశం సభ్యురాలు శ్రీమతి పడాల అరుణ) రెడీగా వుంటే మాట్లాడమనండి, మొదలుపెడితే ఇప్పటికే కొంత అయ్యేది, దయచేసి మాట్లాడమనండి, రిప్లై కూడా చెబుతాం . నేచురల్‌గా మీరు ఇపుడే కాదు ఎప్పుడైనా క్లారిఫికేషన్స్ అడిగితే భయపడి పారిపోయే సమస్యే లేదు, తప్పకుండా జవాబు చెబుతాం . ఒకటిన్నర రోజు కూర్చోవడానికి మొదలు అంగీకరించినా దాన్ని కట్ చేసుకున్నారు. దాని దృష్ట్యా మీరు సహకరించండి, ఈ పూటకు ఇది పూర్తి చేద్దాం .

శ్రీ ఎ . గోవిందనాయక్ ః అధ్యక్షా, చాలా కాలం తర్వాత సంక్షేమ డిమాండ్స్ మీద చర్చ చేయడానికి అవకాశం వచ్చింది. లీడర్స్ గాని, ఫ్లోర్ లీడర్స్ గాని అందరూ మాట్లాడి సూచనలు ఇవ్వవలసిన అవసరం వుంది. దానిపైన మంచి మంచి సలహాలు, సూచనలు ఇస్తారు అనుభవజ్ఞులైన ఫ్లోర్‌లీడర్స్ . కాబట్టి సభా వ్యవహారాల శాఖా మంత్రిగారు ఇంకొకసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను. ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్ డిమాండ్స్ ఎప్పుడూ కూడా గిలిటెన్ అయ్యేవి . వాటి మీద చర్చ జరిగేది కాదు, ఈసారి అవకాశం వచ్చింది, మా సూచనలు వినవలసిన అవసరం వుంది. దయచేసి దీన్ని రేపటికి పోస్ట్‌పోన్ చేస్తే బాగుంటుంది.

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, గౌరవనీయులైన పెద్దలు దీని మీద ఇంకా మాట్లాడాలని అన్నారు. ఈ సెషన్‌లో ఇంకొక టాపిక్ లేకుండా 29 వ తేదీ వరకు దీని మీదే చర్చ చేయండి, ఎవరు వద్దంటారు? మీకు ఇంట్రెస్ట్ లేకపోతే, ఇంకా చర్చించవలసిన అవసరం లేదని మీరనుకుంటే మాకు ఏవిధమైన అభ్యంతరం లేదు . కాని ఒకటి మాత్రం ఖాయం . జనరల్‌గా ఇన్ని డిమాండ్స్ వున్నాయి, వాటిలో ఎన్ని టేకప్ చేస్తున్నామో చూడాలి. ఇంతకు ముందు నేను మరీమరీ చెప్పాను. శనివారం కూర్చోవడానికి సిద్ధంగా లేము కాబట్టి శనివారం సమావేశం పెట్టవద్దన్నారు, రేపు శుక్రవారం మధ్యాహ్నం నుంచి వెళ్లిపోవాలి అన్నారు. అసలు సాయంత్రం పూట కూర్చోకుండా సెషన్ నడిపిద్దామని మొదలు పెద్దలందరూ సలహా చెప్పారు. తర్వాత డిమాండ్స్ మీద చర్చ లేకుండా పోతోంది, సాయంత్రం పూట కూర్చుందామన్నారు. కూర్చున్నా కూడా , డిమాండ్స్ మీద చర్చ జరిగితే పార్టీలోని సభ్యులందరూ మాట్లాడడం సాధ్యమవుతుందా? కనుక దయచేసి ఈ రకంగా నేను ఒక మాట చెప్పడం, వారు ఒక మాట చెప్పడం వీటి మీద కాకుండా **let us proceed,** మొత్తం 9గంటలకు పూర్తి చేద్దాం . గతంలో రాత్రి 11 గంటల వరకు కూర్చున్న పరిస్థితులున్నాయి, దేవేందర్‌గౌడు గారు మరచిపోతున్నారా? అలా కూర్చోమని నేను ఇప్పుడు చెప్పడం లేదు, 9 గంటలకు ముగించుకుని పోదాం, మనకున్న కార్యక్రమం త్వరగా టేకప్ చేస్తే రేపు కొత్త డిమాండ్స్ టేకప్ చేయడానికి వీలుంటుంది.

శ్రీ టి. దేవేందర్ గౌడు ః స్పీకర్ సార్, రోశయ్యగారితో ఆర్గ్యుమెంటుకు నేను సిద్ధంగా లేను. The way he is expressing his opinion ఒకసారి చూడండి, అది చెబుతారు, ఇది చెబుతారు, నేను ఆర్గ్యుమెంటుకు సిద్ధంగా లేను. డిమాండ్స్ మీద చర్చ జరగాలనే ఉద్దేశ్యంతో సాయంత్రం పూట సెషన్ పెట్టమని రిక్వెస్ట్ చేశాం . గవర్నమెంటు వచ్చిన తర్వాత ఏర్పాటు చేసిన బడ్జెటు మొదటి సమావేశం ఇది . చాలా మంది సభ్యులు కొత్తవారున్నారు, మాట్లాడడానికి ఉత్సాహంగా వున్నారు, డిస్కషన్‌లో పార్టిసిపేట్ చేస్తున్నారు. వెల్ఫేర్ డిమాండ్స్ చాలా ముఖ్యమైనవని మేము భావిస్తున్నాం, మీరు ఆవిధంగా భావిస్తున్నారో లేదో I am not going into that matter. మాదేమున్నదిలే, ఐదు నిముషాలలో మావాళ్లు సమాధానం చెప్పి కూర్చుంటారని మీకుంటే నేను ఏమీ చెప్పజాలను. మా ఉద్దేశ్యం ప్రకారం 85 శాతం మంది ప్రజానీకానికి సంబంధించిన ఈ డిమాండ్స్ చాలా ముఖ్యమైనవి, ఇందులో చాలా అంశాలున్నాయి. కనుక మినిస్టర్స్ చెప్పి కూర్చున్నా మేము అడుగవలసినవి చాలా వున్నాయి అందులో . ఇప్పటికే 8 గంటలు అయిపోతున్నది, సాయంత్రం నాలుగు గంటల నుంచి ఇప్పటి వరకు నాలుగు గంటల పాటు చర్చించాం, రేపు కావాలంటే వర్కింగ్ లంచ్ పెట్టండి, సాయంత్రం నాలుగైదు గంటల వరకు చర్చించడాకి మాకు

అభ్యంతరం లేదుల, ఆవిధంగా చేస్తే తప్పు లేదు. అంతేగాని ఏదో రకంగా కంప్లీట్ చేసుకుని బయట పడదామనుకుంటే we are not prepared, తర్వాత మీ ఇష్టం .

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, వాద ప్రతివాదనలు వద్దు, నేను వారితో వివాదంపడే ప్రశ్నే లేదు. అందులో తగాదే లేదు. నేను ఒకటే చెబుతున్నాను. రేపు మధ్యాహ్నం వర్కింగ్ లంచ్ పెట్టుకోమన్నారు . కొంతమంది మెంబర్స్ ఏమన్నారంటే , రేపు మార్నింగ్ పూర్తి చేసుకుని తొందరగా ఇళ్లకు వెళ్లాలి, హాలిడేస్ అవైల్ చేసుకోవాలన్నారు. వారి మాట కూడా వినాలి కదా. వాళ్లు చెప్పవలసిన విషయాలు ఇంకా చాలా వున్నాయన్నారు. మీరుఎన్ని గంటలు చర్చ చేసినా, ఛైర్‌లో వున్న స్పీకర్‌గారి అనుమతితో అన్ని గంటలు జవాబు చెబుతాం, కొంచెం ఓపిక పట్టండి, అంతకంటె ఏమీ లేదు. వెల్ఫేర్ మీద ప్రభుత్వానికి శ్రద్ధ లేదనడం, ఐదు నిముషాలలో ముగిద్దామనుకుంటున్నారని కామెంట్ చేయడం న్యాయం కాదు. ఎప్పటి నుంచి చర్చ చేస్తున్నామో దయచేసి ఒకసారి ఆలో చించండి. వెల్ఫేర్ మీద ఒక్కొక్క పార్టీ నుంచి ఇద్దరు ముగ్గురు సభ్యులు మాట్లాడారు. మాట్లాడండి, కాదనడం లేదు. మనం ఒక షెడ్యూల్ పెట్టుకున్నాం . ఈవెనింగ్స్ కూర్చుని డిస్కస్ చేద్దామని మేమే ముందు చెప్పామన్నారు, నేను ముందే చెప్పాను, ఆ ప్రపో జల్‌కు మీకుధన్యవాదాలు కూడా చెప్పాను. కాని పర్పస్ సర్వ్ కావడం లేదు. ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ ఎం .ఎ. గఫూర్ : అధ్యక్షా, ఇప్పటికే 8 గంటలు అయింది. చాలా అంశాల మీద వివరణలు అడగడానికి టైము చాలా కావాలి. కొత్త సభ్యులు చాలా మంది వున్నారు. రేపు ఉదయం సెషన్ వుంది. నా సజెషన్ ఏమంటే, మిగతాది రేపు పూర్తి చేసి వర్కింగ్ లంచ్‌తో కంటిన్యూ చేయవచ్చు . నాలుగైదు గంటలకల్లా పూర్తి చేసి పంపించండి . కొంతమంది ఊర్లకు వెళతామంటు న్నారు, వున్న వాళ్లతో సభను నడుపుకోవచ్చు , ఇబ్బందేమీ ఉండదు. ఓటింగ్ డే ఏమీ కాదు .

శ్రీ కె. రోశయ్య : మీ సలహా బాగుంది. రేపు ఇదే కంటిన్యూ చేద్దాం, మామూలు టైముకు ముగిద్దాం, మండే కూడా ఇదే కంటిన్యూ చేసి తర్వాత చూద్దాం .

శ్రీ జి. దేముడు : అధ్యక్షా, మీద్వారా రోశయ్యగారికి మనవి చేసేదేమంటే, రేపు వర్కింగ్ లంచ్ పెట్టి ఎంత రాత్రి వరకు పెట్టినా కూర్చుంటాం . ఉండే వాళ్లు ఎలాగూ వుంటారు . ఇప్పుడు ఎవరున్నారు ఇక్కడ? లేని వారు ఎలాగూ లేరు కదా . ఇంటికి వెళ్లిపోయే వాళ్లు వెళ్లిపోతారు. పెద్దలు రోశయ్యగారంటే మాకు చాలా మంచి గౌరవం వుంది. నేను చెప్పేదేమంటే పోయే వాళ్లు పోతారు, ఉండే వాళ్లు వుంటారు .అధ్యక్షా, ఈరోజు మనం నాలుగు గంటలకు సమావేశమైనపుడు మొదట ఎంతమంది వున్నారు, 32 మంది సభ్యులు మాత్రమే వున్నారు . తర్వాత పెరిగారు, అందులో కొంతమంది వున్నారు, మరి కొంతమంది వెళ్లారు. కొత్త సభ్యులు చాలా మంది వున్నారు గనుక వారికి అవకాశం ఇవ్వండి. ఎస్.సి, ఎస్.టి., బి.సి. , మైనారిటీస్‌కు సంబంధించిన విషయం ఇది . 85 శాతం ప్రజానీకానికి సంబంధించిన ఈ విషయం మీద చర్చించడంలో తప్పు లేదు. అనవస రంగా గొడవ పెట్టుకుంటూ, వాళ్లు తప్పు, వీళ్లు తప్పు అని తిట్టుకోకుండా దీని మీద డిస్కస్ చేయడం మంచిది. ఎప్పుడూ కూడా ఈ డిమాండ్స్ గిలిటెన్ అయ్యేవి . ఇప్పుడు మంచి అవకాశం వచ్చింది, యువకులైన కొత్త సభ్యులు వచ్చారు, వారికి మాట్లాడడానికి అవకాశం ఇస్తే బాగుంటుందని రోశయ్యగారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, దేముడు గారు చెప్పిన సూచనతో నేను నూటికి నూరు శాతం ఏకీభవిస్తున్నాను. రేపు వర్కింగ్ లంచ్ పెట్టండి, కంటిన్యూ చేద్దామన్నారు. అది మీకు అంగీకారం కావచ్చు, చాలామందికి అనంగీకారంగా వుంది. వాళ్ల మాటలు కూడా వినాలి కదా . రేపు 1.30 గంటలకు ముగిద్దాం, మిగతాది సోమవారం నాడు చూద్దాం, సోమవారం కూడా ఏదైనా మిగిలింటే దాన్ని మంగళవారం నిర్ణయిద్దాం . చాలా ముఖ్యమైన సబ్జెక్ట్ కాబట్టి దీని మీద సెషన్ ఎండింగ్ వరకైనా లేదా

అప్రోప్రియేషన్ బిల్లు వరకు డిస్కస్ చేసినా మాకు అభ్యంతరం లేదు. ఇది మీ అందరికీ అంగీకారంగా వుంటే అలాగే చేద్దాం . దీంట్లో వివాదమేముందండీ .

శ్రీ ఎం . ఎ . గఫూర్ : సార్, తెలుగుదేశం పార్టీ సభ్యురాలు వైండింగప్ చేయాలి, మళ్లీ వాళ్లు సమాధానం చెప్పాలి . వాళ్లు సమాధానం చెప్పిన తర్వాత మేము వివరణలు అడగాలి .రేపు ఉదయం సభకు రావాలి. సార్, ఆయన శాసనసభా వ్యవహా రాల శాఖా మంత్రి, అంత విసుగంటే ఎలా? ప్రాక్టికాలిటీ దృష్ట్యా మేము చెప్పాం .

రా.8.00

అంత విసుగు అయితే ఎట్లా అధ్యక్షా? అంత అసహనంగా ఉంటే మంచిది కాదు.

శ్రీ కె.రోశయ్య : దయచేసి గఫూర్‌గారు నన్ను అర్థం చేసుకోవాలి. సిపిఎం తరఫున వారి ఆలోచన మాత్రమే మీరు చెపుతున్నారు. నేను శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా అధికార పక్షంలో ఉన్న వారి ఆలోచన, మీ ఆలోచన, ప్రధాన ప్రతిపక్షపు ఆలోచనలన్నీ కలిపి నేను ఒక నిర్ణయం తీసుకోవాలి. ఆ నిర్ణయాన్ని తీసుకునే దానికి ఉన్న అవరోధాలను చాలా వినయపూర్వకంగా చెప్పాను. ఈవేళ దీనిని పూర్తి చేయనీయండి. 304 ఉన్నాయి. రావడం లేదు, నిన్న అడిగారు రాలేదు. ఇవ్వాళ్టికి వేసుకున్నాము రాలేదు. రేపూ రాదు, సోమవారం రాదూ. ఎప్పుడు వస్తుంది? చెప్పండి. గఫూర్‌గారూ మీరు అనుభవజ్ఞులు ఎప్పుడు వస్తాయో చెప్పండి. నేను మీ సలహా ప్రకారం పోతాను. అందువల్ల ఇది విసుగు కాదు. ప్రాక్టికల్‌గా ఆలోచించమని నేను చెపుతున్నాను. మా సభ్యులందరూ శని, ఆదివారాల్లో తమ తమ ఇళ్లకు వెళ్లాలి, మా నియోజకవర్గాలకు వెళ్లాలంటున్నారు. శనివారం మనం పెట్టుకున్నా, వద్దని అన్నారు. వారి మాట వినాలా అక్కర్లేదా? రేపు సాయంత్రం పెట్టుకుందామంటే వద్దంటున్నారు, వినాలా అక్కర్లేదా? కాని మేము ఆలోచిస్తున్నది ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మేము చేస్తున్న ఆలోచనలు ఏమిటి, మేము అనుసరిస్తున్న పద్ధతి ఏమిటి అని చూసి, అవసరమయితే సవరణలు చేసుకుందాము, మార్పు చేసుకుందాము, మంచి సూచనలు చేస్తే వాటిని విని ఆచరణలో పెట్టడానికే చర్చలు కొనసాగిస్తున్నాము. అంతే తప్ప విసుగు అనేది లేదు. అధ్యక్షా, ఈ విషయంపై ఇంత పెద్ద చర్చ అక్కర్లేదు. We leave it to the Chair. మీరు అందరి కోరికను మన్నించి సభను రేపటికి వాయిదా వేయండి. రేపు టేకప్ చేయండి. ఇలా ఎంతవరకు నడుస్తుందో అంతవరకు నడవనీయండి.

Mr. Speaker : The House is adjourned to meet again at 8.30 a.m. on Friday, the 23rd July, 2004

(Then the House adjourned at 8.02 p.m. to meet again at 8.30 a.m. on Firday, the 23rd July, 2004)